# స్పష్టముకాని ధ్వని

స్నేహితులారా, శుభోదయము. ఈ ఉదయము, తిరిగి మరలా ఆలయములో ఉండుటకు, నాకు చాలా సంతోషంగా ఉన్నది, గడిచిన ఒక వారం తర్వాత...మీకు తెలుసా, ప్రతి కొన్ని నిమిషాలకు, నా జలుబును తిరిగి అపవాదికి ఇవ్వడమైనది. వాడు దానిని నాకు ఇచ్చిన ప్రతిసారి, నేను దానిని వాడికి తిరిగి ఇచ్చివేసేవాణ్ణి. మరియు మేము ఇంకను పోరాడుచున్నాము. వాడు దానిని వాని దగ్గరే ఉంచుకోవాలని నేను నిశ్చయించుకున్నాను. చూశారా? వాడు దానిని నాకు ఇచ్చిన ప్రతిసారి, నేను కేవలం దానిని తిరిగి వాని యొద్దకు నెట్టుచున్నాను. చూశారా? వాడు దానిని నాకు ఇస్తాడు, నేను తిరిగి దానిని వాడియొద్దకు నెడతాను. అయినప్పటికీ, వాడు——వాడు దానిని తిరిగి ఇచ్చుటలో, నేర్పరి అని మీకు తెలుసు. దానిని ఎలా చేయాలో నిశ్చయంగా వాడు ఎరిగియున్నాడు. అయితే ఒక రాత్రి నేను చెప్పినట్లుగా, మనము చివరికి వాణ్ణి అలసిపోవునట్లు చేస్తాము, లేదా వాని సహనమును నశింపజేస్తాము.

2 ఒకసారి, ఒక వ్యక్తి ఇట్లు చెప్పాడు, అతనికి ప్రార్థన చేయబడినది, మరియు అతడు ఇట్లన్నాడు, “మంచిది,” ఇట్లన్నాడు, “నేను స్వస్థపరచబడలేదని దయ్యము నాతో చెప్పాడు.” ఇంకా ఇట్లన్నాడు, “నేను చూశాను,” అన్నాడు, “ప్రారంభములో ఉన్నట్లుగానే, నా వ్యాధి లక్షణాలన్నీ అలాగే ఉన్నాయి.” మరియు అతడు చెప్పాడు, “మంచిది, నేను చెప్పాను, ‘సాతానా, అది——అది——అది నిజమే, నాకు ఏ తేడా కనిపించుటలేదు. కానీ విషయం ఏమిటో నీకు తెలుసా? అవి నన్ను విడిచిపోయేవరకు, దేవుని మహిమార్థమై, నా శక్తి కొలది నేను సాక్ష్యమివ్వబోవుచున్నాను. కావున ఇప్పుడు నీవు ఇక్కడే ఉండాలనుకుంటే, నీవు కేవలం ఇక్కడే ఉండి, నా మాటలు వినుము.’”

3 అది నిజమైన విశ్వాసము. దేవుని మహిమర్థమై సాక్ష్యామివ్వండి, ఎందుకనగా, “విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది.” చూశారా? మీరు విశ్వాసమును చూడరు. మీరు విశ్వాసమును, కేవలం నమ్ముతారు.

4 మరియు ఈ వారము, ఇంటి దగ్గర తీరిక లేకుండా ఉన్నాను. మొదటి రోజు, అవును, నేను కోరినట్లుగా, దాదాపు ముప్పైమంది వచ్చియున్నారని, నేను అనుకొనుచున్నాను. పిదప, నా ఇంటర్వ్యూలు మరియు అటువంటివి ఉన్నవి. అది అసలు ఒక తీరికలేని వారముగా ఉండెను.

5 మరియు ఈ వారము నేను కొన్ని విషయాలను నేర్చుకున్నాను. నేను వెళ్ళాను...మరియు ఈ పట్టణములో, చాలా మంచి వ్యక్తియైన ఒక స్నేహితుడు నాకు ఉన్నాడు. అతడు ఒక వైద్యుడు. మేము కలిసి పాఠశాలకు వెళ్ళాము, డాక్టర్ శ్యామ్ అడైర్, మరియు అతడు ఒక ప్రముఖుడైన వ్యక్తి. మరియు నేను అతణ్ణి దాదాపు నాలుగు సంవత్సరాలుగా చూడలేదు. ఈ వారము ఒక మూడు- లేక నాలుగు-గంటలు, నేను అతనితో మాట్లాడాను. మేము ఆఫీసుకు వెళ్ళి దానిని మూసివేసి, లోపలికి వెళ్ళి మరియు మాట్లాడుకున్నాము.

6 మరియు నేను ఆత్మీయంగా, కనుగొనిన కొన్ని విషయాలను గూర్చి అతనికి చెప్తూ ఉన్నాను, అది దుష్టశక్తులు, మరియు అవి ఎలా ప్రవేశిస్తాయనుదాని గూర్చియైయున్నది. మరియు అతడు వైద్యపరంగా, లేదా ఆ—ఆ వైద్య పరిభాషలో దానిని ఏమని తేల్చుదురో అతడు నాకు చెప్తున్నాడు. అది ఆశ్చర్యకరముగా ఉన్నది, అవి రెండు ఎంత పరిపూర్ణముగా కలిసాయో మీరు చూస్తారు. అ-హమ్.

7 కావున, మనిషి లోపలికి వచ్చు ఒక రకమైన కఫము గూర్చి అతడు నాకు చెప్పుచున్నాడు, దానికై ఒక మనిషికి జలుబు, లేక అటువంటిది, ఏదీ రావలసిన అవసరం లేదు. ఇట్లన్నాడు నీవు కేవలం...అదేమనగా కేవలం కొంత కఫము అక్కడ చేరుతుంది, మరియు పిదప ఈ కఫము లోనికి క్రిమి వస్తుంది, లేదా ఈ కఫము ఆ క్రిమిని తయారు చేస్తుంది.

8 నేను ఇట్లన్నాను, "సరే, ఆ కఫము క్రిమిని తయారు చేస్తే, అప్పుడు ఆ క్రిమి యొక్క జీవము ఎక్కడినుండి వస్తుందో నేను తెలుసుకొనగోరుచున్నాను." చూశారా?

9 "మంచిది, వాస్తవానికి, అది," అతడు ఇలా చెప్పాడు, "అది మాకు తెలియదు." ఇట్లన్నాడు, "అసలు చెప్పలేము."

10 మీకు చల్లగా అనిపిస్తుంది, లేదా మరేదో జరుగుతుంది, మరియు ఆ క్రిమి వివిధ రూపములలో ఏర్పడుతుంది. పిదప దానికదే ప్రత్యుత్పత్తి చేసుకునే ఒక మార్గమును అది కలిగియున్నది, క్రిములను తెచ్చుచూనే ఉంటుంది, అది ఈ కఫము నుండి అని నేననుకొనుచున్నాను. వైద్యుడికి, అక్కడ ఉండే ఎవరికైనా, లేదా ఒక నర్సుకి దానిని గూర్చి ఎక్కువగా అర్థమవుతుంది.

11 అయితే, నా ఆసక్తి, మరియు నా తలంపులు, ఆ క్రిమిని, గూర్చియైయున్నది. దానిలోపల, ఒక చిన్న గుళిక వలె—నున్న ఆ చిన్న మూతలోపల ఉన్న జీవము, మానవ నేత్రము కనీసం దానిని చూడలేనంత సూక్ష్మముగా అది ఉన్నది. అయితే ఒక శక్తివంతమైన కటకము మాత్రమే దానిని చూడగలుగునట్టి ఆ చిన్న దానిలో, దానిలోపల ఒక జీవము ఉన్నది. ఆ జీవము అంత కఫమును తీసుకొని మరియు దానికదే చుట్టుకొని, ఈ గుళికను లేదా ఒక క్రిమిని, తయారు చేయునట్లు చేసేది ఏమిటి, చూడండి, అది ఒక, దయ్యమైయున్నది. అదొక ఆత్మసంబంధమైన శక్తి. అది, వారు ఎన్నడూ చేయలేరు...ఈ చిన్న జీవ కణమును తీసుకొని మరియు అటువంటివాటిని, మరియు, శక్తివంతమైన కటకము ద్వారా మాత్రమే కనబడునటువంటి, ఆ చిన్న కఫము పొరను పట్టుకొనగలుగునట్లు వారు అణువు కంటెను లోపలికి చేరుకొనిరి. మరియు పిదప, అయితే, దానిని దాటి వారు చూడలేరు, ఎందుకనగా...అది...పట్టుకొనుటకు అక్కడ భౌతికమైన పదార్థం ఏమియూ లేదు. ఇప్పుడు, నేను—నేను...

12 ప్రజలు నిలబడియున్నారు. ఇప్పుడు, చార్లీ, నేను చూడలేకపోవుచున్నాను...నీవు, మరియు డేవిడ్, మరియు రోడ్నే, మరియు అక్కడున్న మీరంతా, నేను మీ ఇంటికి వచ్చినప్పుడు నా యెడల మీరెంతో మంచిగా, మరియు ఆ విధంగా ఉన్నారు. దేవుని ఇంటిలో మీకు ఒక కుర్చీని ఇవ్వలేకపోవుచున్నాను, అయితే, నేను ఏమి చేస్తానో మీకు చెప్తాను, మీరు నేరుగా ఇక్కడకు వస్తే, ఇదిగో నాది

ఇక్కడున్నది. నేరుగా పైకి రండి, మరియు మీకు మీరుగా స్వాగతించుకొనండి. మీలో ఎవరైనా నేరుగా ఇక్కడకు వచ్చి మరియు ఈ కుర్చీని తీసుకొనగోరినయెడల, నేరుగా పైకి ఇక్కడకు రండి. చూశారా? మీకు సుస్వాగతం.

13 మరియు అది—అది మంచిది. వాస్తవానికి అది నాది కాదు. అది పాఠశాల అధ్యక్షుడైన, శ్రీ. విల్సన్ గారికి చెందినది. 1937 నుండి నేను దానిని కలిగియున్నాను, కావున అదెంతో పాతది. కావున నేను...

14 కొంత కాలం క్రితం అతడు ఇక్కడికి వచ్చెను, ఇట్లన్నాడు, "హే, నా కుర్చీలు ఇంకా మీ యొద్దనున్నవా?"

నేనన్నాను, "నేను బోధించుటకుముందు ప్రతి రాత్రి వాటిలో నేను కూర్చుంటున్నాను."

మరియు అతడు చెప్పాడు, "మంచిది, అట్లయితే అవి మంచి చేతులు, కావున అలా ఉండనిమ్ము."

15 ఇప్పుడు మీకు స్వాగతం. ఇక్కడ ఒక కుర్చీ ఉన్నది. మరియు ఎక్కడైతే ఈ చిన్నవారు కూర్చున్నారో మీరు అక్కడకు వస్తే చాలును. ఇప్పుడు మీరు ఒక—ఒక పిల్లవాడు అని అనుకొని, దానివలన మీరు ఇబ్బంది పడకండి, ఎందుకనగా మీరు కాదు. అయితే, మరలా, మీరట్లు అవ్వగోరుదురు. కానీ, మరియు ఇక్కడ మరొక కుర్చీ, ఇక్కడ ఉండియున్నది. మరియు—మరియు ఇక్కడ ఒకటి ఉన్నది. తద్వారా మీరు, ప్రత్యేకించి అక్కడున్న స్త్రీలలో కొందరు, అక్కడ అలా నిలబడినవారు కూర్చోగలుగుటకైయున్నది. మీకు ధన్యవాదములు. మరియు మీరు నేరుగా ఇక్కడకు వచ్చి కూర్చున్నట్లైతే మేము సంతోషిస్తాము. అది మంచిగానే ఉంటుంది. మనం మాట్లాడుచుండగా, దానిపై మీ చేతిని పెట్టి, కేవలం ఆనుకోండి.

16 మరియు—మరియు, చార్లీ, నీవు ఇటువైపు నుండి వస్తున్నావని నేను అనుకున్నాను. నేను—నేను ఎల్లప్పుడూ, అతణ్ణి ఆటపట్టిస్తుంటాను. నేను ఇట్లన్నాను, "నీవు, ఆలయానికి రమ్ము." అతడు వచ్చి, నన్ను చూచునట్లు చేయుటకు, నేను ప్రయత్నిస్తాను. మరియు పిదప అతడు...నేను ఇలా చెప్పాను, "నీవు ఆలయానికి వచ్చినప్పుడు, నేను, 'ఈ ఉదయం, డాక్టర్. చార్లీ కాక్స్ వర్తమానమును ఇస్తారు,' అని చెప్పి మరియు వెళ్ళిపోతాను."

17 అందుకతడు ఇట్లన్నాడు, "నేను స్పృహ కోల్పోయి పడిపోతాను." కావున నేనతణ్ణి పిలువకముందే, అతడు వెనుక గదికి వెళ్ళాడు. అతడు...

18 అయితే మనము పాఠము ప్రారంభించకముందు, నేను...గడచిన వారము, ప్రభువు మనలను ఆశీర్వదించాడు, అని నేను అనుకున్నాను. మీకు నచ్చినదా అది—అది...? [సంఘము చెప్పుచున్నది, "ఆమేన్."—సంపా.] మై! అంతటా జనసమూహముతో నిండిపోయినది. ఇంకా ఆ వర్తమానం కాలిఫోర్నియాలోనికి కూడా ప్రాకిపోయినది. దాని వలన, గతరాత్రి వారు కాలిఫోర్నియా నుండి, ఫోన్ చేయుచుండిరి. మరియు—మరియు ఇప్పుడు వారు రానున్న జనవరి మాసములో ఏర్పాట్లు చేసుకొని, కాలిఫోర్నియాలో సరిగ్గా దానినే కలిగియుండగోరుచున్నారు. చూశారా?

19 అక్కడ ష్రీవ్ పోర్ట్ వద్దనే, పరిశుద్ధాత్మ, అందరినీ ఒకేసారి తాకినట్లున్నది. మరియు అది ఆ విధముగా ఒక స్థలము నుండి మరొక స్థలమునకు వెళ్ళుచున్నది, మరియు కేవలం——కేవలం ఒక ప్రత్యక్షత ఘడియయైయున్నది.

20 మరియు మేమెంతో సంతోషిస్తున్నాము, మరియు నమ్ముచున్నాము, మరియు ఇక్కడ గుడారము వద్దనున్న, మన——మన స్వంత గుంపు, ఇక్కడ మన మధ్య దేవుని ప్రత్యక్షతను చూచుటను బట్టి, ఫలించుటను చూస్తున్నాము. దానికై మేమెంతో సంతోషిస్తున్నాము, మరియు సంఘము బయటకు పిలవబడి మరియు అది క్రమములో పెట్టబడునట్టి, ఆ ఘనమైన ఘడియలో మనము ఉన్నామని నమ్ముచున్నాము. కావున వారు...

21 నా మంచి మిత్రుడైన, డాక్టర్. అడైర్ తో, తన కార్యాలయములో కూర్చొని మాట్లాడుచున్నప్పుడు...నేను ఒక దానిని కనుగొనుచున్నాను. మరియు అతడు, విభిన్నమైన సంగతుల గూర్చి, ఎక్స-రేల గూర్చి మాట్లాడుచున్నాడు మరియు అతడు జలుబును గూర్చి మరియు వివిధమైన క్రిములను గూర్చి చెప్పాడు. మరియు వెళ్ళి తన పుస్తకాలను తీసుకొని, వారేమి కనుగొన్నారో, నాకు వాటిలో చూపించుచుండెను. అతడన్నాడు, "బిల్లీ, నేను నీకు చెప్తాను," అని అన్నాడు. "ఒక భయంకరమైన జలుబు, వాటిలో అనేకమైనవాటికి," అని అన్నాడు, "భయంకరమైన జలుబు కొరకు మా వద్ద ఒక్కటి కూడా లేదు," అని చెప్పాడు.

22 నేను ఇట్లన్నాను, "సరి, గొంతునొప్పి వచ్చినయెడల, దేనినైన పుక్కిలించితే చాలును అని నేను ఎప్పుడూ అనుకునేవాణ్ణి." నేను ఇలా చెప్పాను, "ఇప్పుడు నేను బోధించడం ముగిసిన పిదప," నేను చెప్పాను, "కొద్దిగా బొంగురుపోయిన గొంతుతో, రాత్రి ఇంటికి వెళ్తాను." నేను చెప్పాను, "నేను——నేను కొద్దిగా లవోరిస్ అను ద్రవమును తీసుకొని, మరియు——మరియు దానిని పుక్కిలించుతాను." నేను చెప్పాను, "సంవత్సరాల తరబడిగా మా ఇంట్లో మాకది ఉన్నది, నోటిని శుభ్రపరచు ద్రవము."

23 అతడు ఇట్లన్నాడు, "చల్లని నీళ్ళు కూడా అంతే బాగా పనిచేస్తాయి." ఇంకా అతడన్నాడు, "ఎందుకనగా, మీరు పుక్కిలించేది ఏదైనాగానీ, ఎన్నడైనా——ఎన్నడైనా మీకు మంచిచేస్తుందని మీరు తలంచవద్దు. ఎందుకనగా, అది చేయగల్గిన ఒకే ఒక్క పని ఏమిటనగా మీ గొంతులోనున్న క్రిములను బయటకు, కడిగివేయడమైయున్నది. అది రక్తధారలోనికి వెళ్ళలేదు. అది వెళ్ళినయెడల, అది మీ గొంతును పగిలేలా చేస్తుంది మరి మీకు రక్తస్రావము కలుగుతుంది. చూశారా?" మరియు ఇట్లన్నాడు, "అది చేయలేదు."

24 కావున పాత సామెత మరలా తిరిగి వచ్చినది, "ఔషధము అమ్ముటకే గాని, తీసుకొనుటకు కాదు," మీకు తెలుసు కదా.

25 మరియు పిదప వైద్యసంబంధమైన పుస్తకాలలో చూస్తున్నాము, చదువుటకై, నా ఇంటివద్ద కూడా నేను వాటిని కలిగియున్నాను, వైద్యము పట్ల నేను——నేను ఆసక్తి కలిగియున్నాను, నిశ్చయంగా నేను, దేవుని ప్రజలకు, మానవునికి సహాయపడే దేనియందైనా సరే ఆసక్తి కలిగియున్నాను. అది శాంతియైనయెడల, శాంతికి సంబంధించినవాటిని చదువుటయందు, నేను ఆసక్తి కలిగియున్నాను. జీవించుటకు ఒక శ్రేష్ఠమైన సమాజమునందు నేను ఆసక్తి కలిగియున్నాను. మన

పిల్లలు వెళ్ళుటకు శ్రేష్ఠమైన పాఠశాలల్లో నేను ఆసక్తి కలిగియున్నాను. శ్రేష్ఠమైన, ఆరోగ్యవంతమైన, సరియైన వేటియందైనా నేను ఆశక్తి కలిగియున్నాను.

26 మరియు వైద్యము కొన్ని గొప్ప కార్యములను చేసినది. అనేక విషయాలలో, దేవుడు దానిని ఉపయోగించాడని నేను నమ్ముచున్నాను. దేవునికి, మనము మరింత యధార్థంగా మరియు మరింత సమర్పణతో ఉన్నయెడల, వారు ఇదివరకే క్యాన్సర్లకు మరియు మిగతావాటన్నిటికీ వైద్యమును కలిగియుండేవారని నేను నమ్ముచున్నాను. మనము కేవలం...దేవుడు దానిని కలిగియున్నాడు, మనము దాని గూర్చి ఆయనను అడుగుతే చాలును. చూశారా? కావున, ఇప్పుడు, సాల్క్ వ్యాక్సిన్ కు కారణమేదనగా, కేవలం చిన్న పిల్లలు ఆ విధంగా బాధపడటమే అని నేను నమ్ముచున్నాను. మరియు, సాతాను, అక్కడున్న ఆ దుష్టుడు, ఆ చిన్న బిడ్డలకు పక్షవాతం కలుగజేయుచుండెను. మరియు కేవలం రోగనిరోధన కొరకు, అది కనుగొనబడునట్లు, దేవుడు అనుమతించాడు. మరియు అదెంతో గొప్ప కార్యమును చేసినది, మరియు అందుకై, సర్వశక్తిమంతుడగు దేవునికి మనమెంతో కృతజ్ఞులమైయున్నాము. దేవుడు మనలను ఎంతగానో దీవించినందుకు ఎంతో కృతజ్ఞులమైయున్నాము!

27 మరియు, సహోదరుడా, ఎక్కడ...? అతడు తిరిగి ఇంటికి వెళ్ళుటలేదు కదా, అతడు వెళ్ళుచున్నాడా, సహోదరీ నాష్? అతడు——అతడు...[సహోదరి నాష్ ఇట్లు చెప్పుచున్నది, "లేదు, అయ్యా. అతడు కొన్ని కుర్చీలను తెచ్చుటకు వెళ్ళుచున్నాడు."——సంపా.] ఓ, అది మంచిది. మంచిది. అ-హ. సరే.

28 ఇప్పుడు, చదువుటలో, పిదప, నేను ఇంటికి వచ్చిన తర్వాత, నేను అక్కడ ఒక గదిలో కూర్చొని మరియు చాలా సేపు చదివాను, "ఇదంతా దేని గురించి?" మీరును నాతోపాటు ధ్యానించగలుగునట్లు, నేను చదువుచున్న దానిని, కొంచెం మీకు చెప్పబోవుచున్నాను. మరియు ప్రభువు, మేము గదిలో ఉన్నప్పుడు, అది ఆయనే అని నేను ఎంచుచున్నాను, ఎందుకనగా నేను ఆయనతో కొన్ని గొప్ప అనుభవాలను కలిగియున్నాను.

29 అయితే, మీకు తెలుసా, వైద్యుడు నాకు దానిని చెప్పిన తరువాత, గొప్పవి మరియు ఆధునికమైన వైద్య పుస్తకాలలో నాకు చూపించిన తరువాత, అది ఇటీవలనే కనుగొనబడినదని నాకు తెలుసు. ఎలాగైనను, నేను చెప్పేది వినుచు, ఇక్కడొక వైద్యుడు కూర్చొనియున్నాడు. ఇప్పుడు, విపరీతమైన జలుబుకు నవీనమైనది మరియు ఉత్తమమైనది ఏదనగా, వారు ఏ ఔషదమును కలిగిలేరు. ఆస్ప్రిన్ మాత్రలు, మరియు అటువంటివి తీసుకొనుటను వారు ఖండిస్తారు; అది కేవలం జలుబు వలన, లేక దురవస్త వలన కలిగే నొప్పి మరియు అట్టి దానినుండి, ఉపశమునము కలుగజేస్తుంది, అయితే అది జలుబుకు ఏ మంచి చేయదు. కానీ మీరు విశ్రాంతి పొందుటకు అది సహాయపడుతుంది. మరియు విపరీతమైన జలుబుకు ఉత్తమమైనది ఏమిటంటే, పడుకొని నిద్రపోయి, విశ్రాంతి తీసుకోవడమే. కేవలం మంచం మీద పడుకోవడమే, మీరు చేయగల ఉత్తమమైన పని.

30 ఇప్పుడు, పిదప, నేను చదువుతూ ఉన్నాను. నేను అన్నాను, "డాక్టర్ శ్యామ్, మరి, ఇది ఇది...ఒక భయంకరమైన జలుబుకు, విశ్రాంతి తీసుకొనుటయే ఉత్తమము."

అతడు అన్నాడు, "అది దేనికైననూ ఉత్తమమైనది."

31 "మంచిది," నేను ఇట్లన్నాను, "డాక్టరు గారు, కృతజ్ఞతలు, అది చాలా బాగున్నది." మరియు మేము మరికొద్దిసేపు మాట్లాడుకున్నాము, మరియు పిదప నేను ఇంటికి వెళ్ళిపోయాను. మరియు నేను అతనితో చెప్పాను... అతడు కుందేళ్ళు మరియు ఉడుతలు, మరియు అట్టి వాటిని ఇష్టపడతాడు, బయటకు వెళ్ళడం కుదరలేదు. మేము చిన్నవారిగా ఉన్నప్పుడు, ఎక్కువగా కలసి వేటాడేవారము, వేటాడి మరియు చేపలు పట్టేవారము, లేదా ముఖ్యంగా, చేపలు పట్టేవారము.

32 కావున నేను ఇంటికి వెళ్ళినప్పుడు, నేను ఆలోచన చేయసాగాను. "ఏమిటి?" మీకు తెలుసా, నేను గమనించాను. ఒక జంతువును గమనించాను. మీరు ఒక కుక్కను తీసుకోండి, అది జబ్బున పడినప్పుడు, అది వెళ్ళి కొంచెం నీళ్ళు త్రాగి, ఎక్కడైనా పడుకుంటుంది, వెళ్ళి పడుకుంటుంది. మంచిది, అప్పుడు ఆ మరుసటి ఉదయం నాకు ఆ ఆలోచన వచ్చినది. జనుల కొరకు ఎదురుచూస్తూ, నేను మంచముపై పడుకొనియున్నాను. సుమారు ఆరు-న్నరకు వారు లేస్తారు. మరియు కావున నేను నాల్గు-న్నర లేదా ఐదింటికి లేస్తాను. నేను అక్కడ ఆలోచిస్తూ పడుకొనియున్నాను. అనేకసార్లు, దేవుడు, విషయాలను బయలుపరుస్తాడు.

33 మీకు తెలుసు కదా, నేను దీనిని బోధించను. అయితే మీకు తెలుసా... నరుడు, ఆరంభములో, దేవుడు అతణ్ణి కలుగజేసినప్పుడు, దేవుడు అతణ్ణి వైద్యం పొందుటకు చేయలేదు. అతడు తనలోనే స్వంత వైద్యమును కలిగియున్నాడు. అతడు-...అతడు—తనలో ఒక—ఒక స్వయం సమృద్ధి గలవాడు. చూశారా? అప్పుడు, స్వస్థత అనేది ఏ బయట వనరుల నుండి రాదు. అది లోపలినుండే రావలసియున్నది. ఇప్పుడు క్రిములను, లేదా మనలో ఉన్న అటువంటివాటిని చంపుటకు, మనము బయటి సహాయములను తీసుకొనవచ్చును. లేదా, మనము మన చేతులను తీసుకొని మరియు రెండిటిపైన కోసి, మరియు ఒక—ఒక ముక్కను బయటకు తీయవచ్చును, లేదా, అపెండిక్సు వలె, లేదా ఒక పిప్పి పన్ను లేక అటువంటిదాని వలె, దానిని బయటకు తీయవచ్చును. అయితే మీరు పూసుకునే దేని ద్వారాను స్వస్థత రాదు. స్వస్థత మీలోనున్న ఆ—ఆ శక్తి ద్వారా మాత్రమే వస్తుంది, అది తీయబడిన చోటునుండి చీల్చివేయబడిన ఆ—ఆ కణమును తిరిగి నిర్మించుటకైయున్నది. మరియు, కావున, స్వస్థత మీలోనే ఉన్నది.

ఇప్పుడు జాగ్రత్తగా వినండి, మరియు దీనిని గూర్చి మీ తలంపును వెల్లడించుటకు ముందు బాగుగా ఆలోచించండి.

34 మానవుడు, ఆదిలో, అతడు కలుగజేయబడినప్పుడు, మానవుడు ఒక దేవుడైయుండెను. అతడు ఖచ్చితంగా ఒక దేవుడైయుండెను. ఏలయనగా అతడు ఒక దేవుని కుమారుడైయుండి, దేవుని పోలికచొప్పున చేయబడెను, పిదప దేవుడు కలిగియున్న సమస్తానికి అతడు వారసుడైయుండెను. మరియు మానవునికి ఒక రాజ్యము ఇవ్వబడెను, మరియు ఆ రాజ్యము భూమియైయుండెను. "చేపల మీదను, ఆకాశ పక్షుల మీదను, మరియు ప్రతిదాని మీదను నీకు అధికారమున్నది." అతడు కేవలం పలికేవాడు, ప్రతీది అతనికి లోబడినది, ఎందుకనగా అతడు, తనలో తానే ఒక—ఒక దేవుడైయుండెను; విశ్వానికైన దేవుడు కాదు, అయితే నా భావము...భూమ్యాకాశములకు దేవుడు కాదు.

అయితే అతని రాజ్యములో అతడు ఒక——ఒక పరిపాలకుడైయుండెను. అతడు ఒక రాజు, ఒక రాజ-పాలకుడు. అది మానవుడు. మరియు ఇప్పుడు కూడా, తన పడిపోయిన స్థితిలో కూడా, అతడింకను ఆ రూపమును కలిగియున్నాడు.

35 ఇప్పుడు, ఈ మధ్యనే, వారు సంకరము, మరియు మొదలగునవి చేయుటకు ప్రయత్నించుచు, మరియు ఇట్లు చెప్పుచున్నారు, "మానవుడు చిన్న జంతువుల నుండి వచ్చాడు, మరియు——మరియు పరిణామము ద్వారా తనను తాను అభివృద్ధి చేసుకున్నాడు." మంచిది, చూడండి, వారి స్వంత సిద్ధాంతాన్నే వారు తప్పు అని నిరూపించే వరకు విజ్ఞానశాస్త్రముతో, వారు సమయం వృధా చేయుచుండిరి.

36 దేనినైనా మీరు సంకరము చేసి మరియు అది హెచ్చునట్లు చేయలేరు. అది వెంటనే వెనక్కు పడిపోతుంది. అది అవ్వజాలదు. సంకరజాతి మొక్కజొన్న, లేక అదేదైనా, తిరిగి దానినది ఉత్పత్తి చేయలేదు. లేదా నిన్న నేను చెప్పుచున్న రీతిగా, ఆ——ఆ——ఆ గాడిద మరియు ఆడ గుర్రమును సంకరము చేయగా, అది ఒక కంచెర గాడిదను పుట్టిస్తుంది, అయితే ఆ కంచెర గాడిద మరొక కంచెర గాడిదను పుట్టించలేదు. ప్రారంభించుటకు, సరిగ్గా వెనుకకు వెళ్ళవలసినదే. ఎందుకనగా, దేవుడు ఇట్లు చెప్పియున్నాడు, "ప్రతి విత్తనము దాని జాతి ప్రకారము."

37 ఇప్పుడు, మనము నిర్మించబడినప్పుడు——మనము కలుగజేయబడినప్పుడు...మరియు ఈ మధ్యనే, మీ శరీరము వెలుగుతో నిండియున్నదని వారు కనుగొన్నారు. ఎక్స్-రే దానిని ఋజువు చేస్తుంది. ఎక్స్-రే ఎటువంటి స్వంత వెలుగును కలిగియుండదు. అది వాడుకొనునది మీ వెలుగునేయైయున్నది. మీరు నాలుగు కిరణాలతో జన్మించారు. కొంతకాలం తరువాత, అనగా ఇరవై, ఇరవై-ఐదుకి, ఒక కిరణము వెళ్ళిపోతుంది; మరియు ముప్పై-ఐదు, మరొకటి, లేక నలభైకి మరొకటి వెళ్ళిపోతుంది; మరియు చివరికు, మీరు అరవై-ఐదును దాటే సమయానికి, మీరు మీ ఆఖరి కిరణముపై జీవిస్తుంటారు. మరియు మీరు ఎక్స్-రే ను తీసుకొనే ప్రతిసారి, ఆ కిరణాలు తరిగిపోవునట్లు మీరు చేయుచున్నారు. ఆ కారణంచేతనే ఆ యంత్రములకు మీరు ఈ పిల్లల పాదములను ఆనించినప్పుడు, మీరు ఇక ఎంతమాత్రము కలిగియుండుటలేదు, ఎందుకనగా వారి చిన్న శరీరములో నుండి అది ఆ కిరణాలను తరిగిపోవునట్లు చేస్తుంది. మరియు అది మీలోనున్న ప్రకృతి వెలుగైయున్నది, మీరు దానితో, నిండుగా ఆ వెలుగు కణాలతో నిర్మించబడినారు. ఇప్పుడు, అది ప్రకృతి వెలుగైయున్నది.

38 అయితే దేవుడు ఒక భిన్నమైన వెలుగైయున్నాడు, మరి అయినను ఆయన వెలుగైయున్నాడు. ఇప్పుడు, దేవుడు వెలుగైయున్నాడని నేను చెప్పబోవుచున్నదానికి, అక్కడున్న ఆ పటము ఒక గొప్ప ఋజువైయున్నది. మరియు మనము దేవుని కుమారులుగా, దేవుని వెలుగులో నడుచుచున్నప్పుడు; దేవుడు ప్రకృతి సంబంధమైన వెలుగు కాడు, అయితే దేవుని వెలుగు మన శరీరములు, మన కణముల యొక్క ప్రకృతి వెలుగు గుండా, పనిచేస్తుంది. మరియు మనము...మనము ఖచ్చితంగా ఒక సమయమందు, దేవుని యొక్క నిజమైన, అసలైన కమారులమైయుంటిమి. అయితే పిదప పతనము జరిగినప్పుడు, మరియు అప్పుడు...

39 ఈ దినమున ఆత్మ ఫలమేదనగా ప్రేమ, సంతోషము, విశ్వాసము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, ఆశానిగ్రహము, అన్నియు సహజాతీతమైనవి. అది ఎటువంటి ఒక చోటుకి వచ్చినదంటే శరీరమంతయూ, కేవలం మెల్లగా...

40 సముద్రపు అడుగున మీరు కనుగొనే, ఒక సముద్రపు నాచువలెనున్నది. చాలా సార్లు, సముద్ర కార్మికులు, మరియు వారు ఈ సముద్రపు నాచు క్రిందకు వెళ్తారు. మరియు వారికి అది తెలిసే లోపే, వారు దాని నుండి బయటకు రాలేనంతగా వారు చుట్టివేయబడతారు.

41 సరి, మానవుడిని పాపము ఆ విధంగానే చేసినది. సంఘమును చల్లబారిన స్థితి ఆ విధంగానే చేసినది. కమ్యూనిస్టులు దేశమును ఆ విధంగానే చేసియున్నారు. అదెంతో మోసపూరితమైనది. మరియు పిదప మానవ శరీరములో, అది మనలను చుట్టివేసినది, సంఘశాఖల ద్వారా, విశ్వాసమును నిరాకరించుట ద్వారా, మరియు మొదలగువాటి ద్వారా; దేవుని యొక్క ఈ వెలుగును బయటకు నెట్టివేయుచున్నది, మరియు చూడండి, అది మనలో ఉన్న, ఉండవలసిన, దేవుని విశ్వాసము యొక్క గొప్ప శక్తి యొక్క కిరణాలను బయటకు నెట్టివేసినది. అవి ఆ కిరణాలన్నిటిని బయటకు నెట్టివేసినవి, ఎటువంటి ఒక స్థితికి అంటే, మనము కేవలం ఒక లాడ్జి వద్దకు వచ్చియున్నాము. మరియు—మరియు పిదప ఇప్పుడు సంఘము, లాడ్జి కంటెను హీన స్థితిలో ఉన్నది, ఎందుకనగా అది చీకటినంతా, బయటకు, నెట్టివేసినది, ఇంకా చివరకు ఇట్లు చెప్పుచున్నది, "అది జరుగదు." అవి, అనగా దేవుని యొక్క అధ్భుతములు, జరుగుతాయన్నదానిని నిరాకరించుచున్నారు.

42 మరి అయినను, మానవుడు, అతని లోపల ఎక్కడో, అతనిలో ఎక్కడో, అతడు కేవలం ఆ కొద్దిపాటిదానిని...ఒక మీట వలె, నేను దానిని ఉదహరించినట్లున్నది. ఒక మనిషి రక్షించబడినప్పుడు, అతనిలో ఆ భాగం మట్టుకు దేవుడైయున్నాడు. అతడు తప్పైనదానిని చేయుటను ఆపివేయునట్లు చేయుటకు, లోపలికి వచ్చునది ఆ చిన్న వెలుగైయున్నది. ఇప్పుడు, మీరు సమస్తమైన దుష్టత్వమును, అసూయను, కలహమును మరియు అవిశ్వాసమును బయటకు తీసివేయగలిగితే, ఆ చిన్న మీట-వంటి దేవుని వెలుగు మరియు శక్తి పెరుగుతూ, పెరుగుతూ, పెరుగుతూ, పెరిగిపోయి, అవిశ్వాసాన్ని బయటకు తరుముతుంది. మరియు శరీర సంబంధమైన సాధకమును గూర్చిన బోధనల వలన—వలన మీరు దానిని చేయలేరు. పరిశుద్ధాత్మ మీలో కదలాడునట్టి ఒక పరిశుద్ధపరచబడిన, సమర్పణ జీవితం ద్వారా మీరు దానిని చేస్తారు. ఈ మధ్యనే, ఒక చోట, నేను దానిని కొంత పట్టుకున్నాను.

43 ఇక్కడున్న మీలో కొంతమంది, ఆ ఉదయం ఎలైజ్ పెర్రీ మృతులలో నుండి లేపబడినది ఎంతమందికి జ్ఞాపకమున్నది? ఇక్కడ పత్రికలో మీరు చాలాసార్లు, చూసియున్నారు. సహోదరీ విల్సన్, వారు, చేయి ఎత్తడం నేను చూస్తున్నాను. ఆ వ్యక్తి చనిపోయినప్పుడు నేను అక్కడ నిలబడియున్నాను. అతడు ఇప్పుడు సరిగ్గా ఇక్కడ జీవిస్తున్నాడు, అప్పుడప్పుడు ఆలయానికి వచ్చి, సాక్ష్యమిస్తుంటాడు.

44 చాలా గంటలు, అతడు చనిపోయేయున్నాడు. అతడు ఊపిరితిత్తుల రక్తస్రావంతో మరణించాడు, మరియు అతడు మొత్తం రక్తముతోనుండెను.

మరియు నేను నడుచుకుంటూ వెళ్ళాను. ఆ రోజుల్లో, నేను కేవలం ఒక యౌవన బోధకుడను. మరియు సహోదరి జాక్సన్ ఇక్కడ సంఘ సభ్యురాలిగా ఉండియుండెను. మరియు—మరియు ఒక మెథడిస్టు బోధకుని భార్య, అతని పేరు ఏమిటో ఇప్పుడు నేను మర్చిపోయాను. షాఫినర్, సహోదరుడు షాఫినర్ మరియు సహోదరి షాఫినర్. వారు వైస్ హార్ట్స్ వారికి బంధువులైయున్నారు. మరియు వారు మరియు ఆమె ఆ పడక ప్రక్కన నిలబడియున్నది. మరియు నేను అక్కడనుండి వెళ్ళడం ప్రారంభించాను. అతడు మరణించిన చోట, అతడంతా రక్తమయమైపోయి ఉన్నాడు. అతని కళ్ళు వెనుకకు తిరిగిపోయినవి, అతని గొంతుక ఉబ్బిపోయినది. అతని తల మీదుగా వారు ఒక దుప్పటిని కప్పివేసారు. మరియు అతని భార్య అక్కడ ఉన్నది, వారు ఏడ్చుచు, తమ ప్రియులను పిలచుటకు, చిరునామాల కొరకు ప్రయత్నించుచుండిరి.

45 మరియు నేను పడకయొద్ద నుండి నడిచివెళ్ళడం ప్రారంభించాను, మరియు ఎవరో తమ చెయ్యిని నాపై వేసినట్లు నాకు అనిపించినది. అది సహోదరి షాఫినర్ అని నేను అనుకున్నాను. మరియు నేను తిరిగినప్పుడు, నా చుట్టూ ఎవ్వరూ లేరు. మరియు నేను ప్రారంభించాను...నేను వెనుకకు తిరిగినప్పుడు, అది నన్ను విడిచిపెట్టినది.

46 మరియు సహోదరుడు ఎలైజ్ చనిపోయి, అక్కడ ఉండియున్నాడు. మేము చాలా మంచి స్నేహితులుగా ఉండేవారము, మేము నదిలో చేపలు పట్టాము, మీకు తెలుసా, మేము కలిసి ఎంతో చేసియున్నాము. మరియు అతడు ఇక్కడ, రైలురోడ్డు వద్ద, స్పైడరు వాహనాన్ని నడుపుతూ గాయపడ్డాడు. అది లోపల, అతని ఊపిరితిత్తులను నుజ్జుగా చేసినది. అతనికి రక్తం కారుచుండెను. రక్తస్త్రావం జరిగి మరియు దాని ద్వారా టీబి వచ్చి, అతడు మరణించాడు.

47 నేను ఈ వైపుగా కదలి వెళ్ళడం ప్రారంభించాను, అప్పుడు నేను మరలా ఆ హస్తము యొక్క స్పర్శను పొందాను. నేను వెనుకకు తిరిగాను, అది నా మీద నుండి పోలేదు.

48 మరియు నేనేమి చేస్తున్నానో నేను ఎరుగకముందే, అతని పెదవులపై నా పెదవులు పెట్టి, నేను ఆ మనుష్యుని పైన పడుకొనియున్నాను. నేను అతని వలెనే రక్తమయమైపోయి ఉన్నాను, ఆ మనుష్యునిపై పడుకొని, దేవునికి మొరపెట్టుచున్నాను. మరియు నా చెవి ప్రక్కగా, ఏదో వచ్చుచున్నట్లు నాకు అనిపించినది. అది అతని చేయియైయున్నది.

49 అతడు సరిగ్గా ఇక్కడే నిలబడి దానిని గూర్చి సాక్ష్యమిచ్చుట మీరు వినియున్నారు. చూశారా? ఏ విధంగా అతడు...మరియు అతడు తిరిగి జీవమును పొందుకున్నాడు. మరది సుమారు ఇరవై-ఐదు, లేదా బహుశా ముప్పై సంవత్సరాల క్రితం జరిగినది. ఈనాడు, సరిగ్గా ఇక్కడే ఆ మూలన, జీవిస్తున్నాడు. మరియు ఈ మధ్యనే అతడు ఇక్కడకు వచ్చి, సంఘములో దానిని గూర్చి సాక్ష్యమిచ్చుచుండెను.

50 ఇప్పుడు, ఒకసారి, కెనడా వారు ఫోను చేసి తెలుసుకొనగోరినది, అదేయైయున్నది. నేను మొదట నా కూటములను ప్రారంభించినపుడు, కెనడాలో నేను దాని గూర్చి సాక్ష్యమిచ్చాను. వారు అంత్యక్రియలు చేయువాడైన శ్రీ.

కూట్స్ కు ఫోను చేసి, చనిపోయిన ఒక వ్యక్తి, చావడిలో తిరిగి లేపబడియున్నాడా, అని అడిగారు. నేను ఇంకనూ ఆ పేపర్ కట్టింగులను, కలిగియున్నాను.

వారు అన్నారు, "ఎన్నో అద్భుతాలు జరుగుటను గూర్చి మేము వినియున్నాము," మిస్టర్. కూట్స్ ఇట్లు చెప్పాడు. ఇట్లన్నాడు, "మిస్టర్. బ్రెన్హామ్ నా వ్యక్తిగత స్నేహితుడు, మరియు అన్ని విధములైన కార్యములు జరిగియున్నవి. అయితే చనిపోయినవారిలో నుండి ఎవరైనా తిరిగి లేపబడినట్టు నమోదైనదేదియు మా వద్ద, ప్రత్యేకించి ఈ సమాధి చావడిలో లేదు."

51 కెనడా వారు దానిని అపార్థం చేసుకున్నారు. మరియు మరునాడు...మై, పత్రికలో వ్రాయబడినది. అతడు చెప్పాడు, "ప్రతిచోట నుండి వందల కొలది ప్రజలు ఫోను చేశారు." మరియు అక్కడ సహోదరుడు పెర్రీ, స్వయంగా తానే, తన శరీరము యొక్క పునరుత్థానము గూర్చి సాక్ష్యమిస్తూ, మరియు పత్రికలో అతడు ప్రచురించిన ఆ——ఆ విషయమును వ్యతిరేకించుచుండెను. మరియు కావున అది అక్కడ కాదని గ్రహించబడినది. అతడు ఎక్కడైతే చనిపోయాడో, అక్కడ తన ఇంటిలోనే అది జరిగినది. అప్పటికి ఇంకా, వారు అతణ్ణి సమాధి చావడి యొద్దకు తీసుకొని వెళ్ళలేదు.

52 పిదప గత రాత్రి నేను, ఎక్కడైతే ఐరేనియస్, లేదా పరిశుద్ధ మార్టిన్, అని నేను నమ్ముచున్నాను, ఉరితీయబడిన, తన స్నేహితుని మీద అతడు చాచుకొని పరుండెనని చదివాను. ఇప్పుడు అది చరిత్ర. మరియు అతనిపై ఒక గంటసేపు పడుకొనియున్నాడు, మరియు ఆ మనుష్యుడు బ్రతికాడు.

53 మరియు ఒక చనిపోయిన బిడ్డ యొక్క శరీరముపై ఏలీయా తన శరీరమును పరుండబెట్టగా, అది బ్రతుకుటను బైబిలు గ్రంథములో నేను చూసియున్నాను.

54 ఫిన్లాండ్ లోని చిన్న అబ్బాయిని గూర్చి నేను తలంచుచున్నాను, అతడు, అక్కడ చనిపోయి పడియున్నాడు, దారి ప్రక్కన పడియున్నాడు.

55 పిదప, ఇంకా, సుమారు రెండు నెలల క్రితం, అది జీన్ అని నేను నమ్ముచున్నాను, న్యూస్ వీక్ పత్రికలో; అది వారు, "దైవిక స్వస్థకులు" అని పిలుచునట్టివారిని లండనులో అనుమతించారు అని ఉన్నది. మరియు వారిని వెళ్ళి, రోగుల కొరకు ప్రార్థన చేయనిచ్చారు. మరియు అక్కడ వైద్యము ద్వారా జరిగినదాని కంటెను ఎనభై శాతం ఎక్కువ స్వస్థత జరిగినది. అది రోగులకొరకైన ఆ ప్రార్థన వలనైయున్నది.

56 *రీడర్స్ డైజెస్ట్* పత్రిక దానిని ప్రచురించినది. మరియు వారు, ఇక్కడ అమెరికాలో, అది మనకు ఇక్కడ వ్రాయబడియున్నది, మరియు *రీడర్స్ డైజెస్ట్* పత్రికలో, దైవిక స్వస్థతను గూర్చి వారు పరీక్షించిన దానిని వ్రాసారు. రోగుల కొరకు ప్రార్థించిన ఒక సహోదరుణ్ణి వారు తీసుకున్నారు, మరియు ఒక రోగిని తీసుకొని, మరియు అతని చేత ఈ రోగికి ప్రార్థన చేయించారు. మరియు పిదప ఒక సీసపు రేకును పెట్టారు. సీసపు రేకు ఆ కిరణమును ప్రతిబింబిస్తుందని, ఎవరికైనా తెలిసినదే. ఈ మనుష్యునికి, మరియు ప్రార్థన చేయుచున్న, ఆ సహోదరునికి, అతని చేయికి మధ్యన, పెట్టారు. మరియు దానిని *ఈ* విధంగా ఉంచి, మరియు ఎక్స-రేని తీసారు. మరియు ఆ మనిష్యుని చేతి నుండి, అతని చేతినుండి

వచ్చి, ఆ మరొక మనిషిలోనికి వెళ్ళుచున్న ఒక కిరణము యొక్క దృశ్యమైన ప్రతిబింబమును చూపించినది.

57 "వారు రోగులమీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందుదురు," అని దేవుడు చెప్పినప్పుడు దాని భావమేమిటో ఆయన ఎరిగియున్నాడు.

58 ఈ మనుషుడు, ఒక రోగిపై, చేతులుంచుట, మరియు ఆ యాంత్రిక ఎక్స్-రే (ఓ దేవా!) ఈ మనుష్యుని చేతులోనుండి వెలుగు వచ్చుటను చూపించుచున్నది. దైవిక స్వస్థత అనేది ఏదియు లేదని చెప్పేంత బుద్ధిహీనులుగా, ప్రజలు ఎట్లు ఉండగలరు? అంతెందుకు, చివరకు యాంత్రిక పరికరములు, విజ్ఞాన శాస్త్రము చేసిన ఆ—ఆ యంత్రములు, ఒక—ఒక...(ఏమిటి?) "దైవిక స్వస్థత, మరియు దేవుని శక్తి అనేది లేనే లేదు" అని, ఈ సంఘములు చెప్పుచున్నదానికి, వారి స్వంత తలంపులకు ఒక గద్దింపైయున్నది.

59 చికాగోలోని మనుష్యుని సంగతి ఏమిటి? నన్ను, ఆ మీటరు ఎదుట ఉంచి, ఆ విధంగా చేయుచు, మరియు అది, ఆ ముల్లు ఎట్లు ఒక అబద్ధపు పరిశోధనా పరికరమువలె, దానిని గూర్చి నమోదు చేయునో చెప్తూ ఉండెను. చూశారా?

60 మరియు మరణించుచు, పడియున్న ఆ స్త్రీపై, ఆ పరీక్ష చేయబడినది. ఒక రేడియో వార్తను ప్రపంచమంతటికి నలభై సార్లు పంపుటకు చాలినంత శక్తితో, అది ఆ ముల్లును సైతం తిరిగిపోవునట్లు చేసినది, మరియు ఆ యంత్రము పనిచేయకుండునట్లు చేసినది. ఆ భక్తురాలు, చనిపోవుచు, తన ఒప్పుకోలును చేయుచుండెను. దుష్టుడైన ఒక వ్యక్తి, చనిపోవుచుండగా వాని పైన పెట్టిరి; మరియు అట్లు చేసినప్పుడు, అది ఆ ముల్లును మరొక వైపుకు విసిరినది, దాదాపు ఆ యంత్రాన్ని పనిచేయకుండునట్లు చేసేంతగా, అది ఈ విధంగా ఇంకో వైపునకు విసిరినది. ఆ—ఆ నాస్తికుడు, ఇట్లన్నాడు, "ఒక దేవుడు ఉన్నయెడల, ఆయన శ్రేష్టమైన ఒక మంచి హృదయముగలవాడైన యెడల, ఆయన స్తుతుల నిమిత్తము, దానిని వేరేవైపుకు విసురుటకు చాలినంత శక్తిని ఆ యంత్రములోనికి పంపించును, ఆ శక్తిని కలుగజేయుచు, ఆ స్త్రీలో ఏదో ఉన్నది. మరియు ఒక చెడ్డ పురుషుని పైన ఉంచినప్పుడైతే, అది వెనుకకు మరొక వైపునకు దానిని నెట్టివేయుచున్నది," ఇట్లన్నాడు, "దేవా, ఒక పాపినైన, నన్ను కనికరించుము," మరియు క్రీస్తుకు అతడు తన హృదయాన్ని అర్పించుకున్నాడు. అది నిజము. ఎందుకు, విజ్ఞాన శాస్త్రము ఎరిగియున్నది.

61 మరియు ఏదో ఒక రోజు దేవుడు మీలో ఉన్నాడని, మీరు కనుగొనబోవుచున్నారు. చూశారా? దేవుడు, తానే, మానవునిలో ఉండుట. దేవుడు మనలో ఉండుట! ఓ, ఆ విషయాలకై దేవునికి నేనెంతగానో కృతజ్ఞతలు చెల్లించుచున్నాను, ఎంతో అద్భుతము!

62 ఇప్పుడు, ఆయన వాక్యమును సమీపించుటకుముందు, ఇప్పుడు మనము మన సమయమును తీసుకుందాము, ఎందుకనగా ఈ ఉదయం మనము రోగుల కొరకు ప్రార్థన చేయనైయున్నాము. మరియు నేను—నేను—నేను దానిని చెప్పియున్నాను.

63 మరియు రానున్న ఆదివారము మేమిక్కడ ఉంటామా అని ఒకరు అడుగుచుండిరి. మంచిది, అది...ఇంకను నాకు తెలియదు. వారు...

ప్రభువు దానిని బయలుపరిచేంతవరకు నాకు——నాకు తెలియదు. ప్రభువు అనుమతించినయెడల, బహుశా రానున్న ఆదివారము రాత్రి కావచ్చును. ఇక్కడున్న నా ప్రశస్త సహోదరుని యొద్ద నుండి ఈ ఉదయకాల ప్రసంగాలన్నిటినీ నేను తీసుకొనుచున్నాను. [సహోదరుడు నెవిల్ చెప్పుచున్నాడు, "ఆమేన్. మంచిది, సహోదరుడా."——సంపా.] రానున్న ఆదివారం రాత్రి, బహుశా, నేను ఇక్కడ ఉన్నయెడల, మరది, సాధారణంగా, నాకు ఒక పిలుపు వస్తే తప్ప నేను ఇక్కడే ఉంటాను, ప్రభువు చిత్తమైతే, నేను దీనిపై మాట్లాడగోరుచున్నాను: తూర్పున మేమాయన నక్షత్రమును చూచి ఆరాధింప వచ్చితిమి. చూడండి, కేవలం ఒక వర్తమానము, ఒక క్రిస్మస్ వర్తమానము.

64 మరియు ఇప్పుడు మనము ఆయనను, లేదా, ఆయన వాక్యమును సమీపించుటకుముందు, ప్రార్థన ద్వారా మనము ఆయనను సమీపించుదాము. ఒకవేళ...నిలబడగలిగిన వారంతా ఒక క్షణం, మనం లేచి నిలబడదాము.

65 మా పరలోకపు తండ్రీ, మేము అత్యంత సంతోషముగల ప్రజలమైయున్నాము, ఎంతగా అంటే మా——మా మానవ ప్రాణాలు దానిని కలిగియుండలేనంత ఆనందమును మేము పొందుచున్నాము. కొన్నిసార్లు మేము, కేకలువేసి, మరియు యేసుక్రీస్తు ద్వారా మా హృదయాలలోనున్న ఆనందాన్ని వెల్లడించవలసియున్నది; మరది మేమిప్పుడు జీవించు ఈ ఘడియలో, ప్రతీది అవి——అవియున్న గందరగోళములో ఉండగా, మరి అయిననూ నిశ్చయమైన ఒక పునాది ఉన్నదని తెలుసుకొనుటవలనై యున్నది.

66 మరియు గతంలో, వారి స్వంత యాంత్రిక పరికరముల ద్వారా, అసలు దేవుడు లేడని నిరూపించుటకు ప్రయత్నించిన తెలివిగల వ్యక్తులు, నేరుగా తిరిగి వచ్చి, మరియు దేవుని మహిమకై సాక్ష్య-మిచ్చిరి. నిజంగా, తాను "నిరపరాధ రక్తమును అప్పగించెను" అని స్వయంగా, యూదా చెప్పవలసియుండెను. ఆ రోమా శతాధిపతి ఇట్లన్నాడు, "ఆయన నిజముగా దేవుని కుమారుడు." ఆయన స్వంత శత్రువులే సాక్ష్యమివ్వవలసివచ్చెను. మరియు ఒక శాస్త్రీయ యుగము, దాని అంతమునకు వచ్చుటను చూచువరకు మేము జీవించియున్నాము. వారు ఇక ఎంతమాత్రము ముందుకు వెళ్ళలేరు. వారు, ఏ క్షణములోనైనా, ఒకరినొకరు ముక్కలుగా పేల్చుకొనబోవుచున్నారు. మరి అయినను నీవు లేవని ఋజువు చేయడానికి ప్రయత్నించుట కొరకు, వారు కనిపెట్టిన ఆ శాస్త్రీయ యంత్రములే, వెనుకకు తిరిగి మరియు నీ మహిమను గూర్చి సాక్ష్యమిచ్చెను. ప్రభువా, దానికై మేము నీకు ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించుచున్నాము! దేవుని వాక్యము ఎన్నడూ తప్పిపోదని, మేము, ఈ దినమున జ్ఞాపకము చేసుకొందుముగాక.

67 ప్రభువా, మాకు విశ్వాసమును అనుగ్రహించండి. దేవుని యొక్క శక్తి, మాలో ఉండుటను గూర్చి, మరియు మా కండరములన్నీ దేవుని యొక్క వెలుగైయుండుటను గూర్చి, మరియు అంధకారము మరియు పాపము, మా అంతరాత్మ యొక్క స్వేధరంధ్రాలను మూసివేసినదని, కొద్దిసేపటి క్రితం నేను చేసిన ఆ చిన్న కఠినమైన ఉచ్ఛరణవలె ఉన్నది. ఈ ఉదయం, విశ్వాసాన్ని మా యొక్క అంతరంగములలోకి జొప్పించుచు, పరిశుద్ధాత్మ మాలో వ్యాపించును గాక, తద్వారా మా సమస్త శరీర ప్రాణములు, దేవుని యొక్క శక్తితో పూర్తిగా నింపబడును

గాక, ఎంతగా అంటే యేసుక్రీస్తు తన సంఘములో జీవించుచున్నాడని జనులు చూచుదురుగాక. తండ్రీ, దానిని అనుగ్రహించుము.

68 మేము ఇప్పుడు సమస్తము నీకు అప్పజెప్పుకొనుచున్నాము, మరియు మీ అపొస్తలులలో ఒకరైన, ఘనమైన పరిశుద్ధ పౌలు ముందుగానే వ్రాసినవాటిని వివరించుటకు ప్రయత్నించుచు, మేమిప్పుడు చెప్పబోవుచున్న ఈ కొద్ది మాటలను, నీవు ఆశీర్వదించవలసిందిగా కోరుచున్నాము. మరియు తండ్రీ, పరిశుద్ధాత్మ దీనిని తీసుకొని, అది ప్రజల గుండెల్లో ఎదుగునట్లు చేయవలెననియు, మరియు రానున్న స్వస్థత కూడిక కొరకు విశ్వాసాన్ని అనుగ్రహించవలెననియు నేను ప్రార్థించుచున్నాను. యేసు నామమున మేము అడుగుచున్నాము. ఆమేన్.

కూర్చొనవచ్చును.

69 [ఒక సహోదరి భాషలలో మాట్లాడుచున్నది. టేపు పై ఖాళీ ఉన్నది. ఒక సహోదరుడు భాషలలో మాట్లాడుచున్నాడు. టేపు పై ఖాళీ ఉన్నది. ఒక సహోదరుడు అనువదించుచున్నాడు—సంపా.] ప్రభువుకు ధన్యవాదములు. ఆమేన్. దేవునికి స్తుతి కలుగునుగాక. [టేపు పై ఖాళీ ఉన్నది.]

70 దేవా, నీ మంచితనము మరియు నీ కనికరముకొరకై మేము నీకు ధన్యవాదములు చెల్లించుచున్నాము. నీ ప్రేమ మరియు శక్తిని ప్రత్యక్షపరచుటను బట్టి, నీవు మా యెడల చేసిన దానంతటికై మేము నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. నీవు మాకు ఇచ్చే ఆశీర్వాదములకు మేము అర్హులము కాము. నేను నిజంగా...వర్తమానము యొక్క ధ్వనిని బట్టి, అది బయలు వెళ్ళిన అదే వర్తమానమువలె ఉన్నది, మరియు నాశన ఘడియ సమీపముగా ఉన్నది గనుక, నిన్ను—నిన్ను వెదకుటకు పాపులను పిలచుచున్నట్లుగా అగుపించుచున్నది. మరియు తండ్రీవైన దేవా, జగత్తు పునాది వేయబడకముందే, దేవుని కుమారులుగా మరియు కుమార్తెలుగా ఉండుటకు నిర్ణయించబడిన ప్రజలను పిలచుటకు, ఇది నిజముగా పరిశుద్ధాత్మ మానవ పెదవుల ద్వారా అనువాదం ఇచ్చుటయే గాని, ఈ సంగతులను గూర్చి మాకేమియు తెలియదని, అర్థం చేసుకొనగలిగి, మరియు చాలా కాలంగా దానిని నిర్లక్ష్యం చేసిన, ఆ వ్యక్తి లేదా ఆ వ్యక్తులు, ఈ ఉదయం ఇక్కడ ఉండియున్నయెడల, మేము ప్రార్థించుచున్నాము. ప్రభువా, ఘడియ సమీపించెను గనుక, వారు నిన్ను ఎరుగుటకును మరియు ఆ దాగుచోటును కనుగొనుటకును, ఈ దినమున వారు వచ్చెదరు గాక. తండ్రీ, వర్తమానములో, మీదటికి నీకై మేము వేచియుండగా, దానిని అనుగ్రహించండి. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

71 ఇప్పుడు, ఆ విధముగా ఆ వర్తమానములు ఎలాగు వచ్చునో సరిగ్గా అర్థం కాని ఎవరైనా ఉన్నయెడల, రెండు వచ్చియున్నవి, అది ఒకరు దేనినో చెప్పుట తప్పిపోయినందున, మరొకరు దానిని పట్టుకొనియుండవచ్చును. ఏలయనగా, ఆ మరొకటి ఎంత కొద్దిగా, ఎంత చిన్నదిగా ఉన్నదో మీరు గమనించండి, ఆ వేరొకరు విడచిపెట్టినట్టి ఆ కొద్ది భాగమైయున్నది. అయితే ఆ అనువాదం వచ్చినప్పుడు, అదంతా ఒక్క వరసలోనే వచ్చినది, మీరు చూడండి, అది ఆ వర్తమానమును తెచ్చినది, పాపుల కొరకు ఒక పిలుపైయున్నది.

72 అది ఆ విధంగా ఉండును, నేను దేని గూర్చి మాట్లాడబోవుచున్నానో ఈ ప్రజలకు తెలియదు. అది ఎవరికీ తెలియదు, ఇప్పటి వరకు అది ఈ ప్రపంచములో ఏ ఒక్కరికీ తెలియదు, అయితే నేను మాట్లాడబోవునది సరిగ్గా దాని మీదనేయైయున్నది. చూశారా? అవును. ఇప్పుడు నాతోపాటు మొదటి కొరింథీ, 14వ అధ్యాయమునకు త్రిప్పండి. కేవలం——కేవలం మీలో నుండి సమస్త——సమస్త అవిశ్వాసమును తీసివేయుట మంచిది, తద్వారా పరిశుద్ధాత్మ లోపలికి వచ్చి మరియు తన మార్గమును తీసుకొని, మీకు తెలుసా, నేరుగా మీ కండరములగుండా కదలాడి, మరియు——మరియు నియంత్రిస్తాడు, మరియు——మరియు మీ జీవితాన్ని నియంత్రిస్తాడు.

73 ఇప్పుడు, లేఖనాలను వ్రాసుకొనుచున్న మీరు, గడిచిన దినమున, ఆ విధమైన బోధన, ఎంతో సహాయపడినదని, నేను గమనించాను, ఎంతగా అంటే, ఈ ఉదయము నేను మాట్లాడబోవు, లేఖనములు మరియు తదితరమైనవాటి గూర్చి మూడు లేదా నాలుగు పేజీలను ఇక్కడ కలిగియున్నాను, తద్వారా మీరు వాటిని వ్రాసుకొని, మరియు ఆ చోట్లలో గురుతులు పెట్టుకొనగలరు. మరియు నేను వాటిని మరచిపోకుండున్నట్లు నేను వాటిని ఇక్కడ గురుతులు పెట్టుకొనియున్నాను.

74 ఇప్పుడు మొదటి కొరింథీ 14వ అధ్యాయము, 1 నుండి 8 వచనాలు. ఇప్పుడు జాగ్రతగా వినండి.

*ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడి, ఆత్మ సంబంధమైన వరములను ఆశక్తితో అపేక్షించుడి, విశేషముగా మీరు ప్రవచనవరము అపేక్షించుడి.*

*ఎందుకనగా అన్యభాషతో మాటలాడువాడు మనుష్యులతో కాదు, దేవునితో మాటలాడుచున్నాడు: ఏలయనగా మనుష్యుడెవడును అతణ్ణి గ్రహింపడు; కానీ, అతని ఆత్మ, అతడు ఆత్మలో మర్మములను పలుకుచున్నాడు.*

*అయితే ప్రవచించువాడు క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు, ఆదరణయు కలుగునట్లు మనుష్యులతో మాటలాడుచున్నాడు.*

*అన్యభాషతో మాటలాడువాడు తనకే క్షేమాభివృద్ధి కలుగజేసికొనును గాని; ప్రవచించువాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును.*

*మీరందరు భాషలతో మాటలాడవలెనని కోరుచున్నాను గాని,... మీరు ప్రవచింపవలెనని మరి విశేషముగా కోరుచున్నాను: సంఘము క్షేమాభివృద్ధి పొందునిమిత్తము భాషలతో మాటలాడువాడు అర్థము చెప్పితేనేగాని, వానికంటే ప్రవచించువాడే శ్రేష్ఠుడు.*

*ఇప్పుడు, సహోదరులారా, ఆలోచించుడి భాషలతో మాటలాడుచు, నేను మీయొద్దకు వచ్చి...సత్యమును బయలుపరచవలెననియైనను ఒక జ్ఞానోపదేశము చేయవలెననియైనను ప్రవచింపవలెననియైనను, బోధింపవలెననియైనను మీతో మాటలాడకపోయిన యెడల, నావలన మీకు ప్రయోజనమేమి?*

*పిల్లనగ్రోవి గాని ఒక వీణ గాని, నిర్జీవ వస్తువులు నాదము ఇచ్చునప్పుడు, స్వరములలో భేదము కలుగజేయనియెడల, ఊదినదేదో మీటినదేదో యేలాగు తెలియును?*

*మరియు బూర స్పష్టముకాని ధ్వని ఇచ్చునప్పుడు, యుద్ధమునకెవడు సిద్ధపడును?*

75 ఇప్పుడు మీరు ఇంటికి వెళ్ళిన తరువాత, అక్కడున్న ఆ అధ్యాయమంతటినీ, మీరు చదవాలని నేను కోరుచున్నాను, ఎందుకనగా దానిలో చాలా వచనములు కలవు, ఈ అధ్యాయములో నలభై వచనములు ఉన్నవి. మరియు మీరు—మీరు ఇంటికి వెళ్ళిన తరువాత దానిని చదువవలెనని నేను కోరుచున్నాను. అది వరములను వివరించును.

76 ఇప్పుడు ఈ ఉదయము నేను దీనిని ఒక పాఠ్యాంశముగా పిలచినట్లయితే, నా-..నేను దీనిని ఇట్లు చెప్పగోరుదును, అదేమనగా: *స్పష్టముకాని ధ్వని.*

77 ఇప్పుడు, పౌలు ఇక్కడ భాషలలో మాట్లాడుటను గూర్చి—గూర్చి, చెప్పుచున్నాడు. అనువాదకుడు లేనియడల, కొద్దిసేపటి క్రితం ఆ ప్రజలు ఏమి చెప్పారో ఎవరు తెలుసుకొనగలరు? వారు తెలుసుకొనలేరు. అయితే అతడు కేవలం దేవునితో మాట్లాడుచున్నాడు. నిశ్చయముగా అతని ఆత్మ వాక్యమును వెల్లడించుచున్నది—వెల్లడించుచున్నది, అతడు దివ్యముగానున్నాడు, అది అతనిని మాత్రమే ఆశీర్వదించును. అతడు చెప్పాడు, "అతడు తనకే క్షేమాభివృద్ధి కలుగజేసుకొనును," ఎందుకనగా అతని ద్వారా దేవుడు మాట్లాడుచున్నాడనే ఒక ఆదరణ అతనికి ఉన్నది. అయితే దానితోపాటు, ఒక అనువాదకుడు వచ్చినయెడల, చూడండి, దాని వెంబడి ఒక అనువాదకుడు వచ్చినయెడల; అప్పుడు అది అతనికి మాత్రమే క్షేమాభివృద్ధి కలుగజేయుట కాదు గాని, అది—అది సంఘమంతటికి క్షేమాభివృధి కలుగజేస్తుంది, దాని ద్వారా, ప్రతియొక్కరికి ప్రభువు యొక్క వాక్యమును ఇస్తుంది.

78 ఇప్పుడు వారు ఇట్లన్నారు, "ఒక ప్రవక్త ఉన్నయెడల, అప్పుడు, ఆ ప్రవక్త సంఘమంతటితో మాట్లాడును," అది ఒక-..ఒక ప్రవక్త, అదేమిటి? ప్రజలకు ఇచ్చుటకై, వాక్యము యొక్క ప్రత్యక్షతను కలిగియుండి, దైవ వాక్యమును దైవీకముగా ప్రత్యక్షపరచువాడు. అప్పుడు అది అందరికి క్షేమాభివృద్ధి కలుగజేస్తుంది. చూశారా?

79 ఇప్పుడు, భాషలలో మాట్లాడువాడు, భాషలలో మాట్లాడగలడు. మరియు అక్కడ ఒక అనువాదకుడు ఉంటే తప్ప, సంఘములో ఎవరైనను భాషలలో మాట్లాడుట అన్నది, నిషేదించబడటం కూడా, జరిగినది. కావున ఆ కారణంచేతనే భాషలతో మాట్లాడుటకు మనకు ఇక్కడ అనుమతించబడియున్నది, ఎందుకనగా, సరిగ్గా ఇప్పుడు సంఘములో, ముగ్గురు లేదా నలుగురు అనువాదకులను మనము కలిగియున్నాము, సరిగ్గా ఇప్పుడు, సరిగ్గా ఇక్కడ ఈ సంఘములో, అన్యభాషలకు అర్థం చెప్పువారు ఉన్నారు. మరియు కావున, అనువాదకుడు లేనియెడల, అప్పుడు సంఘములో వారిని మాట్లాడుటకు మనము అనుమతించము. ఎలాగైనను, వారు ఇంటి వద్ద ప్రార్థన చేసుకొనుచున్నప్పుడు, వారు తమకే క్షేమాభివృద్ధి కలుగజేసుకొనుచున్నారు, ఎందుకనగా ఆత్మ వారిపైన ఉన్నది,

వారు ప్రయత్నించునంతవరకు...వాస్తవానికి మీరు గ్రహించగలిగేదే తాము చెప్పుచున్నామని ప్రజలు అనుకుంటారు, కానీ వారు ఏమి చెప్పుచున్నారో వారికి తెలియదు. వారు, కేవలం నిలబడి మరియు ఏదో ఒకటి చెప్పుటను ప్రారంభిస్తారు, దానిని వారు అసలు ఆపలేరు. అది అలాగే—అలాగే ప్రవహిస్తూ ఉంటుంది. మరియు మీరు గ్రహించేదే వారు మాట్లాడుచున్నారని వారు అనుకుంటారు. అది ఒక—ఒక ఉప మనసాక్షి స్థితియైయున్నది.

80 సరిగ్గా వేదిక పైన ఉన్నప్పటి వలె ఉన్నది, ఈ రోజు, వివేచనలు వచ్చినప్పుడు మీరు గమనిస్తారు. నా జీవితంలో నేను ఎన్నడూ చూడనటువంటి, చాలా మంది ప్రజలు ఇక్కడున్నారు. పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు దానిని గమనించండి, ప్రజలలోకి వెళ్ళుట ప్రారంభించి మరియు వారు ఎవరన్నది, లేదా వారు ఎక్కడనుండి వచ్చారన్నది, ఏమి జరిగెనన్నది, మరియు వారు ఏ వ్యాధిని కలిగియున్నారన్నది, దానంతటిని ఆ ప్రజలకు చెప్తుంది. చూశారా? అదేమిటి? “అది దేవుని యొక్క వాక్యము, రెండు-అంచులు గల ఖడ్గము కంటే వాడిగాయుండి, ఎముకల యొక్క మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, మరియు హృదయము యొక్క తలంపులను ఆలోచనలు వివేచించునట్టి దేవుని యొక్క వాక్యమైయున్నది.” చూశారా? చూశారా? అది దేవుని యొక్క వాక్యమైయున్నది.

81 ఇప్పుడు, పౌలు ఇట్లు చెప్పెను, “అనువాదకుడు లేకుండా, మీరందరూ భాషలతో మాట్లాడినయెడల, ఉపదేశం పొందనివాడు లోపలికి వచ్చి, ఇట్లు చెప్తాడు, ‘వారు వెర్రివారు, పిచ్చివారు.’” పిచ్చి అను పదమునకు “వెర్రితనము” అని అర్థం. “మరియు ఇప్పుడు ఇట్లంటారు, ‘వారు పిచ్చివారు.’ అయితే ప్రవచనము చెప్పగలిగి మరియు హృదయముల యొక్క రహస్యాలను బయలుపరచగలవారు ఒకరు ఉన్నయెడల, అప్పుడు ప్రతియొక్కరు సాగిలపడి, ఇట్లు చెప్తారు, ‘దేవుడు వారి మధ్యలో ఉన్నాడు.’”

82 ఇప్పుడు, “అనువాదకుడు ఉన్నయెడల.” ఒక అన్యభాషకు, వచ్చిన అనువాదం, ఒక ప్రవచనమైయున్నది. చూడండి, స్వయంగా, అదొక ప్రవచనమైయున్నది, ఎందుకనగా పరిశుద్ధాత్మ మాట్లాడుచున్నాడు మరియు అది అనువాదమును ఇచ్చును. అది ఫలానా ప్రజలకు ఫలానా సంగతులు చేయమని చెప్పును, మరియు—మరియు ప్రతీది చెప్పును. మరియు ప్రతియొక్కరికి అది మిమ్మల్ని తాకినప్పుడు మీకు తెలుస్తుంది, అది ఎవరితో మాట్లాడుచున్నదో మీకు తెలియును.

83 మరియు కావున అది—అది కేవలం...అది మానవమాత్రులు కాదు గాని, అది తన కార్యమును చేయుచూ మానవులలోనున్న దేవుడే అని—అని చూచుట బాగున్నది. అందుకై, ప్రభువునకు మనము నిశ్చయంగా కృతజ్ఞతలు చెల్లించుచున్నాము.

84 మరియు అది ఇతర స్థలములలోనికి, సంఘాలలోనికి వచ్చుట ప్రారంభమగుటను నేను గమనించాను. చార్లెస్ ఫుల్లర్. పాత-కాలపు ఉజ్జీవ ఘడియ గూర్చి ఎంతమంది విన్నారు? గొప్ప వ్యక్తి, ఈ మధ్యనే, అతడు చెప్పాడు, అతడు ఇట్లన్నాడు, “భాషలలో మాట్లాడుటను, అనువాదము చెప్పుటను, సరిగ్గా మనమిక్కడ కలిగియున్నాము.” సరిగ్గా అక్కడ లాంగ్ బీచ్ వద్దనైయున్నది. మరియు అది నిజము. సరిగ్గా అక్కడే, చాలా సార్లు నేను అతనితో కూడా

బోధించాను. కావున వారికి అనువాదము ఉన్నది, మరియు ప్రతియొక్కరిని నిశ్శబ్దంగా కూర్చుండబెడతారు.

85 చూడండి, దానిలోని విషయమేదనగా, మనము ఆ వరములను గౌరవించుటలేదు. మరియు పిదప కొన్నిసార్లు ఒక వరము క్రమము తప్పినయెడల మీరు దానిని గద్దించవలసియున్నది. అది—అది...చూడండి, అది—అది సాతానుడు వారిని అతిగా ప్రవర్తించునట్లు చేయడమైయున్నది. వాడు సత్యమును మీ నుండి దాచలేనియెడల, వాడు అదే సత్యమును తీసుకొని మరియు దానితో మీరు అతిగా ప్రవర్తించునట్లు చేస్తాడు. చూశారా? అది నిజం. దానిలో నుండి వాడు ఒక మూఢభక్తిని తయారుచేస్తాడు. చూశారా?

86 ఇప్పుడు, ఇక్కడ, మేము దానిని క్రమములో ఉంచుటకు ప్రయత్నిస్తాము. అనేక సంవత్సరాల తరువాత, మొదటి సారి, మరలా అది—అది మన సంఘములో కదలడం ప్రారంభమైనది. కావున దానిని వారు ఎరుగునట్లుగా, మేము దానిని క్రమములో ఉంచుతాము. ఇప్పుడు, అనేక సార్లు, సరిగ్గా ఇప్పటి వలెనే, సరిగ్గా ఇప్పుడు భాషలలో మాట్లాడవలెనని ఎవరికైనా అనిపించవచ్చును, చూడండి, అయితే, వారు మౌనంగా ఉండవలసియున్నది. చూశారా? నేను... ఇప్పుడు వాక్యము నా యొద్ద ఉన్నది. చూశారా? చూశారా? చూశారా? మరియు పిదప ఇదంతా ముగిసిన తరువాత, మరియు వేదిక పిలుపు లేదా అదేమైనను, ఇది ఇక్కడ ముగుసిన తరువాత, అప్పుడు ఒక వర్తమానం బయలు వెళ్ళవచ్చును, మీరు చూడండి. మాట్లాడువాడు, ఈ సమయానికి ముందే భాషలలో మాట్లాడవచ్చును.

87 ఇప్పుడు అది అలాగే కొనసాగుచూ, మరియు వరములు వచ్చుచున్నయెడల, అప్పుడు వారు కలుసుకొనుటకు మేము ఒక ప్రత్యేక సమయమును కలిగియుండెదము. మరియు సంఘము ఆరంభమగుటకు కొన్ని గంటలకు ముందే, వారు కూడుకుంటారు, మరియు కూర్చొని, మరియు ప్రవచిస్తూ, మరియు భాషలతో మాట్లాడుతారు. మరియు ఆ సందేశాలను వ్రాసి, మరియు సరిగ్గా ఇక్కడ వేదిక మీద వాటిని పెడతారు.

88 మరియు సంఘకాపరి వచ్చినప్పుడు, అతడు నేరుగా వచ్చి, మరియు ఇట్లు చెప్తాడు, "**ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు.** ఇక్కడ రైలురోడ్డు పట్టాల ప్రక్కన నివాసముంటున్న సహోదరుడు జోన్స్, కదలిపోవలెను, ఎందుకనగా ఎల్లుండి, ఒక కారు, ఆ పట్టాల మీదనుండి పడి అతని ఇంటిని ధ్వంసం చేయనున్నది. ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. ఈ ఉదయం ఫలానా-మరియు-ఫలానా పేరుతో, ఒక స్త్రీ ఇక్కడ ఉండబోవుచున్నది. ఆమె ఒక ఫలానా-ఫలానా స్థలము నుండి వస్తుంది. మరియు ఆమె ఒక బాలికగా ఉన్నప్పుడు ఆమె దేనినో దొంగిలించినది. సహోదరుడు బ్రెన్హామ్ లేక సహోదరుడు నెవిల్, అది ఎవరైనను, ఆమెపై చేతులుంచుతారు, ఆమె తన తప్పును ఒప్పుకొని మరియు దానిని సరిచేసుకున్న తరువాత, ఆమె స్వస్థత పొందుకుంటుంది. ఆమె పేరు ఫలానా-మరియు-ఫలానా." చూశారా? మరియు ఆ సంఘకాపరి, అది, ఆ కూటము ప్రారంభం అవ్వడానికి ముందే వీటిని చదువుతాడు. అది సరియే. చూశారా?

89 ఇప్పుడు అది మన మధ్యన, ఒక శిశువు రూపములో ఉన్నది. చూశారా? అది ఒక శిశువు రూపములో ఉన్నది. పిదప, మీరు చూడండి, ఎటువంటి పొరపాటు జరగదు. చూశారా? చూశారా? దయ్యం లోపలకు వచ్చి మరియు శరీరంలో

ప్రారంభిస్తాడు, పిదప, వాడు, సంఘమంతటిని అలా ముక్కలుగా చీల్చివేస్తాడు, చూడండి, కేవలం మూఢభక్తిలోనికి తీసుకువెళ్ళి, ఏ సమయంలోనైనా అలా కొనసాగిస్తాడు, మీరు చూడండి. అయితే సంఘము క్రమములో ఉన్నది. చూశారా?

90 మరియు ఇప్పుడు——మరియు ఇప్పుడు వరమును కలిగియున్న ఒక——ఒక వ్యక్తి, లేఖనము ద్వారా గద్దించబడినప్పుడు, మరియు——మరియు వారు దానిని ఖండించినయెడల, అది దేవుని యొక్క వరము కాదని అది చూపించుచున్నది. ఎందుకనగా, దేవుని యొక్క ఏ వరమైనా వాక్యమును గౌరవిస్తుంది. హహ్? అహ్-హహ్.

91 ఆ కారణం చేతనే దైవిక స్పష్టత అది ఉన్నరీతిగా యున్నది. చూశారా? వాక్యమును గౌరవించేది పరిశుద్ధాత్మయైయున్నది, ఆ పరిశుద్ధాత్మ, యేసుక్రీస్తు నామమున బాప్తీస్మమును గౌరవిస్తాడు. మీలోనున్న పరిశుద్ధాత్మ ఈ వాక్యమును గౌరవిస్తాడు, ఎందుకనగా స్వయంగా ఆయనే, దీనిని వ్రాశాడు, చూడండి, మరియు ఆయన మీలో ఉన్నాడు. అది ఇక్కడ ఏ చోట వ్రాయబడినప్పటికినీ ఆ వాక్యమును ఘనపరచునది, అది మీలోనున్న దేవుని యొక్క వెలుగైయున్నది. ప్రవక్తల ఆత్మలు (అనగా ప్రవచించువారు, వరములు) ప్రవక్తల స్వాధీనములో ఉన్నవి, మీరు చూడండి, వారు వాక్యమును దైవికముగా ప్రత్యక్షపరచువారు. ఇప్పుడు, మన దినములో ఈ కార్యములను చూడటానికి మనకు సంతోషంగా లేదా?

ఇప్పుడు, ఇది ఒక స్పష్టత లేని దినమైయున్నది.

92 అది ఇక్కడ ఇట్లు చెప్పబడినది, "బూర స్పష్టముకాని ధ్వని ఇచ్చినయెడల, యుద్ధమునకు ఎవడు సిద్ధపడును?" పౌలు ఇక్కడ మాట్లాడుచున్నాడు, అవును, అతడు ఈ కొరింథీయులతో మాట్లాడుచున్నాడు. మరియు ఆ రోజుల్లో, వారిలో అనేకులు, వారి స్వంత సైన్యములో సైనికులైయున్నారు. "ఇప్పుడు, ఇప్పుడు బూర స్పష్టముకాని ధ్వని ఇచ్చినయెడల, ఎవడు సిద్ధపడును?" దేనిగూర్చియైనను మీరు స్పష్టతను కలిగియుండవలసియున్నది. అది సరియైనదా కాదా అని మనము ఎరుగవలసియున్నది.

93 మరియు మనము ఇప్పుడు ఒక గొప్ప స్పష్టతలేని దినములో జీవించుచున్నాము. మనందరికి అది తెలియును; స్పష్టతలేని దినము, స్పష్టతలేని సమయము. ఇటువంటి ఒక సమయము ఎన్నడైనా ఉన్నదని నేను నమ్మను...ఆ వెనుక ఏదేను తోటలో కాలము ప్రారంభమైనది మొదలుకొని, పాపము లోపలకు ప్రవేశించి మరియు నిత్యత్వమును కాలములోనికి బ్రద్దలు చేసినప్పటి నుండి, ఈ దినమున ఉన్న స్పష్టత లేని ఒక సమయము ఎన్నడైనా ఉన్నదని నేను నమ్మను. ఎందుకనగా, ఈనాడు భౌతిక ప్రపంచములో ఒక్క నిరీక్షణ కూడా లేదు.

94 ఇప్పుడు, మీరు ఇట్లనవచ్చును, "సరే, భూమి యుద్ధములతో నిండిన సమయములను, నేను చూశాను, మరియు చరిత్రలో చదివాను." అది నిజము.

95 అయితే, ప్రపంచమంతా ఒక్క క్షణములో ముక్కలుగా పేల్చబడే ఒక కాలము ఎన్నడూ లేకుండెను. చూశారా? మరియు అటువంటి ఒక నాశనము, అది జరుగుటకు వారములు, మరియు గంటలు పట్టును, ఇప్పుడైతే ఒక్క నిమిషము,

బహుశా అంత కూడా కాకపోవచ్చును. కేవలం ఒక్క మీట నొక్కుట చేత, అదంతయూ అయిపోవును. అది చాలా భయంకరము. మరియు వారు... స్వయంగా, క్యూబానే దానిని చేయగలదు. అది, కొంచమైనా...హైతీయులు దానిని చేయగలరు. దానిని చేయగోరిన ఏ చిన్న దేశమైనా, ప్రపంచమును పూర్తిగా రగిలించి, మరియు వారు కోరిన ఏ సమయములోనైనా, దానిని దాని కక్ష నుండి పేల్చివేయగలరు. చూశారా? దానిని చేయుటకు ఒక్క పిచ్చివాడు చాలును, మరి ఈ ప్రపంచములో, అటువంటివారు లక్షలకొలదిగా ఉన్నారు.

96 ఒక ఆత్మహత్య చేసుకొనువాడు అప్పుడే అక్కడకు వచ్చి, వారి మధ్యన ఉన్నయెడల గమనించండి, మరియు దయ్యము అతణ్ణి పూర్తిగా ఆవహించి, ఈ పెద్ద బాంబు యంత్రములు వ్రేలాడుచున్న చోటుకు వెళ్ళి, ఆ ఒక్కమీటను నొక్కితే, వారి పనైపోతుంది. మరియు అది అక్కడ పైకి వెళ్ళిన వెంటనే, అది ఇతరుల రాడార్ తెరలపై ఉంటుంది; వారు వారి మీటను నొక్కుతారు, మరియు మన పనైపోతుంది. చూశారా? అంతే. ఎందుకనగా, వారు...ప్రతి ఒక్కరూ వారి వారి తెరను కలిగియున్నారు, అక్కడ, సముద్రములోను, జలాంతర్గాములలోను, అక్కడ దీవులలోను, అంతటా గమనించుచున్నారు. ఉత్తర ధృవములో, దక్షణ ధృవములో ప్రతిచోటను, ఈ పెద్ద తెరలను కలిగియుండి, అంతటా కూర్చొనియున్నారు. వారికి కావలసినదల్లా, ఎవరో ఒకరు కేవలం ఆ మీటను నొక్కుటయే. మరియు ఇక్కడ వారి మీట నొక్కబడుతుంది, మరియు మిగతావారు నొక్కుతారు, మరియు నొక్కుతూ పోతారు. మరియు ఏమి జరగనైయున్నది? అయితే, ఓ, ఆ... ఆలోచించండి, ఈ ఉదయము కూటము ముగించుకొని మనము బయటకు వెళ్ళేలోపు అది జరగవచ్చును.

97 అయితే, గుర్తుంచుకొనండి, అది జరుగుటకు మునుపు, దేవుడు తన సంఘము కొరకు వచ్చునని వాగ్దానము చేసెను, వస్తానని వాగ్దానము చేసెను, కావున సరిగ్గా ఆయన ఏ సమయమున వచ్చునో మనకు తెలియదు. ఎటువంటి ఒక మహిమకరమైన సంగతి! "ఆయన ప్రత్యక్షమగుటను ప్రేమించువారందరికి, ఆయన ప్రత్యక్షమగును." మీరు...ఈ ఉదయము ఆయనను చూచుటను మీరు ఇష్టపడరా? మరి అది మనం పాడే ఈ చిన్న పాట వలె ఉన్నది, "నేనాయనను, చూడగోరుచున్నాను, ఆయన ముఖమును తేరి చూడగోరుచున్నాను. అక్కడ ఆయన రక్షణ కృపను గూర్చి నిత్యము పాడుదును." జీవితమంతా అయిపోయినప్పుడు, ఇక దుఃఖము మరియు ఇబ్బందులు చివరిసారిగా సంభవించిన తర్వాత, మనమాయనను చూస్తాము. మరియు అక్కడ మనం యవ్వనస్థులముగా, అమర్త్యులుముగా, నిత్యము ఆయన సన్నిధిలో నిలబడుతాము. ఎక్కడైతే పాపము, రోగము, గుండె పోటు, దుఃఖములు, ఇక ఎన్నడూ లేకుండా, కాలమంతా నిత్యత్వంలోకి కలసిపోతుందో అక్కడైయున్నది. అంతెందుకు, అది ఎటువంటి ఒక మహిమకరమైన విషయము గదా!

98 మరియు అప్పుడది నీతో ఏమి చేపిస్తుంది? ప్రతియొక్కరిని ఆ స్థానానికి తీసుకువచ్చుటకు, ఆ ఎత్తబడుట కొరకు, నీవు చేయగలిగినంత పనిని, ఇప్పుడు చేయాలని అనిపిస్తుంది. నేను...

99 నన్ను నేను తిరిగి సమర్పించుకున్నాను, మరియు రెండంతలుగా చేయుటకు నేను—నేను ప్రయత్నిస్తానని నేను దేవునికి వాగ్దానము చేసుకున్నాను.

చేయుటకు నాకు——నాకు తెలిసిన విధంగా నేను ప్రతీది చేసాను. మరియు నేను మరలా ఒక——ఒక పద్దెనిమిది, ఇరవై ఏండ్లుగల, ఒక యౌవనస్తునిగా ఉండి, మరియు నేను ఎరిగియున్నది ఎరిగియుండాలని కోరుచున్నాను, బహుశా కొంచెము ఎక్కువ కాలము నేను ఉండి, దేవుని-యొక్క-రాజ్యము నిమిత్తము, మరికొన్నిటిని సందర్శించి, అటువంటిదేదో చేయుదును.

100 ఈ ఉదయం యవ్వనంలో ఉన్న, యౌవనస్తులైన మీరు, మీలో ఇంకా చాలా యౌవ్వనమున్నది, మరియు కుటుంబ బంధాలు మరి అటువంటివి లేవు, మనము ఎటువంటి ఘడియలో జీవిస్తున్నామని గ్రహించుటకు——గ్రహించుటకు, దర్శనమును చూచునట్లు దేవుడు మీకు అనుమతించును గాక.

101 అస్పష్టత. ఇప్పుడు ఈ స్పష్టతలేని కాలంలో, మనము కొన్ని స్పష్టతలేని సంగతులను చూద్దాం. స్పష్టత లేదు...మనము యుద్ధమును గూర్చి మాట్లాడియుండగా, యుద్ధనాయకుని యొక్క స్వరములో స్పష్టత లేదు. “మేము అర్థం చేసుకోలేము.” వారికి తెలియదు. మీరు వెళ్ళండి, మరియు వారు పెద్ద కూటములను మరియు అటువంటివాటిని కలిగియుంటారు, మరియు వారు అసలు కలసి ఉండలేరు. అక్కడ స్పష్టత లేదు. వారికి తెలియదు. ఏమి జరుగనైయున్నదో వారికి తెలియదు. యుద్ధము, మరియు ఆ కారణాలు, మరియు ఇది ఎట్లు జరుగుతుందని అధ్యయనంచేసే, ఆ నిపుణులు మరియు అట్టివారందరూ, ఈ ఉదయం వారి యొద్ద జవాబులేదు. ఎవ్వరి యొద్దను లేదు. అసలు వారు మీకు చెప్పలేరు.

102 సరి, విజ్ఞానశాస్త్రులు, వారు ఆలోచన చేయగల ఈ గొప్ప సంగతులన్నిటి తర్వాత, వారు అధ్యయనం చేయగల గొప్ప గొప్ప వ్యూహాలు, శాస్త్రీయ ప్రక్రియలు మరియు వారి శాస్త్రీయ యంత్రాలతో, వారు లాగగల్గిన మీటలన్నిటి తర్వాత, మరియు——మరియు వారి గొప్ప మేధస్సుగల మెదడులు, మరియు మనస్సుల గూర్చి ఆలోచించగల మెదడులు; మరియు వారు ఈ ఘడియకు వాటన్నిటిని కలిగియున్నప్పుడు, వారు ఒక్క విషయం చెప్పారు, “అర్ధరాత్రికి ఇంకా మూడు నిమిషాలే.” అది వారి జవాబైయున్నది.

103 లేదా, “దానికి మనం తాళగలమా? మనం గుంటలు త్రవ్వి మరియు, ఆ బాంబులు మనలను చేరనంత దూరంగా, భూమి క్రిందికి వెళ్ళి, మరియు ఒక దేశముగా బ్రతుకగలమా?” నిశ్చయంగా మీరు చేయలేరు. అది భూమి లోపల ఒక——ఒక మైలు లోతునకు పేలుతుంది. పది మైళ్ళ లోతునకు మీరు వెళ్తే ఏమవుతుంది? ఒకవేళ మీరు వెళ్తే, మీరు అగ్ని గంధకములో ఉంటారు. అయితే మీరు...మీరు అంత దూరం వెళ్ళగల్గితే, ఆ పేలుళ్లు మీ దేహములోనున్న ప్రతి ఎముకను విరుగగొట్టును. క్రిందికి, ఏ మార్గము లేదు.

104 మార్గము పైకి ఉన్నది. ఓహ్, జవాబు కలిగియున్నందుకు నేనెంతో ఆనందంగా ఉన్నాను! మరి మీరు లేరా? ఒక స్పష్టమైన ధ్వని.

105 క్రిందికి త్రవ్వుచూ, మరియు గుహలలోకి వెళ్ళుటను గూర్చిన ఆ బూర... ఇప్పుడు వారు ప్రభుత్వమును మరియు సామాగ్రిని, ఇక్కడున్న ఫోర్ట్ నాక్స్, మరియు మ్యామోత్ కేవ్ చుట్టుప్రక్కలకు తరలిస్తున్నారని నేను విన్నాను, మరియు వారు సిద్ధము చేయుచున్న ఒక స్థలాన్ని క్రింద అక్కడ కలిగియున్నారు.

ఒకవేళ...ఒక యుద్ధము లేదా అటువంటి దేనిగూర్చియైనా ఒక చిన్న అలజడివంటిది వచ్చినట్లయితే, వారు ప్రభుత్వాన్ని ఈ సొరంగాల లోపలికి తీసుకొని వెళ్ళనైయున్నారు. వారు భూమి యొక్క సొరంగములలో మరియు అట్టివాటిలో దాగుకుంటారని బైబిలు గ్రంథము బహు తేటగా చెప్పుటలేదా? ఖచ్చితంగా. చూశారా? వారి వద్ద జవాబు లేదు. కాబట్టి, మన సైనిక బలగము యొక్క గొప్ప పాలనావ్యవస్థ వద్ద జవాబు లేదు.

106 ఇప్పుడు, మన విజ్ఞానశాస్త్రము, ఇట్లు చెప్పడం మనకు అలవాటు, "మనం పెద్ద యంత్రాన్ని తయారు చేయగలం. జర్మనీ తయారు చేయగల దానికంటెను మనకు ఒక శ్రేష్ఠమైన తుపాకి ఉన్నది. మనకు ఎంతో ధైర్యము మరియు శక్తి గల ఒక——ఒక——ఒక జనము ఉన్నారు, మరియు అమెరికా సైనికులున్నారు, మరియు ఆ——ఆ డ్రమ్ములు వాయించుట, మరియు——మరియు బూరలు ఊదుట, మరియు జెండాలు ఎగురవేయుట, మరియు చిన్న ఆనంద ధ్వనులు, మరియు అటువంటివన్నీ మనకున్నవి. అబ్బాయ్! మనం అక్కడికి వెళ్ళవచ్చు, మరియు దానిని చేయుటకు, మన వెనుక ఈ గొప్ప బలగమును మనము కలిగియున్నాము." మీరు అక్కడికి వెళ్ళనవసరంలేదు. ఈసారి మాత్రం మనము దానిని ఇంటి వద్దనే పొందుకొనబోవుచున్నాము. చూశారా?

107 కేవలం ఒక్క వ్యక్తి ఒక మీటను నొక్కవలసియున్నది, జరగవలసినదంతా అదే. ఒక్క మనిషి చాలు. ఒక వెయ్యి మంది సైనికులు తర్ఫీదు పొందనవసరంలేదు. ఆ మీట నొక్కుటకు, కేవలం దయ్యం పట్టిన వాడైన, మతిలేని ఒక్క మనిషి చాలును. మరది సరిపోతుంది. చూశారా?

108 కావున, వారి యొద్ద జవాబు లేదు, గనుక చిట్ట చివరకు ఏమి చెప్పారు? "సరే, అర్ధరాత్రికి ఇంకా మూడు నిముషాలే."

109 దానిని గూర్చిన ఒక——ఒక చలన చిత్రం నాయొద్దనున్నది. ఇప్పుడది వైద్యుడైన నా యొక స్నేహితునికి ఇవ్వబడినది, అర్ధరాత్రికి మూడు నిమిషాలు. ఇప్పుడు, ఆ చలన చిత్రము ఐదు సంవత్సరాల క్రితం, ప్రప్రథమంగా యూదులు పాలాస్తీనాకు రావడం మొదలైనప్పుడు తీయబడినది. మరియు వారు నడుచుకుంటూ వృద్ధులైన కుంటివారిని తమ వీపుపైన మోసుకొని వస్తున్నదానిని, ఆ చలన చిత్రము చూపిస్తుంది. మరియు వారిని ఇంటర్వ్యూ చేస్తూ, వారు వెళ్ళుచున్నారు. మరియు కావున వారు వారిని అడిగినప్పుడు, ఇట్లు అడిగారు, "మీరు స్వదేశములో చనిపోవుట కొరకు, తిరిగి మీ స్వదేశమునకు వచ్చుచున్నారా?"

110 ఇట్లు చెప్పారు, "మెస్సీయాను చూచుటకు మేము తిరిగి వచ్చుచున్నాము." అహ్-హహ్. మరి ప్రవక్త ఏమని వాగ్దానము చేసాడు?

111 మీలో చాలా మంది లుక్, లైఫ్ పత్రిక, మరియు వాటిని చదివియున్నారు. ఆయా స్థలముల నుండి, వారిని విమానాలలో తీసుకొనివచ్చే పటములను వారు కలిగియున్నారు, దిగువున, ఇరాన్ మరియు వారున్న స్థలముల నుండియైయున్నది. మరియు, అప్పుడు, వారు ఆ విమానములలో ఎక్కడం లేదు. వారు ఎన్నడూ చూడలేదు...రోమా సామ్రాజ్యం వారిని తరిమినప్పుడు, సుమారు ఇరువది-ఐదు వందల సంవత్సరాల క్రితం వారు చేసినట్లే, ఇంకనూ

ఆ పాత చెక్క నాగలితోనే వారు దున్నుతారు. మరియు వారు——వారు ఆ విమానములలోకి ఎక్కడం లేదు. అయితే వృద్ధ...

112 వారి యొక్క వృద్ధ యాజకుడు అక్కడకు వచ్చి, ఆ వృద్ధ రబ్బీలలో, ఆ బోధకులలో ఒకరు, అక్కడకు నడిచి వచ్చి మరియు ఇట్లన్నాడు, "ఒకానొక దినమున మనము, 'పక్షిరాజు రెక్కలమీద' తిరిగి స్వదేశమునకు వెళ్ళుదుమని దేవుడు మనతో చెప్పలేదా?" వారు వారి నాగళ్ళను పడవేసి, విమానం ఎక్కి మరియు ఆ రెక్కల మీద, తిరిగి గృహమునకు వచ్చారు. యెషయా దానిని చూశాడు, అయితే అదేమిటో అతనికి తెలిసియుండలేదు. అది కేవలం ఒక పక్షి ఎగురుచున్నట్లు అగుపించినది. అటు ఇటు ఊగుచూ, ఇశ్రాయేలు తిరిగివచ్చుటను అతడు చూశాడు. మరియు విమానాలలో ప్రయాణం చేసిన మీకు, అదేమిటో తెలియును. అది ఒక పక్షి ఎగురుచున్నట్లే, అటు ఇటు ఊగుచూ, గృహమునకు తిరిగి వచ్చుటయైయున్నది.

113 వారక్కడ దిగి, ఇట్లన్నారు, "మంచిది, మెస్సీయా ఎక్కడ?" వారు ఆయనను చూడగోరారు. మరియు నేను మీకు చెప్పుచున్నాను, యూదులు ఆ విధముగా తిగిరి వెళ్ళుటను మీరు చూస్తున్నప్పుడు, అది దేవుని యొక్క గడియారమైయున్నది. మనము అంతమున ఉన్నాము.

114 ఈ మధ్యనే ఒక దేశముగా మారారు, వారు అయ్యున్నదంతా వారు అయ్యారు, మరియు వారి స్వంత డబ్బును కలిగియున్నారు, మరియు వారి స్వంత సైన్యమును, మరియు ప్రతిదీ, ప్రతీది స్వంతముగా వారు కలిగియున్నారు. మరలా వారు ఒక దేశమయ్యారు. చూశారా? ఓ, ఎటువంటి ఒక అందమైన ఆలోచన! దాని పైన నేను కొంత లేఖనమును కలిగియున్నాను, ఇక్కడ ఇంకా కొంచెం క్రింద, అవును, దాని పైన కలిగియున్నాను.

115 ఇప్పుడు యుద్ధమును...గూర్చిన అస్పష్టత. ఏ సమయమో మనకు తెలియదు. రేడియోలో వినండి. రేడియోలో వారు ఇట్లు చెప్పుటను మీరు వింటారు, "మీ బేసుమెంటులో ఇంత సామాగ్రి పెట్టుకోండి. పర్యవసానం ఉండును గనుక, చాలినంత నీళ్ళను సమకూర్చుకోండి. మీ కొరకు అక్కడ ఒక రేడియోను తెచ్చుకోండి, మరియు ఊరకుండుడి." నేను పత్రికలలో చూశాను, చిన్న భవనములలోని మీ బేసుమెంటులో లేదా మీ పెరటిలో, లేదా మరిదేనిలోనైనా అమర్చుకొనుటను, వారు ప్రచురించుచున్నారు. బాంబులు పడటం మొదలైన యెడల, మీరు దానిని తప్పించుకుంటే, ఎలాగైనను, మీపైన దాని ప్రభావం పడుతుంది, కావున మీరు విచారించనక్కరలేదు. వారు అక్కడ న్యూ ఓర్లీన్స్ లో ఒక బాంబును వేయవచ్చును, మరియు దాని ప్రభావం ఇక్కడ మిమ్మల్ని తాకుతుంది. కావున అది పెద్ద విషయమేమీ కాదు, మీరు ఎలాగైననూ చనిపోతారు. "కావున లోపల ఉండి, మరియు కొంచెం ఎక్కువ సేపు బ్రతికియుండండి," లేదా అటువంటిదేదో చెప్పుచున్నారు. ఓ, మై! నేను కనీసం దానిని నమ్మను. అటువంటి దానిని ప్రయత్నించుట కూడా బుద్ధిహీనతయని నేను నమ్ముదును. అది వాస్తవము.

116 అయితే సంఘము విచారపడనక్కరలేదు. ఎలగైననూ, అప్పుడు మీరు ఇక్కడ ఉండబోవడంలేదు. చూశారా? అది ఒక్కటి మాత్రం నిశ్చయం. చూశారా? మీరు

ఉండబోవుటలేదు, ఎందుకనగా దేవుని వాక్యము యొక్క స్పష్టత అట్లు వాగ్దానం చేయుచున్నది.

117 ఇప్పుడు స్పష్టతలేని మరొక దానిని మనం తీసుకుందాము, అవి చాలాయున్నవి. ఉద్యోగాలలో స్పష్టత లేదు. ఏ సమయమో మీకు తెలియదు. ఈ రోజు మీరు పనిచేస్తున్నారు, మరి రేపటి గూర్చి మీకు తెలియదు. అది కేవలం స్పష్టత లేనిది. మీకు ఒక మంచి ఉద్యోగమున్నదని, మీరు అనుకుంటారు. మరియు మరునాడు, యజమానుడు వస్తాడు, ఇంకొకరిని తీసుకొనివస్తాడు, మరియు నిన్ను బయటకు వెళ్ళగొట్టి, ఇంకొకరిని పెడతాడు. కావున, అది ఉద్యోగము యొక్క అస్పష్టతయైయున్నది.

118 ఇంకా, మనం తీసుకుందాము, కుటుంబ జీవితము స్పష్టత లేనిది. నేను మీకు చెప్పుచున్నాను, మన స్త్రీల యొక్క నైతిక విలువలకు ఏమి జరిగినదో నాకు తెలియదు. విడాకులు రంగం మీదనున్నవి. నేను...అదెంతో భయంకరము. మరియు విడాకుల కోర్టులు రద్దీగా ఉండుటను మీరు చూస్తారు. బాల బాలికలు వివాహము చేసుకొని, కలసి జీవించి, ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలను కని, లేదా అటువంటిది చేస్తారు. మరియు వారు విడిపోతారు, మరియు వెళ్ళిపోయి ఇంకొకరిని పెళ్ళి చేసికుంటారు. ఇంకొకరిని పెళ్ళి చేసుకుంటారు, మరియు మరొకరిని పెళ్ళి చేసుకుంటారు, మరియు ఇంకొకరిని పెళ్ళి చేసుకుంటారు, ఇంకొకరిని పెళ్ళి చేసుకుంటారు. మరి ఇక వారి గృహములా?

119 ఈ మధ్యనే ఒక రాత్రి, నేను ఒక పేద, నిజంగా చాలా పేద గృహములో ఉన్నాను. అతడు ఇట్లు చెప్పాడు, "నేను మీకు చెప్పుచున్నాను, నాకు అసలు తెలియడంలేదు." అన్నాడు, "నా అక్కరలు ఎలా తీర్చుదునో, నాకు నిజంగా తెలియడంలేదు."

120 నేను చుట్టూ చూశాను. అతడు పనిచేశాడు. అక్కడ అతనికొక భార్యయున్నది, ఎంతో నమ్మకముగా ఉన్నది, మరియు మురికి-ముఖాలతో నలుగురు లేదా ఐదుగురు చిన్న బిడ్డలు నేలమీద ఉన్నారు. నేనన్నాను, "అబ్బాయ్, నీవొక కోటీశ్వరుడవు."

121 మరియు అతడు చెప్పాడు, "హహ్! మంచిది, సహోదరుడా బ్రెన్హామ్, నేను మీ మాటకు వివాదమాడను." అతడన్నాడు, "సహోదరుడా, నా వద్ద ఒక్క పైసా కూడా లేదు."

122 నేనన్నాను, "కాని డబ్బు కొనలేనిదానిని నీవు కలిగియున్నావు." నేనన్నాను, "బహుశా తనవంటూ రెండు దుస్తులు కూడా లేనటువంటి ఒక భార్య నీకున్నది." మరియు—మరియు ఆమెకున్నట్లయితే, అవి ఎవరో ఆమెకు ఇచ్చినవైయుండవచ్చును, ఎందుకనగా అప్పుడప్పుడు, ఒక కూలి పని మాత్రమే ఆ పురుషునికి ఉన్నది. ఇంకా నేను చెప్పాను, "ఇటు చూడు, మరి ఆమె ఎంతో నమ్మకస్తురాలిగా ఉన్నది."

నేను చెప్పాను, "అటువంటి ఒక భార్యయొద్దకు, ఇంటికి రావడానికి, తాను కలిగియున్న ప్రతి పైసాను ఇచ్చివేసే, ఎందరో కోటీశ్వరులు ఈ రాత్రి ఉన్నారు. అవును." నేను చెప్పాను, "అతని భార్య బయట ఎక్కడో కొందరు పురుషులతో, బారులో, దుర్భాషలాడుచు, పాటలు పాడుచు, పొగ త్రాగుతూ,

రాత్రంతా-తిరుగుతూ, ఆ విధంగా చేయుచున్నది. మరి అయినను అతడామెను ప్రేమించును, అయితే అతడేమి కలిగియున్నాడో చూడు. ఆ స్త్రీలోనే అతని జీవితమంతా చుట్టబడియున్నది, మరి ఆమె చేయుచున్నదానిని చూడండి."

123 మరియు స్త్రీ పట్ల పురుషుని వైఖరి, అట్లేయున్నది. చూశారా? ఆ-.. వ్యత్యాసమేమిలేదు. అంతయూ, ప్రతీది, కేవలం ఒక—ఒక పాపపు మిశ్రమము వలె తయారైన సమయము వచ్చినది. దీనురాలైన స్త్రీ, తన బిడ్డలను శ్రద్ధగా చూసుకొన ప్రయత్నించుచు ఇంటి వద్ద ఉండగా, మరి ఆమె భర్త బయట ఎక్కడో, త్రాగి మరియు అట్లు చేయుచూ, ఇతర స్త్రీలతో తిరుగుచున్నాడు. ఆమె వద్ద మిల్లియన్ డాలర్లు ఉన్న యెడల, ఆ భర్తను నిజమైన పురుషునిగా చూచుటకు, ఆమె ఏమి ఇస్తుంది? అది ఎన్నడైనా జరగడానికి ఒకే ఒక్క మార్గమున్నది, యేసుక్రీస్తే జవాబైయున్నాడు! ఏ మేలైనా చేయగలిగేది ఏదియు లేదు. ఇది అంత్య కాలమైయున్నది. అది క్రీస్తు, మరియు ఆయన మాత్రమే చేయగలడు.

124 ఇప్పుడు, పిదప, నేను ఇట్లు చెప్పాను, "మిలియన్ డాలర్లు చేతపట్టుకొని, ఈనాడు తిరుగుచున్న ఎంతోమంది దీనమైన తండ్రులు, తనకు ఉన్న ఆ కండరముల వ్యాధిగల బిడ్డ, ఈ రాత్రి ఇక్కడున్న నీ బిడ్డ ఉన్నంత ఆరోగ్యంగా ఉండుటకు తమకు ఉన్నదంతా ఇచ్చివేయుదురు కదా? చూశారా?" అతడు నావైపు చూశాడు.

125 నేను చెప్పాను, "చూడు. నీ యొద్ద కొంత ఎండి మాంసము మరియు చిక్కుడు కాయలు, మరియు ఒక బన్ను రొట్టెను కలిగియున్నావని, ఈ మధ్యాహ్నం నీ డబ్బును నీవు తీసుకొని, ఈ రాత్రి నీ పిల్లల కొరకు, కొంచెం బన్ను రొట్టె మరియు చిక్కుడు కాయలు, కొన్నావని చెప్పావు." నేను చెప్పాను, "వారిలో ప్రతి యొక్కరు ఆరోగ్యవంతమైన అరుగుదలను కలిగియుండి, మరియు దానిని తినగలిగిన స్థితిలో ఉన్నారు. మరియు నీవు కూడా, తిన్నావు." ఎన్ని-...

126 "జాన్ డి. రాక్ ఫెల్లర్ ఏమి చెప్పెను? అతడు ఒక్క క్యాబేజీని తినగలుగుటకు, మిలియన్ కొలది డాలర్లను ఇస్తానన్నాడు." నేను చెప్పాను, "చల్ల గాలి వీచుచుండగా, ఈ ఉదయం నీవు ఇక్కడ కిటికీ ప్రక్కన కూర్చొనియున్నావని నీవు చెప్పావు. అతడేమో, ఎక్కడో, చూడు, ఒక భవనంలో కూర్చొనియున్నాడు. మరి, అయినను, నీవు అక్కడ కూర్చొని మరియు ఒక క్యాబేజీని తినవలసినయెడల, ఆ చల్లగాలి లోపలకు వీచుచుండగా, ఒక కాగితమును దానిలో పెట్టియుంచుతావు." నేనన్నాను, "నీవు ఎప్పుడైనా, తినగలుగునట్లు, అతడు ఒక్కసారైనా తినడానికి జాన్ డి. రాక్ ఫెల్లర్ మిలియన్ డాలర్లు ఇస్తాడు."

127 "కర్ర చేతబట్టుకొని, వీధిలో తడుముకుంటూ పోవుచున్న, ఎంతోమంది గ్రుడ్డివారు, నీవు కలిగియున్న కన్నుల కొరకు, ప్రతీ రూపాయిని ఇచ్చెదరు కదా? చూశారా? ఐశ్వర్యవంతమైనవని మనము పిలిచేవాటితో, నిజముగా ఐశ్వర్యవంతమైనవాటికి మీరు విలువ కట్టలేరు.

128 ఇప్పుడు సంఘ సభ్యులారా, నన్ను మన్నించండి. ఆ కారణం చేతనే ఈ ఉదయము, మేము దీనిని చెప్పుటకు ప్రయత్నించుచున్నాము, అదేమనగా మీ పెద్ద సంఘమును, మీ పెద్ద గోపురాలను, మరియు అట్టివాటిని, పరిశుద్ధాత్మ ద్వారా ఆయన మీకు అనుగ్రహించునట్టి, మన హృదయములోని దేవుని

యొక్క ప్రేమతో మీరు వెలకట్టలేరు. ఎటువంటి పోలిక లేదు. ఈ సంగతులు సహజాతీతముగా వచ్చును. మేము వింతైన ప్రజలమని మీరు తలంచవచ్చు, ఎందుకనగా వారు భాషలు మాట్లాడుటను, మరియు అనువదించుటను, మరియు ప్రజలు ఏడ్చుచు, అరుస్తూ, కేకలు పెట్టుటను మీరు వినుచున్నారు. అన్నిటి కంటెను నేను దానిని కలిగియుందును. దేవుని యొక్క శక్తి ప్రజలతో కలుసుకొనునటువంటి కార్యములతో సంఘము ఎక్కడైతే కూడుకుంటుందో, అటువంటి ఈ పాతబడిన ఒక భవనమునకు ఒక సంఘకాపరిగా నేను ఉంటాను; బోధించుటకు, చల్లబడిన, ఒక నులి-వెచ్చని గుంపుతో నిండియుండి ప్రపంచములోనే ఒక పెద్ద ఆలయమును కలిగియుండుటను కోరుకొనను, వారు క్రైస్తవులమని చెప్పుకునే నామకార్థ క్రైస్తవులు, ప్రేరేపణ ద్వారా ప్రసంగించకుండా మీరు చెప్పే ప్రతీ మాటను గమనించవలసియుంటుంది. ఫలానా-ఫలానా విధంగా మీరు దానిని చెప్పాల్సియుంటుంది, మరియు అక్కడున్న ప్రతీ న్యాయవాదిని, ప్రతీ వైద్యుడిని, ప్రతీది నీవు గమనించవలసియుంటుంది, తద్వారా వారి మనోభావాలను గాయపరచునట్లు మీరు ఏదియు చెప్పకుందురు, ఎందుకనగా వారు ఆలయానికి ఎక్కువ డబ్బులు ఇచ్చువారు. ప్రభువు యొక్క తృణీకరించబడిన ఆ కొద్దిమంది మార్గమునే నేను ఎంచుకుంటాను. ఆమేన్. మీరు దానికి వెల కట్టలేరు. అది చేయుటకు ఏ మార్గం లేదు.

129 కావున, ఈ దినమున, ఐశ్వర్యవంతుడెవరనగా క్రీస్తులో ఉన్నవాడే. ఇప్పుడు, నీకు మంచి దృష్టి, మంచి ఆరోగ్యము, అధిక డబ్బు, మరియు ప్రతీది ఉన్నదని అనుకుందాము, అయినా, గాని, క్రీస్తు లేకుండా, నీవు——నీవు నశించినవాడవే. నీవు ఒక దౌర్భాగ్యుడవు, దిక్కుమాలినవాడవు, దరిద్రుడవు, గ్రుడ్డివాడవు, దిగంబరుడవు, మరియు దానిని ఎరుగకయున్నావు. చూశారా? లవోదికయ సంఘకాలము అట్లేయున్నది. దేశంలోనే అతి పెద్ద సంఘానికి నీవు చెందియుండవచ్చును. నీవు ఒక పెద్ద సంఘశాఖకు చెందియుండవచ్చును, కానీ ఇంకనూ నీవు పూర్తిగా నశించినవాడవే. చూశారా? కావున, క్రీస్తులో ఉన్నవాడే ఐశ్వర్యవంతుడు. అది వాస్తవం.

130 ఇప్పుడు, స్పష్టతలేని కుటుంబ జీవితము, స్పష్టతలేని ఉద్యోగాలు, స్పష్టతలేని యుద్ధాలు, స్పష్టతలేని సంఘాలు.

131 దానిని మనం ప్రస్తావించాము గనుక, దాని గూర్చి కొన్ని నిమిషాలు మనము మాట్లాడుకుందాము, సంఘ జీవితము యొక్క అస్పష్టత. వారు, మీరు—— మీరు కేవలం...మీరు——మీరు అసలు, దానిని వెల కట్టలేరు, ఎందుకనగా పరిశుద్ధాత్మలోని అనుభవాన్ని ఒక సంఘ సభ్యత్వముతో లెక్క కట్టుటకు ఏ మార్గము లేదు. చూశారా? ఏ మార్గము లేదు. మీరు ఈ పరిశుద్ధాత్మను కొనుటకు ఏ——ఏ మార్గము లేదు. అది దేవుని యొద్ద నుండి ఒక ఉచితమైన వరముగా వచ్చును. ఇచ్ఛయించు ఎవరి యొద్దకైనా అది వచ్చును...

మీరు ఇట్లనవచ్చు, "పెంతెకొస్తువారి యొద్దకు మాత్రమే అది వెళ్తుందా?"

132 పెంతెకొస్తు ఒక సంఘశాఖ కాదు. వారు దానిని చేయుటకు ప్రయత్నించారు, కానీ మీరు దేవుడిని సంస్థగా చేయలేరు. పెంతెకొస్తు అనేది ఏ విశ్వాసియైన పొందుకోగల ఒక అనుభవమైయున్నది. చూశారా? అది బాప్టిస్టు, కథోలిక్కు, యూదులకైయున్నది; అది నల్లవారికి, తెల్లవారికి, గోధుమ వర్ణపువారికి,

పసుపువారికి, ఎర్రనివారికి; ఏ రంగువారికైనా, ఏ తెగవారికైనా, లేదా ఎవరికైనాయైయున్నది; నీవు పేదవాడవైనా, ధనికుడవైనా, ఏమి లేకున్నా, ఎంతో ఉన్నా; నీవు మధ్యతరగతి వాడవైనా, లేదా నీవు ఎవరివైనా సరే. నీవు, అది నీ కొరకైయున్నది.

133 అది మీరు స్వీకరించుటకు, కొలిచి ఇవ్వబడిన దేవుని యొక్క ప్రేమ మరియు కనికరమైయున్నది. మీరు ఏమీ చెల్లించనక్కరలేదు. మీరు చెల్లించవలసిన ఒకే ఒక్కటి ఏదనగా, మీ జీవితమును ఆయనకు సమర్పించి మరియు దానిని స్వీకరించుటయే. ఎంత సులభము! కేవలం...కేవలం మీకు తెలిసినదంతా మరచిపోయి, మరియు మిమ్మల్ని మీరు ఆయనకు సమర్పించుకొనుడి. మరియు అది ఆ విధంగానే వచ్చును, అదేమనగా కేవలం దానిని స్వీకరించుటయే, దానిని ఆ విధంగా స్వీకరించుటయే.

134 సంఘుశాఖలు, అవి దాని వలె ఉండలేవు. సంఘుశాఖ ఒక స్పష్టత లేని ధ్వనినిచ్చును. ఇప్పుడు నన్ను కేవలం—కేవలం—కేవలం అది—అది ఒక స్పష్టము కాని ధ్వని అని మీకు చూపించనివ్వండి. మీరు ఈ సంఘుశాఖకు వెళ్తే, వారిట్లు చెప్తారు, "మేము దానిని కలిగియున్నాము. మిగతావారు దానిని కలిగిలేరు." సరే. మీరు ఆ సంఘుశాఖకు వెళ్తారు. మరొకదాని యొద్దకు వెళ్తే, "మేమే దానిని కల్గియున్నాము. వారు దానిని కలిగిలేరు." చూడండి, ప్రతి సంఘుశాఖ అట్లుండును. తొమ్మిది వందల భిన్నమైన సంఘుశాఖలు ఉన్నవి. గణాంకముల ప్రకారముగా, ఖచ్చితంగా చెప్పాలంటే, తొమ్మిది వందల అరవై-తొమ్మిది, అని నేను అనుకొనుచున్నాను. తొమ్మిదివందల అరవై-తొమ్మిది భిన్నమైన సంఘుశాఖ సంఘములు కలవు, మరియు ప్రతి యొక్కరు "ఇతరులు తప్పు," మరియు వారే "దానిని కలిగియున్నారు" అని చెప్పుకుంటారు. కావున నిశ్చయంగా అది ఎంతో అస్పష్టమైన ధ్వనియైయున్నది. అహ్-హహ్. తొమ్మిదివందల మరియు...

135 అయితే, "యేసుక్రీస్తు నిన్నా, నేడు, నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు" అనే ఈ ధ్వని ఎట్లున్నది? దానిలో ఎటువంటి అస్పష్టత లేదు, ఏదైనా ఉన్నదా? వెలకట్టవలసిన మార్గము అదేయైయున్నది. సత్యము ఎక్కడున్నదో కనుగొను మార్గము అదేయైయున్నది. చూశారా?

136 ఇట్లంటారు, "మెథడిస్టులమైన మేము దానిని కల్గియున్నాము. బాప్టిస్టులమైన మేము దానిని కల్గియున్నాము. కథోలిక్కులమైన మేము దానిని కల్గియున్నాము. ప్రెస్బిటేరియన్లమైన మేము దానిని కల్గియున్నాము."

137 సరి, యేసు మాత్రమే దానిని కలిగియున్నాడు, ఎందుకనగా ఆయన ఇట్లు చెప్పెను, "నేనే వెలుగును, సత్యమును, మార్గమునైయున్నాను." కావున, అది మీయందున్న క్రీస్తే.

138 కావున పలువిధములైన ఈ గొప్ప సంఘుశాఖలు నిశ్చయంగా భిన్నమైనవే, మరియు అవి ఒక—ఒక నమ్మదగని ధ్వనిని ఇచ్చును. మరియు వాటి వలె స్పష్టతలేని, ఏదైనా కూడా, నమ్మదగినది కాదు. స్పష్టతలేనిది ఏదైనమూ నమ్మదగినది కాదు. మీరు కేవలం ఒక సంఘములో చేరి, మరియు అది అంతే అని చెప్పడంపై ఆధారపడలేరు. ఎందుకనగా, ప్రతీ ఒక్కటి ఒక భిన్నమైన ధ్వనిని ఇస్తుంది, మరప్పుడు మీరు ఎక్కడికి వెళ్తారు? అది మిమ్మల్ని గలిబిలి చేస్తుంది. ఒక

చోటు ఉన్నదంటే...నేను ఈ విషయమును చాలాసార్లు చెప్పాను. ఈ ఉదయము నేను దానిని మరలా చెప్పుచున్నాను. నాకు తెలిసి, సువార్త పరిచారకులు అవసరమైయున్న బహు ఘోరమైన స్థలమేదనగా, అమెరికానే. ఒక అన్యుడు అనగా ఏమిటి? ఒక అన్యుడు అనగా ఒక "అవిశ్వాసి."

139 మంచిది, ఇప్పుడు, ఆఫ్రికాలోను, మరియు——మరియు థాయిల్యాండ్ లోను, మరియు దేశములోని పలు ప్రాంతాల్లో మనం వారిని కలిగియున్నాము, విగ్రహారాధన చేసే ఆ——ఆ స్థానిక అన్యజనులను మనము కలిగియున్నాము. మరియు అతడు ఒక విగ్రహాన్ని ఆరాధిస్తాడు గనుక మనం అతడిని ఒక అన్యుడు అని పిలుస్తాము; అతనికి కుడి ఎడమ చేతులు తెలియదు, అతనికి అఆ ఇఈ లు తెలియవు. అతడు, "దేవుడు అక్కడే ఉన్నాడు, అందులోనే ఉన్నాడు" అని ఆ మంత్రగాడు తనకు చెప్పిన ఒక దేవుడు తప్ప, అతనికి మరొకటి తెలియదు. మరియు ఇప్పుడు అతనికి తెలిసిన ఒకే ఒక్కటి, ఏదనగా, తినుటకు దేనినైనా కనుగొని, మరియు——మరియు, దానిని కనుగొన్నట్లే, తినివేయడమైయున్నది. ఇప్పుడు దానినే మనం అన్యత్వము అని అంటాము. అయితే, ఇప్పుడు అతనిని మీరు సత్యమునొద్దకు తీసుకొని వచ్చినట్లయితే, అతనితో వ్యవహరించడం అంత కష్టమేమీ కాదు.

140 అయితే వ్యవహరించుటకు అతి కష్టముగా ఉండే వ్యక్తి ఎవరనగా ఈ విద్యావంతుడైన అన్యుడే, చూడండి, ఇక్కడ అమెరికాలోనున్న ఈ అన్యులు, వారు కళాశాలలో నాల్గు డిగ్రీలను కలిగియుండి, వేదిక వెనుక నిలబడే, అవిశ్వాసులైయున్నారు.

141 ఇట్లంటారు, "మంచిది, గడిచిన ఉదయం మేము ఒక కూటమును కలిగియున్నాము, మరియు ప్రభువు అక్కడ ఒక——ఒక స్త్రీని స్వస్థపరిచెను."

142 "హు! హు!" అది ఒక అన్యుడు. అతడు కేవలం ఒక విద్యావంతుడైన అన్యుడు. అన్యుడు అనగా ఒక "అవిశ్వాసి."

143 మొన్నటి దినమున, అక్కడ ఆ స్థలములో, కొంతమంది ప్రజలు కూర్చొనియున్నారు, వారిలో కొందరు ఇప్పుడు ఇక్కడున్నారు, ఒక స్త్రీ వాహనము నడుపుకుంటూ, ముందుకు వచ్చినది. లోపల ఐదుగురు లేక ఆరుగురు ఉన్నారు. ఒక ట్రైలర్ వాహనమును, నడుపుకుంటూ, ఒక స్త్రీ వచ్చినది. ఒక పురుషుడు తలుపు వద్దకు వచ్చి, మరియు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అక్కడ ఆ గురుతును దాటి వచ్చుటను నేను ఇష్టపడను. అయితే," అన్నాడు, "మేము కేవలం దారిన వెళ్తున్నాము, మరియు చెప్పగోరుచున్నాము..."

నేను ఇట్లన్నాను, "లోపలకు రండి." చూశారా? మరియు నేను చెప్పాను...

144 "లేదు," అన్నాడు, "జరిగిన ఒక విషయమును గూర్చి, నా భార్య మీకు సాక్ష్యమివ్వాలని అనుకుంటుంది." మంచిది, సహోదరి మెర్సియర్ కు ఆమె ఒక మంచి స్నేహితురాలైయున్నది; ఇక్కడున్న సహోదరుడు లియో, మన సంఘములోని సహోదరులలో ఒకడు, టేపు చేయువారిలో అతడు ఒకడు, అతని తల్లియైయున్నది.

145 మరియు ఎనిమిది లేదా పది సంవత్సరాల క్రితం, ఇక్కడ తూర్పున నేను ఎక్కడో ఉన్నాను, మరియు ఒక స్త్రీ ప్రార్థన కొరకు వేదిక యొద్దకు వచ్చినది.

పరిశుద్ధాత్మ ఇట్లు చెప్పాడు, "నీవు శ్రీమతి. ఫలానా-మరియు-ఫలానా, మరియు నీవు ఫలానా స్థలము నుండి వచ్చావు. నీవు ఫలానా-మరియు-ఫలానా దానితో బాధపడుచున్నావు."

"అవును. అదంతయు నిజమే."

146 ఇట్లు చెప్పబడినది, "ఇప్పుడు, కాలిఫోర్నియాలో నివాసముంటున్న ఒక స్నేహితురాలు నీకు ఉన్నది, ఆమె నీకు చాలా ప్రశస్తమైన స్నేహితురాలైయున్నది. మరియు ఆ స్త్రీ, మూత్రపిండముల క్యాన్సరుతో చనిపోవుచున్నది."

ఆమె ఇట్లు చెప్పినది, "సహోదరుడా బ్రెన్హామ్, అది ఖచ్చితంగా నిజము."

147 అది పరిశుద్ధాత్మ హృదయ రహస్యాలను బయలుపరచుటయై యున్నది, మీరు చూడండి. అది అమెరికా ప్రజలు సాగిలపడి మరియు, "దేవా!" అని చెప్పునట్లు చేయవలసియున్నది. చూశారా? అది అట్లు చేయవలసియున్నది.

148 అయితే, ఓ, వారు విద్యావంతులైన అన్యులు. అట్టివారితో వ్యవహరించడమే కష్టతరంగా ఉంటుంది. చూడండి, అతడెంతో తెలివైనవాడు, అతనికి "దేవుని కంటే ఎక్కువగా తెలుసు," కావున ఆ కారణంచేతనే అతడు తన పంటను సంకరం చేస్తాడు, అతని జంతువులను, మరియు ప్రతి దానిని సం-కరము చేస్తాడు. అతడేమి కలిగియున్నాడో చూడండి? తిరిగి వెనుకకు వచ్చుచూ, కేవలం, సరి, అట్లు చేయుటవలన, తనను తాను సం-కరము చేసుకొనుచున్నాడు, అది నిజం. వారి మనస్సు, మరియు ఆత్మలో ఉన్న జాతులన్నిటిని, అతడు ఊరకే, సంకరము చేస్తూ పోతాడు.

149 ఇప్పుడు ఈ స్త్రీ ఇట్లు చెప్పుటను మనము గమనిస్తాము, "అవును. అది నిజం. నాకు కాలిఫోర్నియాలో, మూత్రపిండాల క్యాన్సరుతో మరణమగుచున్న ఒక స్నేహితురాలు ఉన్నది." నేను చెప్పాను, "నీవు ఉత్తరం వ్రాసి మరియు ఆమెతో ఇట్లు చెప్పుము, '**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.** ఆమె చనిపోదు, కానీ బ్రతుకుతుంది.'"

మరియు బయటనున్నది ఆ స్త్రీయే. మరి ఆమె ఇట్లన్నది, "బహుశా అది పది, పన్నెండు సంవత్సరాల క్రితమైయున్నది." మరియు ఆమె చెప్పినది, "నేను బాగయ్యాను, మంచి ఆరోగ్యముతో ఉన్నాను. ఆ మూత్రపిండములో ఏ లోటు లేదు," ఆమె స్వస్థత పొందుకున్నదని చెప్పినది. ఇంకా ఇట్లన్నది, "ఆ తరువాత సుమారు ఐదు సంవత్సరాలకి, నాకు కణితి ఏర్పడినది, మరియు ఆ కణితి బాగా పెరిగిపోయినది, ఎంతగా అయినదంటే," ఆమె ఇలా చెప్పిందని నేను నమ్ముచున్నాను, "పదిహేడు, లేదా ఇరవై-ఏడు అంగుళాలు అడ్డంగా పెరిగినది." మరియు ఆమె బాగా లావైపోయినది, ఈ కణితి వలన, ఆమె నిలబడలేకపోయినది. ఆమె నిలబడటానికి ప్రయత్నించినప్పుడు, ఆమె తనకు తానుగా నిలబడలేకపోయినది.

150 మరియు వారు ఆమెను ఈ ఆలయానికి తీసుకొనివచ్చి, మరియు సరిగ్గా అక్కడ ఆమెను కూర్చుండబెట్టారు. మరియు ఆ ఉదయం మాకు స్వస్థత కూడిక జరిగిన తరువాత ఆ రాత్రి వారు ఆమెను తీసుకొనివచ్చారు. మరియు ఇక్కడున్న సహోదరులు, ఆ రాత్రి మేము రోగులకొరకు ప్రార్థన చేయబోవడంలేదని ఆమెతో చెప్పారు. ఎందుకనగా మేము---నేను ఆ ఉదయం, రోగులకొరకు ప్రార్థన చేశాను.

మరియు ఒక్కసారిగా నాపై అధిక భారాన్ని మోపుటకు వారు ఇష్టపడలేదు. మరియు కావున కూటము అయిపోయిన తరువాత, అయితే కూటము ముగిసిన తరువాత, నేను నిలబడి, కొంతమందితో మాట్లాడుచున్నాను. కొందరు ఈమెను పట్టుకొని ఇంటి వద్దకు తీసుకొనివచ్చి, వారు బయటకు వెళ్ళుచుండగా ఆమెను ఆ గట్టు మీద కూర్చోబెట్టారు. ఆమె అక్కడ కూర్చొనియున్నది; ఆ పురుషులు ఆమెను తెచ్చారు.

151 మరియు ఇక్కడ సంఘములో, మన ప్రశస్త సహోదరులలో ఒకడైన, సహోదరుడు టేలర్, అది జరిగినప్పుడు, సరిగ్గా అక్కడ ఉన్నాడు, ఆ స్త్రీని తీసుకొనివచ్చుటకు సహాయం చేసాడని, నేను అనుకుంటున్నాను. సహోదరుడా టేలర్, నీవు ఇక్కడున్నావా? నీవు ఎక్కడున్నావు? [సహోదరుడు టేలర్ చెప్పుచున్నాడు, "ఆమేన్."—సంపా.] వెనకాల, అవును, ఇక్కడ వెనుక ఉన్నాడు. అతడు అక్కడే, నిలబడియుండి, మరియు ఆమెను ఇక్కడ వెనుకకు తీసుకొనివచ్చుటకు సహాయం చేసాడు.

152 మరియు ఆ కణితి, బయటకు *ఈ విధంగా* ఉన్నది. మరియు కావున—మరియు కావున అప్పుడు ఇట్లన్నాడు...నేను వెనుక ద్వారము నుండి బయటకు వచ్చినప్పుడు, క్రిందకు అలాగే తేరి చూస్తూ మరియు ఆమె వైపు చూశాను, ఇట్లు చెప్పాను, "స్త్రీ, అనేక సంవత్సరాల క్రితం, ఆ మూత్రపిండముల క్యాన్సరు నుండి నిన్ను స్వస్థపరచిన ప్రభువైన యేసు, ఆ కణితి నుండి కూడా నిన్ను స్వస్థపరచును. **ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**" అసలు తాకలేదు లేదా అటువంటిదేదియు చేయలేదు; కేవలం నడచుకుంటూ వెళ్ళి కారులో కూర్చొని, మరియు వెళ్ళిపోయాను. మరియు నేను వెళ్ళిపోయాను. చూశారా?

అతడన్నాడు, "మీరు బయటకు వచ్చి ఆమెను చూస్తారా?"

నేను ఇట్లు చెప్పాను, "అవును, తప్పకుండా. లోపలకు రమ్మని, ఆమెకు చెప్పండి."

ఇట్లన్నాడు, "లేదు. మాకు సమయం లేదు. మేము వెళ్ళవలసియున్నది."

153 అక్కడకు నడిచి వెళ్ళాను. మరియు ఒక చిన్న స్త్రీ, కారులో నుండి బయటకు గెంతినది, నేనెంత సాఫీగా ఉన్నానో అలాగేయున్నది. అక్కడ రోడ్డు మీద, ఆ రోడ్డు మీద పైకి-మరియు-క్రిందకి పరుగులు తీస్తూ, ఆమె—ఆమె ఒక గొప్ప సమయమును కలిగియున్నది. భాషలలో మాట్లాడుచు, ఆ ప్రెస్బిటేరియను ఫాదిరి గారి నివాసం యెదుట, గొంతెత్తి, కేకలు వేయుచు, ఒక మంచి సమయమును కలిగియున్నది.

154 ఇప్పుడు, బహుశా పొరుగువారు కొందరు బయటకు చూచి, ఇట్లు తలంచియుందురు, "సరి, అది, బ్రెన్హామ్ సహోదరుని చేత ప్రార్థన చేయించుకొనుటకు పిచ్చాసుపత్రి నుండి వచ్చిన ఒకరైయుంటారు." ఆ స్త్రీ పిచ్చాసుపత్రి నుండి వచ్చినది కాదు. ఆమె యొక్క అంతరాత్మ మహిమ నుండి తిరిగివచ్చి, చూడండి, ఒక—ఒక అద్భుతమైన సమయమును అనుభవించుచున్నది.

155 ఆమె ఇట్లన్నది, "సహోదరుడా బ్రెన్హామ్, ఇటు చూడు." తన కోటును తీసినది; ఆమె ఎంతో సాఫీగాయుండినది. ఆమె ఇట్లు చెప్పినది, "ఇప్పుడు, మీరు దానిని

నాకు చెప్పిన, మొదటి రెండు మూడు నెలల వరకు," ఇట్లన్నది, "నేను చాలా దురవస్థలో ఉండియున్నాను." ఇంకా ఇట్లు చెప్పినది, "అక్కడి నుండి ఆ కణితిని తీసివేయడానికి నేను అతడిని అనుమతించని యెడల, అతడు ఇక ఏమియు ప్రయత్నించబోవుటలేదని—అని వైద్యుడు చెప్పాడు." ఇట్లన్నది, "అది ఇంకా బరువెక్కుతుంది..."

156 ఆమె అది ఎంతని చెప్పినది, "సుమారు ముప్పై పౌండ్లు," కదా సహోదరుడా, సహోదరుడా టేలర్? [సహోదరుడు టేలర్ చెప్పుచున్నాడు, "అవును."—సంపా.] ఆ కణితి సుమారు ముప్పై పౌండ్ల బరువు ఉంటుందని అంచనా వేశారు.

157 ఇంకా ఇట్లు చెప్పెను, "ఒక్కసారిగా, అది ఇట్లైపోయినది, 'ఘూ, ఘూ, ఘూ, ఘూ!'" ఓ, ఆయన తన మాటను నిలబెట్టుకుంటాడు. అవునది నిజం.

158 ఇప్పుడు మీరు ఆ స్త్రీకి వ్రాయాలనుకుంటే, ఆమె యొక్క చిరునామా మరియు తదితరమైనవన్నీ మాయొద్దనున్నవి. ఆమె తరపున అతని తల్లికి శుభములు తెలుపుటకు, మరియు అట్టి వాటికై, ఆమె దానిని లీయోకు ఇచ్చినది.

159 మరియు ఆమె యొక్క సహోదరుడు ఇక్కడ యూటికా వద్ద నా యొక్క ఒక—ఒక స్నేహితురాలిని వివాహము చేసుకోవడం జరిగినది. ఆ అమ్మాయి అక్కడ ఉండియున్నది. అతని పేరు క్లైడ్ రేన్. అతడు, అనేకమైన, మరియు చాలా...మేము అతణ్ణి, చిసెల్ అని పిలుస్తాము. అతడు ఒక పిల్లవానిగా ఉన్నప్పుడు నేను అతనితో ఆడుకున్నాను. ఇక్కడ యూటికా పైక్ లో నివసిస్తాడు, ఇప్పుడు అక్కడ ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటున్నాడు.

160 మరియు అతని సహోదరి కారులో కూర్చొనియున్నది. మరియు వారు, క్యాంబెలైట్ సంఘానికి వెళ్తారు, అని నేను అనుకుంటున్నాను. అది ఆమె పై ఎటువంటి ప్రభావమును చూపినదో అని నేను ఆశ్చర్యపోవుచున్నాను? ఆమె ఇట్లు చెప్పినది, "బిల్లీ, అది అద్భుతము." ఓ, ఇదివరకే ఆ అమ్మాయి నాకు, తెలుసు. మేము ఇక్కడ ఈ దారిలో నివసిస్తున్నప్పుడు, యవ్వనస్తులుగా ఉండగా, ఒక రెండు సార్లు, నేను ఆమెతో బయటకు వెళ్ళియున్నాను. మరియు—మరియు ఒక చక్కని అమ్మాయి, చాలా మంచి అమ్మాయి. ఆమెకు ఇప్పుడు దాదాపు నా వయస్సు ఉంటుంది. మరియు కావున, ఆమె, కేవలం ఆ సాక్ష్యమును వింటూ, అక్కడ కూర్చొనియున్నది. మరియు స్వస్థత పొందుకున్న ఈమె తన భర్త యొక్క సహోదరియైయున్నది.

161 ఓ, సహోదరుడా, నేను నీకు చెప్పుచున్నాను, దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. అది సత్యము. అది దేవుని యొక్క వాక్యము. అదే దానిని సరైనదిగా చేస్తుంది. కావున...

162 స్పష్టత లేనిది ఏదైనా గాని అది నమ్మదగినది కాదు. మరియు కావున ఈ కాలపు దినములలో, యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు అనే స్పష్టత వారికి లేనప్పుడు, దానిని వదిలేయండి.

163 మీరు స్పష్టతను కలిగియుండగలరు. అది అట్లున్నదని మీరు తెలుసుకొనగలరు. అది ఆయన...ఆయన నీపై ఇక ఏ అద్భుతమును ఎన్నడూ జరిగించకున్నను, నీ పాపములను క్షమించుట అనే గొప్ప అద్భుతమును

జరిగించును! ఒక మానవ మాత్రుని యొక్క పాపమును క్షమించుటయే, దేవుడు జరిగించిన అత్యంత గొప్ప అద్భుతమైయున్నది.

164 ఒక మనుష్యుని తీసుకొని మరియు అతణ్ణి ఆ సంగతుల నుండి మార్చుటయైయున్నది, చూడండి, అది ఆ సంగతుల నుండి అతని అంతరంగమును మార్చివేయుటయైయున్నది. ఒకప్పుడు త్రాగి మరియు జూదమాడి, మరియు దుష్కార్యములు చేసి మరియు అటువంటి కార్యములు చేసినవానిని, మరి, అకస్మాతుగా, అతడిని తిరిగి సరిగ్గా, ప్రేమ వైపునకు మళ్ళిస్తుంది. మరియు ఇంటికి వెళ్ళి, తన భార్యతో ఇట్లు చెప్తాడు, “ప్రియా, నీతో ఆ విధంగా ప్రవర్తించినందుకు నన్ను క్షమించు.” తన చిన్న బిడ్డలను తీసుకొని, కౌగిటలోకి ఎత్తుకుని, “నాన్న తన డబ్బునంతా విస్కీ కి ఖర్చుచేశాడు, మరియు నాన్న దీనిని చేశాడు. మరియు——మరియు అమ్మ రాత్రంతా బయటకు వెళ్ళి, పిల్లలైన మిమ్మల్ని విడిచిపెట్టినది. నేను మళ్ళీ ఎన్నడూ దానిని చేయను.” “దేవుడు, నన్ను క్షమించును గాక.” మరియు ఆ సాక్ష్యము, ఎలా ఉన్నదో గదా, అత్యంత ఘనమైన కార్యములలో అది ఒక్కటైయున్నది. సమస్త ఆల్కాహోలిక్ ఎనానిమస్ సంస్థలు, అలాంటివన్ని, అది చేసినట్లుగా చేయలేవు. ఒక వ్యక్తికి అవి అలా చేయలేవు.

165 ఇక్కడున్నటువంటి చిన్న రోసెల్లా గ్రీఫిత్ వైపు చూడండి, అక్కడ కూర్చొనియున్నది, చికాగోలోనున్న ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్నీ, ఆ నాలుగు పెద్ద ఆసుపత్రులు, దానియొక్క వైద్య సిబ్బంది ఆమెను వదిలిపెట్టారు. ఒక్క క్షణ కాలంలో, ఆ వేదిక పైన, ఉబ్బు-కండ్లు గల ఆ నీచురాలిని మార్చివేసినది. ఆమె కోసం వాళ్ళ అమ్మ కొనిన, ఒక తోలు కోటుతో, *ఈ విధంగా*, కత్తెరించబడిన ఆ కోటును ధరించుకొని అక్కడ నిలబడినది. ఆమె ఒక తెలివైన అమ్మాయి. మరియు ఆ కోటులో తన విస్కీ సీసాలను మోసుకొని వెళ్తూ ఉండేది, మరియు ఎవరైనా ఆమెను కనుగొనేలోపు, ఆమె ఎక్కడ ఆ వీధిలో పడిపోయి మరియు చలికి చనిపోతుందేమోనని భయపడుతుండేది. ఆ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మరియు అందరూ, ఆమె విషయంలో ఆశలు వదిలిపెట్టియుండగా, అదిగో, అక్కడ ఆమె నిలబడియున్నది. దానిపై ఇప్పుడు ఆమె ఒక పుస్తకమును వ్రాయుచున్నది.

166 అక్కడ వేదిక మీదకు ఆమె వచ్చినది. పరిశుద్ధాత్మ ఆమెతో ఇట్లు చెప్పినది, “నీ పేరు రోసెల్లా గ్రీఫిత్.” అందులో ఎటువంటి అస్పష్టత లేదు. “నీవు ఒక త్రాగుబోతువు. ఆరోగ్య సంరక్షణ కేంద్రాలకు మరియు ప్రతిచోటుకు నీవు వెళ్ళావు. అయితే, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, అది ఇప్పుడు అయిపోయినది.”

167 “మరియు ఇక్కడ బాల్కనీలో కూర్చున్న ఆ స్త్రీ, ఆమె ఫ్రెడ్ ఆస్టేర్, యొక్క సహ నాట్యకత్తె.” ఆమె పైకి గెంతినది. “అది నిజం. ఆమె కూడా ఒక త్రాగుబోతు, మరియు మత్తుకి బానిస. చట్టము ఇప్పుడు ఆమె కొరకు వెదకుతుంది.”

మరియు ఆమె తండ్రి నిలబడి, ఇట్లన్నాడు, “నేను దానిని వ్యతిరేకిస్తున్నాను.”

అందుకామె ఇట్లన్నది, “ఒక్క నిమిషం ఆగు, నాన్న. ఆ మనిషి చెప్పింది నిజం.”

168 అందులో ఎటువంటి అస్పష్టత లేదు. “**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, నీవు స్వస్థపరచబడ్డావు. నిన్ను నీవు సమర్పించుకో.”

ఆమె ఇప్పుడు సువార్త పనిలో, తన భర్తతోపాటు, సువార్త ప్రకటించుచున్నది. ఓ, మై!

169 ఏమిటది? యేసుక్రీస్తు నిన్నా, నేడు, నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. క్రీస్తు ఒక్కటే రీతిగా ఉండియుండగా, మరి దానిని గూర్చి సంఘశాఖలు అస్పష్టతను ఇచ్చుచున్న ఈ దినాల్లో, ఒక మత శాఖ సంఘము చెప్పేది మనమెందుకు వింటాము? దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. అది ఎల్లప్పుడూ స్పష్టమైనదే. ఇప్పుడు, ఆ బైబి-...బైబిలు ఇక్కడ ఏమి చెప్పుచున్నదో మనకు తెలుసు, ఒకవేళ...

170 నిర్జీవమైనదేదైనా ఒక ధ్వనిని ఇస్తుంది. ఒక నిర్జీవమైనది, నిర్జీవమైన సంఘములు, లేదా ఇంకా-ఏవైనా, ధ్వనులను ఇవ్వగలవు; అయితే ఆ ధ్వనిలో ఎటువంటి వ్యత్యాసము లేకపోతే, మనకు స్పష్టతనిచ్చే ఏదైనా ఒక మార్గం లేకపోతే ప్రయోజనం లేదు. ఇప్పుడు, మనకు తెలుసు.

171 ఇక్కడ, సైనికులను గూర్చి నేను కొన్ని లేఖనాలు వ్రాసికొనియున్నాను. అవును. సైనికులు, వారి యొక్క తర్ఫీదు దినాలలో, వారు ఆ బాకాల విషయమైన తర్ఫీదునొందుతారు. మరియు ఉపసంహరణ కొరకు, లేదా వారు చేయబోవుచున్నదాని కొరకు మరియు ప్రతీదాని కొరకు, ఏ విధమైన ధ్వనియో అని తర్ఫీదు పొందుతారు. వారు ధ్వనిని బట్టి తర్ఫీదు పొందుతారు. మరియు వారు ఆ——ఆ ధ్వనిని ఎరుగకున్నయెడల, తమను తాము సిద్ధపరచుకొనవలెనని వారికి ఎట్లు తెలుస్తుంది? అది నిజము. అయితే వారు ఆ ధ్వనిని బట్టి తర్ఫీదు పొందారు. మరియు ఆ ధ్వని వచ్చినప్పుడు, దాని అర్థము, ఒక నిర్దిష్ట సంగతియని వారికి తెలుసు.

172 యెరూషలేము గోడలను, టైటస్ చుట్టుముట్టినప్పుడు, ఆ సైన్యము దానిని ముట్టడివేయగా, ఆ తర్ఫీదు పొందిన సైనికులు; అనగా ఆ శిష్యుల గూర్చి, చరిత్రకారులు ఎట్లు వ్రాసితిరో గదా.

173 ఆ దినమున, యేసు ఆ కొండ మీద కూర్చొని, ఇట్లు చెప్పెను, "యెరూషలేము సైన్యముల చేత చుట్టుముట్టబడుటను మీరు చూసినప్పుడు; పొలములో ఉండువాడు, తన వస్త్రమును తీసుకొనిపోవుటకు, ఇంటిలోనికి తిరిగి రాకూడదు. ఇంటిలో నుండువాడు మిద్దె మీదకి వెళ్ళకూడదు లేదా క్రిందకు దిగకూడదు." ఇట్లు చెప్పెను, "కానీ ఆ కొండలకు పారిపోవలెను, ఏలయనగా ఒక శ్రమ కాలం ఉండబోవుచున్నది."

174 ఇప్పుడు టైటస్ సైన్యముతో అక్కడకు వచ్చుటను వారు చూసినప్పుడు, ఆ గొప్ప సంఘశాఖలన్నీ ఏమి చెప్పెనో గమనించండి. "ఇప్పుడు ప్రార్థించుటకు మనము ప్రభువు యొక్క గృహమునకు వెళ్ళుదుము." అప్పటికే సమయమైపోయినది. అది ఆ యాజకుని యొక్క, స్పష్టముకాని ధ్వనియైయున్నది. అది సంఘము యొక్క స్పష్టముకాని ధ్వనియైయున్నది.

175 అయితే యేసు యొక్క స్వరమునకు తర్ఫీదు పొందినవారు, వారు వీలైనంత త్వరగా కొండలకు పారిపోయారు, మరియు దానిని తప్పించుకొని బ్రతికినది వారు మాత్రమే. స్పష్టముకాని ధ్వని..."పట్టణమును విడిచి పారిపోవుడి," ఇప్పుడు, యేసు, ఆయన దానిని వారికి చెప్పి మరియు వారికి ఆ తర్ఫీదును

ఇవ్వనియెడల, ఆ ధ్వని యొక్క తర్ఫీదును ఇవ్వనియెడల, పరుగెత్తవలెనని వారికి ఎలా తెలిసియుండేది?

176 ఇప్పుడు, గొప్ప చరిత్రకారుడైన, జోసెఫస్, ఇట్లు చెప్పెను, "ఆ నరమాంస భక్షకులైయున్న, క్రీస్తు యొక్క శిష్యులు మాత్రమే దానిని——దానిని తప్పించుకొని బ్రతికిరి." వారు నరమాంస భక్షకులని చరిత్రకారులలో ఒకరు చెప్పారు. ఇట్లు చెప్పారు, "పిలాతు సిలువ వేసిన, నజరేయుడైన యేసు అను పేరు గల ఒక మనిషిని వారు తీసుకొనిపోయిరి, మరియు వారు అతని శరీరమును సమాధి నుండి దొంగలించి, మరియు బయటకు వెళ్ళి దానిని ముక్కలుగా చేసి మరియు దానిని తినివేసిరి."

177 అయితే వారు చేయుచున్నదేమనగా ప్రభురాత్రి భోజనమును తీసుకొనుచుండిరి, "ప్రభువు యొక్క శరీరము," మీకు తెలుసు కదా, మనమిక్కడ చేయునట్లేయైయున్నది. చూశారా?

178 మరియు ఇట్లు చెప్పిరి, "దానిని తప్పించుకొని బ్రతికినది వారు మాత్రమే, ఎందుకనగా వారు పట్టణమునుండి బయటకు వెళ్ళిపోయిరి." వారు ఆ ధ్వనిని ఎరిగియుండిరి.

179 ఓ, సహోదరుడా, ఈ ఉదయం ఆ పరిశుద్ధాత్మ మన హృదయములలోనికి ప్రవేశించి, పరిశుద్ధాత్మ యొక్క ఆ గుండెచప్పుడు ధ్వనిని మరియు ఆయన శక్తిని మనకు ఇచ్చును గాక. దేవుని బూర యొక్క ఆ ధ్వనికి: అది మాత్రమే తాళగలదు, మరియు ఏమి చేయాలో ఎరుగుటకు, మన హృదయములు ఈ ఘడియ కొరకు సిద్ధపరచబడును గాక.

180 "సజీవులమైన మనము నిద్రించినవారిని అడ్డగించము లేదా ఆటంకపరచము, ఏలయనగా బూర మ్రోగును." యుగముల గుండా, అక్కడ ఆ సైనికులందరూ, నిద్రించుచుండిరి; అయితే ఆ బూర మ్రోగినప్పుడు, వారు గాఢ నిద్రలో ఉన్ననూ, అది వారిని ఆటంకపరచదు, ఏలయనగా బూర మ్రోగి మరియు వారిని మేల్కొల్పుతుంది. వారు సిద్ధపడియున్నారు.

181 ఆ సిద్ధపడనివారు, ఆ ధ్వనిని ఎరుగరు. ప్రభువు రాకడయొక్క, ఆ——ఆ ధ్వని, ప్రేలినప్పుడు, అది ధ్వనించినప్పుడు, అది పరలోకమును మరియు పాతాళమును కుదిపివేస్తుంది. అయితే పాతాళములో ఉన్నవారు, నశించిపోయినవారు, ఆ ధ్వనిని ఎరుగరు. ఏమి చేయాలో వారికి తెలియదు.

182 అయితే, క్రీస్తులో నిద్రించుచున్నవారు, వారు ఆ స్పష్టమైన ధ్వనిని ఎరుగుదురు.

> ఓ, ప్రభువు యొక్క బూర మ్రోగును, మరియు ఇక సమయం ఉండదు,
> మరియు ప్రకాశవంతముగా, మరియు మనోహరముగా, నిత్యవాసరంబు తెల్లవారును;
> ఆకాశానికి ఆవలనున్న వారి గృహములలో భూమి యొక్క రక్షణనొందినవారు కూడుకున్నప్పుడు,
> మరియు ఆ పేర్లు పిలవబడినప్పుడు, నేను కూడా చేరియుందునచ్చట.

183 ప్రభువైన యేసుయొక్క రక్తము చేత, ఈ దినమే గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథమందు, మీ పేరును పెట్టుడి, మరియు అది స్పష్టముకాని ధ్వనిగా ఉండదు.

184 ఇప్పుడు మనము శ్రమ వచ్చుచున్నది అనే ధ్వనిని వింటున్నాము, అంతటా అణుబాంబులు వ్రేలాడుచున్నవి, దేశముల మధ్య తొందరలు, కలవరపాటు సమయము ఉండియున్నది. ఉద్యోగ విషయమై మనమెందుకు విచారిస్తాము? ఇంటిని గూర్చి మనమెందుకు విచారిస్తాము? దేని విషయమైనా మనమెందుకు విచారిస్తాము?

185 యేసు మనకెన్నడూ విచారించమని చెప్పలేదు, కానీ ఇట్లు చెప్పెను, "ఈ సంగతులు జరుగుటను మీరు చూసినప్పుడు, మీ తలలు పైకెత్తుకొన్ని, మరియు ఆనందించుడి, ఎందుకనగా మీ విమోచన సమీపించుచున్నది." మరదే సువార్త ధ్వని యొక్క స్పష్టతయైయున్నది.

186 పరిశుద్ధాత్మ సంఘములోనికి వచ్చి, హృదయము యొక్క తలంపులు వివేచించుటను ప్రారంభించి, ఈ గొప్ప సూచక క్రియలు చేయుచూ, వెలుగులు ప్రకాశించుచున్నట్టి ఈ అస్తమయ కాలమున ఆత్మ తిరిగి వచ్చుటను మనము చూచుచుండగా, ఆయన వచ్చి మరియు అది దహించబడుటకు మునుపు, సొదొమ వద్ద ఆయన చేసిన అదే కార్యమును చేయుటను మనము చూచుచున్నాము. తన వీపుని త్రిప్పుకొనియున్న ఆ దూతను చూడండి, ఆయన వెనుకనున్న ఆమెను గూర్చి, "శారా నవ్వనేల?" అని అడిగెను. యేసు ఇట్లు చెప్పెను, "సొదొమ దినములలో జరిగినట్లే మనుష్య కుమారుని యొక్క రాకడలో జరుగును." అదేమిటి? అది ప్రభువైన యేసు యొక్క రాకడను గూర్చిన ధ్వనియైయున్నది.

187 "ఆ భయంకరమైన మహాదినము ప్రపంచమును నాశనం చేయుటకు ముందు ఇదిగో ప్రవక్తయగు ఏలీయాను, నేను మీయొద్దకు పంపుదును. ఆ మహాదినము వచ్చుటకు ముందు, అతడు పిల్లల హృదయములను తిరిగి అసలైన విశ్వాసము వైపునకు త్రిప్పును, తిరిగి దేవుని యొక్క శక్తి వద్దకు, తిరిగి నిజమైన పరిశుద్ధాత్మ యొద్దకు, తిరిగి క్రీస్తు నొద్దకు త్రిప్పును."

188 ఆ బూర మ్రోగుటను మనము వినుచున్నాము. ఓ, మై! అది ఏమిటి? "ప్రభువు యొక్క పరిశుద్ధులారా, మేల్కొనుడి, అంతము సమీపిస్తుండగా కునుకుపాటు ఎందుకు, మనము ఆ చివరి పిలుపు కొరకు సిద్ధపడదాము." అది స్పష్టముకాని ధ్వనిని ఇచ్చినయెడల, అది అస్పష్టముగా ఉన్నయెడల, యుద్ధము కొరకు తమనుతాము ఎవరు సిద్ధపరచుకొందురు? అయితే అది అస్పష్టమైనది కాదు.

189 ప్రజలు ఇట్లంటారు, "పరిశుద్ధాత్మ నేరుగా ప్రజల మనసులను చదువుచున్నాడని, మరియు ఆయన చేయుచున్న ఈ విషయాలను గూర్చి, వారు మాట్లాడుచున్న ఇదంతా ఏమిటి?" అది సువార్త ధ్వని యొక్క స్పష్టతయైయున్నది. అది ఆ విధంగా ఉండునని క్రీస్తు చెప్పెను.

190 "మంచిది, ఈ పెద్ద సంఘాలన్ని ఎందుకు అట్లున్నవి?" అది ఆ విధంగా ఉండునని క్రీస్తు చెప్పెను. అది అస్పష్టమైనది కాదు. అది దాని యొక్క స్పష్టతయైయున్నది. మనము ఇటీవలనే దాని మీద ఒక ఎనిమిది- రోజుల

కూటమును కలిగియున్నాము, ఈ విషయం అలాగేయుండునని బైబిలు ఖచ్చితంగా చెప్పుచున్నదని తెలుసుకున్నాము. గొప్ప సంఘశాఖలు లేస్తాయి, అవన్నియు వాటికవే ఒక సంఘముల సమైఖ్యగా మారుతాయి. కథోలిక్కు గురుపీఠము, అనే మృగమునకు ఒక ప్రతిమను చేయుటద్వారా, మనము దానిని కలిగియున్నాము. మనము మృగమునకు ఒక ప్రతిమను చేస్తాము. అక్కడే, ఆ సమాఖ్యలో, మనము దానిని కలిగియున్నాము, ప్రతి సంఘశాఖ అందులోయున్నది. అది ఒక స్పష్టముకాని ధ్వని కాదు. అది ఒక అసలైన నిజమైన ధ్వనిని ఇస్తుంది. అది ఒక స్పష్టమైన ధ్వనియైయున్నది.

191 "మన యు ఎన్ పై, అనగా ఐక్యరాజ్య సమితిపై మనకు గొప్ప నమ్మకమున్నది." సరి, అది కేవలం జాతీయ సమాఖ్య ఉన్నంత క్రియాశీలకంగానే ఉన్నది, సరిగ్గా అదేయైయున్నది. మొదటి ప్రపంచ యుద్ధము తరువాత, మనము ఒక జాతీయ సమాఖ్యను కలిగియున్నాము. వారు ప్రపంచమంతటిని నియంత్రించబోవుచుండిరి. అది పనిచేయలేదు. ఐక్యరాజ్య సమితి యొక్క నిజమైన చర్చ ఇప్పుడు ఎంతో అస్పష్టముగా ఉన్నది. ఏమి చేయాలో వారికి తెలియదు. క్రుశ్చేవ్ తన బూటును తీసి మరియు బల్లపై కొట్టినప్పుడు వారు అక్కడున్నారు. మరది ఏమి మేలు చేస్తుంది? మరియు ఆ మిగతావన్నియు అట్లేయున్నవి. అది ఐక్యరాజ్యసమితి యొక్క అస్పష్టతయైయున్నది. అది సాగినంతకాలము, ఐక్యరాజ్య సమితి మంచిదే, అయితే ఇదివరకే ఆలస్యమైపోయినది. అటువంటి దేనికొరకైనా సమయము లేదు.

192 ఒకే ఒక్క స్పష్టమైన ధ్వని ఉన్నది. అది సువార్తయైయున్నది. యుద్ధమునకు సిద్ధముకండి. ఏ యుద్ధము? ప్రభువు యొక్క రాకడ. అన్నివైపులా దుష్టత్వము ప్రజలను చుట్టుముట్టుచుండగా, ఇప్పుడు దుష్టత్వమునకు వ్యతిరేకముగా యుద్ధానికి మిమ్మల్ని మీరు సిద్ధపరచుకొనుడి. ప్రతిది తప్పుదోవ పట్టుచున్నది, కుటుంబ జీవితం పాడవుచున్నది, మరియు ఐక్యరాజ్య సమితి పతనమగుచున్నది, మరియు దేశాలు బ్రద్దలగుచున్నవి, మరియు చుట్టూ అణుబాంబులు ఉన్నవి, మరియు కుటుంబాలు విడిపోవుచున్నవి, మాతృత్వం మరియు అటువంటివి దిగజారిపోవుచున్నవి, మరియు ప్రజలలో దుర్నీతి ఉంటున్నది, మరియు— మరియు ఒకరి పట్ల ఒకరికి నమ్మకము లోపించుచున్నది, సంఘశాఖలన్నియు విచారముతో కలవరపడుచున్నవి, మీరేమి చేయగోరుచున్నారు? నిశ్చయత కలిగియుండుడి. మిమ్మల్ని మీరు యుద్ధానికి సిద్ధపరచుకొనుడి.

193 టెలివిజన్లు, రేడియోలు, మరియు వార్తా పత్రికలు కుళ్ళిపోవుచున్నవి. ప్రకటనలు వచ్చు ఈ సాధనాలన్నిటిలో, ఎప్పుడూ ఉండే విషయమేదనగా సిగరెట్లు, పొగాకు, మరియు విస్కీ, మరియు త్రాగుడు, మరియు నీచమైన-వస్త్రధారణ కలిగిన స్త్రీలు. టెలివిజన్ కార్యక్రమాలలో మురికి ఛలోక్తులు మరియు హాస్యగాళ్ళు ఉన్నారు, మరియు అమెరికా దానికొరకు పడిపోవుచున్నది. ఒక పెద్ద...ఆ రాత్రి నెబుకద్నెజరు రాజు యొక్క ఇంటిలో ఉన్న—ఉన్న అవివేకమునకు తీసుకురాబడినది, అక్కడ ఒక పిచ్చి హడావుడి జరిగినది. వారు ఒక పెద్ద త్రాగుడు సంబరమును మరియు నాట్యమాడుటను కలిగియుండిరి, మరియు టెలివిజను, ఆ దినమున అది ఉన్నయెడల, వారి హాస్యగాళ్ళు అక్కడకు వెళ్ళియుందురు. మరియు అక్కడ గోడమీద ఒక చేవ్రాత వచ్చియున్నది.

194 మరియు, ఈనాడు, మనమెంతో సురక్షితంగా ఉన్నామని, ప్రపంచములోనే ఉత్తమమైన శాస్త్రవేత్తలు మనకు ఉన్నారని, మనము అనుకొనుచున్నాము. ప్రపంచములోనే శ్రేష్ఠమైనవాటిని మనము కలిగియున్నామని అనుకొనుచున్నాము. అయితే, క్షిపణుల పోటీలో, మనమెంతో వెనుకబడియున్నామని కనుగొన్నాము. అహ్-హహ్. మరియు పిదప అమెరికాకు ఏమి జరిగినది? గోడమీద చేవ్రాత మాత్రమే కాదు గాని ఆ——ఆ క్షిపణుల యొక్క ప్రాక్షేపిక శాస్త్రము, మనము కొన్ని సంవత్సరాలు, వెనుకబడియున్నామని, ఆకాశములో వ్రాయుచున్నది. విషయమేమిటి? గోడమీద చేవ్రాత ఉన్నది.

195 ఆ దినమున, అది అన్యభాషలో వ్రాయబడినది, గోడమీద చేవ్రాత. రాజ్యమంతటిలో, ఒకే ఒక్క మనుష్యుడు తప్ప, దానిని అనువదించగలవారు ఎవరును లేరు. అయితే అతడు అనువాదముచేయు వరమును కలిగియుండెను. మరియు అతడు దానిని అనువదించి, మరియు ఇట్లు చెప్పెను, "నీవు త్రాసులో తూచబడినావు, మరియు తక్కువగా కనబడినావు. నీవు 'పరిశుద్ధ-గుండ్రాళ్ళు' అని పిలిచే ఒక దేశపు జనమును దేవుడు నీ మధ్యకు పంపెను. నీవు అక్కడకు వెళ్ళి వారిని అవమానపరచావు, మరియు వారిని మరణమునకు అప్పగించావు, మరియు ఊపిరాడకుండా చేసి వారిని చంపావు. మరియు నీ దేవుళ్ళను మరియు విగ్రహాలను మరియు మొదలైనవాటిని తీసుకొని, మరియు వాటిని ఆరాధించి, మరియు నీకు ఇంపైనట్లుగా జీవించావు. మరియు ఇప్పుడు నీవు వెళ్ళి మరియు వారి దేవుని ఆలయములోని పాత్రలనే తీసుకున్నావు, మరియు ఇక్కడకు వచ్చి, 'పరిశుద్ధ-గుండ్రాయి, బట్టతల బోధకుడు,' అని చెప్పుచూ వారిపై ఛలోక్తులు విసురుచూ, ఎగతాళి చేయుచున్నావు, మరియు అటువంటివి చేయుచున్నావు. మరియు దేవుడు దానిని ఇక సహించకున్నాడు. మరియు నీ నాశన ఘడియ సమీపించినది." సరిగ్గా అప్పుడే, వారిని లోబరచుకునే దేశము గవినియొద్ద వేచియున్నది. కేవలం కొద్దిసేపటి తర్వాత, వారు వధించబడినారు. వారి స్త్రీలు నరకబడినారు. వారి కావలివారు, వారి సైన్యము, ప్రతిదీ, స్వాధీనము-చేసుకొనబడినది. "త్రాసులో తూచబడినావు, మరియు తక్కువగా కనబడినావు."

196 మనము రేడియో- మరియు టెలివిజన్- పిచ్చితనము, మరియు ఛలోక్తులు, మరియు చెత్త, మరియు అసభ్యత, మరియు వంకరతనము, లోబడనితత్వము, మరియు ప్రతిదానిని కలిగియున్నాము, ఎంతగా అంటే దేవుడు ఇక దాని విషయమై విసుగుచెందినాడు. సువార్త, పరిశుద్ధాత్మ సంఘము యొక్క నిజమైన సువార్త, యేసుక్రీస్తు మరియు ఆయన రాకడ యొక్క నిశ్చయతను చూపించుచు, దేశమంతటిని చుట్టి రాగా, మన ఆకాశములలో దేవుడు ఇట్లు రాసే సమయము వచ్చియున్నది, "త్రాసులో తూచబడినావు, మరియు తక్కువగా కనబడినావు." ఆమేన్. మనము ఒక భయంకరమైన స్థితిలో ఉన్నాము. స్పష్టమైన ధ్వనిని ఆలకించండి, స్పష్టత లేని ఐక్యరాజ్య సమితిని కాదు. అవును, అయ్యా!

197 ఇటీవల ఒక దినమున మనకు ఎన్నికలు జరిగినప్పుడు కూడా...ఇక్కడ కొంతకాలం క్రితం, వారు ఇట్లు చెప్పారు, రాజకీయ ప్రపంచపు యొక్క ఓట్లను వారు లెక్కించినప్పుడు, మరియు వారు అప్పుడు ఇట్లు చెప్పారు, వారు ఇట్లన్నారు, "మేము...ఇప్పుడు నేను ఒక యంత్రమును కలిగియున్నాను, ప్రతి యొక్కరు యధార్థంగా ఉండవలసియున్నది, ఎందుకంటే మీరు కేవలం ఒక చిన్న మీటను

లాగుతే మరి అది మీ వ్యక్తికి ఓటు వేస్తుంది. మీరు క్రిందకు లాగి, చిన్నగా నొక్కితే చాలు, అది మీ మనిషికి ఓటు వేస్తుంది." హహ్! అది స్పష్టము కానిదని వారు కనుగొన్నారు.

198 శ్రీ. ఎడ్గర్ హూవర్ దానిని బహిర్గతం చేసాడు, ఒక దినమున డెమొక్రాట్ పార్టీని బహిర్గతం చేసాడు. వారు ఆ యంత్రాన్ని అమర్చినప్పుడు, శ్రీ. నిక్సన్ కు వారు ఓటు వేసిన ప్రతీసారి, కెన్నడీ కి కూడా వారు అంతే ఓటు వేయునట్లు, పెట్టిరి. మరియు అది అట్లున్నదని వారు కనుగొనిన యెడల, అప్పుడు, వారెందుకని దాని విషయమై ఏదో ఒకటి చేయరు? ఎందుకు? సరి, దానిలో ఏ స్పష్టత లేదు. ఏమి జరుగుతుందో మీకు తెలుసు, శ్రీ. హూవేర్. చూశారా? మంచిది. మీరు చూడండి, ప్రతిదీ అస్పష్టముగా ఉన్నది. ఎవరు ఎన్నుకొనబడ్డారో మీరు చెప్పలేరు, కెన్నడీనా లేక- - -కెన్నడీ "ఎన్నికైనట్లు" ప్రకటించబడినాడు, అయితే అతడు ఎన్నుకొనబడినాడో లేదో నాకు తెలియదు. ఇప్పుడు, నేను రాజకీయ నాయకుణ్ణి కాదు. దాని గూర్చి నాకేమి తెలియదు. అయితే మంచి ఏదో చెడు ఏదో నాకు తెలుసు. ఆ ఇంగితజ్ఞానం నాకు ఉన్నది. దానిని చేయుటకు వారు ఆ యంత్రమును ఏర్పాటు చేసారన్నదానిని, ఆ మనుష్యుడు, ఎఫ్ బి ఐ, ద్వారా ఋజువు చేసినది సరిగ్గా మన కళ్ళ ముందు ఉన్నది. ఆ విధంగా చేసినది, మరొక వర్గము కాదు. కెనడీ వర్గము వారే అట్లు——అట్లు——అట్లు చేసిరి. ఎందుకని? అది అలాగే ఉండవలసియున్నది.

199 దేవుని రాజ్యము తప్ప, ఈ లోకములో నిలబడగలుగునది మరొకటి లేదు. ఏలయనగా ప్రతి రాజ్యము "త్రాసులో తూచబడి, మరియు తక్కువగా కనబడినవి," మన దేశము కూడా. ఎందుకని?

200 ఇక్కడ కొన్ని సంవత్సరాల క్రితం, ఇక్కడ నేను వెళ్తూ మరియు కూర్చొనే, ఒక పెద్ద పాత చెట్టు ఒకటి ఉండేది. మరియు నేను ఇట్లు తలంచాను, "ఆ వృక్షము. నేను బ్రతికియున్నయెడల, ముసలివాడనైనప్పుడు, నేను వచ్చి ఆ చెట్టు క్రింద కూర్చుంటాను." ఇప్పుడది కేవలం ఒక చచ్చిన చెట్టుయైయున్నది. నేను ఇదివరకు నివాసముండిన స్థలములో, మా నాన్న అక్కడకు వచ్చుటను, మరియు ఆ చిన్న, పొట్టి చేతులను నేను చూస్తుండేవాడిని. అతడు, ఓ, అక్కడ దిగువున ఒక కెంటకి నివాసి, మరియు అతడు కట్టెలు కొట్టేవాడు మరియు అటువంటివి చేసేవాడు; ఒక చిన్న వ్యక్తి, సుమారు నూట నలభై-ఐదు లేక యాభై పౌన్లు ఉండేవాడు, అయితే దృఢంగా ఉండేవాడు. ఓ, మై! మిస్టర్. కూట్స్, ఇక్కడ, తానొక్కడే తొమ్మిది-వందల-యాభై-పౌండ్ల-బూడిదె చెట్టు మొద్దును మోయటం, అతడు చూశాడని నాకు చెప్పాడు, ఒక——ఒక మంచి బలశాలి. యాపిల్ చెట్టుకు తగిలించిన ఒక పగిలిపోయిన పాత అద్దము వద్ద, అక్కడ బయట కడుక్కొనుటకు, తన చేతులను మడుచుటను నేను చూసేవాణ్ణి.

201 మరియు బయట అక్కడ ఆ నీళ్ళ కూజా నీళ్ళగొట్టం వద్ద ఒక పాత పెనమును కలిగియుండి మేము ఏ విధంగా జీవించవలసియుండెనో, బహుశా, ఇండియానా ప్రజలైన మీలో కొందరు ఎరుగుదురు. మరియు అక్కడ అమ్మ వద్ద ఒక పాత సంచి, ఒక భోజన సంచి ఉన్నది, దానినుండి ఒక తువాలను చేసినది, దానిని కొద్దిగ్గా అలంకరించినది; కొన్ని తీగలను బయటకు లాగి మరియు అంచున కొద్దిగా అలంకరించినట్లు చేసినది. పెద్దది- - -ఆమె నన్ను కుంచెతో రుద్ది మరియు పిదప

ఆ తువాలుతో నన్ను తుడిచేది, ఆ పాత కరుకైన భోజన సంచివలన, చర్మము, దాదాపు ఊడిపోయినట్లయ్యేది. ఆ పాత తువాలుతో ఆమె నన్ను రుద్ది మరియు తుడుచుచుండేది.

202 ఇప్పుడు, నాన్న అక్కడ నిలుచొని, లోపలికి వచ్చి, మీకు తెలుసా, మరియు ఆ పాత చొక్కాయి చేతులను మడుచుటను నేను చూసేవాణ్ణి, మరియు అతడు కడుక్కొనేవాడు. ఓ, మై, ఆ కండలను చూసేవాణ్ణి! నేను ఇట్లు అన్నాను, "నీకు తెలుసా, ఆయన ఎంతో బలవంతుడు, ఆయన ఐదు వందల సంవత్సరాలు బ్రతుకుతాడు." అయితే మీకు తెలుసా? యాభై-రెండు సంవత్సరాలు ఉన్నప్పుడు ఆయన చనిపోయాడు. ఎందుకు? "ఇక్కడ నిలవరమైన పట్టణము మనకు లేదు."

203 ఎక్కడైతే——ఎక్కడైతే గొప్ప కైసరులు నిలబడి, వారి యొక్క గొప్ప సమూహముతో, మరియు బూరతో మరియు ఆ ఘనతతో, మరియు వారు కలిగియున్న దానంతటితో, నడచిన ఆ వీధులలో, ఆ రోమ్ లో నేను నిలబడ్డాను. మరియు వారి రాజ్యమును ఎక్కడ కనుగొనవలెనో మీకు తెలుసా? అది భూమిలో ఇరవై అడుగుల లోతున ఉన్నది. రెండు వేల సంవత్సరాలు దానిని ముంచివేసినవి.

204 ఎక్కడైతే, ఒకనాడు దేవుని ప్రజలను హింసించి, వారిని వెంటాడి మరియు వారిని బానిసలుగా చేసినట్టి, ఆ——ఆ గొప్ప ఫరో నిలబడెనో, అట్టి ఐగుప్తులోని, కైరోలో నేను నిలబడ్డాను. అక్కడ దాని క్రింద ఇరవై లేదా ముప్పై అడుగులు లోతున, వారి స్థలము యొక్క శిథిలములు ఉన్నవి.

205 ఎక్కడైతే, ఆ——ఆ గొప్ప కట్టడలు మరియు అటువంటివి నిలచియుండెనో మరియు అవన్నీ ఎక్కడైతే ఉండెనో, అట్టి ఇంగ్లాండులోని లండనులో, నేను నిలబడ్డాను. మరియు అది భూమిలో ఇంకిపోయినదని, కనుగొన్నాను. అదేమిటి? "ఇక్కడ మనకు ఒక నిలవరమైన పట్టణము లేదు, అయితే ఒకటి రావలెనని మనము కనిపెట్టుచున్నాము."

206 ఎందుకని ఈ రాజ్యములు ఇట్లగుచున్నవి? అది కేవలం ఒక నిత్యమైన దానిని గూర్చి మాట్లాడుచు, మీకు చెప్పుట కొరకేయైయున్నది. ఒక చెట్టు ఎందుకని అందముగా ఉన్నది? ఎందుకనగా అది ఎదురుచూచుచున్నది. ఆ చెట్టు ఎప్పుడైతే నిత్యము బ్రతుకుతుందో, అట్టి దేవుని కుమారుల యొక్క సంపూర్ణ ప్రత్యక్షత కొరకు అది ఎదురుచూస్తున్నది. రానైయున్న ఒక ర్యాజము ఉన్నది. మరియు బైబిలు ఇట్లు——ఇట్లు చెప్పినది, "మనకు ఇక్కడ ఒక నిలవరమైన పట్టణము లేదు, అయితే ఒకటి రావలెనని మనము ఎదురుచూస్తున్నాము." మరియు అక్కడ ఒక కదల్చబడని రాజ్యమును దేవుడు మనకు అనుగ్రహించెను.

207 భూమిమీద ఉన్న ప్రతీది కదల్చబడునది మరియు కుదపబడునదై యున్నది, అది పడిపోవుచున్నది. ప్రతీది కుళ్ళిపోవుచున్నది. మనము ఒక చనిపోవుచున్న ప్రపంచములో బ్రతుకుచున్నాము. ప్రతీది చనిపోవుచున్నది. చెట్లు చనిపోవుచున్నవి. గడ్డి చనిపోవుచున్నది. పూలు చనిపోవుచున్నవి. పట్టణాలు చనిపోవుచున్నవి. లోకము చనిపోవుచున్నది. మీరు చనిపోవుచున్నారు. ప్రతీది చనిపోవుచున్నది. నేను చనిపోవుచున్నాను. ప్రతీది చనిపోవుచున్నది. గాలిలో ఆ——ఆ ప్రత్యేకమైన ఆమ్ల కిరణాలు మరియు అటువంటివి ఉన్నవి, మరియు, గాలిలో రసాయనాలు ఉన్నవి.

208 కేవలం ఇక్కడున్న ఈ పెద్ద వంతెనను మీరు తీసుకొనండి, అది అక్కడ నిర్మించబడుటకు ఇరవై-రెండు సంవత్సరాల క్రితమే, నేను అది వచ్చుటను చూసినప్పుడు, అక్కడ వారు ఆ వంతెనను కట్టినప్పుడు, ఆ మనుషులు దానిపై వారి ప్రాణములు కోల్పోవుటను చూసాను, మరియు దాని గూర్చి మాట్లాడాను. మా అమ్మ నన్ను వైద్యునియొద్దకు తీసుకొని వెళ్ళగోరినది, నాకు నరాల ఉద్రిక్తత కలిగినదని ఆమె అనుకున్నది. మరియు నేను ఆమెతో చెప్పాను. ఇట్లన్నాను, “ఒక వంతెన కూలిపోవుటను నేను చూశాను, మరియు నేను ఆ మనుష్యులను లెక్కబెట్టాను.” దాని తర్వాత ఇరవై-రెండు సంవత్సరాలకి, ఆ వంతెన కూలిపోయినది, మరియు అంతే మంది మనుష్యులు తమ ప్రాణములను కోల్పోయారు. అది పదహారు అని నేను అనుకొనుచున్నాను. ఖచ్చితంగా.

209 ఇప్పుడు, ఆ పెద్ద ఇనుప దిమ్మెలను వారు అక్కడ పెట్టినప్పుడు, ఆ వంతెన ఎప్పటికీ నిలబడుతుందని, నేను అనుకున్నాను. ఓ, మూడు లేదా నాలుగు సార్లు దానికి వారు పెయింటు వేసారు, మరది సరిగ్గా ఇప్పుడు తుప్పు పట్టుచున్నది. అదేమిటి? గాలిలోని ఆ కిరణాలు, దానిని కాల్చుచున్నవి.

210 పదహారు సంవత్సరాలు గల, ఒక అందమైన యౌవనస్తురాలు, సంఘములో కూర్చొని, బబుల్గమును బుగ్గలాగా చేసి పగలగొట్టుచు, మరియు అసభ్యంగా ప్రవర్తించుచు మరియు అట్లు కొనసాగుచూ, బయటకు వెళ్ళి మరియు ఆమె శృంగారముగా కనబడునట్లు తన బట్టలను కురచగా చేసుకొని, తనను తాను వంకర చేసుకొనుటను మనము కనుగొంటాము. మరియు కొన్ని సూర్యాస్తమయాలు కాకమునుపే, ఆమె వృద్ధురాలైపోయి ముడతలు పడిపోవుచున్నది, మరియు ఆమె చర్మము వ్రేలాడుచున్నది. మరియు ఆమె వంకర చేసుకున్నట్టి ఆ చిన్న శరీరము, దానిలో ఒక ఆత్మ నివసించి, ఆమెను నియంత్రించుటకు అనుమతించగా, అది ఆమె యొక్క నైతిక విలువలను కుక్కలకు వేసినది, మరియు వ్యభిచారము కారణంగా, తీర్పు దినమున, జవాబు చెప్పవలసియున్నది. “ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే ఆమెతో వ్యభిచారము చేసినవాడగును.” ఆమె మట్టి తప్ప ఏమియు కాదని, మరియు తిరిగి మట్టిలోనికే వెళ్ళుచున్నదని గ్రహింపకయున్నది, ఏలయనగా, “నీవు మన్నే గనుక, మరలా తిరిగి మన్నైపోవుదువు.” అదేమిటి? ఆమె కేవలం గ్రహించి, మరియు ఆపివేసిననయెడల చాలును. అది ఒక స్పష్టముకాని ధ్వనియైయున్నది.

211 “సరే, ఇప్పుడు టెలివిజన్ లో ఫలానా-మరియు-ఫలానా వారు, పాఠశాలలో ఫలానా-మరియు-ఫలానా వారు ఉంటారు,” వారు ఫలానా వారిని పాఠశాలలో అనుకరించుటకు ప్రయత్నిస్తారు. మీరు ఎన్నడూ అటువంటి మాదిరిని కలిగియుండకండి. దేవుని వైపు చూడండి.

212 ఓ, స్పష్టము కాని ధ్వనులు! ఎన్నికలు! ఇప్పుడు ఎటువంటి సమయము వచ్చినది కదా, అస్పష్టత!

213 మనకు సమయమున్నయెడల, ఒకసారి దానివైపుకు త్రిప్పుదాము. సహోదరీలందరు, ఆ లేఖనాలను వ్రాసుకొనుటను నేను చూస్తున్నాను, మంచిది. ఇప్పుడు రెండవ తిమోతీ 2 లో, కొన్ని నిముషాలు మనము దానిని చదువుదాం. రెండవ తిమోతీ, 2వ అధ్యాయము, మరియు 3వ అధ్యా-_ _ _ఆరంభము నుండి,

రెండవ తిమోతీ, 3వ అధ్యాయం, ఇప్పుడు మనము చదువుదాం. ఇక్కడ వినండి. “దీనిని కూడా తెలుసుకోండి...” ఇప్పుడు, ఇది ఆత్మయైయున్నది.

> ఇదియు తెలిసికొనుము, *అంత్య దినములలో అపాయకరమైన* కాలములు వచ్చును.

214 ఇప్పుడు, ఈ ఉదయము సంఘములో మీరు వింటున్నది, చాలా సంవత్సరాల క్రితం, క్రీ.శ. 66, అనగా రెండువేల సంవత్సరముల క్రితం, ఈ దినమును గూర్చి పరిశుద్ధాత్మ చెప్పుచున్నదైయున్నది.

> *ఏలయనగా మనుష్యులు స్వార్థ ప్రియులు...బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞత లేనివారు, అపవిత్రులు,*

215 నేడు, ఆ దినమును చూడండి. మీరు పరిశుద్ధతను గూర్చి మాట్లాడినయెడల, వారు మిమ్మల్ని ఇట్లు పిలుస్తారు, “పరిశుద్ధ-గుండ్రాయి.” పిల్లలను, వారేమి చేయుచున్నారో చూడండి. “బాల నేరస్థులు,” అను దాని గూర్చి వారు మాట్లాడుతారు. తల్లితండ్రులారా, ఇప్పుడు నేను మీతో విబేధించబోవుచున్నాను. అది బాలుల నేరము కాదు; అది తల్లితండ్రుల నేరమైయున్నది. చూశారా? అది అదేయైయున్నది.

216 మీలో కొందరు ఆ పాత కాలపు కెంటకీ తల్లులను ఇక్కడికి పిలవండి, కెంటకీ ఎంతో “నిరక్షరాస్యత” లో ఉండెను. అక్కడున్న ఆ పాతకాలపు తల్లులు, ఒక పాత కుచ్చుటోపీని ఆ విధంగా ధరించుకొనియుందురు, మరియు ఆమె ఎంత విద్యలేనిదో చెప్పాలంటే, ఆమెకు కనీసం అఆ లు కూడా తెలియవు. ఆమె అంత సొగసైనదానిగా లేకపోవచ్చు, అయితే, నేను మీకు చెప్తున్నాను, మీ కుమార్తెలలో కొందరివలె కురచ దుస్తులు ధరించి; మొఖానికంతటికీ పెదవుల రంగు పూసికొని, మరియు తన చింపిరి జుట్టుతో, తన కుమార్తెను ఒక రాత్రి లోపలికి రానివ్వండి. ఆమె, “ప్రియా, నీవు మంచి సమయమును గడిపినావా?” అని చెప్పదు. ఆమె దేనినుండైనా ఒక చెక్క ముక్కను అందుకుంటుంది, మరిక ఆమె తటాలున చెంపమీద ఆమె——ఆమె చివరిసారిగా ఎప్పుడు బయటకు వెళ్ళినదో ఆమెకు గుర్తుంటుంది. అయితే దానిని మీరు ఇట్లంటారు, “నిరక్షరాస్యత.” అవును. అంతే.

> *...కృతజ్ఞత లేనివారు, అపవిత్రులు,*
>
> *అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు,* మంచిగా జీవించుటకు ప్రయత్నించువారిని ద్వేషించుదురు. (చూశారా?)
>
> *ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటే* సుఖానుభవము *నెక్కువగా ప్రేమించువారు;*

217 మై, ఒక బంతి ఆటకు వెళ్ళుటకై, లేదా అటువంటి దేనికొరకైనా మిలియను కొలది డాలర్లను వారు వెచ్చిస్తారు, లేదా ఒక సినీ తార ఒక ఫలానా దానిని చేయబోవుచున్నదాని వద్దకు, అటువంటి దేని వద్దకైనా, అనేక సంవత్సరాల క్రితం ఒక పాత రోమా సర్కసు వంటిదాని వద్దకు వెళ్ళుటకై వెచ్చిస్తారు. అయితే ఒక పరిశుద్ధాత్మ కూటమునకు ఒక వీధిని దాటి వెళ్ళే విషయానికొస్తే, వారు వారి వాకిట్లో కూర్చొని, దానిని ఎగతాళి చేస్తారు.

218 మంచిది, మీరు ఇట్లంటారు, "సరే, సహోదరుడా బ్రెన్హామ్, వారు కమ్యూనిస్టులు." మంచిది, 5వ వచనం ఏమి చెప్పుచున్నదో మనం చూద్దాం.

*పైకి భక్తి గలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించని వారునై యుందురు:...*

219 దేని శక్తిని ఆశ్రయించనివారు? దేవుని శక్తిని. "పైకి భక్తిగలవారివలె ఉండియు, దేవునియొక్క శక్తిని ఆశ్రయించనివారు." సంఘముకు వెళ్ళుచు మరియు ఒక సంఘశాఖకు చెందియుంటారు, కానీ సంఘములోనున్న పరిశుద్ధాత్మ యొక్క ఉనికినే తృణీకరించుచున్నారు, వారు ప్రారంభంలో చేసిన అదే క్రియలతో దానిని అట్లే ప్రవర్తింపజేయుచున్నారు. ఓ, మై! సంఘశాఖ శాపం ఎలాగున్నదో చూస్తున్నారా? అహ్! మీరు నా మీద కోపపడరని ఆశిస్తున్నాను. అయితే నేను దానిని చెప్పడానికి ప్రయత్నిస్తున్న ఆ వెలుగులోనే మీరు దానిని పొందుకోవలెనని నేను ఆశిస్తున్నాను. చూశారా? ఇప్పుడు దీనిని గమనించండి.

*పైకి భక్తిగలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించని వారునై యుందురు: అట్టివారికి...*

ఆయన సంఘానికి ఏమని చెప్పుచున్నాడు? "విముఖడవైయుండుము." దానికి విముఖడ్డైయుండుము. దాని నుండి బయటకు రమ్ము. అవును అది నిజం.

220 ఏలయనగా, వినండి, మనము ఇంకా ఒకటి, లేదా రెండు వచనములు చదువుదాము. కేవలం వినండి, ఏలయనగా అటువంటి ప్రజలు ఎంత స్పష్టముగా ఉన్నారో మనము చూద్దాం. అది అస్పష్టముగా ఉన్నదేమో చూద్దాం.

*వీరెవరనగా ఇండ్లలోనికి చొచ్చి పాపభరితులై, మరియు నానావిధములైన దురాశల చేత నడిపించబడు, అవివేక స్త్రీలను చెరపట్టువారు,*

*ఎల్లప్పుడూ నేర్చుకొనుచున్నను, సత్య విషయమైన అనుభవజ్ఞానమును, ఎప్పుడూ పొందలేని వారైయున్నారు.*

221 సత్యమనగా ఏమిటి? యేసు క్రీస్తే సత్యము. ఆయన ఇట్లు చెప్పెను, "నేనే సత్యమును."

పిలాతు ఇట్లు అడిగాడు, "సత్యమనగా ఏమిటి?"

"నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను."

222 స్త్రీలు, అన్ని విధాలైన ఆ——ఆ——ఆ స్త్రీల సమాజములు కలిగియుండి, మరియు రగ్గులు తయారుచేయుచు, కలసి వెళ్ళుచు, ఛలోక్తులు చెప్పుకొనుచు, సంఘ కాపరికి చెల్లించుటకు విందులు మరియు సూప్ భోజనాలను, మరియు అటువంటి-వాటిని కలిగియుంటున్నారు. "మరియు ఈ దినమున యేసు క్రీస్తు తన పునరుత్థాన శక్తిలో పరిశుద్ధాత్మయందు నివసించుచున్నాడని ఎరుగునట్టి, జ్ఞానమునకు ఎన్నడూ రాలేకయున్నారు." చూడండి, "ఎన్నడూ!"

223 "అవివేక స్త్రీలు." ఇప్పుడు, ఆయన సహోదరీలైన మీతో మాట్లాడుటలేదు. ఇట్లన్నాడు, "అవివేక స్త్రీలు," సరి, "నానావిధములైన దురాశలచేత నింపబడినవారు." నీకు అంతకంటే శ్రేష్ఠమైనది తెలుసు. కావున నా చిన్న సహోదరి, నీ నిమిత్తము నేను ఆనందిస్తున్నాను.

224 "ఎన్నడూ రాలేరు." అట్లైన, ఒక నామకార్థ సంఘశాఖ యొక్క ఆ ధ్వని, ఎంత అస్పష్టముగా ఉన్నది కదా. ఈనాడు సంఘము యొక్క ధ్వని ఎంత అస్పష్టముగా ఉన్నది కదా. ఏమి చేయాలో ఎవరికి తెలుసు? ఈనాటి సంఘమును మీకు చూపించనివ్వండి. అంతటా యుద్ధ మేఘములు కమ్ముకొనియున్నవి, అంతటా ఆపదలు ఉన్నవి, మరియు ప్రజలు వారి సంఘానికి పరుగెత్తుచున్నారు కానీ జవాబును కనుగొనలేకున్నారు. దానిని గూర్చి నేను క్రిస్టమస్ రాత్రిన ప్రసంగించబోవుచున్నాను, తూర్పు దిక్కున నక్షత్రమును గూర్చి జవాబులేదు. ఇప్పుడు గమనించండి. ఓ, మై! అది అక్కడ వ్రేలాడుచున్నది, మరి వారి వద్ద జవాబు లేదు. ఏమి చెప్పాలో వారికి తెలియదు. ఎందుకు? వారు చూపించగల ఒకే ఒక్క విషయమేదనగా, "దీనిని మేము కళాశాలలో నేర్చుకున్నాము."

225 వారు కళాశాలలో ఏమి చేశారన్నదానిపై సంఘము ఆధారపడిలేదు. అయితే దానిని నడిపించుచు మరియు మార్గదర్శకము చేయుచు, మరియు రాబోవు సంగతులను ముందుగానే దానికి చూపించుచున్నది సంఘంలోనున్న సజీవమైన పరిశుద్ధాత్మయైయున్నది, రానున్న సంగతుల గూర్చి వారిని హెచ్చరించుచు, రానున్న ఉగ్రత నుండి తప్పించుకొనమని అది; టైటస్ దినములలో చేసినట్లేయైయున్నది. ఓ, మై! "సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట, చెవిగలవాడు వినునుగాక."

226 అట్లైన, ఇప్పుడు ఏదైనా ఉన్నదా? నేను అడుగుతాను. ఈ ఉదయం నేను మిమ్మల్ని ఎక్కువసేపు ఉంచాలనుకోవడంలేదు. అయితే స్పష్టమైనది ఏదైనా ఉన్నదా? అస్పష్టమైన అనేక సంగతులను గూర్చి నేను మీకు చెప్పినయెడల, మరి స్పష్టమైనది ఏదైనా ఉన్నదా? దేని గూర్చియైనా ఏదైనా ఒక స్పష్టత ఉన్నదా? ఎందుకు, ఖచ్చితంగా, అది ఉన్నందుకు నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను. స్పష్టమైనది ఏదైనా ఉన్నదా?

227 స్పష్టమైనది ఏదో నేను మీకు చెప్తాను, అది, యేసుక్రీస్తు యొక్క సువార్త. ఇప్పుడు, మీరు దానిని వ్రాసుకొనగోరినచో. మనము దానిని తీయబోవుటలేదు, అయితే మీరు కోరినయెడల మీరు దానిని తీయవచ్చును. మత్తయి 24:35, ఈ దినముల గూర్చియు మరియు జరుగనైయున్నవాటి గూర్చియు యేసు మాట్లాడుచున్నాడు. మత్తయి 24:35లో, ఆయన ఇట్లు చెప్పెను, "ఆకాశమును భూమియు గతించును, కానీ నా మాట ఎంత మాత్రమును గతించదు." అది స్పష్టమైనది. కాదా? ఆ ఒక్కటే స్పష్టమైనది, అది ఆయన వాక్యమైయున్నది. ఇప్పుడు, ఒక్క విషయమున్నది. మనము మన సంఘముపై కట్టుకొనలేమని మనము చూసాము. మన దేశముపై మనము కట్టుకొనలేము. మనము...అది ఎంతో అస్పష్టమైనది. అయితే స్పష్టమైనది ఒకటి ఉన్నది, అదేదనగా, దేవుని వాక్యమే స్పష్టమైనది. నీవు ఖచ్చితంగా దానిని చేయబోవుచున్నావు.

228 వారిలో ఒకరు ఇట్లన్నారు, "స్పష్టమైనది ఒకటి ఏదనగా అది—అది పన్నులైయున్నవి." ఓ, కాదండి. పన్నులనేవి స్పష్టమైనవి కావు. ప్రభువు రావచ్చును. అప్పుడు వారు దానిని వదిలివేస్తారు. అప్పుడు అంతా అయిపోయినది.

229 వారు ఇట్లు చెప్పారు, "మరణము స్పష్టమైనది." కాదు, అయ్యా. మరణము స్పష్టమైనది కాదు. కానే, కాదు. ఒక ఎత్తబడుట జరగవచ్చును, అప్పుడు మరణము ఉండదు. మరణము అంత స్పష్టమైనది కాదు. కాదు, కాదు, ఈ దినమున కాదు.

అది, అనేక సంవత్సరాల క్రితం అట్లున్నది, కానీ ఇప్పుడు కాదు. మరణము స్పష్టమైనది కాదు.

230 మరి ఎలాగైనను, ఒక ఉదాహరణగా చూపించుటకు, ఒకానొక సమయంలో దేవునితో నడిచిన మనిషిని, నేను ఎరిగియున్నాను. మరియు నడచి నడచి ఒక దినమున అతడు అలసిపోయాడు, కావున అతడు కేవలం ఎంతో తేలికగా మారి మరియు పైకి నడవటం ప్రారంభించెను, దేవునితో పాటు గృహమునకు వెళ్ళిపోయెను. అతడెవరో ఎవరికైనా తెలుసా? [సంఘము ఇట్లు చెప్పుచున్నది, "హనోకు."—సంపా.] హనోకు. మరియు అతడేమైయుండెను? ఈ దినపు సంఘమునకు ఒక సాదృశ్యముగా ఉండెను.

231 మరియు నోవహు, అతడొక సాదృశ్యముగా ఉన్నాడు, మరియు గడిచిన వారము దానిని మనము మన పాఠములో కలిగియున్నాము. నోవహు, తీసుకుపోబడినవారికి, అక్కడ రూపాంతర కొండపైన ఉండబోవువారై, అక్కడ ఆ—ఆ ఐరోపాలో, పాలస్తీనాలో, కనిపెడుతున్న ఇశ్రాయేలీయులకు సాదృశ్యముగా ఉన్నాడు. మరియు వారు...హనోకు కనబడకపోవుటను నోవహు చూసినప్పుడు, అతడు ఇట్లనుకున్నాడు, "హనోకు కు ఏమైనది? హనోకు కు ఏమి సంభవించినది? అతడెక్కడా?" మరి, అతడు మనుమడు. నోవహు హనోకు యొక్క మనుమడు. మరియు అతడిట్లన్నాడు, "అతడెక్కడా? అతనికి ఏమి సంభవించినది? అతడిని మనము ఇక ఎంత మాత్రము కనుగొనలేకున్నాము." నోవహు ఆ ఓడను కట్టడం ప్రారంభించాడు. సమయము సమీపించినదని సరిగ్గా అప్పుడే, అతడెరిగియున్నాడు.

232 మరియు ఇప్పుడు సంఘము కొనిపోబడినప్పుడు, మరి ప్రజలు ఇట్లంటారు, "సరే, నేను—నేను—నేను పోలీసులకు ఫోను చేశాను. నేను—నేను ఫోన్లు చేశాను. ఆమె సరిగ్గా ఆ బల్ల దగ్గరే కూర్చునియున్నది, మరియు ఆమె అదృశ్యమైపోయినది." అవును. "ఆమెకేమి జరిగినదో నాకు—నాకు అసలు తెలియడంలేదు." సరే, అది మాత్రమే కాదు. సరి, పోలీసులు ఇట్లంటారు, "ఈ ఉదయం మాకు—మాకు అటువంటివి ఐదువందల ఫోన్లు వచ్చినవి." ఏమి జరిగినది? అప్పుడు, అన్యులైన మీ విషయం ముగిసిపోతుంది. అది వాస్తవం. కనిపెడుతున్నారు.

233 దేవుని యొక్క వాక్యము స్పష్టమైనది. "ఆకాశము భూమి గతించును," మత్తయి 24:35, "కానీ దేవుని వాగ్దానాలు విఫలము కావు." యేసు ఇట్లు చెప్పెను, "సమస్త ఆకాశములు భూమియు గతించిపోవును."

మీరు ఇట్లంటారు, "ఆకాశములా?" అవును. మ-...

234 ప్రకటన 21, యోహాను ఇట్లు చెప్పాడు, "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని, ఏలయనగా మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను; సముద్రమును ఇకను లేదు. మరియు యోహాను అను నేను, నూతన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము, తన భర్త కొరకు అలంకరింపబడిన, పెండ్లి కుమార్తెవలె (అది అదేయైయున్నది) పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని." ఓ, అక్కడే నేనుండాలని కోరుచున్నాను. దేవా, ఆ

దినమున నేనక్కడ ఉండునట్లు నాకు సహాయము చేయుము. మంచిది. దేవుని వాగ్దానములు స్పష్టమైనవి. మనము దానిని గ్రహించుచున్నాము.

235 ఇప్పుడు మనము ఒక చిన్న—ఒక చిన్న లేఖనము తీసుకొని, లేదా ఒక చిన్న యాత్ర చేసి, మరియు వెనుకకు వెళ్ళి గతించిన దినములలో నమ్మినవారిని గూర్చి కనుగొందాము, దేవుని వాక్యము ఒక స్పష్టమైన ధ్వనియని నమ్ముట ద్వారా, వారెలా బయటకు వచ్చారో కనుగొందాము. ఇప్పుడు కేవలం రెండు లేదా మూడు పాత్రధారుల కొరకు, మనము బైబిల్ గ్రంథము యొక్క ఆరంభంలోనికి వెళ్దాము. మరియు తరువాత పదిహేను నిముషాలలో, లేదా మరికొద్ది సమయములో, మనము ప్రార్థనా వరుస కొరకు సిద్ధముగా ఉంటాము.

236 ఇప్పుడు మనము ఆదిలోనికి వెళ్ళి, మరియు ప్రారంభములో, సహోదరుడు నోవహును తీసుకుందాము. ఆదికాండములోని, నోవహు. నోవహు దినాలలో రెండు లేదా మూడు, లేదా అనేకమైన ధ్వనులు ఇవ్వబడుటను మనము కనుగొంటాము. వాటిలో ఒకటియైన, దేవుని స్వరము ఇట్లు చెప్పుటను నోవహు విన్నాడు, "వర్షం కురవనైయున్నది." ఇప్పుడు, దేవుడు...

237 వినండి. దేవుడు సాధారణంగా లోకపు సంగతులకు, ఖచ్చితంగా ఎంతో బుద్ధిహీనంగా ఉండేవాటిని మీకు చెప్తాడు, అది కేవలం...లోకమును గందరగోళము చేయుటకు ఆయన అట్లు చేస్తాడు. చూశారా? వారు తమ మనస్సులో అయోమయ స్థితిలో ఉండియున్నారు. వారు ఇట్లంటారు, "ఇప్పుడు, ఒక పరిశుద్ధ-గుండ్రాళ్ళ గుంపు, ఓ, మంచితనం నిమిత్తము! దానిని నాకు చెప్పవద్దు, దేవుడు, ఆ పరిశుద్ధ దేవుడు, అలాంటి గుంపులో జీవిస్తాడని నాకు చెప్పవద్దు?"

238 ఇశ్రాయేలీయులను చూచినప్పుడు, బాలాకు మరియు, బిలాము చెప్పినది అదేయైయున్నది. ఇట్లన్నాడు, "సరి, ఆ మార్గమున, వారు చేయగలిగిన దుర్మార్గమంతటినీ, వారు చేసారు." కానీ అతడు ఆ కొట్టబడిన బండను మరియు ఆ ఇత్తడి సర్పమును, మరియు ఆ శిబిరములో, స్వస్థతలు మరియు అట్టి సంగతుల యొక్క ఆ సూచక క్రియలను మరియు అద్భుతాలను, చూచుటలో విఫలమయ్యాడు. ప్రాథమికంగా, వారు ఒకే విధంగా ఉన్నారు. అయితే దేవుడు ఎంతో అసాధారణమైనవి చేస్తాడు. దేవుడు అసాధారణమైనవాడు. ఇప్పుడు అది వింతగా అనిపించును, అయితే ఆయన అలాంటివాడే. ఇప్పుడు, కొన్ని పాత్రలతో, మనమిప్పుడే కనుగొంటాము.

239 నోవహును చూడండి. ఇప్పుడు, నోవహు దినములలో, ఆకాశము నుండి ఎన్నడూ వర్షం కురవలేదని బైబిలు చెప్పుచున్నది. దేవుడు నేల నుండియే, భూమిని తడుపుచుండెను. అస్సలు ఎన్నడూ వర్షం కురవలేదు. మరియు బయట, ఇక్కడొక "మూఢభక్తి గలవాడు" సుమారు రెండు సిటీ-బ్లాకుల పొడవు ఉండే నావను, కట్టుచున్నాడు. అది తేలడానికి అక్కడ అటువంటిదేమి లేకుండినప్పటికి, తేలాడుటకు ఒక నావ! అక్కడ నీళ్ళులేవు. కనీసం ఏదియు లేదు. కేవలం ఒక ఊట ఉండటమే, భూమిపైన ఉన్న, ఒక గొప్ప విషయమైయున్నది. "మరిప్పుడు దాని లోపటను మరియు వెలుపటను కీలు పూయుచు, మరియు అట్టి సంగతులను చేయుచూ, అతడు దేనికొరకు దానిని కట్టుచున్నాడు? ఎందుకు," వారు ఇట్లంటారు "నోవహు, ఆ నీళ్ళు ఎక్కడ నుండి వస్తాయి?"

"ఆహ్, అక్కడ పై నుండి వస్తాయి."

240 "మంచిది, నేను ఒక శాస్త్రవేత్తను. ఈ గాలిని బట్టి, అక్కడ——అక్కడ పైన నీళ్ళు లేవు, అని——అని నేను——నేను——నేను ఋజువు చేయగలను. అక్కడ ఉన్నట్లయితే, ఇప్పుడే అది నేరుగా క్రిందకు వచ్చును. అక్కడ పైన ఏ నీరు లేదు. అక్కడ పైన ఏ నీరు లేదని శాస్త్రీయంగా నేను నీకు ఋజువు చేయగలను.

241 "మంచిది, కానీ," నోవహు ఇట్లన్నాడు, "మీకు తెలుసా, దేవుడు అక్కడ పైన కొన్నిటిని పెట్టగల సమర్థుడు." అంతే. "అది అక్కడ పైన ఉంటుందని దేవుడు చెప్పెను, మరియు అది అక్కడ పైన ఉంటుంది."

"సరే, నోవహు, నీవేమి చేస్తున్నావు?"

"నేను——నేను దాని కొరకు సిద్ధపడుచున్నాను. చూశారా? నేను సిద్ధపరచుచున్నాను."

242 మంచిది, ఇప్పుడు, విజ్ఞానశాస్త్రము ఒక ధ్వనిని ఇచ్చుచుండెను. విజ్ఞానశాస్త్రము ఇట్లు చెప్పినది, "అక్కడ ఆ కొండమీదనున్న ఆ పరిశుద్ధ-గుండ్రాళ్ళ గుంపు, వాస్తవానికి వెఱ్ఱివారు. అంతెందుకు, వారు——వారు మతిస్థిమితం లేనివారు. సరి, అక్కడ వారు——వారు——వారు ఒక పెద్ద పడవను చెక్కుతున్నారు. మంచిది, వారు దానితో అసలు ఏమి చేయనైయున్నారు? మంచిది, ప్రపంచంలోనున్న ప్రతి ఊటను మనము తీసుకొని, మరియు దానిని జలముల వలె చేసినా గాని, అది కనీసం ఓడ యొక్క ప్రక్క భాగమును కూడా తడపలేదు. మరియు ఇక్కడ వారు ఇట్లనుచున్నారు, 'అది తేలబోవుచున్నది. మరియు అక్కడ పైనుండి ఆ నీళ్ళు క్రిందకు రాబోవుచున్నవి.'"

243 అయితే, నోవహు, అదెంత బుద్ధిహీనంగా ఉన్నదని విజ్ఞానశాస్త్రం చెప్పినా గాని, అతడు ఒక స్పష్టమైన ధ్వనిని వినుచున్నాడు. దేవుడు ఇట్లు చెప్పెను, "నేను జలముల చేత భూమిని నాశనం చేయబోవుచున్నాను." దాని విషయంలో ఎటువంటి అస్పష్టత లేదు. అప్పుడది అస్పష్టముగా అనిపించినది, కానీ అది ఎంత వెఱ్ఱితనంగా అనిపించినప్పటికినీ, అది దేవుని యొక్క వాక్యమైయున్నది.

244 దేవుడు ఇట్లు చెప్పెను, "నిన్ను స్వస్థపరచు ప్రభువును నేనే." దాని విషయమై ఏ అస్పష్టత లేదు. మీరు దానిని నమ్మండి.

245 దేవుడు ఇట్లు చెప్పెను, "ఇచ్ఛయించు వారందరికి, నేను, పరిశుద్ధాత్మను అనుగ్రహించెదను." అది వస్తుంది. దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు.

ఇట్లనవచ్చును, "నేను ఒక త్రాగుబోతును. నేను ఒక వ్యభిచారిని. నేను..."

246 నీవెవరవన్నది నేను లెక్క చేయను. "ఇచ్ఛయించు ప్రతివానిని, రానిమ్ము." ఎటువంటి అస్పష్టత లేదు.

247 ఆయన దీనిని చెప్పుటకంటే, అనగా, "1960లో, విలియం బ్రెన్హామ్ వచ్చినయెడల నేనతనికి జీవజలములు ఇచ్చెదను" అని చెప్పుటకంటే, దానిని చెప్పడమే నేను కోరుకుంటాను. ఇప్పుడు, అది చాలా బాగా అనిపించవచ్చును, అది నేనే అన్నట్లు కనిపించవచ్చును. అయితే ఇద్దరు విలియం బ్రెన్హామ్ లు ఉండవచ్చును. అందులో ఎవరినోయన్నది నాకు తెలియకుండును.

248 అయితే “ఎవడైనను,” అని ఆయన చెప్పినప్పుడు ఎలాగైననూ, అది నేనే అని నాకు తెలుసు, ఏలయనగా ఆ రావాలని కోరినవాడను నేనే——నేనే. చూశారా?

కావున, మీరు చూడండి, దేవుని వాక్యము స్పష్టమైనది.

249 ఇప్పుడు బయట ప్రపంచానికి విజ్ఞానశాస్త్ర ప్రపంచానికి, అది ఎంతో అస్పష్టముగా వినిపిస్తుంది. చూశారా? ఎందుకనగా, ఇట్లన్నారు, “ఎవరైనా అసలు ఎట్లు అనుకుంటారు...ఇప్పుడు చూడు. రాత్రి వేళ చంద్రుడున్నాడు. అక్కడ నక్షత్రాలున్నవి. వాతావరణములు ఉన్నవి.” మరియు మీకు తెలుసా, ఇప్పుడున్న వారికంటే, ఆ దినమున వారు ఎంతో తెలివైనవారు.

250 ఆ దినములో వారు స్పింకులను నిర్మించారు. ఈనాడు మనం దానిని నిర్మించగలమా? ఒక్క పంజా, మరియు దానిని అక్కడ పెట్టుటకు, పదహారు ట్రక్కులు అవసరమయ్యేను, మరియు గాలిలో, ఒక-అర్థ-సిటీ-బ్లాకు అంత ఎత్తు ఉంటుంది. మనము దానిని నిర్మించగలమా?

251 ఆ దినమున వారు పిరమిడ్ ను కట్టారు. మరి, అక్కడున్న ఆ బండరాళ్ళు, కొన్ని వందల వేల టన్నుల బరువు ఉండియున్నవి. సరి, ప్రపంచములో దానిని నిర్మించునటువంటి దేనినీ మనము కలిగిలేము. మనకు అటువంటి శక్తి లేదు. ఇంధనం గాని లేదా వేరే ఏదైనా గాని దానిని పైకి అక్కడకు ఎత్తలేవు. దానికి సరిపడ ఒక పెద్ద యంత్రమును మనము కలిగిలేము. ఏ విధంగా...అదెంతో పరిపూర్ణముగా ఉన్నది...దానిలో ఎటువంటి సున్నపు మిశ్రమము లేదు. అయితే వారు దానిని ఇక్కడ నేలపైనే తొలిచి, పిదప ఏదోవిధంగా, దానిని అక్కడ పైన అమర్చారు, మరియు మీరు ఒక రేజర్ బ్లేడును తీసుకొని మరియు దానిని *ఆవిధంగా* అందులో దూర్చలేరు, అది అంత దగ్గరగా అమర్చబడియున్నది. ఇప్పుడు మనమున్నదానికంటే తెలివైనవారు. మరియు అదే తెలివిగలవారు...

252 అక్కడ వారికి అద్దకాలు ఉన్నవి. వారు ఆ దినమున ఒక మమ్మీను తయారు చేయగలరు. ఈనాడు మనము ఒకదానిని చేయలేము. మనము ఒక మానవ శరీరాన్ని ఒక మమ్మీ వలె చేయలేము, అవి సహజంగా కనబడునట్లు చేయుటకు, వారు వాటిలో ఏమి పెట్టారో మనకు తెలియదు. వారు ఆ దినమున బట్టలను ఉంచునట్టి, ఆ——ఆ రంగులను వారు కలిగియున్నారు, దానిని ఇప్పుడు మనము కలిగిలేము. దానివంటి దేనినీ మనము చేయలేము. మనము కలిగిలేని అనేకమైన వాటిని, వారు అప్పుడు కలిగియున్నారు.

253 జలప్రళయంలో మునిగిపోయినటువంటి, ఒక——ఒక ఆధునిక నీటి సరఫరా కార్యాలయమును, వారు ఇక్కడ కొంత కాలం క్రితం, సరిగ్గా ఇక్కడే మెక్సికోలో త్రవ్వారు. ఆధునిక నీటి సరఫరా కార్యాలయం, ఈ రోజు మనకున్నదానికంటే ఎంతో తెలివైనవారు! చూశారా?

254 “నోవహు దినములలో ఉన్నట్లే,” దానిని చేయునట్టి తెలివైన ప్రజలవంటివారు, “ఆ ప్రకారమే మనుష్య కుమారుని రాకడలోను ఉండును,” మరొక తెలివైన తరము.

255 ఆ జనులు ఎంతో తెలివైనవారు, బహుశా ఒక్కొక్క నక్షత్రం ఎంత దూరములో ఉన్నదో కొలత వేయగల మరింత గొప్ప విజ్ఞానశాస్త్రము కలిగియుండవచ్చును. వారు ఎంత తెలివైనవారనగా, భౌగోళికంగా, వారు ఆ పెద్ద, పెద్ద పిరమిడ్ ను

సరిగ్గా ఉంచి, సూర్యుడు ఎక్కడ ఉన్నాగాని, దాని చుట్టు ఎన్నడూ ఒక——ఒక్క నీడ కూడా పడకుండునట్లు దానిని భూమిపై కేంద్రీకరించారు. ఉదయం, సాయంత్రం, మధ్యాహ్నం ఎప్పుడైనా, దాని చుట్టూ ఏ నీడ ఉండదు. చూశారా? నేను అక్కడకు వెళ్ళియున్నాను.

256 ఇప్పుడు వారు చేసిన ఈ కార్యములన్నిటినీ, మరియు వారు కలిగియున్న శక్తులను గమనించండి. మరియు మీరు అసలు ఊహించగలరా, ఎన్నడూ వర్షం కురువలేదు, మరియు వర్షం కురియునట్లు చేయుటకు ఆకాశములో ఏమియు లేదు. ఆ——ఆ మనుష్యుడు ఆ వర్తమానమును అసలు ఏ విధంగా అందించాడు? అతడు చేయలేదు. అంతే.

257 అయితే నోవహు ఓడ యొక్క ద్వారమునొద్ద నిలుచొని, మరియు రానున్న నాశనమును గూర్చి ప్రజలను హెచ్చరిస్తున్నట్లే, ఈనాడు తిరిగి జన్మించిన ఒక సువార్త బోధకుడు ఆ ప్రకారంగానే ఉన్నాడు, క్రీస్తు యేసు, అను ద్వారమునొద్ద నిలుచొని, పరిశుద్ధాత్మ చేత ఆవరించబడి, రానున్న ఒక నాశనమును గూర్చి ప్రజలను హెచ్చరిస్తూ ఉన్నాడు. ఖచ్చితంగా. నోవహు దినములలో ఉన్నట్లే, ఈ దినమున మనమిక్కడ నిలబడియున్నాము.

258 ఇప్పుడు, విజ్ఞానశాస్త్రం ఇట్లనవచ్చును, "వర్షం అక్కడ నుండి వస్తుందా?" అయితే, మీరు చూడండి, అక్కడ నుండి వర్షమును ఎలా తీసుకొనిరావాలో దేవునికి తెలుసు. ఆయన ఒక భూకంపమును కలుగజేసియుండవచ్చును, లేదా ఎవరైనా ఒక అణుశక్తిని కలిగియుండవచ్చును, వారు దానిని గాలిలోకి విసరగా అది కొంత భూభాగమును పగలగొట్టియుండవచ్చును. మరియు అది భూమిని వెనుకకు ఊపి, దాని కక్ష నుండి దానిని నెట్టివేసియుండగా, మరియు ఇప్పుడది వెనుకకు వాలియుండవచ్చును. మరియు వారు దానిని చేసినప్పుడు, సూర్యుని వద్దనుండి మరియు సూర్యునికి ఆవలినుండి వచ్చే, భూమి యొక్క ఉష్ణము మరియు భూమి యొక్క శీతలము, మేఘాలు కలుగునట్లు చేసినది. ఆయన యెహోవా-యీరేయైయున్నాడు. ఆయన వాక్యము చెప్పిన దేనినైనా ఆయన తనకొరకు సమకూర్చుకొనగలడు.

259 ఇప్పుడు ఆయన తనకొరకు ఒక సంఘమును సమకూర్చుకొనగలడు. ఆయన నన్ను కలిగియుండనక్కరలేదు. ఆయన మిమ్మల్ని కలిగియుండనక్కరలేదు. లేదు. ఆయనకు అవసరంలేదు. ఆయన దానిని కలిగియుండనక్కరలేదు. ఆయన సమకూర్చుకొనగలడు, వేరెవరైనా నీ స్థానమును తీసికొనగలరు. "ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్లు జాగ్రత్తపడుము." ఆయన మనలను——మనలను కలిగియుండనక్కరలేదు, కానీ మనము ఆయనను కలిగియుండవలసియున్నది. మీరు బ్రతికియున్నారంటే, మీరు ఆయనను కలిగియుండవలసినదే, ఎందుకనగా పేతురు చెప్పినట్లు, ఆయన మాత్రమే. ఎప్పుడైతే- - -

260 ఆయన ఇట్లన్నాడు, "మీరు కూడా వెళ్తారా?"

అది ఆయన వారికి సత్యమును చెప్పబోవునప్పుడైయున్నది. ఆయన వారి రోగములన్నిటినీ స్వస్థపరచుచునప్పుడు ఆయన ఒక గొప్ప వ్యక్తిగా ఉండెను. ఓ, అద్భుతాలు మరియు సూచక క్రియలు ఆయనను వెంబడిస్తున్నప్పుడు,

ఆయన ఒక గొప్ప వ్యక్తిగా ఉండెను. అయితే ఆయన వారికి సత్యమును చెప్పనారంభించినప్పుడు, అప్పుడేమి జరిగినది? అప్పుడు, "ఆయన ఒక మూఢభక్తి గలవాడాయెను." వారు ఆయనను విడిచి వెళ్ళిపోయారు.

ఆయన శిష్యుల వైపు తిరిగెను. జ్ఞాపకముంచుకోండి, ఆయన ఎంతో స్వతంత్రుడుగా ఉన్నాడు, ఎందుకనగా ఆయన దేవుడైయున్నాడు. ఆయన వెనుకకు తిరిగి, ఇట్లడిగెను, "మీరు కూడా, వెళ్ళగోరుచున్నారా?"

261 పేతురు ఇట్లన్నాడు, "ప్రభువా, మేము ఎవనియొద్దకు వెళ్ళుదుము? మేమెక్కడికి వెళ్తాము? ఏలయనగా నీవే నిత్యజీవపు మాటలుగలవాడవు, మరియు దీని విషయమై మేము నిశ్చయతను కలిగియున్నాము." చూశారా? దాని విషయములో ఎటువంటి అస్పష్టత లేదు. "నీవు మాత్రమే దానిని కలిగియున్నావన్న నిశ్చయత మాకున్నది. ప్రతి సిద్ధాంతపు గాలికి మేము కొట్టుకొనిపోవుటలేదు. నీవే నిత్యజీవపు మాటలు కలిగియున్నావని మేమెరుగుదుము ఎందుకనగా దేవుడు అతనిలో ఉంటేనే తప్ప, అతనితో ఉంటేనే తప్ప నీవు చేయు క్రియలను, ఎవడును చేయలేడు, అది నిజం." నీకొదేము అదే విషయాన్ని చెప్పాడు.

262 అయితే, ఇప్పుడు ఇట్లనుకుందాము, నోవహు. నోవహు వింటున్న ఆ ధ్వని అస్పష్టమైనదా? లేదు, అయ్యా. అది సరియైనది. ప్రపంచమంతటినీ నాశనము చేసిన, ఒక జలప్రళయాన్ని మనం కలిగియున్నాము, మరియు దేవుడు సరిగ్గా తాను చెప్పిన విధంగానే జలములను పంపెను. ఎందుకని? దేవుని వాక్యము అలాగు చెప్పినది. విజ్ఞానశాస్త్రం మునిగిపోయి మరియు నశించిపోయినది.

263 చూడండి, నోవహును ఏదైతే రక్షించినదో, మరదే అతని విమర్శకులను చంపినది. అది మీకు తెలుసా? అవే జలములు. అక్కడ జలములు లేనట్లైతే, నోవహు రక్షించబడియుండేవాడు కాదు. తేలాడినది ఆ ఓడ మాత్రమే. కావున, ఏదైతే ఆ ఓడను తేలాడజేసినదో, మరదే ఆ విమర్శకులను ముంచివేసినది.

264 మరియు ఈనాడు ప్రజలు ఎగతాళి చేస్తున్న అదే పరిశుద్ధాత్మ; సంఘమును రక్షించి మరియు విమర్శకులను శిక్షిస్తుంది. అదే విషయము, చూడండి, అదే విషయము. రక్షించేదే, చంపుతుంది...విశ్వాసిని ఏదైతే రక్షిస్తుందో, అది అవిశ్వాసిని శిక్షిస్తుంది. అది నిజము. కావున, మీరు చూడండి, దేవుని వాక్యమునందు విశ్వాసముంచండి. మీరు దానిపై నిలబడి, మరియు అది స్పష్టమైనదని తెలుసుకొనగల ఏకైక విషయం అదేయైయున్నది. దేవుడు చెప్పేది స్పష్టమైనది. కేవలం దానిని నమ్మండి.

265 ఇప్పుడు మనము మరొకరిని తీసుకుందాము, మోషే దినములలోనిది తీసుకుందాము. ఇప్పుడు, ఇశ్రాయేలీయులను విడిపించుటకై మోషే విద్యా విధానములో ప్రయత్నించాడు, అతడు సైనిక ప్రణాళికల ద్వారా; ప్రయత్నించాడు, ఎందుకనగా దానిని చేయుట కొరకు తాను జన్మించాడని అతడెరిగియున్నాడు. మరియు అతడు దానిని చేయుటకు అది సమయమైయున్నది. అయితే అతడు తన స్వంత విధానములో ప్రయత్నిము చేసాడు, తన విద్యవలన, మరియు తనయొక్క పెద్ద సమాజమును, లేదా అటువంటిదానిని ఏర్పాటు చేసి, దాని

నుండి ఒక సైనిక ప్రతిపాదన చేయుచుండెను. తన స్వంత నైతిక విజ్ఞతలవలన, అతడు ఓడిపోయాడు. ఇప్పుడు జాగ్రత్తగా వినండి.

266 అయితే ఒక దినమున, ఒక మండుచున్న పొద దగ్గర, దేవుడు అతణ్ణి పట్టుకున్నాడు. మరియు దేవుడు ఆ మనుష్యుడిని ఎంత——ఎంత అసమంజసముగా చేసెనో చూడండి. ఇప్పుడు, దేవుడు అతనిని మండుచున్న పొదయొద్దకు లాగి, మరియు అతనితో మాట్లాడెను. ఇప్పుడు, ఇదివరకు దేవుడు ఎన్నడూ అతనితో మాట్లాడలేదు, అతడు కేవలం ఒక గ్రంథములో నుండి దానిని నేర్చుకున్నాడు. అయితే, దేవుడతనితో మాట్లాడెను.

267 ఆ కారణంచేతనే నోవహు తాను ఏమి మాట్లాడుచున్నాడో ఎరిగియున్నాడు. దేవుడు అతనితో మాట్లాడెను. ఆలాగుననె అతనికి తెలిసియున్నది. అతడు దేవుని దగ్గర నుండి దానిని విన్నాడు. చూశారా? మరియు ఇప్పుడు ఒక దినమున ఎప్పుడైతే...

268 మోషే, తర్ఫీదు పొందినవాడు, మెరుగు చేయబడినవాడు, ఓ, మై, అతడు ఒక పండిత ప్రవీణుడు! మై! మరియు అతడు ఒక సైనిక యోధుడు! మరియు అతడు ఇట్లనుకున్నాడు, "నా పాండిత్యమంతటితో...ఒక పీహెచ్.డీ ను., ఒక డీ.డీ.డీ. ను., ఒక డబుల్ ఎల్.డీ ను., మరియు ఎన్ని డీడీలు ఉన్నవో వాటన్నిటినీ నేను కలిగియున్నాను. అయితే, ఇప్పుడు, దీనిని ఎలా చేయాలో నాకు నిశ్చయంగా తెలుస్తుంది, ఎందుకనగా నేను——నేను ఐగుప్తు యొక్క జ్ఞానినైయున్నాను."

269 మీరు దేనికి చెందిన జ్ఞానియన్నది నేను లెక్క చేయను, దేవుని యొద్దకు వచ్చినప్పుడు, దాని వలన ఏ మంచి ఉండదు. అది బుద్ధిహీనత. మీ జ్ఞానము, దేవునికి బుద్ధిహీనత. చూశారా? "ఎందుకనగా, నా మార్గములు మీ మార్గములకంటే ఉన్నతమైనవి, మరియు నా తలంపులు మీ తలంపులకంటే ఉన్నతమైనవి అని, దేవుడు చెప్పుచున్నాడు." చూశారా? కావున, మీయొక్క ఉత్తమమైన మెదడులు...

270 పౌలు చెప్పినట్లే ఉన్నది, "జ్ఞానయుక్తమైన, తీయని మాటలతో, మీకు బోధించుచు, నేను మీ యొద్దకు రాలేదు. ఎందుకనగా, నేను దానిని చేసినయెడల, మీ నిరీక్షణలు..." ఇప్పుడు, పౌలు దానిని చేయగలడు, ఎందుకనగా అతడు ఒక తెలివైనవాడు. అతడు ఇట్లన్నాడు, "నేను దానిని చేయగలను. కానీ, ఏమౌతుంది, మీరు మానవుని యొక్క సిద్ధాంతముపై ఆధారపడతారు. అయితే మీ విశ్వాసము దేవునిలో ఉండునట్లు, నేను శక్తిలోను మరియు పునరుత్థానములోను, పరిశుద్ధాత్మతో మీ యొద్దకు వచ్చుచున్నాను." అక్కడే మీరున్నారు. ఎందుకనగా, ఆ వేరొకటి, అది స్పష్టముకాని ధ్వనియైయున్నది. అయితే ఇది స్పష్టమైనది, వాస్తవము. సరి, అప్పుడు నోవహు...నన్ను క్షమించండి.

271 మోషే, తన నైతిక విలువలు అనే, ఒక అస్పష్టమైన ధ్వని ద్వారా ప్రయత్నించాడు. అతని విద్య, అది అస్పష్టమైనది. కానీ ఒక రోజు ఒక స్పష్టమైన ధ్వనిని అతడు విన్నాడు. ఓ! ఇప్పుడు నేనెంతో భక్తిపూర్వకమైన అనుభూతిని పొందుచున్నాను. అవును. అతడు ఒక స్పష్టమైన ధ్వనిని విన్నాడు, ఏలయనగా ఒక పొదలో ఒక వెలుగు వ్రేలాడుచుండుటను అతడు చూసాడు. "నీ చెప్పులు విడువుము, ఎందుకనగా నీవు నిలబడియున్న స్థలము, అది పరిశుద్ధ ప్రదేశము."

ఆయన ఇట్లు చెప్పాడు, “నా ప్రజల మొరను నేను విన్నాను, మరియు నా మాటను నేను జ్ఞాపకం చేసుకున్నాను.” ఆమేన్. దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. “నేను ఇస్సాకు, యాకోబు, అబ్రాహాము, మరియు వారందరికి ఏమి చెప్పానో నేను జ్ఞాపకం చేసుకున్నాను. నేను నా వాగ్దానాలను జ్ఞాపకం చేసుకున్నాను. నేను వాటిని మరువను. నేను ఆ ప్రజల యొక్క ఆర్తనాదాలను చూస్తున్నాను, మరియు కాలము సమీపమైయున్నది. మోషే, నేను నిన్ను పంపబోవుచున్నాను.”

మోషే ఇట్లన్నాడు, “నేను అసలు ఎలా తిరిగి వెళ్ళగలను?”

272 వినండి. “నిశ్చయంగా నేను నీతో ఉంటాను.” దానిలో ఎటువంటి అస్పష్టత లేదు.

273 “నేను మోషేకు తోడైయుండినట్లు, నీకును తోడైయుందును.” చూశారా? “మరియు నేను నీతో కూడా ఉంటాను.” దానిని గూర్చి ఎటువంటి అస్పష్టత లేదు. “నేను నీతో ఉంటాను.”

సంవత్సరాల తరువాత, ఆయన యెహోషువాతో చెప్పెను, “నేను మోషేకు తోడైయుండినట్లు, నీకును తోడైయుందును.”

“ఆ గొప్ప ప్రాకారములుగల పట్టణములను నేను ఏలాగు స్వాధీనము చేసుకోగలను?”

274 “నేను___దానిని తెలుసుకొనుట నీపని కాదు. నేను మోషేతో ఉండియున్నాను. నేను నీతో ఉంటాను. మరియు నీవు అడుగుపెట్టు ప్రతి స్థలము, స్వాస్థ్యమగును. కేవలం ముందుకు కొనసాగుము. చూశారా? నీవు బ్రతుకు దినములన్నిటను, ఏదియు నీయెదుట నిలువలేకపోవును.” దాని విషయమై ఏ అస్పష్టత లేదు. “నేను నీతో ఉంటాను.”

“నిశ్చయంగా నేను నీతో ఉంటాను,” అని దేవుడు మోషేతో చెప్పెను.

275 ఇప్పుడు ఒక మనుష్యుడు దేవుని స్వరాన్ని వినినప్పుడు, వ్యక్తిగతంగా దేవుని వాక్యమును వినినప్పుడు దానిని మీరు గమనించాలని నేను కోరుచున్నాను. ఇప్పుడు, మీరు దానిని వినవచ్చును. మీరు ఇట్లంటారు, “సరి, దేవుడు నన్ను కలుసుకొనుటకు రావలసియున్నది.” అవును, అయ్యా. ఇప్పటి నుండి పది, ఇరవై, ముప్పై, యాభై సంవత్సరాలు వరకు, నేను ఇక్కడ కూర్చొని మరియు వేదికపై మరణించేంతగా బోధించవచ్చును, దేవుడు వాక్యమును మీకు బయలుపరచితేనే తప్ప మీరు ఎన్నడూ దానిని వినరు. మీరు సరిగ్గా మీ కుర్చీలో కూర్చొనవచ్చు. మీరు ఒక మండుచున్న పొద దగ్గర ఉండనక్కరలేదు. మీరు అనుకునేదానికంటే దగ్గరగా మీరు ఉండియుండవచ్చును. కేవలం అక్కడ కూర్చొని మరియు వాక్యములో, దేవుడిని మీతో మాట్లాడనివ్వండి.

276 “నేను జీవిస్తున్న ఇటువంటి ఒక జీవితాన్ని నేను విడిచిపెట్టవలసియున్నది. నేను సరిగ్గా ఉండవలసియున్నది.” అది దేవుడే, దేవుడు తన వాక్యములో, తన్నుతాను నీకు బయలుపరచుకొనుచున్నాడు. “నేను నా జీవితమును దేవునితో సరిచేసుకోవలసి యున్నది.” అది దేవుడే. ఖచ్చితంగా, అది దేవుడే. “నేను ఏదో ఒక దినమున చనిపోవలసియున్నది.” ఖచ్చితంగా నీవు చనిపోబోవుచున్నావు. “న్యాయతీర్పు వద్ద నేను జవాబు చెప్పవలసియున్నది.” నిశ్చయంగా నీవు న్యాయతీర్పు వద్ద జవాబు ఇవ్వబోవుచున్నావు.

277 అలాగైతే నీకు న్యాయతీర్పు ఎక్కడ, ఆవలిన నీ కొరకు కరుణ లేని ఆ సింహాసనమునొద్దనా, లేదా నీవు కరుణ పొందుకొనగల ఈ సింహాసనమునొద్దనా? ఇప్పుడు, అది నీ ఎన్నికయైయున్నది. అది ఏదేను తోటలోని ఒక జీవ వృక్షము, ఒక మరణ వృక్షము వలెనే, అదొక వృక్షమైయున్నది. దానిని వదిలిపెట్టు, ఏలయనగా అక్కడ, నీవు చనిపోతావు. ఇప్పుడు దానిని తీసుకుంటే, నీవు బ్రతుకుతావు. ఇప్పుడు నీవే న్యాయతీర్పరివి, చూడు, నీవే ఎన్నుకోవలసియున్నది. ఇప్పుడు నీవే తీర్పరివి, అయితే తరవాత ఆయన తీర్పరి అవుతాడు. నీకు అది కావాలా వద్దా అని, ఇప్పుడు తీర్పు తీర్చుకొనేది నీవే. తరవాత నీవు దానిని స్వీకరించావా లేదా అని, ఆయన తీర్పు తీరుస్తాడు. కావున నీవు ఏమి చేయగోరుచున్నావో, నీవు నిర్ణయించుకోవలసియున్నది, అయితే అది నీ ఇష్టం. ప్రతి మనుష్యుడు, ఆదాము మరియు హవ్వ వలె ప్రతి వ్యక్తి ముందు, మంచి చెడు ఉంచబడియున్నవి, మరియు మీరే నిర్ణయించుకోవలసియున్నది.

"నిశ్చయంగా నేను నీతో ఉంటాను."

278 "నేను తిరిగివెళ్ళి మరియు నేను రక్షించబడి మరియు పరిశుద్ధాత్మతో నింపబడ్డానని అసలు ఏ విధంగా నా యజమానునికి చెప్పగలను?"

"నిశ్చయంగా నేను నీతో ఉంటాను."

279 "నేను నా నీచత్వమును విడిచిపెట్టబోవుచున్నానని, నా భర్తకు నేను అసలు ఎలా చెప్పగలను? నేను అసలు దానిని ఎలా చేయగలను?"

"నిశ్చయంగా నేను నీతో ఉంటాను."

280 "నేను——నేను తప్పుడుగా జీవించానని, నేను తప్పుడు కార్యములు చేశానని, నా భార్యకు నేను ఎలా చెప్పగలను? నేను ఎన్నడైనా దీనిని అసలు ఎలా చేయగలను? తిరిగి నా కుటుంబము యెదుట నేను అసలు ఎలా నిలబడగలను? నేను బూతుమాటలు మాటలాడుచు, మరియు ఆ విధంగా కొనసాగానని, మరియు నేను చేసిన ఆ క్రియలను——క్రియలను చేసానని వారు ఎరిగియుండగా, తిరిగి వెళ్ళి మరియు 'నేను ఒక క్రైస్తవుడను' అని వారికి చెప్తే, వారు నన్ను అసలు ఎలా నమ్ముతారు?"

"నిశ్చయంగా నేను నీతో ఉంటాను," అని దేవుడు చెప్పాడు.

281 అది మీరు అనుకోని కార్యములను మీ చేత చేయిస్తుంది. మోషేను చూడండి, అది అతణ్ణి ఎంత భిన్నముగా ప్రవర్తింపజేసినది కదా. అతడేమి చేసాడు? ఆ మనుష్యుడు; ఎనభై సంవత్సరాలు గలవాడు...

282 మీరు ఇట్లంటారు, "సరే, బ్రెన్హామ్ సహోదరుడా, నేను——నేను ఒక మధ్య-వయస్కుడనౌతున్నాను, ఒక వృద్ధుడనౌతున్నాను. లేదా..." మీరెంత వయస్సుగలవారన్నది నేను లెక్క చేయను. దానితో ఎటువంటి సంబంధము లేదు. దేవుడు మీతో మాట్లాడుటకు చాలినంత నిశ్శబ్దంగా మిమ్మల్ని చేయగలిగిన ఆ దినమున, మరియు మీరు ఆయన వాక్యమును వినగలిగినప్పుడు, ఆ దినమునే ఆయన మీతో మాట్లాడుచున్నాడు, మీ వయస్సుతో సంబంధము లేదు. "బ్రెన్హామ్ సహోదరుడా, నేను దానిని అసలు ఎలా చేయగలను?"

283 మోషే వైపు చూడండి, ఎనభై సంవత్సరాల వయస్సు గలవాడు. ఐగుప్తు ప్రపంచమంతటిని జయించినది. వారు అన్నిటిని, వారి యొక్క సైనిక రహస్యాలన్నిటిని మరియు ప్రతిదానిని వారి చేతుల్లోనే కలిగియున్నారు. మరియు మోషే ఒక చిన్న కంచర గాడిదపై తన భార్యను అటు ఇటు కాలు వేసి కూర్చొనబెట్టి, ఆమె తొంటి మీద గెర్షోమును కూర్చుండబెట్టాడు. మరియు ఆ మరుసటి ఉదయము, తన చేతులో ఒక వంకర కర్రతో, అతని తెల్లని మీసాలు, క్రిందకు ఇట్లు వ్రేలాడుచుండగా, మరియు బహుశా అతని బట్టతల అట్లు మెరుస్తుండగా, అతడు వెళ్ళుచున్నాడు. ఈ కంచర గాడిద అటుగా వెళ్ళుచుండగా, ఆ కంచర గాడిదను లాగుచు వెళ్ళుచున్నాడు. అతడు ఇట్లు కేకలు వేయుచున్నాడు, “దేవునికి మహిమ! ప్రభువుకు స్తుతి కలుగును గాక!”

ఎవరో ఇట్లన్నారు, “మోషే, నీవు ఎక్కడకు వెళ్ళుచున్నావు?”

284 “దానిని స్వాధీనం చేసుకొనుటకు, ఐగుప్తుకు వెళ్ళుచున్నాను.”

“ఎంత హాస్యాస్పదము!”

285 అయితే ఒక మనుష్యుడు దేవునితో మాట్లాడినప్పుడు, మరియు అతనిలో దేవుని స్వరమును, దేవుని వాక్యమును కలిగియున్నప్పుడు! “మీరు నా యందు నిలచియుంటే,” యోహాను 15. “మీరు నా యందును, నా మాటలు మీ యందును నిలిచియుంటే; మీకు ఏది ఇష్టమో దానిని అడుగుడి, అది మీకు అనుగ్రహించబడును.” చూశారా? స్పష్టముకానిది ఏదీ లేదు. అది జరుగును. అది నిజము. ఏ అస్పష్టత లేదు.

286 మోషే, “నీవు ఎలా-‐-” మోషే దేవునితో ఇట్లు చెప్పియుండవచ్చును, “నేను దానిని ఎలా చేయగలను, ఒక్క మనుష్యుని దండయాత్రవలె ఎలా చేయగలను? ఇక్కడ ఒక ముసలివాడనైన నేను, ఎనభై సంవత్సరాలు గలవాడను, మరియు నేను మిలియన్ల కొలది జనులుగల ఆ పెద్ద గొప్ప సైన్యము వద్దకు వెళ్ళి, మరియు దానిని ఎలా స్వాధీనపరచుకుంటాను?”

287 “నిశ్చయంగా నేను నీతో ఉంటాను.” అతడు తెలుసుకోవలసినదంతా అదేయైయున్నది. ఇదిగో అతడు వెళ్ళుచున్నాడు. అతడు వెళ్ళుచున్నాడు. అతడు అక్కడకు వెళ్ళుచున్నాడు. మరియు, అతడు దానిని స్వాధీనపరచుకున్నాడు కూడా. ఎందువలన? అతడు వినిన ధ్వని సరియైనదని అతడు స్పష్టత కలిగియున్నాడు.

288 మరియు ఈ ఉదయం మీరు వినుచున్న ధ్వని సరియైనది, ఎందుకనగా అది దేవుని యొక్క వాక్యమైయున్నది.

289 అగ్నిగుండము వద్ద, ఆ హెబ్రీ బాలురు, వారు విడుదల పొందుతారని వారికెలా తెలిసినది? వారు ఇట్లు చెప్పారు, “మా దేవుడు మమ్ములను విడిపించ సమర్థుడు.” అంతకు మునుపు ఆయన దానిని ఎన్నడూ చేయలేదు. “ఈ అగ్ని గుండములో నుండి మమ్ములను విడిపించుటకు ఆయన సమర్థుడు. అయితే, ఏది ఏమైనను, ఆయన సమర్థుడని మేము స్పష్టతను కలిగియున్నాము.” దానిలో ఎటువంటి అస్పష్టత లేదు. “మేము కేవలం ఆయన చిత్తమును ఎరిగియున్నాము, అయితే, ఏమైనాగాని, నీ విగ్రహమునకు మేము సాగిలపడుటలేదు.”

290 “మేము ఆ పార్టీకి వెళ్ళడంలేదు. మేము ఆ సిగరెట్లు త్రాగబోవడంలేదు. మేము ఆ మద్యమును త్రాగబోవుటలేదు. మేము ఆ అబద్ధాలు చెప్పబోవుటలేదు. మేము వ్యభిచారము చేయబోవుటలేదు. మేము ఇక మీదట మా భార్యలను, మా భర్తలను వదిలిపెట్టి వెళ్ళిపోబోవుటలేదు. దేవుడు మమ్మల్ని విడిపించగలడన్న స్పష్టతను, మేము కలిగియున్నాము.”

291 “సరే, మీరు అట్లు చేసినయెడల, బంకో ఆటనుండి వారు మిమ్మల్ని వెళ్ళగొడతారు. ఆ పేకాట నుండి, స్త్రీల మైత్రి నుండి వారు మిమ్మల్ని వెళ్ళగొడతారు.”

“వారు నాకు ఏమి చేసినా నేను లెక్కచేయను. దేవుడు నన్ను విడిపించగల సమర్థుడు.”

292 “వారేమి చేయబోవుచున్నారో మీకు తెలుసా? వారు మిమ్మల్ని పాత-కాలపు పద్ధతివారు అని పిలుస్తారు. మీరు అట్లు చేసినయెడల, మీ తలవెంట్రుకలను మరలా పెరగనిస్తారు. పిదప ఆ పొడవైన దుస్తులు ధరించి మరియు ఒక స్త్రీ వలె ప్రవర్తిస్తారు. వారేమి చేయబోవుదురో మీకు తెలుసా? వారు మిమ్మల్ని పాత-కాల పద్ధతివారు అని పిలుస్తారు.”

293 “వారేమి చేసినా నేను లెక్క చేయను. అయితే దేవుడు నన్ను విడిపించగల సమర్థుడు, మరియు ఈనాడు నేను దానినే వెంబడిస్తున్నాను. దేవుడు నన్ను విడిపించగల సమర్థుడు. అంతే.”

294 “సరే, ఈ రానున్న వేసవి కాలంలో నీవు పొట్టి లాగులు వేసికోకపోతే, సూసీ ఏమంటుంది?”

295 “సూసీ ఏమంటుందో నేను లెక్క చేయను. దేవుడు ఏమంటాడన్నది నేను తెలుసుకొనగోరుచున్నాను. ఎందుకనగా, సూసీ ఒక స్పష్టముకాని ధ్వనిని కలిగియున్నది. అయితే దేవునిదే సరియైనది. అది ఒక స్పష్టమైన ధ్వని.” కావున, ఆయన వారిని విడిపించాడు.

296 తాను పొందుకుంటాడని దేవుడు చెప్పిన ఆ బిడ్డ కొరకు, ఇరవై-ఐదు సంవత్సరాలు వేచియున్న తర్వాత, అబ్రాహాము ఎటువంటి స్పష్టతను కలిగియున్నాడు? మీరు దానిని ఊహించగలరా, అబ్రాహాము, ఒక వృద్ధుడు, ప్రజల మధ్య మంచి గౌరవమును కలిగియున్నవాడు? మరియు ఒక దినాన, దేవుడు అతనితో మాట్లాడి, ఇట్లు చెప్పెను, “అబ్రాహామా, నేను నిన్ను ‘జనములకు తండ్రిగా’ చేయబోవుచున్నాను, ఇప్పుడు నేను నీ పేరును అబ్రాము నుండి అబ్రాహాముగా మార్చి, మరియు నిన్ను అబ్రాహాము అని పిలువబోవుచున్నాను. మరియు నేను, శారాయి (శా-రా-యి) నుండి శా-రా ‘రాజకుమారి,’ అని పిలువబోవుచున్నాను, నేను ఆమె పేరును మార్చబోవుచున్నాను. మరియు ఇప్పుడు మీరు ఇరువురు...మనము చూద్దాం, అబ్రాహామా, నీకు డెభై-ఐదు ఏండ్లు, ఆమెకు అరవై-ఐదు. మరియు ఆమెకు దాదాపు పదహారు, పదిహేడు ఏండ్లు ఉన్నప్పటినుండి నీవు ఆమెతో జీవిస్తున్నావు, ఏలయనగా ఆమె నీకు అర్థ సహోదరియైయున్నది. మరియు ఈ కాలమంతా నీవు ఆమెతో జీవిస్తూ ఉన్నావు. ఆమె కేవలం ఒక చిన్న అమ్మాయిగా ఉన్నప్పుడే నీవు ఆమెను వివాహమాడినావు, మరియు అయినప్పటికీ నీకు సంతానము కలుగలేదు.

అయితే నేను——నేను దానిని చేయబోవుచున్నాను. అహ్-హహ్. నేను నీకు ఒక బిడ్డను ఇవ్వబోవుచున్నాను. మరియు అబ్రాహమా, నీవు నన్ను నమ్ముచున్నావా?"

"అవును, ప్రభువా, నేను నిన్ను నమ్ముచున్నాను."

"సరే, ఇప్పుడు, వారు——వారు నిన్ను 'పిచ్చివాడని' పిలవబోవుచున్నారు."

"ఓ, అది మంచిదే, ప్రభువా. ఏం పర్వాలేదు."

"నీవు ఒక బిడ్డను పొందుకొనబోవుచున్నావని వారికి చెప్పు."

297 సరి, అతడు తిరిగి వెళ్ళి శారాను పట్టుకొని, ఇట్లు చెప్పాడు, "ప్రియా, నీకు తెలుసా? మనము ఒక బిడ్డను పొందుకొనబోవుచున్నాము."

"ఏమిటి? ఒక బిడ్డనా?"

"అవును."

"నీకెలా తెలుసు?"

"దేవుడు అట్లు చెప్పెను."

298 "ఆమేన్. అట్లైన, అది నిజము, ప్రియా, మనము దానిని పొందుకొనబోవుచున్నాము. మంచిది, ఇప్పుడు, నేనేమి చేయబోవుచున్నానో నీకు తెలుసా? నీవు నాకు కొంత డబ్బును ఇవ్వుము. నేను వెళ్ళి, కొన్ని బూట్లు కొంటాను. నేను కొన్ని జుబ్బాలను మరియు కొన్ని పిన్నులు తీసుకొస్తాను. మరియు మనము ఈ బిడ్డ కొరకు సిద్ధం చేద్దాం, చూడు, ఎందుకనగా అది సరిగ్గా ఇప్పుడే రానైయున్నది. అవును, అయ్యా." కావున ఆమె దుకాణముకు వెళ్ళినది.

299 మరియు వారు వైద్యుని యొద్దకు వెళ్ళి, ఇట్లు చెప్పడం నేను వినుచున్నాను, "డాక్టరు గారు, మీకు తెలుసా? మీరు ఆసుపత్రిలో సిద్ధముచేయవలెనని మేము కోరుచున్నాము. మేము ఒక బిడ్డను పొందుకొనబోవుచున్నాము."

300 "అహ్, అహ్, అహ్, అహ్, అహ్! హమ్! అహ్, నీవు, నీ పేరు ఏమిటని నీవు చెప్పావు?"

"అబ్రాహాము."

301 "అహ్-హహ్ అవును. అవును, అయ్యా. నన్ను మన్నించండి. మీరు చూడండి, ఈ రోజు నేను కొంచెం తొందరలో ఉన్నాను."

302 వెనుకకు వెళ్ళి, ఇట్లన్నాడు, "హే, మీరు అధికారులను పంపించి, ఆ ముసలివాని మెదడును పరీక్షించుట మంచిది. ఎందుకు, అతడు డెబ్బై-ఐదు సంవత్సరాల వయస్కుడు, మరియు ఒక చిన్న అమ్మమ్మ వలె తన భుజముపై ఒక చిన్న శాలువను కప్పుకొని, అక్కడ కూర్చున్న ఆ ముసలావిడ, ఆమె ఒక బిడ్డను కనబోవుచున్నదని చెప్పుచున్నాడు. ఎందుకు, అతడు——అతడు పైన అక్కడ ఆ గోపురము వద్ద, షీనారు నుండి వచ్చిన, తెరహు కుమారుడు కాడా? అది——అది...అతడు అతని కుమారుడు కాడా?"

"అవును."

303 "సరే, ఆ దీన వృద్ధుడు చాలా ఎండవేడిలో బయటకు వెళ్ళియున్నాడు. అతనికి ఎండదెబ్బ తగిలినది. అతడు కొంచెం పిచ్చివాడయ్యాడు. చూశారా? అవును." అయితే అదొక స్పష్టముకాని ధ్వనియైయున్నది.

అయితే అబ్రాహాము ఒక స్పష్టమైన ధ్వనిని కలిగియున్నాడు, “దేవుడు అట్లు చెప్పెను.”

304 “మంచిది,” అధికారులు ఇలా చెప్పుచున్నారు, “అతడు ఒక నమ్మకస్తుడైన వృద్ధుడు. అతడు విధవరాళ్ళకు వస్తువులు ఇచ్చిన అనేక సమయాలు, నాకు తెలుసు. అతడు వస్తువులు ఇస్తాడు. వారు——వారు...మరియు ఆమె ఎంతో దయగలిగినది. నేను వారిని బంధించి, లేదా అటువంటిదేదీ చేయగోరుటలేదు. మనము ఆ సంకెళ్ళు మరియు అటువంటివాటితో, బయట ఆ చెట్టుకు వారిని కట్టివేయవద్దు, వారు ఇంకా అధ్వాన్నంగా అవుతారు. నేను మీకు చెప్తాను, మీకు తెలుసు కదా, మనము కేవలం వారి మీద ఒక కన్నువేసి ఉంచుదాము.” మరియు వారు వారిని గమనించుచూ ఉండిరి. “అహ్-హహ్? అహ్-హహ్?” ఎటువంటి ఒక స్పష్టముకాని ధ్వని!

305 అయితే అది స్పష్టమైన ధ్వని అని అబ్రాహాము ఎరిగియున్నాడు. కావున మొదటి నెల గడచినది, అతడు ఇట్లన్నాడు, “ప్రియా, నీకు ఎలా అనిపిస్తుంది, ఏమైనా తేడా ఉన్నదా?” ఇప్పుడు, స్త్రీలైన మీరు గుర్తుంచుకోండి; ఇరవై-ఎనిమిది దినాలు, ఎంతో కాలం క్రితమే, సుమారు నలభై ఏండ్లప్పుడే ఆమె దానిని దాటియున్నది. మరియు ఇక్కడ ఆమె, అరవై-ఐదు సంవత్సరాలు కలిగియున్నది. “ప్రియా, నీకు ఎలా అనిపిస్తుంది?”

“సరి, ప్రియా, ఏ మార్పులేదు.”

306 “దేవునికి మహిమ, ఎలాగైనను, మనం దానిని పొందుకొనబోవుచున్నాము.” ఏ అస్పష్టత లేదు. “స్పష్టమే. నేను నిశ్చయతతో ఉన్నాను. అవును, అయ్యా. మనము దానిని పొందుకొనబోవుచున్నామని నిశ్చయతను నేను కలిగియున్నాను.”

“అబ్రాహామా, దానిని పొందుకుంటావని, నీకు ఎలా తెలుసు?”

“దేవుడు అట్లు చెప్పెను. ఎలాగైనా, దానిని పొందుకుంటాను.”

307 సరే, రెండవ నెల, మూడవ నెల, మొదటి సంవత్సరం, “ప్రియా, ఏదైనా తేడా తెలుస్తుందా?”

“లేదు.”

“ఇంకా ఏమి జరగలేదా?”

“లేదు. లేదు.”

“సరే, దేవునికి మహిమ! ఎలాగైనను, మనం దానిని పొందుకొనబోవుచున్నాము.”

308 “అబ్రాహామా, నీవు ఒక బిడ్డను పొందుకొనబోవుచున్నట్లు నీవు చెప్పావని నేను విన్నాను. హీ-హీ! హీ-హీ!” అది ఒక స్పష్టముకాని ధ్వని. చూశారా?

309 అయితే దానంతటినీ ముంచివేసిన వేరొక ధ్వనిని అబ్రాహాము ఇదివరకే వినియున్నాడు. “దేవునికి మహిమ. ఆయన ఎంత సేపు ఆగుతాడో నేను లెక్క చేయను. ఎలాగైనను, దానిని పొందుకొనబోవుచున్నాను.”

“అబ్రాహామా, నీకు ఎలా తెలుసు?”

“దేవుడు అట్లు చెప్పెను.”

"ఇప్పుడు, ఆయన, అనగా దేవుడు దిగివచ్చి మరియు నీతో మాట్లాడినాడా?"

"అవును."

"నీకెలా తెలుసు? ఆయన మాట్లాడటం నన్ను విననివ్వు?"

310 "ఆయన నాతో మాట్లాడాడు, నీతో కాదు. మంచిది, ఇక వెళ్ళు." ఇట్లన్నాడు, "ఓ అవిశ్వాసి, నీవు పొమ్ము. ఎలాగైనను, నీవు నమ్మవు. నేను ఆయనను నమ్ముతాను, చూడు, కావున, కేవలం వెళ్ళిపో." అంతే. "ఎలాగైనను, ఒక బిడ్డను పొందుకొనబోవుచున్నాను." ఇరవై-ఐదు సంవత్సరాలు గడిచిపోయినవి.

311 అయితే ఆ సమయము వచ్చుటకు ముందు, వారు ఎగతాళి-చేయుచూ మరియు నవ్వుచున్నారు. దేవుడు ఇట్లు చెప్పెను, "నీకు తెలుసా? నేను నిన్ను వారి నుండి వేరు చేయబోవుచున్నాను. నీ బట్టలను మరియు అన్నిటిని సర్దుకొని, సిద్ధపడుము. బయటకు రమ్ము, ఆ అవిశ్వాసుల గుంపునుండి నిన్ను నీవు వేరుచేసుకొనుము. నేను నీకు ఇక్కడ ఒక చిన్న సంఘమును ఇవ్వబోవుచున్నాను, కొంతమంది నిన్ను నమ్ముతారు. ఆ పాత చల్లబడిన నామకార్థ సంఘశాఖల నుండి దూరముగా వెళ్ళుము. ఇక్కడికి రమ్ము. ఒంటరిగా, నాతో నడువుము." అతడు దానిని పూర్తిగా చేసేవరకు, అవిశ్వాసమంతటి నుండి తనను తాను వేరుచేసుకొనే వరకు దేవుడు అతణ్ణి ఎన్నడూ ఆశీర్వదించలేదు.

312 మరియు మీరును అలాగే చేయువరకు ఆయన మిమ్మల్ని ఎన్నడూ ఆశీర్వదించడు. ఆ పాత మూఢ నమ్మకాలన్నిటిని, మరియు, "అది అలా అయ్యుండవచ్చును, మరియు అది అలా కాకపోవచ్చును," అన్నటువంటివి మీ నుండి తొలగించండి.

ఈ ఉదయము, ప్రార్థన చేయించుకొనుటకు మీరు వచ్చినట్లయితే, "దేవుడు అట్లు చెప్పెను, మరియు అదే దానిని స్థిరపరుస్తుంది," అను ఒక నిజమైన విశ్వాసముతో రండి. అంతే. "దేవుడు అట్లు చెప్పెను." దానికి కావలసినదంతా అదే. "దేవుడు అట్లు చెప్పెను." ఆయన దానిని చెప్పెను, మరియు అది——అది దానిని స్థిరపరుస్తుంది. దాని గూర్చి ఇక హడావుడి చేసి, ఆలోచించనవసరం లేదు. మంచిది.

313 ఇప్పుడు, ఇరవై-ఐదు సంవత్సరాల తర్వాత, మరిప్పుడు అబ్రాహాము ఒక వృద్ధుడైపోయాడు. అతడు, నూరు సంవత్సరముల వయస్సు గలవాడైయ్యాడు. మరియు శారాకి తొంభై సంవత్సరాలు. ఇప్పుడు దానిని గూర్చి ఆలోచించండి, చిన్న అమ్మమ్మ, ఆమె భుజముపై ఒక చిన్న శాలువతో, ఒక చిన్న టోపీ పెట్టుకొనియున్నది. మరియు తాతయ్య, మీకు తెలుసు కదా, ఇలా ఉన్నాడు. "మరియు ప్రియా, నీకెలా అనిపిస్తుంది?"

"తేడా ఏమి లేదు."

"ఎలాగైనా దానిని పొందుకోబోవుచున్నాము. దేవునికి మహిమ!"

314 ఒక రోజు అతడు అటుగా చూడటం జరిగినది, మరియు ముగ్గురు మనుషులు నడచుకుంటూ వచ్చారు. వారు కూర్చున్నారు. వారిలో ఇద్దరు, బోధించుటకు సొదొమకు వెళ్ళారు.

315 ఆయన ఇట్లన్నాడు, "అబ్రాహామా, నీ భార్యయైన శారా, ఎక్కడ?" ఓ, మై! వ్యూ! ఇప్పుడు గుర్తుంచుకోండి, అది మరలా సంభవించునని యేసు చెప్పెను, మీకు తెలుసా, అదే దూత.

వారు దూతలని అతడు గుర్తించాడు. చూశారా? అతడు ఆ ధ్వనిని వినియున్నాడు. ఆ మనుష్యుడు మాట్లాడుటను అతడు విన్నప్పుడు, అది అదే స్వరమని అతడు గుర్తించునట్లు, దాని విషయమై ఏదో ఉన్నది. చూశారా? అది ఆయనే అని అతడు ఎరిగియుండెను.

316 ఆయన ఇట్లన్నాడు, "శారా?" లోపలికి వెళ్ళి, ఇట్లు చెప్పాడు, "ప్రియా, త్వరగా అక్కడికి వెళ్ళి, త్వరగా పొయ్యిని దులిపి, మరియు కొంత పిండిని తీసి, దానిని పిసుకుము, ఆ చీలికను తీసుకొని ఆ జల్లడలో పెట్టుము." మీకు అవి జ్ఞాపకమున్నవా? "కొంత పిండిని జల్లడపట్టుము."

317 కెంటకీవారైన, మీలో, మీకెంతమందికి అది జ్ఞాపకమున్నది? సరి, మై, మీకు గుర్తుండవలసియున్నది. అమ్మ ఆ వస్తువును తీసుకొని మరియు, "బ్యాంగ్, బ్యాంగ్, బ్యాంగ్," అని దంచుచు మరియు దానిని దులిపి మరలా దులిపి, మరియు "బ్యాంగ్, బ్యాంగ్, బ్యాంగ్," అని దంచుచు, ఆ పిండిని తీయటం నాకు జ్ఞాపకమున్నది, అది మాకు కొన్ని మొక్కజొన్న కేకులను తయారు చేయుటకైయున్నది. మరియు—మరియు వేయించే పెనము పైన, మీకు తెలుసు కదా, లేదా రొట్టెల పెనుము పైన, ఆ మాంసపు ముక్కలను ఉడకబెట్టుచు, మరియు దానిలో నూనెను వేసేది. మరియు అల-సందలు మరియు ముల్లంగి ఆకులు ఉండేవి, మంచి ఆహారము. కావున—కావున పిదప పళ్ళరసం గట్టిపడితే, చిరక తయారు చేసేది, మీకు తెలుసా, మరియు ఆ పొరనంతటినీ దానిపైనుండి తీసివేసి, దాని మీద కొంచెం చిరకను వేసేది. ఇక అది బాగుండేది. కావున పిదప—పిదప...

318 శారా ఈ బండవంటిదాని మీద అలా, ఈ మొక్కజొన్న కేకులను కాల్చడం, నేను చూస్తున్నాను. అబ్రాహాము బయటకు వెళ్ళి, ఒక చిన్న, క్రొవ్విన దూడ తనకు ఎక్కడ దొరుకుతుందా అని చూడగోరాడు, మరియు దానిని చంపి, లోపలికి తీసుకొనివచ్చి, మరియు దానిని సిద్ధం చేశాడు.

319 బయటకు వెళ్ళి, ఇట్లన్నాడు, "ఆ మనుష్యుని విషయమై ఏదో ఉన్నది. నేను ఆ స్వరమును ఇంతకముందు వినియున్నాను. ఆయన బట్టలపైన, అన్నిటిపైన దుమ్ము ఉన్నదని నాకు తెలుసు. ఆయన తన ముఖం తుడుచుకుంటూ, అలా చుట్టూ చూస్తూ, అక్కడ కూర్చున్నాడు. అయితే నేను నీతో చెప్తున్నాను, నేను ఆ స్వరమును ఎరుగుదును, ఎందుకనగా అది ఒక అస్పష్టమైన ధ్వని కాదు. ఎందుకనగా, ఇరవై-ఐదు సంవత్సరాల క్రితం, నేను దానిని విన్నాను. మరియు, ప్రియా, ఈ కాలమంతా మనము నమ్ముచున్నవారిగా, విశ్వసించబడ్డాము. మరియు ఆ మనుష్యుని విషయమై ఏదో ప్రత్యేకత ఉన్నది. ఎందుకో నాకు తెలియదు, కానీ ఆయన విషయమై ఏదో ఉన్నదని, నేను నమ్ముచున్నాను." మంచిది.

320 కావున అతడు బయటకు వచ్చినప్పుడు, ఈగలు కమ్మియుండెను మరియు అతడు ఆ ఈగలను వెళ్ళగొట్టాడు, మీకు తెలుసు కదా, మరియు వారు

తినుచుండగా అక్కడ కూర్చున్నాడు. పిదప, కొద్దిసేపటి తరువాత, వారిలో ఇద్దరు సొదొమవైపు చూడటం ప్రారంభించారు. మరియు వారు అక్కడికి వెళ్ళారు, అప్పుడు ఒక ఆధునిక బోధకుడు సువార్త ప్రకటించుటకు అక్కడికి వెళ్ళాడు.

321 కావున అబ్రాహాము ఈ మనుష్యునితో అక్కడ కూర్చొనియున్నాడు, మరియు ఆయన గుడారమువైపు తన వీపును త్రిప్పుకొనియున్నాడు. ఆయన ఇట్లన్నాడు, "అబ్రాహామా, నీ భార్యయైన శారా, ఎక్కడ?"

ఇట్లు చెప్పాడు, "ఆమె, నీ వెనుకనున్న గుడారములో ఉన్నది."

322 ఇట్లన్నాడు, "జీవ కాలమున, నేను నీకు చేసిన వాగ్దానం ప్రకారముగా నేను నిన్ను దర్శించబోవుచున్నాను." అప్పుడు ఆ ధ్వని స్పష్టమైనదని అతడు ఎరిగియున్నాడు.

323 ఏమి జరిగినది? ఆ దూత వెళ్ళిపోయిన వెంటనే, శారా ఒక అందమైన, యౌవన స్త్రీగా మారినది, సరిగ్గా వెనుకకు తీసుకువెళ్ళబడినది, అబ్రాహాము యొక్క ప్రతీ సంతానానికి ఆయనేమి చేయబోవుచున్నాడో చూపించుచుండెను. ఆ ముసలి అమ్మమ్మ ఒక యౌవన స్త్రీగా మారినది. మరియు అబ్రాహాము, తన వెన్నులోని గూని పోయినది, తెల్ల గడ్డం పోయినది, మరియు అతడు మరలా ఒక యౌవనస్తుడయ్యాడు.

324 మరియు వారు మూడువందల మైళ్ళు, గెరారు వైపునకు, ఒక చిన్న ప్రయాణం చేశారు. మరియు వారు అక్కడకు చేరినప్పుడు, అక్కడ ఫిలిష్తీయులకు రాజైన అబీమెలెకు, ఒక భార్య కొరకు వెదకుచున్నాడు. మరియు అతడు అక్కడంతా చూశాడు, అందమైన ఫిలిష్తీయ స్త్రీలు. మరి, వారు అందమైనవారే. మరియు కావున అతడు అక్కడ చుట్టూ చూసి, ఆ ఫిలిష్తీయ స్త్రీలందరిని చూశాడు, ఇట్లన్నాడు, "ఏమోగాని, నేను అసలు ఒక్కరిని ఎన్నుకోలేకపోవుచున్నాను. నేను కేవలం..." ఒక రోజు చిన్న శారా రావడం అతడు చూశాడు, ఇప్పుడు వంద సంవత్సరాలు గల, ఒక అమ్మమ్మ. అతడన్నాడు, "నేను ఎదురు చూసినది ఆమె కొరకే. అదిగో ఆమెనే. అది ఆమెనే." కావున, అతడామెను తీసికొని మరియు ఆమెను వివాహం చేసుకొనబోవుచున్నాడు.

325 మరియు ఒక కలలో, దేవుడు అతనికి ప్రత్యక్షమై, ఇట్లనెను, "నీవు ఆమెను తీసుకొనుచున్నావా?" ఇట్లనెను, "ఆమె నా ప్రవక్త భార్య." ఇట్లనెను, "నీవు చచ్చినవాడవే."

అతడు ఇట్లన్నాడు, "ప్రభువా, నా యధార్థత నీకు తెలియును."

326 దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. ఆయన ఇట్లన్నాడు, "నీవు అతణ్ణి తిరిగి తీసుకొని రమ్ము. నీవు నాకు చేసే ఏ ప్రార్థనను నేను వినను. దానిని గూర్చి నేను ఏమియు వినను. ఎందుకనగా, అతడు ఒక ప్రవక్త, మరియు నీవు ఆమెను తిగిరి తీసుకొనివెళ్ళి మరియు ఆమెను అప్పగించుము. ఎందుకనగా, నేను..." అతనికి కొంచెం డబ్బు అవసరమైయున్నది, దాని గూర్చియే ఇదంతా జరిగినది. కావున, వారికి కొంత డబ్బు అవసరమైయున్నది. "కావున నీవు అక్కడికి వెళ్ళి మరియు ఆమెను, అతని భార్యను తిరిగి అతనికి అప్పగించుము. నీవు అట్లు చేయనియెడల, నీవు చచ్చినవాడవే." అందులో ఎటువంటి అస్పష్టత

లేదు, ఎందుకనగా అతడు కలిగియున్న ప్రతిదాని యొక్క గర్భమును దేవుడు మూసివేసాడు. అది ఖచ్చితంగా వాస్తవము.

327 అతడు అక్కడికి వెళ్ళి, మరియు ఇట్లన్నాడు, “అబ్రాహామా, నీవెందుకు దీనిని చేశావు?”

328 అతడు ఇట్లన్నాడు, “ఎందుకు, ఆమె నా సహోదరియని నేను నీకు చెప్పినట్లుగా, ఆమె నా సహోదరియే. కానీ,” ఇట్లన్నాడు, “ఆమె నా భార్య అయినది.”

329 పిదప, వెళ్ళిపోయిరి. ఇప్పుడు అతడు ఏమిటి? వారు మార్పుచెందినప్పుడు, ఆ చిన్నిబిడ్డ పుట్టి, ఈ సంవత్సరాలన్ని గడిచిన తరువాత. ఒకరోజు, దేవుడు, ఇట్లు చెప్పెను, “అతణ్ణి ఒక పర్వతము పైకి తీసుకొనిపోయి, అతని గొంతు కోయుము.” ఓ, మై!

330 ఆదికాండము 22, అతడు ఈ చిన్న బిడ్డను అక్కడ పైకి తీసుకొనివెళ్ళాడు. మరియు చిన్న ఇస్సాకును తీసుకున్నాడు, ఓ, ఒక చిన్న బిడ్డ కాడు, అతడు సుమారు పద్నాలుగు సంవత్సరాలు కలవాడు, అతని చిన్న ఉంగరాల వెంట్రుకలను ఆ విధంగా వెనుకకు పెట్టాడు. మరియు కత్తిని బయటకు తీశాడు, ఆ వృద్ధ తండ్రి యొక్క ఆ ముసలిచెయ్యి వణుకుతుంది; కష్టముగా దిగమింగుకుంటూ, మీకు తెలుసు కదా, బాధను అణిచివేయుచున్నాడు అనుటలో, ఏ సందేహము లేదు. “నా ఒక్కగానొక్క కుమారుడు. ఇన్ని సంవత్సరాలు నేను వేచియున్నాను. మై! నాకెన్నడూ ఒక కుమారుడు లేడు. అతణ్ణి చూడు. అతణ్ణి చూడు. ఇదిగో, ఇతడు నా ఏకైక కుమారుడు, పాపం చిన్నవాడు. కానీ, దేవా, దానిని చేయమని నీవు నాకు చెప్పావు. నీ మాటను నమ్మడం నాకు తెలుసు. నీవు దానిని ఎలా చేయబోవుచున్నావో నాకు తెలియదు. అయితే, ప్రభువా, మృతులలో నుండి ఒకనిగా, నీవు అతణ్ణి నాకు ఇచ్చావు.”

331 ఇప్పుడు మీరు దానిని వ్రాసుకోవాలనుకుంటే, హెబ్రీ 11:17 నుండి 19 వరకు. మనం కేవలం దానిని తీద్దాము, మరి అప్పుడు దానిని మనం పొందుకుంటాము. హెబ్రీ 11, ఏడు-...19 వరకు. కేవలం ఒక్క నిమిషములో, మనం ముగించబోవుచున్నాము. 11:17, మంచిది.

> *అబ్రాహాము, శోధింపబడినప్పుడు, విశ్వాసమునుబట్టి ఇస్సాకును బలిగా అర్పించెను: మరియు ఎవరైతే...వాగ్దానమును పొందుకొనినవాడే అర్పించెను...వాగ్దానమును పొందుకొనినవాడే తన ఏక కుమారుని బలిగా అర్పించెను.*

> *ఇస్సాకువలనైనది నీ సంతానమనబడును, అని అతని గూర్చి చెప్పబడెను:*

“యెంచి”...19వ వచనము.

> *మృతులలో నుండి సహితము, అతనిని లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచెను; ఉపమానరూపముగా...అతనిని మృతులలోనుండి మరల పొందెను.*

332 అబ్రాహాము ఇట్లన్నాడు, “ప్రభువా, నీవు...అప్పుడు గతంలో నేను బిడ్డలు లేని వానిగా ఉన్నప్పుడు, నాకు ఏమిలేదు. నేను ఒక పాపిని, మరియు నీవు నన్ను ఒక విషయముగా చేశావు. నీవు నాకు ఒక వాగ్దానం చేశావు. మరియు ఇదిగో అది ఇక్కడున్నది, నీవు నాకు ఈ బాలుడిని ఇచ్చావు. మరియు అతడు వచ్చుటకై ఇరవై-ఐదు సంవత్సరాలు నేను వేచియున్నాను. మరి ఇప్పుడు, పద్నాలుగు సంవత్సరాల తరువాత, ఇదిగో, ఒక యవ్వనస్తుడిగా, అతడు ఇక్కడున్నాడు, తన తల్లి హృదయానికి అతిశయమైయున్నాడు. ఇంటిలో నుండి మెల్లగా నేను అతణ్ణి తీసుకొని వచ్చాను. ఉంచు...తల్లికి అది అర్థం కాదు. అయితే ప్రభువా, నేను నిన్ను అర్థం చేసుకున్నాను, నీ స్వరము నిజమని నాకు తెలుసు. ఇప్పుడు అతణ్ణి అర్పించమని, అతణ్ణి చంపమని నీవు నాకు చెప్పావు. మరియు నా ద్వారా, నేను, ఈ బాలుడి ద్వారా, నేను అనేక జనములకు తండ్రిని అవుతాను, అని నీవు నాతో చెప్పావు. నీవు ఈ బాలుడిని తీసికొని, మరియు, అతని ద్వారా...నీవు నాకు వాగ్దానము చేసి, మరియు ఆ దినమున, మాంసమును ఖండములుగా చేసినప్పుడు, ఆ చిన్న తెల్లని వెలుగు వాటి మధ్యనుండి వెళ్ళినది, ఇక్కడున్న ఈ చిన్న బిడ్డ వలె, నీవు నీ స్వంత కుమారుని లేపెదవని, నీవు నాకు, ఒక వాగ్దానం చేశావు. ఆమేన్. నీ స్వంత కుమారుని నీవు తీసుకువస్తావు. నా కుమారుని యొక్క సంతానము ద్వారా, నీ కుమారుని నీవు తీసుకువస్తావు, మరియు ఆయన సమస్త జనములను రక్షించును. ప్రభువా, నీవు దానిని ఏ విధంగా చేయబోవుచున్నావో నాకు తెలియదు. అది నా పని కాదు. అయితే దాని యొక్క స్పష్టతను నేనెరుగుదును. నీ వాగ్దానము యొక్క స్పష్టత నాకు తెలుసు, మరియు మృతులలో నుండి ఒకని పొందుకున్నట్లు నేను అతణ్ణి పొందుకున్నానని నేను ఒప్పించబడ్డాను. మరియు నీవు అతణ్ణి మృతులలో నుండి లేపగలవని నేను పూర్తిగా ఒప్పించబడ్డాను. నేను అతణ్ణి చంపినయెడల, నీవు అతణ్ణి మరలా తిరిగి లేపగలవు. ప్రభువా, నేను నీ మాటను తీసుకుంటాను.”

333 కత్తి బయటకు తీశాడు. “ఇస్సాకు, వీడ్కోలు,” అని అన్నాడు. అతణ్ణి ముద్దుపెట్టుకున్నాడు. వెనుకకు లేచాడు.

334 మరియు అప్పుడు దేవుడు ఇట్లన్నాడు, “అబ్రాహామా, ఒక్క నిముషం ఆగుము. ఒక్క నిముషం ఆగుము. నీవు నన్ను నమ్ముచున్నావని నాకు తెలుసు. నీవు నన్ను ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. నీ చేతిని నిలిపివేయుము.”

335 ఆ సమయానికి, అతని వెనుక అతడు ఏదో విన్నాడు. తిరిగి చూశాడు, మరియు ఒక పొట్టేలు ఆ పొదలలో చిక్కుకొనియున్నది. ఆ పొట్టేలు ఎక్కడ నుండి వచ్చినది? అది ఎక్కడ నుండి వచ్చినది? అతడు నాగరికతకు ఒక వంద మైళ్ళ దూరంలో, ఎక్కడైతే ఆ గొర్రెను చంపగల సింహాలు, తోడేళ్ళు, నక్కలు, మరియు అటువంటివి అన్నియు నివసించునో, అక్కడ అట్టి అరణ్యములో ఉన్నాడు. మరియు పిదప ఆ గొర్రె బ్రతుకుటకు నీళ్ళు లేదా అటువంటిది ఏదియు లేనటువంటి, ఆ పర్వత శిఖరము పైన అతడున్నాడు. మరియు దానికి ఒక్క నిమిషం క్రితం వరకు, అది అక్కడ లేకుండెను. వెనుకకు తిరిగి చూడగా, మరి అది అక్కడ ఉన్నది, ఆ మరునిమిషమే, అక్కడున్నది. యెహోవా-యీరే! దేవుడు చెప్పెను...

336 అబ్రాహాము పైకి చూసి, ఇట్లన్నాడు, “నీవు యెహోవా-యీరే అయ్యున్నావు.”

యెహోవా-యీరే అనగా ఏమిటి? "నీవు చెప్పిన దేనినైనా నీవు సమకూర్చగలవు. నీవు అట్లు చెప్పినయెడల, అది దానిని చేస్తుంది. నీవు దానిని చేయగల సమర్థుడవు."

337 అతడు...అతడేమి చేశాడు? నోవహు వినిన అదే ధ్వనిని అతడు వినవలసియున్నది. ఇట్లు అన్నప్పుడు, "అక్కడ పైన ఆకాశంలో ఆయన ఏ విధముగా నీటిని తీసుకురాబోవుచున్నాడు?"

338 "నాకు తెలియదు. అయితే, ఆయన యెహోవా-యీరే. ఆయన అక్కడ పైన నీటిని సమకూర్చగలడు."

339 "ఆయన ఈ భూమి మీద నుండి ఒక మనుష్యుని ఏ విధంగా పైకెత్తి మరియు అతణ్ణి మహిమలోనికి తీసుకెళ్ళబోవుచున్నాడు?" నేను మీకు చెప్పలేను. "మనము బరువుగా ఉంటాము. నేను నూట యాభై పౌండ్ల బరువు ఉంటాను. నేను రెండు వందల పౌండ్లు ఉంటాను." నీవెంత బరువు ఉంటావన్నది నేను లెక్క చేయను. ఆయన యెహోవా-యీరే అయ్యున్నాడు. "రవాణా సౌకర్యం ఏ విధంగా వస్తుంది?" నేను మీకు చెప్పలేను, అయితే ఆ సమయం వచ్చినప్పుడు ఆయన రవాణా సౌకర్యాన్ని కలిగియుంటాడు.

ఈ ఉదయం, ఇక్కడ కూర్చునియున్న నా నల్లజాతి స్నేహితుల పక్షంగా దీనిని చెప్పుచున్నాను. అక్కడ దక్షణాన ఒక నల్లజాతీయుడు తనతోపాటు ఒక బైబిలు గ్రంథమును తీసుకెళ్తుండేవాడు. అతడు చెప్పాడు...మరియు తాను హృదయపూర్వకమైన భక్తిని కలిగియున్నాడని అతడు చెప్పాడు గనుక, అతని యజమానుడు అతణ్ణి ఎగతాళి చేస్తుండేవాడు. అందుకతడు ఇట్లన్నాడు, "ఒక హృదయ పూర్వకమైన భక్తి అనునది ఏదియు లేదు."

అతడు ఇట్లన్నాడు, "యజమానుడా, నీకు ఒకటి కొదువగా ఉన్నది." ఇట్లన్నాడు, "నీకు తెలిసినంతవరకు, హృదయ పూర్వకమైన భక్తి అనునది ఏదియు లేదు." చూశారా? అయితే అతడు భిన్నముగా ఎరిగియున్నాడు.

ఇట్లు అడిగాడు, "ఆ బైబిలు గ్రంథముతో నీవేమి చేస్తావు? నీవు చదవలేవు గదా."

340 ఇట్లన్నాడు, "నేను దానిని నమ్ముతాను." ఇంకా ఇట్లు చెప్పాడు, "నేను దానిని అట్ట నుండి అట్ట వరకు నమ్ముతాను, మరియు ఆ అట్టను కూడా నమ్ముతాను. ఎందుకనగా," అతడు ఇట్లన్నాడు, "ఎందుకనగా దాని మీద 'పరిశుద్ధ బైబిలు గ్రంథము' అని వ్రాయబడియున్నది."

ఇట్లు అడిగాడు, "అందులో ఉన్న కథలన్నిటిని నీవు నమ్ముతావనుకుంటా?"

341 అందుకతడు ఇట్లన్నాడు, "అవును, అయ్యా." ఇంకా చెప్పాడు, "దేవుడు చెప్పిన ప్రతీది నేను నమ్ముతాను. మరియు దేవుడు నాతో చెప్పే ప్రతిదానిని, నేను నమ్ముతాను."

342 అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు, ఇప్పుడు విను, స్యాంబో, నీవు దానిని చేయలేవు." ఇట్లడిగాడు, "ఇప్పుడు అక్కడున్న ఆ రాతి గోడలోనుండి దూకమని దేవుడు నీతో చెప్పినయెడల ఏమిటి, నీవు దానిని చేస్తావా?"

అతడు చెప్పాడు, "అవును, అయ్యా. నేరుగా ఆ రాతి గోడలోనుండి నేను దూకుతాను."

343 అందుకతడు ఇట్లన్నాడు, "దానిలో రంధ్రం లేకుండా, నీవు ఆ రాతి గోడలోనుండి ఎలా వెళ్తావు?"

344 ఇట్లు చెప్పాడు, "దేవుడు నాకు 'దూకు,' అని చెప్పినయెడల నేనక్కడికి వెళ్ళేసరికి ఆయన ఒక రంధ్రమును కలుగజేస్తాడు." కావున అది ఖచ్చితంగా వాస్తవము. అది నిజము.

345 దేవుడు ఆయన మాటను నిలబెట్టుకుంటాడు. దాని విషయములో ఎటువంటి అస్పష్టత లేదు. దేవుని బూర మీ చెవులలో మ్రోగినప్పుడు, ఆ సువార్త బూర, అది స్పష్టమైనది. ఆమేన్. సరిగ్గా దానితో నిలబడండి. ఓ, ఓ, అది స్పష్టమైనది!

346 ఇప్పుడు ఈ ప్రజలందరూ ఎందుకని...మరియు మనం సమయాన్ని దాటిపోవుచున్నాము; ఇంకొక్క వివరణ, లేక రెండు లేఖనాలు, ఇక్కడ నేను వ్రాసుకున్నాను, అని నేను అనుకొనుచున్నాను. ఈ ప్రజలందరూ ఎందుకని దీనిని చేశారు? ఎందుకనగా వారు దేవుని యొక్క స్వరాన్ని విన్నారు. ఇప్పుడు, చాలా త్వరగా ఇప్పుడు, మూడు లేదా నాలుగు నిమిషాలలో దీనిని ముగించుటకైయున్నది.

347 యేసు, తాను భూమి మీదనున్నప్పుడు, ఆయన ఇట్లు చెప్పెను, "నా ప్రాణము పెట్టుటకు నాకు అధికారము కలదు. దానిని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు." ఇప్పుడు, దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. "నాకు కలదు." "నాకు కలుగుతుంది" కాదు. అయితే, "ఇప్పుడు, నాకు కలదు. నా ప్రాణమును పెట్టుటకు నాకు అధికారము కలదు. దానిని తిరిగి తీసికొనుటకు నాకు అధికారము కలదు." మంచిది.

348 మార్త, తన సహోదరుడైన లాజరును, కోల్పోయిన తర్వాతా, ఆయన ఈ విధంగా చెప్పుటను ఆమె విన్నది, "నేను వెళ్ళి అతనిని లేపెదను." ఇట్లన్నాడు, "మీరు అతణ్ణి ఎక్కడ పాతిపెట్టారు?" ఇప్పుడు ఆయన...

349 ఆమె కబురు పంపి, ఇట్లన్నది, "యేసూ, వచ్చి నా సహోదరుని స్వస్థపరచుము. అతడు అనారోగ్యముతో ఉన్నాడు." యేసు దానిని అసలు పట్టించుకోలేదు; మరియు అలాగే వెళ్ళిపోయాడు. ఆమె, ఆమె మరియు మరియ మరలా కబురు పంపారు. మరియు వారు అలాగే వెళ్ళిపోయారు, ఆయన దానికెటువంటి శ్రద్ధ చూపించలేదు.

350 పిదప, కొంత సమయం తర్వాత, లాజరు చనిపోయాడు, అతణ్ణి సమాధిలో పెట్టారు. నాలుగు దినాలు అందులో ఉండి, అతడు కంపుకొట్టుచున్నాడు. ముక్కు ఊడిపోయినది; అతనిలో పురుగులు, అవ్వన్నియు వచ్చినవి, ఈ వస్త్రములలో మరియు వాటిలో చుట్టబడియున్నాడు. తూర్పు ప్రాంతములలో, చనిపోయినవారిని పాతిపెట్టు విధంగా, సమాధి పైన బండను ఉంచారు. కేవలం ఒక రంధ్రము ఉంటుంది, పిదప దానిపైన బండను పెడతారు. అదియే సమాధి.

351 కావున వారు ఇట్లన్నారు, మరియు మొదటిగా ఏమి జరిగినదో మీకు తెలుసా, ఇట్లన్నారు, "యేసు వచ్చెను." మరియు కావున మార్తా, అందమైన ఈ యౌవన స్త్రీ, తన చిన్న శాలువను పైన వేసికొని, వీధిలోకి వెళ్ళినది. ఆమె అక్కడకు

పరుగెత్తుకొని వెళ్ళినది. ఆమె ఇట్లన్నది, “ప్రభువా.” సమీపించిన ఆ విధానమును చూడండి. ఒక దినమున, ఆమె ఒక ధ్వనిని విన్నది, మరియు అది స్పష్టముగా ఉన్నది. ఆయన విషయములో ఏదో ఉన్నదని ఆమెకు తెలుసు. ఆమె చెప్పినది...

352 ఇప్పుడు ఆమె వెళ్ళి మరియు ఈ విధంగా చెప్పినట్లయితే ఏమౌతుంది, “నీవు దానికి వ్యతిరేకంగా బోధించినందు వలన మేము మా సంఘశాఖ నుండి బయటకు వచ్చాము. నీవు ఫలానా-మరియు-ఫలానా దానిని చేసావు గనుక మేము ఇదంతా చేశాము. మరియు మేము నీయందు విశ్వాసమును కలిగియున్నాము. ఇప్పుడు మా——మా గురించి పట్టణమంతా చెప్పుకుంటున్నారు. ప్రతియొక్కరు ఇట్లంటున్నారు, ‘మీ పరిశుద్ధ-గుండ్రాయి పాస్టరు ఇప్పుడు ఎక్కడ? చూశారా? ఏదో ఒకటి అవసరతలో ఉన్నది. మరి అతను ఎక్కడా? అతడు పారిపోయాడు. చూశారా? అతడు ఎక్కడున్నాడు? ఆ దైవిక స్వస్థకులు ఎక్కడ?’”

353 సహోదరుడా రైట్, అక్కడ, మీ క్రీస్తు సంఘము యొక్క భోధకులు మరియు వారి చేత, మీ విషయమై ఆ విధంగా చెప్పబడినది జ్ఞాపకమున్నదా. అవును, అయ్యా.

354 “వారెక్కడున్నారు? ఎక్కడా? దీని విషయమై ఏమిటి? ఇప్పుడు దీని విషయం ఏమిటి, మీరు చూశారా?”

355 కావున కొద్దిసేపైనా తరువాత, ఆమె ఆయనను కోపగించి మరియు ఆయనను ఏదైనా అనడానికి ఆమెకు హక్కు ఉన్నట్లు కనిపించుచున్నది, ఇట్లనవచ్చును, “నేను నిన్ను పిలచినప్పుడు నీవెందుకు రాలేదు?” అయితే, చూడండి, దేవుని సమీపించు విధానము అది కాదు.

356 ప్రశ్నించకండి. ధ్వని స్పష్టమైనదని తెలుసుకోండి. నేరుగా వెళ్ళి, ఇట్లన్నది, “అవును, ప్రభువా.”

357 “ప్రభువా, వారు నా మీద చేతులు ఉంచినయెడల, నేను——నేను స్వస్థత పొందుతానని నాకెలా తెలుస్తుంది?” అది నీ పని కాదు. చూశారా?

358 నీవు చేయవలసిన ఒకే ఒక్క విషయమేదనగా, “దేవుడు అట్లు చెప్పెను,” అన్న ఆ స్పష్టమైన ధ్వనిని ఎరిగియుండుటయే. దానిని నమ్మి కొనసాగిపో. దేవుడు దానిని చెప్పెను. చూశారా? అవును, అయ్యా. అది దేవుని యొక్క వాక్యమైయున్నది.

359 ఇప్పుడు, తరువాత, మొదట ఏమి జరిగినదంటే, మంచిది, చిన్న మార్త పరుగులు తీస్తూ అక్కడకు వచ్చినది. మరియు ఆమె ఇట్లన్నది, “ప్రభువా.” ఓ, నేను దానిని ఇష్టపడుతున్నాను! చూడండి, ఆయన ఏమైయున్నాడో అట్లే ఆమె ఆయనను పిలిచినది. ఆయన ఆమె యొక్క...“ప్రభువా, నీవు ఇక్కడ ఉండియుంటే, నా సహోదరుడు మరణించియుండేవాడు కాదు.” చూశారా? ఇట్లన్నది, “ఇప్పుడైనను, నీవు దేవుడిని ఏమి అడిగినా, దేవుడు నీకది అనుగ్రహించును.” దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. లేదండి. చూశారా? చూశారా?

360 రెండు సానుకూలమైనవి కలసినప్పుడు ఆ విధంగా ఉంటుంది. చూశారా? ఇద్దరు సర్వశక్తిగలవారు కలసినప్పుడు అలాగే ఉంటుంది. చూశారా? క్రీస్తులో

ఆమె కలిగియున్న, పరిపూర్ణమైన సర్వశక్తిగల విశ్వాసము, ఆమె కలిగియున్న ఒక సర్వశక్తియైయుండగా; మరి క్రీస్తు సర్వశక్తుడైయున్నాడు. చూశారా? ఆయన ప్రభువైయున్నాడని క్రీస్తులో పరిపూర్ణమైన, అనంతమైన, విశ్వాసమును ఆమె కలిగియున్నది; మరియు ఆయన దేవుడిని ఏమి అడిగినను, దానిని దేవుడు ఆయనకు అనుగ్రహించునని, ఎరిగియున్నది. ఇంకో మాటలో చెప్పాలంటే, ఆమె ఇట్లన్నది, "నీవు మాట మాత్రము పలుకుము, నీవు చేయవలసినదంతా అదియే. నీవు దేవుడిని ఏమి అడిగినను, దానిని దేవుడు నీకు అనుగ్రహించును."

అదీ-...అది—అది స్వర్వశక్తివంతమైనది, సర్వాధికారము గలది, ఎందుకనగా ఆయన అట్లు చెప్పెను. చూశారా? మంచిది, మరియు ఆయన సర్వ-అధికారము గలవాడు. రెండు శక్తులు, రెండు సర్వశక్తులు కలసినప్పుడు, అ విధంగా ఉంటుంది. అప్పుడు అది ఒక అనుసంధానం అవుతుంది.

361 ఒక తీగ ఇక్కడ నూట యాభై వోల్టులను కలిగియున్నయెడల, మరియు ఇది ఒక నూట యాభై వోల్టులను కలిగియున్నయెడల; మరియు అవి రెండు వచ్చినప్పుడు, రెండువైపులా, మీకు నూటయాభై వోల్టులు వస్తుంది. చూశారా?

362 మరియు మీరు అత్యున్నతమైన శక్తిని కలిగియున్నప్పుడు, "రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థత నొందుదురు," అని యేసు చెప్పినప్పుడు, మరియు అది సత్యము అని అత్యున్నతమైన విశ్వాసము మీకు ఉన్నప్పుడు, ఒక అత్యున్నతమైన వాగ్దానము చేసిన ఒక అత్యున్నతుడైన దేవుడు మీకు అవసరము, మరియు ఒక అత్యున్నతమైన ఫలితము వస్తుంది. ఆమేన్. అంతే. చూశారా?

363 ఇప్పుడు ఆమెను గమనించండి. ఆమె వచ్చి, ఆమె ఇలా అన్నది. "ప్రభువా, నీవు ఇక్కడ ఉండియుంటే, నా సహోదరుడు మరణించియుండేవాడు కాదు. అయితే ఇప్పుడైనా, నీవు దేవుడిని ఏమి అడిగినను, దేవుడు దానిని నీకు అనుగ్రహించును."

ఆయన ఇట్లు చెప్పెను, "నీ సహోదరుడు మరలా లేచును."

364 అందుకామె ఇట్లన్నది, "నిజమే, ప్రభువా, అంత్య—అంత్యదినమున అతడు తిరిగి లేస్తాడు." ఎందుకు? ఆమె ఆ వాక్యమును విన్నది. అది స్పష్టమైన ధ్వని అని ఆమె ఎరిగియున్నది. "నిశ్చయంగా, ప్రభువా, అంత్యదినమున అతడు తిరిగి లేస్తాడు. అతడు ఒక మంచి అబ్బాయిగా ఉండెను. అంత్యదినమున, సాధారణ పునరుత్థానములో అతడు లేస్తాడు."

365 యేసు చెప్పెను, "నేనే." దాని గురించి ఎటువంటి అస్పష్టత లేదు. "పునరుత్థానమును మరియు జీవమును, నేనే." హహ్! ఫ్యూ! "నేనే పునరుత్థానమును మరియు జీవమునైయున్నాను. నా యందు విశ్వాసముంచువాడు, అతడు చనిపోయినను, బ్రతుకును. బ్రతికి నా యందు విశ్వాసముంచువాడు, మరెన్నటికి మరణించడు." దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. "నీవు దీనిని నమ్ముచున్నావా?"

366 ఆమె ఇట్లు చెప్పినది, "అవును, ప్రభువా. నీవు ఏమైయున్నావని నీవు చెప్పితివో నీవు ఖచ్చితంగా అదేయైయున్నావని నేను నమ్ముచున్నాను. నీవు, మమ్ములను రక్షించుటకు లోకములోనికి వచ్చిన దేవుని కుమారుడవైయున్నావు. మరియు నీవు ఏమి చేసినా, లేదా ఏమి చెప్పినా, అది సరిగ్గా సంపూర్ణమైనదని నేను నమ్ముచున్నాను. నీ విషయములో, అసలు ఎటువంటి అస్పష్టత లేనేలేదు."

"మీరు అతణ్ణి ఎక్కడ పాతిపెట్టారు? నేను వెళ్ళి అతణ్ణి మేల్కొల్పుతాను."

367 ఇప్పుడు, "నేను వెళ్ళి మరియు చేయగలనో లేదో చూస్తాను, నేను వెళ్ళి ప్రయత్నిస్తాను, నేను వెళ్ళి మరియు దాని విషయమై నేనేమి చేయగలనో చూస్తాను," అని కాదు——కాదు. కాదు, ఎటువంటి అస్పష్టత లేదు. "నేను వెళ్ళి అతణ్ణి మేల్కొల్పుతాను."

368 ఎందుకు? తండ్రి ఆయనకు చెప్పియున్నాడు, మరియు సత్యమైయున్న, దేవుని వాగ్దానమును ఆయన కలిగియున్నాడు. ఆయన దేవుని వాగ్దానమును కలిగియున్నాడు. ఎందుకనగా, ఆయన, యోహాను 5:19 లో, ఇట్లు చెప్పెను, "తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు." దేవుడు చేయబోవుచున్నదాని గూర్చి ఆయన ముందుగానే దర్శనమును పొందుకున్నాడు, కావున ఆయన దానిని సానుకూలముగా కలిగియున్నాడు. లేదు-...

369 "నేను వెళ్ళి ప్రయత్నించను. నేను దానిని చేయబోవుచున్నాను." ఆమేన్ ఆమేన్, ఆమేన్. ఓ, ఒక సీసా బిరడును త్రిప్పే స్క్రూ వలె, నేను దానిని తీసుకొని, మరియు దానిని ప్రతి వ్యక్తిలోనికి త్రిప్పవలెనని నేను కోరుచున్నాను. అహ్-హమ్. చూడండి, "నేను ప్రయత్నిస్తాను, నేను వెళ్ళి చేయగలనో లేదో చూస్తాను," కాదు. "నేను చేస్తాను. నేను వెళ్ళి అతనిని లేపుతాను. నేను వెళ్ళి ప్రయత్నించను. నేను వెళ్ళి దానిని చేస్తాను. నేను వెళ్ళి అతణ్ణి లేపుతాను," మరియు ఆయన దానిని చేసెను. ఓ, మై! ఎటువంటి అస్పష్టత లేదు. లేదు, లేదు. "నేను ప్రయత్నం చేయను. నేను వాగ్దానమును కలిగియున్నాను."

370 మరియు——మరియు——మరియు ఇప్పుడు ఆయన వెళ్ళినప్పుడు, ఆయన మనలను వదలివేసి మరియు ఇట్లు చెప్పలేదు, "సరే, ఏమిటో నేను మీకు చెప్తాను. మీరందరు సర్వలోకానికి వెళ్ళి మరియు గొప్ప సంస్థలను స్థాపించండి. మరియు, ఓ, మీరు వందల కొలదిగా వాటిని కలిగియుంటారు, అయితే అవి బాగానే ఉండును." ఇప్పుడు, అది అస్పష్టమైనదిగా ఉండేది. మనుష్యుడు చేసినది అదే.

371 ఆయన వెళ్ళిపోవుటకు ముందు, మనము మోసపోవద్దనే నిశ్చయతను కలిగియుండుటకు ఆయన దీనిని చెప్పెను. ఆయన ఇట్లు చెప్పెను, "కొంత కాలమైన తర్వాత, లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. వారు అవిశ్వాసులు, ఆ ప్రజలందరు అవిశ్వాసము వలన ఆగిపోయారు, వారు నన్ను మరి ఎన్నడును చూడరు. అయినను మీరు నన్ను చూతురు, ఏలయనగా నేను, నేను, నేను యుగసమాప్తి వరకు, మీతోను, మీలోను ఉంటాను."

372 యోహాను 14:12 లో, ఆయన ఇట్లు చెప్పెను, "మరియు నేను చేయు క్రియలు మీరును చేయుదురు, మరియు వాటికంటె మరి గొప్పవియు మీరు చేయుదురు, మరి ఎక్కువ చేయుదురు." ఖచ్చితంగా, అక్కడ ఆ పదము, దానిని గ్రీకులో చూడండి, అది ఇలా చెప్పబడుచున్నది, "మరియెక్కువ మీరు చేయుదురు." ఎందుకని? ఆయన, దేవుడు కేవలం ఒక్క మనిషిలో ఉండియున్నాడు. ఇప్పుడు, దేవుడు తన సంఘమంతటిలో ఉన్నాడు. చూశారా? అప్పుడు దేవుడు ఒక్క మనిషిలో ఉండియున్నాడు; ఇప్పుడు ఆయనను నమ్ము వారందరిలో ఉన్నాడు. "వీటికంటే మరియెక్కువ మీరు చేయుదురు, ఏలయనగా నేను నా తండ్రి యొద్దకు

వెళ్ళుచున్నాను. నేనేమైయుంటినో, అరణ్యము గుండా ఇశ్రాయేలీయులను నడిపించిన ఆ వెలుగులోనికి నేను తిరిగి వెళ్ళుదును. నేను దానిలోనికి తిరిగి వెళ్ళుదును. మరియు పిదప కొంత కాలమైన తర్వాత, నేను మరలా వచ్చెదను." చూశారా? యోహాను 14:12, "నేను చేయు క్రియలు మీరును చేయుదురు," మరి ఇప్పుడు ఆయన ఇట్లు చెప్పెను, "వీటికంటే మరియెక్కువ చేయుదురు."

373 మార్కు 16 లో, ఆయన వెళ్ళిపోతున్నప్పుడు, ఆయన ఇట్లు చెప్పెను, "మీరు సర్వలోకమునకు వెళ్ళి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తీస్మము పొందువాడు రక్షించబడును; నమ్మని వానికి శిక్ష విధించబడును. మరియు ఈ సూచక క్రియలు..." బహుశా వెంబడించునా? కాదు. "వెంబడించును!" అవి స్పష్టమైనవి.

374 "సరే, నీకు తెలుసా, మేము దానిని నమ్ముచున్నాము, కానీ, వాస్తవంగా, మనము మరియొక దినములో జీవిస్తున్నాము," అని సంఘశాఖ చెప్తుంది. అది అస్పష్టమైనది.

375 అయితే యేసు ఇట్లు చెప్పెను, "అవి వెంబడించును, నమ్మినవారిని, అవి నిశ్చయంగా వెంబడించును." వారేమి చేస్తారు? "వారు దయ్యములను వెళ్ళగొట్టుదురు; క్రొత్త భాషలు మాట్లాడుదురు; రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందుదురు." ఓ, సహోదరుడా!

376 "వారు, బహుశా వారు దీనిని చేయుదురేమో. వారు——వారు దానిని మార్చి మరియు దాని నుండి ఒక సంఘశాఖను చేయవచ్చును," అని కాదు. కాదు, కాదు. "ఈ సూచక క్రియ, మంచిది, వారింకను విశ్వాసులైయుంటారు." ఓ, కాదు. కాదు, కాదు.

377 "ఈ సూచక క్రియలు, నిశ్చయంగా, అవి వారిని వెంబడించును." ఆయన ఇంకను అదే దేవుడైయున్నాడు. ఆయన మృతుడు కాదు. క్రైస్తవ నియమము ఆయన మృతులలో నుండి లేచియున్నాడని చెప్పి, మరియు ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు అనుదానిని ఎలా తృణీకరించగలదు?

378 ఇప్పుడు మత్తయి 17 లో, మీరంతా దానిని వ్రాసుకొనగోరినయెడల, అది మత్తయి 17——మత్తయి 17:2, రూపాంతరమును గూర్చి, మీరు అక్కడ కనుగొంటారు, ఇప్పుడు, ఒకవేళ మీరు, మీరు గ్రీకు నిఘంటువును కలిగియున్నట్లయితే, రూపాంతరమును గూర్చి, అక్కడ మీరు చూడండి. ఇట్లు చెప్పబడినది, "మరియు ఆయన రూపాంతరము పొందెను." మరియు నేను...ఇప్పుడు, నేను దానిని సరిగా తీసానో లేదో చూడనివ్వండి, మత్తయి 17. వాటన్నిటిని నేనిక్కడ కలిగియున్నాను.

> *మరియు ఆరు దినములైన తరువాత యేసు, పేతురును, యాకోబును, మరియు అతని సహోదరుడైన యోహానును, వెంటబెట్టుకొని మరియు ఎత్తైన ఒక కొండమీదికి వారిని తీసుకెళ్ళి...*
>
> *మరియు వారి యెదుట రూపాంతరము పొందెను:...*

379 ఇప్పుడు, అసలైన గ్రీకులో ఆయన ఏమి చేసెనని చెప్పబడుతుందో మీకు తెలుసా? వారి యెదుట “రూపాంతరము పొందుట” లో, “ఆయన తన ముఖరూపము మార్చెను.”

380 ఓ, మనకెంత సమయమున్నది? [సహోదరుడు నెవిల్ చెప్పుచున్నాడు, “రోజంతా.”—సంపా.] కేవలం—కేవలం కొద్దిసేపు—కొంత—కొంతసేపు ఓపిక పట్టండి. నేను దీనిని చెప్పవలసియున్నది. ఏదో నన్ను ఎంతో గట్టిగా తాకినది, నేను దానిని తప్పక చెప్పవలసియున్నది. నన్ను క్షమించండి. ఇప్పుడు, ఆ—ఆ భోజనము, ఆ గోరు చిక్కుళ్ళు ఏమీ ఎండిపోవు. కేవలం—కేవలం దానిని వదిలేయండి. సరే.

381 ఆయన ఇంకను ఒక్కటేరీతిగా ఉన్నాడు. ఆయన ఎన్నడూ మారలేదు. ఆయన ఇంకను అదేరీతిగా ఉన్నాడు. హెబ్రీ 13:12 మరియు 13, ఇట్లు చెప్పుచున్నది, “యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు.” ఇప్పుడు చూడండి. ఆయన పునరుత్థానము చెందాడని మనము నమ్మినట్లయితే, అలాగైతే ఆయన మృతుడు కానియెడల, ఆయన ఏ సమాధిలోను లేడు, ఆయన సజీవుడైయున్నాడు. ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడు. మీరు దానిని నమ్ముచున్నారు, నమ్ముటలేదా?

382 మంచిది, ఆయన రూపాంతరం చెందినప్పుడు ఆయన ఇక్కడ ఏమి చేసెను? గ్రీకులో ఇట్లు చెప్పబడినది, “ఆయన తన ముఖరూపము మార్చెను.” ఓ, చూడండి! పునరుత్థానము యొక్క క్రమమును చూడండి. సరిగ్గా అప్పుడు నన్ను తాకినది అదే. గమనించండి. మొదటిగా ప్రత్యక్షమైనది ఏమిటి? ఆయన...

383 ఇక్కడ వెనుక తదుపరి అధ్యాయంలో, 16వ అధ్యాయం, ఆయన వారితో ఇట్లు చెప్పెను, “అక్కడ నిలిచియున్నవారిలో కొందరు దేవుని రాజ్యము శక్తితో వచ్చుట చూచువరకు మరణించరు.” మరో మాటలలో చెప్పాలంటే, వారేమి చేస్తారు? వారు దేవుని రాజ్యమును ముందుగానే రుచి చూస్తారు. పునరుత్థానమును మరియు దేవుని రాకడ యొక్క క్రమమును వారు ఎరుగుదురు. 16వ అధ్యాయంలో, చూడండి.

384 ఇప్పుడు ఇక్కడ ఆయన పైకి వెళ్ళెను, మరియు ఆయన, ఏమి జరిగినది, ఆయన ముఖరూపము మారినది. ఇంకోమాటలో చెప్పాలంటే, ఆయన మరొక విధానములో బయలుపరచుకున్నాడు. మీరు నన్ను వెంబడిస్తున్నారా?

385 గతరాత్రి, అపోకలిప్స్ నందు, ప్రత్యక్షత, అనగా ఆ అపోకలిప్స్ యొక్క అర్థము ఏమిటని మనము కనుగొన్నాము? ఒక శిల్పకారుడు, దేనినో చేయుచు, ఇక్కడ త్రవ్వియున్నాడు; మరియు పిదప అతడేమి చేస్తాడు, అతడు అలా ఆ తెరను తీసివేసి, ఇట్లు చెప్తాడు, “ఇదిగో ఇక్కడ ఉన్నది.”

386 ఆయన ఇక్కడ మరలా ఏమి చేస్తున్నాడు? ఆయన మరొక రూపంలో తనను తాను బయలుపరచుకుంటున్నాడు. ఆయన ఎందులో ఉండెను? ఒక మహిమ గల, రూపాంతరము చెందిన స్థితిలో ఉండెను; ఆయన రాకడ, ఆయన ఏ విధంగా వచ్చునో, అట్టి మహిమగల, రూపాంతరం చెందిన క్రీస్తుగా ఉండెను. ఆయన వస్త్రము సూర్యుని వలె ప్రకాశించెను. మై! ఓ! ఆయన మేఘములో నిలబడియున్నాడు; మరియు ఆయన మహిమగల మేఘాలలో వచ్చుచున్నాడు.

మేఘముతో కప్పబడినవాడై; అక్కడ పైన ఉండే ఒక చిన్న తెల్ల మేఘము కాదు. అయితే ఆయన వచ్చు మేఘము మహిమగల మేఘము, తన దూతలందరు ఆయనతోనుందురు. హల్లెలూయా! మై! ఆ విధంగానే ఆయన వచ్చును, మహిమ గల మేఘములో వచ్చును.

387 ఇప్పుడు, ఆయన అక్కడ నిలబడుటను వారు చూసినప్పుడు, గమనించండి. మరియు దానికి ముందు, మోషే మరియు ఏలీయాలు, అక్కడ ఆయనకు అగుపించిరి. గమనించండి...

388 అది, మోషేకు అర్థం ఏమిటి? చనిపోయి, మరియు సమాధిలో నిద్రిస్తున్నవారికి, మోషే ప్రాతినిధ్యము వహించాడు, ఎందుకనగా మోషే మరణించి మరియు పాతిపెట్టబడ్డాడు. అతడు ఎక్కడ పాతిపెట్టబడ్డాడో ఎవరికి తెలియదు. అయితే, ఆయన వచ్చినప్పుడు, అతడు నిద్రించినవారికి ప్రాతినిధ్యము వహించాడు.

389 మరియు ఏలీయా చనిపోకుండా కొనిపోబడినవారికి ప్రాతినిధ్యము వహించాడు. చూశారా? అక్కడే మీరున్నారు. చూశారా?

390 మరియు పేతురు, యాకోబు, యోహాను; అక్కడ నిలబడి ఇట్లు చెప్పుచున్న ఇశ్రాయేలు శేషమునకు ప్రాతినిధ్యము వహించారు, "అదిగో, ఆయనే మేము నమ్మిన మా దేవుడు." అక్కడే మీ ఒక లక్ష నలభై-నాలుగు వేలమంది ఉన్నారు. (సహోదరుడా ఉడ్, నీవు ఎక్కడున్నావు? అది అదే.) చూశారా? అదియే. పేతురు, యాకోబు, యోహాను; ముగ్గురు, ఆయన తిరిగి వచ్చినప్పుడు, ఇవ్వడానికి ఒక సాక్షముగా ఉన్నారు.

391 మొదటి విషయమేమిటి? పునరుత్థానము, మోషే, మరియు (సంయోగము) ఏలీయా ఆయనకు అగుపించెను. చూశారా? మృతుల యొక్క పునరుత్థానము, మరియు మరణించనివారు, మార్పుచెంది, మరియు అక్కడ ఆయన సన్నిధిలో నిలబడినారు. ఓ, మై! మరియు మహిమపరచబడి, ఆయన అక్కడ నిలబడియున్నాడు.

392 మరియు పేతురు, యాకోబు, యోహాను అక్కడ ఉన్నారు; అది, ఆయనను చూస్తూ, ఇట్లు చెప్పుచున్న యూదుల శేషము, "అది ఆయనే. అది ఆయనే." అదే ప్రభువు రాకడ యొక్క క్రమమైయున్నది. దానిని చూశారా? అదిగో అదే, పునరుత్థానము. వారు అక్కడ ఉండియున్నారు. ఓ, అది అద్భుతంగా లేదా?

393 ఇప్పుడు గమనించండి, ఆయన చేసిన ఒకే ఒక్కటి ఏదనగా, ఆయన తన మానవ ముసుగును తీసివేసి మరియు ఒక మహిమపరచబడిన స్థితిలోనికి మారెను. చూశారా? ఆయన తన ముఖరూపము మార్చెను.

394 ఇప్పుడు, ఈ రోజు, ఆ సంఘశాఖలు చెప్పుటకు ప్రయత్నించినట్లుగా, ముగ్గురు వ్యక్తులు కాదు—కాదు. ఓ, సహోదరుడా! ముగ్గురు వ్యక్తులు కారు, ముగ్గురు కాదు. మార్పు! ముగ్గురు వ్యక్తులు కాదు, కానీ ఒకే వ్యక్తి యొక్క మూడు మార్పులు. ఓ, మై! ఎటువంటి విషయం! ఒకసారి, ఆయన తండ్రిగా ప్రత్యక్షమయ్యాడు; ఆయన ఆ ముసుగును తీసివేశాడు, ఆయన కుమారుడైయుండెను; ఇప్పుడు ఆయన శరీరమనే ముసుగును తీసివేశాడు, మరియు ఆయన పరిశుద్ధాత్మయైయున్నాడు. ముగ్గురు దేవుళ్ళు కాదు; ఒకే దేవుని

యొక్క మూడు మార్పులు. ఓ, ప్రభువు నామము స్తుతించబడును గాక! ఒకే వ్యక్తి యొక్క మూడు మార్పులు. చూశారా?

395 ఇప్పుడు, ఆయన భూమి మీద ఉన్నప్పుడు, ఆయన ఇశ్రాయేలు ప్రజలను నడిపించిన అగ్నిస్తంభమైయుండెను. నిజమేనా? పిదప మానవజాతి అంతటికి, ఒక ప్రాయశ్చిత్తము చేయుటకై, మరణమును రుచి చూచుటకు, దేవుని కుమారునిలో ఆయన శరీరధారి అయ్యాడు. దానిని మీరు నమ్ముచున్నారా? ఇప్పుడు ఈ దినమున ఆయన ఏమైయున్నాడు? అదే యేసుయైయున్నాడు. ఒక్కటే రీతిగా (ఏమిటి?) నిన్న, పితృత్వములో; అదే రీతిగా కుమారత్వములో; ఇప్పుడు ఇక్కడ పరిశుద్ధాత్మ రూపములో అదే రీతిగా ఉన్నాడు, అదే వెలుగైయున్నాడు.

396 పౌలు, దమస్కు మార్గములో ఉండగా, ఒక వెలుగు ద్వారా కొట్టబడెను. మరియు ఇట్లన్నాడు, "ప్రభువా, నీవెవరవు?"

ఇట్లు చెప్పెను, "నేను యేసును." అహ్-హహ్. అది వాస్తవం.

397 అదేమిటి? మూడుసార్లు ఆయన తన ముసుగును తీసివేసాడు.

398 ఒక అగ్నిస్తంభము నుండి, తన ముసుగును తీసివేసి, మరియు పాపమును తొలగించుటకై, (దేనిలాగా?) ఒక మానవునిగా మారెను.

399 తరువాత ఒక మానవునిగా తన ముసుగును తీసివేసి, మరియు పరిశుద్ధాత్మ అని పిలువబడే ఒక ఆత్మగా ఉండుటకు, మరలా వెనుకకు వెళ్ళాడు; ఒక మనుష్యుని యొక్క ఆత్మ, తిరిగివచ్చి మరియు మీ పైన మరియు మీలోను ఉండి, మరియు అదే కార్యములను చేయుటకైయున్నది. హమ్! సంఘమా, మీరు దానిని చూస్తున్నారా? దాని విషయములో ఎటువంటి అస్పష్టత లేదు. "నేను చేయు క్రియలు మీరును చేతురు. ఏలయనగా యుగసమాప్తి వరకు నేను మీతోను, మీలోను ఉంటాను...?...ప్రపంచము యొక్క ముగింపువరకు, కాలము యొక్క ముగింపువరకు, సమస్త కార్యముల ముగింపువరకు. అవే కార్యములు చేయుచు, నేను మీతోనే ఉంటాను." ఇప్పుడు, దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు.

400 అయితే ఒకరు ఇలా చెప్పుట మీరు వింటారు, "సరి, మీరు ఒక ప్రెస్బిటేరియన్ అయ్యుండవలసియున్నది. మీరు మెతడిస్ట్ అయ్యుండవలసియున్నది. మీరు... బాప్టిస్టువారమైన మేము దానిని కలిగియున్నాము. పెంతెకొస్తువారమైన మేము దానిని కలిగియున్నాము." అదంతా తప్పు. అవి అబద్ధములైయున్నవి. అది అస్పష్టమైనది. పెంతెకొస్తువారు, వారిలో దాదాపు ముప్పై విభిన్నమైన సంఘ సంస్థలు ఉండగా, ఆ పెంతెకొస్తు సంఘశాఖ దానిని ఎట్లు కలిగియుంటుంది? అందులో ఏది? ఆదిమ, మరియు ఫ్రీ మెథడిస్టులు, మరియు విస్తృతమైన, మెథడిస్టులు ఉండగా ఆ మెథడిస్టువారు దానిని ఎట్లు కలిగియుంటారు? మరియు బాప్టిస్టువారి యొక్క అరవై-ఏవో భిన్నమైన సంఘ సంస్థలు ఉన్నవని, నేను అనుకొనుచున్నాను, మరియు అనేక భిన్నమైన కథోలిక్కు సంఘ సంస్థలు, మరియు మొదలైనవి ఉన్నవి. అవన్నియు ఎక్కడ ఉన్నవి? వాటిలో ఏది? అది స్పష్టముకాని ధ్వని.

401 అయితే, "నేను నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాను," అని ఆయన చెప్పుటను మీరు విన్నప్పుడు అది ఒక స్పష్టమైన ధ్వనియైయున్నది.

402 కావున బూర స్పష్టము కాని ధ్వనిని ఇచ్చినట్లయితే తమను తాము ఎలా సిద్ధపరచుకోవలెనని ఎవరు ఎరుగుతారు? అది ఏమిటి? ఎక్కడ, వారు ఎలా సిద్ధపడగలరు? తొమ్మిది వందల భిన్నమైన సంఘసంస్థలు ఉన్నప్పుడు, అతడు దానిని ఎట్లు చేయగలడు? సరే. మీరు దానిని చేయలేరు.

403 అపొస్తుల కార్యములు 2:38 లో, "మీలో ప్రతివాడును, మారుమనస్సు పొంది, మీ పాపక్షమాపణ నిమిత్తం యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి," అని ఆయన చెప్పినప్పుడు దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు, "మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు." "బహుశా మీరు పొందవచ్చును; బహుశా మీరు పొందవలయును," కాదు. కానీ, "మీరు పొందుకుంటారు." ఎప్పుడు? మీరు మారుమనస్సు పొందినప్పుడు. ఇప్పుడు, మారుమనస్సు పొందకుండా మీరు అక్కడికి వెళ్ళగలరు, మరియు మీరు దానిని పొందుకోరు. అయితే మీరు పూర్తిగా పశ్చాత్తాపపడి మరియు ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసముంచితే, మీరు దానిని పొందుకొనబోవుచున్నారు. ఎటువంటి అస్పష్టత లేదు. "మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుకుంటారు." అది సరియేనా?

404 ఆయన ఇట్లు చెప్పినప్పుడు, "వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థపరచబడుదురు. నా నామమున మీరు ఏమి అడిగినను, నేను దానిని చేయుదును." అందులో ఏ అస్పష్టత లేదు. అది స్పష్టమైనది. ఈ సూచక క్రియలు, "నేను మీతో ఉంటాను."

405 ఇప్పుడు మీరు ఇట్లంటారు, "సరే, అలాంటి విషయాలను మా సంఘము నమ్మదు." మంచిది, అది కేవలం అస్పష్టమైన ధ్వనియైయున్నది.

406 బైబిల్ దానిని చెప్పుచున్నది. స్వయంగా, ఆయనే దానిని చెప్పెను, "నేను మీతో కూడా ఉంటాను. మరియు నేను ఒకప్పుడు చేసిన క్రియలు, నేను ఎల్లప్పుడూ మీలో చేస్తాను; మరియు యుగసమాప్తి వరకు, సదా మీతో ఉంటాను. మరియు నాయందు విశ్వాసముంచువారు, వారు వారి మీద చేతులుంచినప్పుడు, వారు వ్యాధి గ్రస్తులైతే వారు స్వస్థతపొందుతారు. వారు పొందుతారు." "బహుశా పొందవచ్చును," కాదు.

407 "జోన్స్ పొందుకున్నారు, జాన్సన్ పొందుకోలేదు." దానితో ఎటువంటి సంబంధమూ లేదు. జోన్స్ వలె జాన్సన్ నమ్మినట్లయితే, అతడు కూడా, స్వస్థత పొందుకునేవాడు. అది సరియేనా?

408 ఏ అస్పష్టత లేదు. ఎటువంటి అస్పష్టత లేదు. "నా యొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రము త్రోసివేయను." ఎటువంటి అస్పష్టత లేదు.

409 "సరి, ఇప్పుడు, ఆయన నన్ను స్వీకరించకపోవచ్చునేమో." ఓ, దీనుడైన మోసపరచబడిన వ్యక్తి!

410 విను. ఆయన యొక్క సేవకునిగా, దీనిని నీకు చెప్పనిమ్ము. ఆయన యొద్దకు వచ్చు ఎవరినైనా ఆయన స్వీకరించును. "మీ పాపములు కెంపు వలె ఎర్రనివైనను, అవి మంచువలె తెల్లబడును." ఎటువంటి అస్పష్టత లేదు, "నేను వాటిలో కొంత భాగము క్షమిస్తాను, బహుశా నీవు దీనిని చేసియుండవచ్చును; మరియు నీవు దానిని చేసియుండవచ్చును, మరియు నేను నీకు వ్యతిరేకముగా దానిని ఎంచుతాను." "అవి మంచువలె తెల్లవియగును."

411 "మంచిది నేను నా భర్తకు చేసినదానికి, నా భార్యకు చేసినదానికి, నా సహోదరికి చేసినదానికి, నా సహోదరునికి చేసినదానికి, నేను చేసినవాటికి, ఆయన నన్ను క్షమించడు."

412 నీవేమి చేసావో నేను లెక్క చేయను. ఏ అస్పష్టత లేదు. ఆయన ప్రతీదానిని క్షమించును. "అవి కెంపువలె ఎర్రనివైనను, అవి ఉన్నివలె తెల్లనివగును." ఎటువంటి అస్పష్టత లేదు.

413 "మారుమనస్సు పొంది, మీలో ప్రతి వాడును, పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున, బాప్తీస్మము పొందుడి, మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు. వాగ్దానము మీకును, మీ పిల్లలకును, దూరస్తులందరికిని," ఇప్పుడు గమనించండి ఇప్పుడు, తీవ్రమైన ఒక త్రిత్వవాదివైన నీవు, గమనించు, "ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలచిన వారికందరికిని చెందును." ఇదే ఔషధపత్రం, ఇది ప్రతి తరములో పనిచేస్తుంది-...

414 అది, "అది అట్లు ఉండవచ్చును. అది—అది కొద్దిసేపైన తరువాత, 'తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మగా మారుతుంది,'" అని కాదు. మోసపరచబడిన దీనమైన బోధకుడా.

415 దేవుడు మారలేడు. ఆయన అనంతుడు. మీరు దానిని సరియైన విధానంలో ఇచ్చినట్లయితే, ఔషధపత్రం ప్రతీసారి పనిచేస్తుంది. అవును, అయ్యా! ఇప్పుడు, "మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి, మీరు పరిశుద్ధాత్మను పొందుకుంటారు. ఏలయనగా అది..."

ఏమిటది? ఈ ఔషధపత్రం, ఈ బాప్తీస్మము, ఈ విధమైన బాప్తీస్మము, ఈ పరిశుద్ధాత్మ, ఇదే శక్తియైయున్నది! కేవలం కరచాలనము చేసి, ఇలా చెప్పడం కాదు, "నేను సరిగ్గా ప్రవర్తించి మరియు మెరుగుగా చేస్తాను." అలా, కాదండి! "మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుకుంటారు. మరియు దేవుని యొక్క శక్తి మీ మీదకి వస్తుంది, మీ మార్గాలను మారుస్తుంది, భాషలలో మాట్లాడునట్లు, రోగులపై చేతులుంచునట్లు, దయ్యాలను వెళ్ళగొట్టునట్లు చేస్తుంది, వారు చేసినట్లే చేస్తుంది."

ఎంతమందికి? ఎంతకాలము వరకు?

416 "శిష్యులు గతించిపోయేవరకు." నీవు దానిని చెప్పినయెడల నీవు ఒక అబద్ధ ప్రవక్తవు. నీవు అట్లు చెప్పినయెడల నీవు ఒక అబద్ధ బోధకుడవు.

417 ఏలయనగా, "యేసుక్రీస్తు," బైబిలు మనకు ఇట్లు బోధిస్తుంది, "ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు." మరియు ఇక్కడ అపొస్తులులు, ఇట్లు చెప్పారు, "ఈ వాగ్దానం మీకును, మీ పిల్లలకును, దూరస్తులందరికిని, ఇంకా..." నాతో కలసి దానిని చెప్పండి: "...ప్రభువైన మన దేవుడు పిలచు వారందరికినీ చెందును." ఎంతమంది? ప్రతి కాలము, ప్రతి తరము, ప్రతి రంగు, ప్రతి సిద్ధాంతము, ప్రతీది అది ఏమైనగానీ, ఎంతమందిని దేవుడు పిలచునో అంతమంది. మరియు దేవుడు నిన్ను పిలచినట్లయితే, యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొంది, మరియు పరిశుద్ధాత్మను పొందుకోమని ఆయన నీకు ఆజ్ఞాపిస్తాడు, అప్పుడు క్రీస్తు తానే నీలో జీవిస్తాడు.

మరి ఇక ఏ అస్పష్టమైన ధ్వని లేదు, దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. మీరు బైబిలును కలిగియున్నారు. ఓ, మీరు దానిపై నిలబడండి. మీరు దానిపై జీవించగలరు. మీరు దానిపై మరణించగలరు. మీరు దానిపై తిరిగిలేస్తారు. మహిమ! అది దేవుని యొక్క వాక్యమైయున్నది. వ్యూ! మై!

418 ఒంటెకు నీళ్ళు పెట్టిన రిబ్కావలె ఉన్నది, ఆమె ఏ ఒంటెకైతే నీళ్ళు పెట్టినదో, తన వధువును కలుసుకొనుటకు, ఆమె దాని మీదనే స్వారీ చేసినది. మనమెవరిని గూర్చి బోధిస్తున్నమో ఆ దేవుడే, దేవుడైయున్న ఆ వాక్యమే, వాక్యములోనున్న ఆ దేవుడే, పరిశుద్ధాత్మ బాప్తీస్మము ద్వారా, ఒక దినమున మనలను పైకి లేపును. మరియు మిమ్మల్ని మహిమలోనికి లేపిన అదే శక్తి చేత మన విమర్శకులు చంపబడుదురు. ఓ, మై! లేచి దానిపై స్వారీ చేయండి.

వ్యాధిగ్రస్తులైన మీరు, మీరు దేవుని యందు అపనమ్మకము ఉంచకండి.

419 లియో మరియు వారు...నాకు తెలియదు బహుశా వారు...అతడు ప్రార్థనా కార్డులు ఏమైనా ఇచ్చాడా? ప్రార్థనా కార్డులు ఏమైనా ఇవ్వబడినవా? బిల్లీ ఈ ఉదయం రాలేదు. అతడు—అతనికి నిన్న, జలుబు చేసినది. మరియు అతడు—అతడు...మంచిది. ఇప్పుడేమిటి? మనకు—మనకు అది అవసరంలేదు. మనకు దాని అవసరత ఉండదు. వినండి.

420 నేను బోధించినది సత్యమని మీరు నమ్ముతున్నారా? మీ నిండు హృదయంతో దానిని నమ్ముతున్నారా? అది మీకు ఒక స్పష్టమైన ధ్వనిగా ఉన్నదా?

421 ఇది ఎలా వినిపించుచున్నది? యేసు తన సంఘానికిచ్చిన మొదటి ఆజ్ఞ, మత్తయి 10, "మీరు వెళ్ళి, మరియు ఈ..." మరియు నేను దానిని చదువుట లేదు. నేను కేవలం దానిని చెప్పుచున్నాను, మత్తయి 10. నేను దానిని ఇక్కడకు తీసుకొనిరాగలను. "ఆయన తన పన్నెండుమంది అపొస్తలులను పిలిచి, మరియు అపవిత్రాత్మలకు వ్యతిరేకముగా, దురాత్మలను వెళ్ళగొట్టుటకు, రోగులను స్వస్థపరచుటకు, చనిపోయినవారిని లేపుటకు, దయ్యములను వెళ్ళగొట్టుటకు, కుష్ఠు రోగులను బాగుచేయుటకు వారికి అధికారము ఇచ్చెను." అది నిజమేనా? ప్రజలు దానిని నమ్ములాగున చేసి, అప్పుడు వారిపై చేతులుంచుట ద్వారాయైయున్నది. ప్రజలు దానిని నమ్ములాగున చేసి, పిదప వారిపై చేతులుంచుట. ప్రజలు దానిని నమ్ములాగున చేసి, వారిపై చేతులుంచుట. ఆయన తన డెబ్భై మందిని పంపినప్పుడు, తన మొదటి ఆజ్ఞ అదేనా?

422 ఆయన ఇచ్చిన చివరి ఆజ్ఞ ఏమిటి? మార్కు 16, మన ప్రభువు తన సంఘమునకు ఆజ్ఞ ఇచ్చినప్పుడు, ఆయన పెదవుల నుండి వచ్చిన చివరి మాటలు. "సర్వలోకానికి వెళ్ళి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును."

423 ఇప్పుడు గుర్తుంచుకోండి, "అతడు శిక్షించబడునేమోనా? అతనికి ఒక అవకాశం ఉండవచ్చునేమోనా?" అతనికి భూమిమీద ఒక్క అవకాశం కూడా ఉండదు. దాని గూర్చి ఎటువంటి స్పష్టముకాని ధ్వని లేదు. అతడు నమ్మకపోతే, అతడు శిక్షించబడును.

424 ఇప్పుడు, వారిని ఎటువంటి సూచక క్రియలు వెంబడించును? ఈ సూచక క్రియలు, "మంచిది, వారిలో కొందరిని అవి వెంబడించునా; బహుశా

అవి వెంబడించునేమోనా; ఒకవేళ వెంబడించవచ్చునేమోనా?" ఈ సూచక క్రియలు తప్పక వారిని వెంబడించును. వారు స్వస్థతను నమ్ముతారు. దయ్యాలు వెళ్ళగొట్టుటను వారు నమ్ముతారు. భాషలతో మాట్లాడుటను వారు నమ్ముతారు. ఓ, దేవుని యొక్క అతీతమైన కార్యములన్నిటిని వారు నమ్ముతారు. పునరుత్థానుడైన యేసు వారితో పనిచేయుటను నమ్ముతారు. అది సత్యమేనా? దేవుని యొక్క చివరి మాట అదేనా? అలాగైతే దానికి ఏదైనా కలుపుటకు, లేదా దానినుండి ఏదైనా తీసివేయుటకు ప్రయత్నించువాడు శాపగ్రస్తుడగును. అది ఆ విధంగా ఉండియున్నది, ఆ విధంగా ఉన్నది.

425 ఆ వెనుక ఆరంభములో పరిశుద్ధాత్మ మొదటిసారి కుమ్మరించబడినప్పుడు, పెంతెకొస్తు సంఘము ఒక గోల చేయు సంఘముగా ఉండేనా? కన్య మరియ, దేవుని శక్తి క్రింద, ఆమె త్రాగి తూగుతున్నట్లు ఉండెను, మరియు వారందరూ అట్లేయుండిరి. మరియు ఆ ప్రజలు ఇట్లన్నారు, "వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారు." ఆ విధంగా సంఘము అభిషేకించబడినది. ప్రతి సంఘము ఆ విధంగానే అభిషేకించబడుతుంది. దేవుడు ఒక సంఘమును కలిగియున్న ప్రతిసారి అది ఆ రకమైన సంఘముగానే ఉంటుంది ఎందుకనగా దానిలో ఎటువంటి అస్పష్టమైన ధ్వని ఉండదు.

"సరే! సరే, మా బిషప్పు ఇట్లు చెప్పాడు..."

426 బిషప్పు ఏమి చెప్పెనో నాకు లెక్కలేదు. వాక్యము ఏమి చెప్పుచున్నదో కావలెను! చూశారా? బిషప్పు ఒక స్పష్టముకాని ధ్వనిని కలిగియున్నాడు. అతని యొక్క ధ్వని దీనిలాగానే ధ్వనించుచున్నట్లయితే, అతడు సరియే. మరియు పిదప అది ప్రవర్తించినట్లే, ఆ విధంగానే, సంఘము ప్రవర్తించనియెడల, అతడు తప్పగును. మీరు దానిని పొందుకున్నామని చెప్పి, మరియు ఆ విధంగా ప్రవర్తించనియెడల, అప్పుడు మీలో ఏదో పొరపాటు ఉన్నది. ఎందుకనగా, అది ఖచ్చితంగా దానినే చెప్పినది, "ప్రతియొక్కరు." చూడండి, ఆపై...తర్వాత, గృహముకు వెళ్ళెను...

427 సమరయులకు బోధించుచు, ఫిలిప్పు వెళ్ళాడు. వారిపై చేతులుంచాడు, పౌలు వచ్చాడు లేదా...పేతురు వచ్చి, వారిపై చేతులుంచాడు. వారు పరిశుద్ధాత్మను పొందుకొని, ఆరంభంలో వారు చేసినట్లే చేశారు.

428 అతడు, కొర్నేలి యొక్క ఇంటికి వెళ్ళాడు, మరియు అక్కడ అందరూ అన్యజనులున్నారు, గ్రీకువారు, మరియు మొదలగువారు ఉన్నారు. వారిపై చేతులుంచగా, ఆరంభంలో వారిలాగానే వీరు కూడా పరిశుద్ధాత్మను పొందుకున్నారు.

429 నన్ను మీకొకటి చెప్పనివ్వండి. మీకు తెలుసు కదా, నేనొక సువార్త పరిచారకుడను, ఎట్లనగా...ఇప్పుడు, ఒక సువార్త పరిచారకుడు వెళ్తూ వస్తుంటాడు అని నేను నమ్ముతాను. ఒక సువార్త పరిచారకుడు అంటే అదే. మీరు అక్కడ నివసించుటకు వెళ్తే, వారు దానిని సువార్త పరిచారకుడు అంటారు; అయితే అది ఒక సువార్త పరిచారకుడు కాదు, మీరు కేవలం మీ నివాసాన్ని మార్చారు అంతే. చూశారా? అది ఒక సువార్త పరిచారకుడు కాదు. ఒక సువార్త పరిచారకుడు-...పౌలు ఒక సువార్త పరిచారకుడు; అతడు నివాసముండలేదు.

అతడు ఒక సువార్త పరిచారకునిగా, అలాగే వెళ్తూ, వెళ్తూ, వెళ్తూ ఉండెను. నివాసము మార్చలేదు; అలాగే వెళ్తూ ఉండెను, ఒక సువార్త పరిచారకునిగా ఉండెను.

430 ఇప్పుడు, సువార్త రంగములో, నేను మీకు చెప్తాను, ఆఫ్రికా యొక్క ఆ——ఆ లోతట్టు ప్రాంతాలలో, ఆ చిన్న సంచార వేటగాళ్ళు వరకు వెళ్తే, మరియు చాలా కాలం వరకు, వారు అసలు మనుష్యులా కాదా అన్నది కూడా వారికి తెలియకుండెను. బ్రిటిష్ ప్రభుత్వం, వారు దక్షణాఫ్రికాను స్వాధీనం చేసుకున్నప్పుడు, మీరు ఒక చిన్న అడవిలోనికి వెళ్ళండి మరి అక్కడ...ఆ పొదలు, "బుర్," అంటూ ఒక కోతుల గుంపువలె కదలడం మీరు చూస్తారు; మరియు చుట్టూ చూస్తే, ఏమి ఉండదు. మరియు అకస్మాత్తుగా చూడగా, ఇసుకలో నుండి పైకి నెట్టుకొనివచ్చి, ఒక చిన్న నల్ల తల చుట్టూ చూడటం మీరు చూడవచ్చు. చూశారా? అతడు తనను తాను ఆ ఇసుకలో పాతిపెట్టుకున్నాడు, బయటకు పరుగెత్తి మరియు ఎంతో త్వరగా, తవ్వి ఇసుకను తన మీద పోసుకుంటాడు. వారు అనుకోలేదు...చాలాకాలం వరకు, వారు జంతువులని వారు అనుకున్నారు. అయితే వారు——వారు మనుష్యులని వారు ఎలా కనుగొన్నారో మీకు తెలుసా? వారి వద్ద కుక్కలున్నవి. మరియు ఒక కుక్క ఒక్క మనిషితో తప్ప మరి దేనితో బ్రతుకదు. చూశారా? మరియు వారు మనుష్యులైయున్నారని వారు కనుగొన్నారు.

431 మరియు ఆ చిన్నవారిలో ఒకరిని తీసుకోండి, మరియు ఆ——ఆ బసూటోలలో నుండి ఒకరిని తీసుకోండి, ఆ శాంగానులు, ఖోసాలు, ఆ తెగలలో దేనినైనా తీసుకోండి, వారికి కుడి ఏదో ఎడమ చేయి ఏదో కూడా తెలియదు, ఎప్పుడూ ఏదో ఒకటి అంటుంటారు, "బ్లా, బ్లా, బ్లు," మీకు తెలుసా, మరియు ఆ విధంగా మాట్లాడుతుంటారు. మరియు స్త్రీలు, పురుషులు, మరియు అందరూ బట్టలు లేకుండా ఉంటారు. మీరు ఏమి చేయాలో నేను మీకు చెప్తాను. మీరు కేవలం పరిశుద్ధాత్మను అతని మీదకి రానివ్వండి, మరియు పరిశుద్ధాత్మ మీ మీదకి దిగివచ్చినప్పుడు సరిగ్గా ఇక్కడ మీరు చేసే అదే క్రియను అతడు చేస్తాడు. దాని విషయమై ఎటువంటి అస్పష్టమైన ధ్వని లేదు. భాషలతో మాట్లాడుట అనే ఒక సంగతిని గూర్చి, అతడు తన జీవితములో, ఎన్నడూ వినలేదు, మరియు చూడండి, మీతో భాషలలో మాట్లాడుచు అతడు ఇక్కడున్నాడు.

432 అయితే ఇక్కడ ఆ అనువాదకుడు నిలబడియున్నాడు, ఈ వ్యక్తి అక్కడ నిలబడి ఇట్లంటాడు, "బ్లా? (నీవు రక్షించబడవలెనని ఆశపడుచున్నావా?)"

"బ్లా-ల. (అవును.)"

"అక్కడ ఎవరైనా ఉన్నారా...(ఆహ్-బ్లా, బ్లా, బ్లా?)"

"మీ చేతులు పైకెత్తి దానిని పొందుకొనండి. (ఆహ్-బ్లా.)"

433 మంచిది, మంచిది, ఓ, మై! ఇదిగో భాషలు మాట్లాడుతూ అతడు వెళ్తున్నాడు; ఏనాడు దాని గురించి వినలేదు, దాని గురించి ఏమి తెలియదు. దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. అది యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉండుటయైయున్నది. అతణ్ణి గమనించండి. అతడు నేరుగా ఆ

తెగలలోనికి వెళ్ళి మరియు రోగుల కొరకు ప్రార్థించుటకు వెళ్తాడు. మీరు అతనికి చెప్పనవసరం లేదు.

434 మరియు అమెరికా స్త్రీలు, సంఘ సభ్యులైన మీరు. ఇక్కడున్న మీతో మాత్రమే, నేను మాట్లాడుటలేదు. మీకు తెలుసు కదా, ఇది టేపు చేయబడుతుంది. సంఘ సభ్యులైన మీరు, బయట అక్కడ పొట్టి లాగులు ధరించుకొని, మరియు మీ ఇష్టమొచ్చినట్లు కొనసాగుచున్నారు. ప్రతి సంవత్సరం మీరు ఇంకా కొంచెం కురచగా చేస్తున్నారు, అప్పుడు మీరు పొట్టి లాగులను కలిగియుంటున్నారు, పిదప ఇంకా పొట్టి లాగులు, మరియు పిదప ఇంకా పొట్టి పొట్టి లాగులను మరియు అంతా అటువంటి వాటిని ధరిస్తున్నారు. సరి, దయనీయమైన మోసపరచబడిన సంఘ సభ్యురాలా, ఆఫ్రికాలో వారికంటే నీవు చాలా అధ్వాన్నంగా ఉన్నావు; ఒక్కసారే, ముప్పై వేలమంది క్రీస్తును తమ స్వరక్షకునిగా స్వీకరించినప్పుడు, ఆ రోజు సరిగ్గా అక్కడ ఆ స్త్రీలు నిలబడియున్నారు. మరియు మీరు గాయక బృందాలలో పాటలు పాడుతారు, మరియు మీ గడ్డిని కోయుటకు పెరట్లోను, మరియు పట్టణములోకి పొట్టి లాగులు వేసుకుంటారు. మీరు వారి కంటే అధ్వాన్నంగా ఉన్నారు. మీరు...తీర్పు దినమున వారు లేచి, మీ విషయమై మీరే సిగ్గుపడునట్లు చేస్తారు.

435 అక్కడ నిలబడిన స్త్రీలు, వారి ముందు ఈ విధంగా ఒక చిన్న గుడ్డ పేలిక తప్ప, మరింకేమి లేకుండా, దిగంబరులుగా ఉండుటను నేను చూశాను. మరియు వారి పై భాగమున ఇక్కడ, వారి——వారి రొమ్ము భాగమున, ఏమి లేకుండెను. మరియు దాదాపు నాలుగు లేదా ఆరు అంగుళాల ఒక——ఒక చిన్న పేలిక, వారి నడుము చుట్టూ *ఈ విధంగా,* ముందుకు వ్రేలాడుచున్నది. మరియు ఆ పురుషులు, కూడా, పూర్తిగా దిగంబరులై అక్కడ నిలబడియున్నారు. కుడి మరియు ఎడమ చేయి ఏదో వారికి తెలియదు. మరియు పరిశుద్ధాత్మ శక్తి వచ్చిన వెంటనే, ఆ స్త్రీలు వారి చేతులు ముడుచుకున్నారు; వారి రొమ్ము భాగమును కప్పుకొనుటకు ఏమిలేక; సిగ్గుతో, వారి చేతులను ముడుచుకొని, వెళ్ళిపోయారు. మరియు మరుసటి రోజు వారు బట్టలు ధరించుకొనియున్నారు. హల్లెలూయా! దాని——దాని——దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు.

436 పరిశుద్ధాత్మ మిమ్మల్ని బట్టలు ధరించుకునేలా చేస్తుంది. మీరు...మీరు మర్యాదగా ప్రవర్తించునట్లు చేస్తుంది. దానిలో ఎటువంటి అస్పష్టత లేదు. మీకు ఆయన వద్దా? అటువంటి ఒకరిని, ప్రభువైన యేసును సేవించుటను మీరు ప్రేమించుటలేదా? ఈ అస్పష్టమైన ధ్వనుల నుండి దూరంగా వెళ్ళండి.

437 ఓ, నీవు పేరుగాంచిన చిన్నదానవు, అవును, అంతా అలంకరించుకొని, మరియు ప్రతీది చేసుకున్నావు. నీవు పేరుగాంచిన దానవని నీవు అనుకుంటున్నావు. కానీ, ప్రియా, నీవు చనిపోవుచున్నావు. నీవు జీవించుచున్నావని అనుకొనుచున్నావు, కానీ నీవు మరణమగుచున్నావు. బైబిలు ఇట్లు చెప్పినది, "సుఖభోగములయందు జీవించునది, బ్రతికియుండియు చచ్చినదే?" బైబిలు అట్లు చెప్పినది. అది స్పష్టము కాని ధ్వని కాదు. ఇట్లు చెప్పబడినది, "ఆమె చచ్చినదే." అది నిజం. దాని గూర్చి ఎటువంటి అస్పష్టమైన ధ్వని లేదు. సహోదరుడా, అది స్పష్టమైనదైయున్నది.

438 దేవుడు ఒక పరిశుద్ధుడైన దేవుడు. మరియు ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ వలన జన్మించినప్పుడు, అతడు——అతడు యోగ్యుడవుతాడు. అతడు అది మాత్రమే కాదు గానీ, అతడు ఒక రాజు, ఒక రాజ కుమారుడు. అతడు మరొక దేశము నుండి వచ్చినవాడు. అతని రాజ్యము పైనున్నది. అతడు దేవుని శక్తితో, దేవుని సన్నిధితో నింపబడినాడు. అట్లు చేసిన స్త్రీ, వస్త్రములు ధరించుకుంటుంది. ఆ పురుషుడు మర్యాదగాను మరియు తన భార్య పట్ల నమ్మకముగాను జీవిస్తాడు. ఆ భార్య తన భర్తపట్ల మర్యాదగాను మరియు నమ్మకముగాను జీవిస్తుంది. ఈ లోకములోనిది ఏదియు వారికి అక్కరలేదు. వారి కోరికలు పైనున్న వాటిపైనే ఉన్నవి. ఈ లోక కార్యాలు వారికి సమాప్తమైపోయినవి. వారు క్రీస్తులో నూతన సృష్టి. మరియు వారు పరిశుద్ధులుగా, జీవిస్తారు; వారి పరిశుద్ధత కాదు, అయితే పరిశుద్ధాత్మ వారిని పరిపాలిస్తుంది. వారు తమ స్వంత మనస్సును కలిగియుండరు. పరిశుద్ధాత్మ వారిలో కదలాడుతాడు. ఆ కారణం చేతనే ఈ లోక ప్రజలకు, వారు పిచ్చివారిగా ప్రవర్తిస్తారు, ఎందుకనగా వారు మరొక——మరొక రాజ్యపు ఆత్మచేత వారు నడిపించబడతారు.

439 ఓ, స్నేహితుడా, అది అలాగున్నదని నాకు తెలుసు. ఒకప్పుడు నేను తప్పిపోయాను, అయితే ఇప్పుడు నేను కనుగొనబడ్డాను. ఆ విషయాలకు నేను గ్రుడ్డివాడనైయుంటిని, అయితే ఇప్పుడు నేను చూస్తున్నాను. నా హృదయానికి భయమును నేర్పినది కృపయే. నా భయములను తొలగించినది కృపయే. నేను నమ్మిన ఆ మొదటి ఘడియలో, నేను క్రీస్తు వద్దకు వచ్చినప్పుడు ఆ కృప ఎంత ప్రశస్తముగా అగుపించినదో!

440 ఇప్పుడు ముగింపులో. రక్షణ మరియు స్వస్థత రెండిటి కొరకు, ఒక్క నిముషం నన్ను ఈ మాటలను చెప్పనివ్వండి.

441 పాల్ రాడర్ నా యొక్క స్నేహితుడు. కొద్దికాలం మాత్రమే నేను అతణ్ణి ఎరిగియున్నాను. నేను కేవలం ఒక చిన్న పిల్లవాడిగా, అతని పాదాలయొద్ద కూర్చొనియుంటిని; ఈమధ్యనే ఇక్కడ కాలిఫోర్నియాలో చనిపోయిన గొప్ప దైవసేవకుడు. మరియు అతడు చనిపోవుచున్నప్పుడు...అతనికి క్యాన్సర్ వచ్చినది, మరియు అక్కడ కాలిఫోర్నియాలో చనిపోవుచుండెను. ఇప్పుడు ఓ. యల్. జాగర్స్ కలిగియున్న మందిరము వద్దనైయున్నది, అతడు దానిని అక్కడ కలిగియుండెను. ఆ పాత...అప్పుడది ఏ పేరుతో పిలువబడినదో నేను మర్చిపోయాను, కానీ ఇప్పుడైతే అది ప్రపంచ సంఘమైయున్నది. పాల్ రాడర్ యొక్క పాత మందిరము, అది ఎల్డోరాడో వీధిని దాటిన తర్వాత, మీరు ఇంకా ముందుకు వెళ్తున్నప్పుడు, మెక్ ఫేర్సన్ ఆలయము వైపుకు దాటి, కొద్దిగా ముందుకు వెళ్తుండగా ఆ పార్కు వద్దనైయున్నది. ఇప్పుడు, మరి పాల్ రాడర్ దానికి కాపరత్వం చేయుచునప్పుడు, వారక్కడకు వెళ్ళారు, మరియు అతడు...

442 అతడు చనిపోకముందు, అతడు ఒక సహోదరుని భుజముపై తన చేతులుపెట్టాడు, అతడు నాకు బాగా తెలిసినవాడు, మరియు ఎర్న్ బాక్స్టర్ కు స్నేహితుడైయున్నాడు, మరియు ఇట్లన్నాడు, "మీ బాప్టిస్టు గుంపుతో సమయం వృధా చేయుటకు బదులు నా యొక్క కృపా వర్తమానమును తీసుకొని, మరియు ఎంతో ఆస్తకి-గల ఆ పెంతెకొస్తువారికి దానిని అమ్మియున్నట్లయితే, ఈ దినమున నేను జీవించుచుండేవాడిని. అయితే," ఇట్లన్నాడు, "మీరు నాకు

వేదన కలుగజేశారు, నేనెంతో నలిగిపోయాను, ఒక బాధాకరమైన పరిస్థితిలోకి వచ్చాను, చివరికి నేనిప్పుడు మరణించుచున్నాను."

443 కావున అతడు అక్కడ గదిలో పడుకునప్పుడు, వారు ఆ——ఆ తెరలను మరియు వాటిని క్రిందకి లాగారు, మరియు వారక్కడ నిలబడి, *నా దేవా, నీకు, సమీపముగా,* అని పాడుచున్నారు. మరియు అతడు చమత్కారం గలవాడు. అతడు ఇట్లన్నాడు, "చనిపోయేది ఎవరు, నేనా మీరా? నాకంటే ఎక్కువగా మీరే చనిపోతునట్లు పాడుచున్నారు," అని అతడన్నాడు. అతడింకా ఇట్లన్నాడు, "అలా చేయకండి. నాకు కొన్ని, నిజంగా ఉత్సాహకరమైన సువార్త పాటలను పాడండి." మరియు మూడీ బైబిలు సంస్థకు చెందిన ఒక నలుగురు *నా రక్షకుడు మరణించిన ఆ సిలువ వద్ద* అని పాడటం ప్రారంభించారు. అతడు ఇట్లన్నాడు, "ఇది కొంచెం పర్వాలేదు. దేవునికి స్తోత్రం!"

444 ఇలా అడిగాడు, "లూకా ఎక్కడ?" నా కుమారుడు బిల్లీ మరియు నా వలెనే, లూకా మరియు పాల్ బాగా కలిసియుండేవారు. వారు అన్నదమ్ములు, మరియు వారు బాగా కలిసియుండేవారు. ఇలా అడిగాడు, "లూకా ఎక్కడ?" మరియు తన సహోదరుడు చనిపోవుటను లూకా చూడగోరలేదు, కావున అతడు ఆసుపత్రిలోని ఆ ప్రక్క గదిలో ఉన్నాడు. "వెళ్ళి అతణ్ణి కనుగొని, మరియు ఇక్కడకు రమ్మని అతనితో చెప్పండి," అని అన్నాడు.

445 మరియు పాల్ ఉన్న చోటుకు అతడు వచ్చునప్పుడు, పాల్ అతడిని సమీపించి అతని చేయిపట్టుకున్నాడు. మరియు లూకా తన తలను త్రిప్పుకొనుటకు ప్రయత్నించాడు. అతడు ఇట్లన్నాడు, "లూకా, మనము కలసి ఎన్నో కఠినమైన పోరాటాల గుండా వచ్చియున్నాము. అవును కదా, సహోదరుడా?"

446 అందుకతడు ఇలా చెప్పాడు, "అవును, మనము వచ్చియున్నాము. సహోదరుడా, ఈ సంవత్సరాలన్నిటిలో, మనం శ్రమపడ్డాము. అది నిజం, ఎన్నో కఠినమైన పోరాటములు."

447 అయితే అతడన్నాడు, "లూకా, దాని గురించి ఆలోచించుము. ఇప్పటి నుండి ఐదు నిమిషాలలో, ఆయన నీతిని ధరించుకొని, యేసుక్రీస్తు యొక్క సన్నిధిలో నేను నిలబడియుంటాను." తన సహోదరుని చేతిని గట్టిగా నొక్కి, పిదప మరణించాడు. దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. అతడు వెళ్తున్న విధానమును అతడెరిగియున్నాడు. అతడు ఎరిగియున్నాడు. అతడు పరిశుద్ధాత్మ బాప్తీస్మమును, దేవుని యొక్క శక్తిని తన జీవితంలో కలిగియున్నాడు.

448 అతడు కట్టెలు-కొట్టుకునేవాడు, మరియు చెట్లను మరియు మొదలగువాటిని నరుకుతుండేవాడు.

మరియు ఇలా చెప్పాడు...

449 నేను విదేశాలకు వెళ్ళునట్లే, అతడు, ఒక సువార్త పరిచారకుడు కూడాయైయున్నాడు. అతడు మరియు లూకా, మరియు వారు, అక్కడ దిగువున ఒక ద్వీపంలో ఉండగా, వారికి తీవ్రమైన మలేరియా జ్వరం వచ్చినది. అదేమిటో ఎవరికైనా తెలిసినట్లయితే, అది ఇక త్వరలో మరణమే. మరియు అది చాలా భయంకరమైనది. అయితే, అతనికి ఆ మలేరియా జ్వరం వచ్చినది. అది అక్కడేమియు లేనటువంటి, ఆ అడవులలోయైయున్నది అతడు మరియు

అతని ప్రియమైన భార్య అక్కడున్నారు. అతడు ఎలా చెప్పాడో మీకు తెలుసు... ఆ కథను నేను మీకు చెప్పాను, అది, "ఆ చివరిసారి, ఆమె అతనికి, వీడ్కోలు-ముద్దు పెట్టినప్పుడు అందులో అనుభూతి ఉన్నది." అని అతడు చెప్పినదాని గూర్చియైయున్నది మరియు వారు అక్కడున్నారు. మరియు అది ఆ గదిలో చీకటి అవ్వడము, ఇంకా చీకటి అవ్వడము మొదలైనది, అతడు వెళ్ళిపోతున్నాడని తాను ఎరిగియున్నాడని అతడు చెప్పాడు, లేదా అతడు అట్లనుకున్నాడు.

450 అతడు తన భార్యతో, ఇట్లన్నాడు, "ప్రియా, ఇక్కడంతా చీకటి అగుచున్నది." ఇంకా ఇట్లన్నాడు, "నేను చనిపోవుచున్నాను."

451 మరియు ఆమె ఇలా అన్నది, "ఓ, పాల్. పాల్." మరియు ఆమె బోర్లబడి ఏడవటం మొదలుపెట్టినది.

452 అతడన్నాడు, "ప్రియా, అలాగే ఏడుస్తూ ఉండు. నన్ను...అలాగే దేవునికి మొరపెడుతూ, నన్ను నీ స్వరాన్ని విననివ్వు. ఎవరినైనా ప్రార్థన చేయనిమ్ము. నేను ఇక ఎంతమాత్రము ప్రార్థించలేను." ఇంకా ఇలా అన్నాడు, "నేను చనిపోవుచుండగా, నేను దానిని వినగోరుచున్నాను."

453 ఆమె దేవునికి ఇలా మొరపెడుతూ ఉన్నది, "ఓ దేవా, అతడిని చనిపోనీయకు. అతడి పని ఇంకా పూర్తికాలేదు. అలాగే..." ఏడుస్తుంది, "ఓ దేవా, దయచేసి పాల్ ను చనిపోనీయకు." ఆమె ఆ విధంగా, అతనికి ఎదురుగా పడియున్నది.

454 చీకటియగుచు ఇంకా చీకటైపోయినది. అతడన్నాడు, "ప్రియా, చీకటౌతుంది మరియు చీకటౌతుంది, మరియు చిమ్మచీకటైపోతుంది."

455 చివరకు, అతడు స్పృహ కోల్పోయాడు. అతడు చెప్పాడు "నేను స్పృహ కోల్పోయినప్పుడు, నేను మరలా ఒక యౌవనస్తునిగా ఉన్నట్లు కలగన్నాను." ఇలా అన్నాడు, "నేను అక్కడ అడవిలో ఉన్నాను," అతడెక్కడ నుండి వచ్చాడో ఆ ఓరిగాన్ లోయైయున్నది. ఇంకా ఇలా చెప్పాడు, "నేను ఒక చెట్టును నరికాను. యజమానుడు నాతో, ఇట్లు చెప్పాడు, 'పాల్, అక్కడ కొండపైకి వెళ్ళు, మరియు నీవు ఒక ఫలానా చెట్టును నరకవలెనని, మరియు అదంతా చేయవలెనని నేను కోరుచున్నాను, మరియు పిదప మనము కలపను తయారు చేయవలసియున్నది.'"

456 మరియు అతడు ఇట్లన్నాడు, "అలాగే, బాస్." మరియు అది ఎంత తాజాగా ఉన్నదో, అతడు వాసన చూడగలిగాడనియు; మరియు అతనికి ఎంతో మంచిగా అనిపించినదనియు అతడు చెప్పాడు. అతడు ఆ విధంగా అడవిలో పరుగులు తీశాడని చెప్పాడు. అతడు తన గొడ్డలిని తీసుకున్నాడు, మరియు ఆ మెత్తటి దేవదారు చెట్టులోనికి తన గొడ్డలి వెళ్ళుటను అతడు అనుభూతి చెందగలిగెనని అతడు చెప్పాడు, ఆ ఓరిగాన్ దేవదారు చెట్లు, మీకు తెలుసు కదా. మరియు ఇలా చెప్పాడు, అది అక్కడ తాకినప్పుడు...మీకు తెలుసు కదా, దక్షిణాన, వారు అటువంటి చెట్లనే కలిగియుంటారు, అది చాలా గట్టిగా ఉంటుంది. మీరు పైకి, ఉత్తరానికి వెళ్ళినప్పుడు, చల్లగా అవుతున్నా కొద్ది, కర్ర మెత్తబడుతూ ఉంటుంది. అతడు చెప్పాడు...అతడు తన గొడ్డలి తీసుకొని, మరియు ఆ రెండుతలలు గల దానితో, నరుకుతూ, దానినుండి ఆ కొమ్మలన్నిటినీ చెక్కాడు. ఆ గొడ్డలిని దానిలో

గుచ్చియుంచి, ఇట్లన్నాడని చెప్పాడు, “మంచిది, దానితో నేరుగా ఆ కొండదిగి వెళ్తాను.”

457 అతడు దాన్ని మంచిగా పట్టుకున్నాడు, మరియు అతడు దానిని అసలు ఎత్తలేకపోయాడని చెప్పాడు. అతడు దానిని అసలు ఎత్తలేకపోయాడు. మరియు అతడు మళ్ళీ మళ్ళీ ప్రయత్నించాడని చెప్పాడు. ఒక పురుషుని యొక్క దృఢమైన కండరాలు అతని వెన్నులో ఉండునని అతనికి జ్ఞాపకమొచ్చినదని అతడు చెప్పాడు. కావున అతడు తనను తాను గాయపరచుకోకుండునట్లు, తన మోకాళ్ళను దగ్గర పెట్టి, క్రిందకు వంగి దాన్ని మంచిగా పట్టుకున్నాడు. మరియు తన మోకాళ్ళు, తన కాళ్ళ వెనుక, ఇక్కడ పైన, కాలి యొక్క పిక్కలలోని కండరాలను, తన చేతులలోనికి, తన వెన్నులోనికి తెచ్చుకొని, ఆ కండరాలన్నిటిని దానిలోనికి తెచ్చుకున్నాడు. మరియు అతడు దానిని లాగాడు, మరలా లాగాడు, అయితే అతడు దానిని చేయలేకపోయాడని చెప్పాడు. అతడు ఎంతో శ్రమపడ్డాడు, అతడు మళ్ళీ మళ్ళీ ప్రయత్నించాడు. ఇట్లన్నాడు, “నేను ఈ మొద్దును అక్కడకు తీసుకొని వెళ్ళవలసియున్నది. నేను దానిని తప్పక చేయవలసియున్నది. బాసు దానిని అక్కడకు తెమ్మని ఆజ్ఞాపించాడు. నేను దానిని అక్కడకు తీసుకువెళ్ళవలసియున్నది. ఎందుకు,” ఇలా అన్నాడు, “సాధారణంగా-‐-నా బలమంతా ఎక్కడికి పోయినదో నాకు తెలియదు. ఎంతో బాగా, నా భుజంపై దానిని వేసుకొని మరియు నడుచుకుంటూ వెళ్ళగలిగేవాణ్ణి,” ఇట్లన్నాడు, “అయితే నేను అసలు దానిని పైకి ఎత్తలేకపోవుచున్నాను.” మరియు అతడు ప్రయత్నించాడు, ఇంకా ప్రయత్నించాడు, మరియు ఇంకా ప్రయత్నించాడు. అతడు దానిని అసలు చేయలేకపోయెనని చెప్పాడు. అతడు ఎంతో అలసిపోయాడు.

458 అతడు ఆ చెట్టు మీద పడిపోయాడని చెప్పాడు. ఇట్లన్నాడు. “హ, హ, హ! నేనెంతో శ్రమపడ్డాను ఎంతో శ్రమపడ్డాను. నేను ఎంతో శ్రమపడ్డాను, నేను ఇంకెంతమాత్రము ముందుకు వెళ్ళలేనంతగా శ్రమపడ్డాను. మరియు నేను-‐-నేను ఆ మొద్దును ఆ క్రిందకు తీసుకెళ్ళవలసియున్నది, కానీ నేను దానిని ఎలా చేయగలనో నాకు తెలియదు. నేను దానిని ఎత్తలేకపోవుచున్నాను.” ఇట్లన్నాడు, కేవలం అక్కడ కూర్చొని, ఇట్లన్నాడు, “నేను ఏమి చేయాలో నాకు తెలియడంలేదు.”

459 మరియు ఆయన స్వరము అనగా, తన బాసు యొక్క స్వరము, “పాల్,” అని అనుటను అతడు విన్నాడని చెప్పాడు మరియు అది అతడెన్నడూ విననటువంటి మాధుర్యమైన స్వరముగా ఉన్నదని చెప్పాడు.

460 మరియు ఇట్లన్నాడు, “నేను చూడటానికి వెనుకకు తిరగగా,” ఇట్లన్నాడు, “అది నా బాసు కాదు, అయితే అది నా అసలైన బాసు.” ఇట్లు చెప్పాడు, “అది యేసు.”

461 ఆయన ఇట్లన్నాడు, “పాల్, నీవు దేని కొరకు శ్రమపడుచున్నావు?” ఇట్లన్నాడు, “అక్కడ ప్రవహిస్తున్న ఆ నీటి కాలువను నీవు చూస్తున్నావా?” ఇలా చెప్పాడు, “ఆ నీటి కాలువ సరిగ్గా ఆ శిబిరము ప్రక్కనుండే వెళ్తుంది.” ఇంకా ఇలా చెప్పాడు, “నీవెందుకని దానిని నీటిలోనికి నెట్టి మరియు దానిపై స్వారీ చేయుచూ, క్రిందకు వెళ్ళకూడదు?”

462 కావున అతడు ఆ మొద్దును తీసుకొని మరియు దానిని నీటిలోనికి దొర్లించి, మరియు దాని మీదకి దూకాడని చెప్పాడు; మరియు ఆ చిన్న అలలపై, కేకలు వేయుచూ, అరుచుకుంటూ, "నేను దానిపై స్వారీ చేస్తున్నాను, నేను దానిపై స్వారీ చేస్తున్నాను," అని చెప్తూ వెళ్ళిపోయాడు.

463 మరియు ఇట్లన్నాడు, అతడు స్పృహలోనికి వచ్చినప్పుడు, ఆ గదిలో, అతని భార్య అతని మీద పడి, ప్రార్థిస్తున్నది; అతడు ఆ గది మధ్యలోనికి గెంతి, ఇట్లు కేకలు వేయుచున్నాడు, "నేను దానిపై స్వారీ చేస్తున్నాను. నేను దానిపై స్వారీ చేస్తున్నాను."

464 సహోదరుడా, ఈ ఉదయం నన్ను నీకు ఒకటి చెప్పనిమ్ము. దాని వద్ద శ్రమపడకు. నేను దాని వద్ద శ్రమపపడుటకు ప్రయత్నించుటలేదు. అది నిన్ను, పూర్తిగా అలసిపోవునట్లు చేస్తుంది. "నేను ఒక మేథోడిస్టునా? నేను ఒక బాప్టిస్టునా? నేను ఇదా." నేను కేవలం యేసును స్వీకరించాను. ఆయన కృప ద్వారా, నేను ఆయన వాగ్దానాన్ని తీసుకున్నాను. ఆయన నా యొద్దకు వచ్చాడు, మరియు నేను దానిపై స్వారీ చేస్తున్నాను. ఏమి జరిగుతుందో, లేదా ఏమి వెళ్తుందో, ఎన్నిసార్లు మనము "పిచ్చివారమని, లేక మూఢభక్తి గలవారమని," పిలువబడతామో నేను లెక్కచేయను.

465 ఈ ఉదయం మీ స్వస్థత విషయమై, మనము ప్రార్థించబడినప్పుడు...ఇప్పుడు వివేచనా వరుసకై, మనకు సమయం ఉండబోవుటలేదు, ఒంటిగంట అగుచున్నది. మనము రోగుల కొరకు ప్రార్థన చేయబోవుచున్నాము మరియు...మరియు—మరియు ఇక్కడున్న ప్రతియొక్కరి కొరకు ప్రార్థించబోవుచున్నాము. యేసు ఇట్లు చెప్పెను, "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును." అది నిజమేనా? "వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థత నొందుదురు." అది నిజమేనా? నేను దానిపై స్వారీ చేస్తున్నాను. మీరు దానిపై స్వారీ చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

ఒక క్షణం మన తలలు వంచుదాము.

466 కృపగల దేవా. ఓ, ఈ అంత్య దినములలో, ఘడియలు అంధకారమౌతుండగా, సంఘము వాక్యమును త్రిప్పివేసినది. సంఘశాఖల ద్వారా వారు వంకర చేశారు. మరియు ప్రభువా, అది సరికాదని వారికి తెలుసు. వారు దానిని వంకర చేయడం ఆపివేయుదురు గాక. బహుశా ఈ ఉదయం, ఒక సంఘము నుండి మరొక సంఘమునకు వెళ్ళిన ప్రజలు, ఇక్కడ ఉండియుంటారు. ఒకప్పుడు వారు మెథడిస్టులో, పిదప ఒక బాప్టిస్టులో, పిదప పెంతెకొస్తులో, తరువాత చర్చ్ అఫ్ గాడ్ లో, అటు తరువాత ఒక నాజరీను లో ఉండియున్నారు. ఓ దేవా, వారు అట్లు చేయుటను ఆపివేయుదురుగాక.

467 ప్రభువా, ఈ ఉదయం, వారు వాగ్దానముపై స్వారీ చేస్తూ వచ్చెదరుగాక;కేవలం విశ్రాంతి తీసుకొనుచు, దేవుడిని తన వాగ్దానము వద్దనే తీసుకొందురుగాక, ఆయన ఇట్లు చెప్పెను, "మీరు మారుమనస్సు పొంది మరియు పాపక్షమాపణ నిమిత్తము, యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందితే, మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుకుంటారు." దేవా, ఈ ఉదయమున, వారు ఆ వాగ్దానముపై స్వారీ చేయునట్లు అనుగ్రహించుము, వారు నేరుగా ఆయన మంచితనము యొక్క

సముద్రములో, ఆ నిత్య జీవపు ధారలలో, ఆత్మ యొక్క జలములలో పడుదురుగాక. ప్రభువా, దానిని అనుగ్రహించండి.

468 పరిశుద్ధాత్మ, ఇప్పుడు సరిగ్గా వారి ద్వారము ప్రక్కనే, తాజాగా, అలలవలె, ప్రవహించుచున్నది, వారు ఆ కాలువలో, అనగా దేవుని యొక్క వాగ్దానముపై అడుగుపెట్టి, మరియు ఇట్లు చెప్పుదురు గాక, "ప్రభువా, నేను దానిపై స్వారీ చేయుచున్నాను. ఇదిగో నేను వచ్చుచున్నాను. నేను దానిపై స్వారీ చేయుచున్నాను."

469 వ్యాధి మరియు బాధతోనున్నవారు, వ్యాధిగ్రస్తులైయుండి, ఏమి చేయాలో తెలియనివారు, వైద్యుల చేత విడువబడినవారు, వారు ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి, ఒక ద్వారము నుండి మరొక ద్వారమునొద్దకు, ఒక స్థలము నుండి మరొక స్థలమునకు, వారు పెనుగులాడారు, ప్రభువా, ఏమి చేయాలో వారికి తెలియదు, అయితే ఈ ఉదయం ఆ జీవపు ఊట సరిగ్గా వారి ప్రక్కనుండే ప్రవహిస్తుంది, వారు ఆ లేఖనమును తీసుకొందురుగాక, మార్కు 16, "వారు రోగుల మీద వారి చేతులుంచినప్పుడు, వారు స్వస్థతపొందుదురు." వారిపై చేతులు ఉంచబడినప్పుడు విశ్వాసులు స్వస్థతపొందుతారు.

470 ప్రభువా, ఈ ఉదయం వారు కేవలం దానిని పరిగణలోకి తీసుకొని, దానిపై అడుగు పెట్టి, మరియు ఇట్లు చెప్పుదురుగాక, "ప్రభువా, ఇదిగో నేను ఇక్కడున్నాను. నేను ఏ విధంగా వెళ్తానో నాకు తెలియదు, కానీ నేను దానిపై స్వారీ చేయుచున్నాను. నేను నేరుగా ఆ కాలువలో వెళ్ళుచున్నాను, ఆనందించుచు, ఆ జీవజలములలో నా చేతులు ఆడించుచు, నా అంతరాత్మలోనికి, మరియు నా తలపైకి చల్లుకుంటూ, మరియు నీ మంచితనములో స్నానమాడుతూ, మరియు, 'వారు స్వస్థత నొందుదురు,' అని నీవు చెప్పినట్టి నీ వాగ్దానముపై నేను స్వారీ చేస్తూ వెళ్తుండగా, నేను ఆనందిస్తున్నాను." తండ్రీ, దానిని అనుగ్రహించుము.

ఇప్పుడు మన తల వంచియుండగా.

471 ఈ ఉదయం ఈ భవనంలో ఎవరైనా ఉన్నారా అని నేను ఆశ్చర్యపోవుచున్నాను? ఈ ఉదయం, ఈ భవనంలో, క్రీస్తును మీ రక్షకునిగా ఎరుగకయుండి, మరియు ఆ జీవజలము మీ యొద్దకు తీసుకొనిరాబడినదని ఎంతమంది నమ్ముచున్నారు? మీరు అన్ని విధములైన స్పష్టముకాని ధ్వనులను కలిగియున్నారు. మునిగిపోతున్న ఇసుకవంటి సంగతులపై మీరు మీ ఇంటిని కట్టుకున్నారు. ఏదో ఒక దినమున మీరు చనిపోతారని మీరు గ్రహించారు. ఈ లోకమునుండి మీరు వెళ్ళిపోతారు. మరియు మీరు ఒక స్పష్టమైన ధ్వనిని వినాలని, నిజంగా మీరు కోరుచున్నారు, మరియు ఈ ఉదయం మీరు దానిని విన్నారని మీరు నమ్ముచున్నారు, అది క్రీస్తు ఇంకను మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు అనునదైయున్నది. మీరెంత పాపులైయున్నారన్నది నేను లెక్క చేయను, ఆయన ఇంకా మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. మరియు ప్రార్థనలో నేను మిమ్మల్ని జ్ఞాపకం చేసికోవాలని ఎంతమంది కోరుతున్నారు?

472 మరియు సరిగ్గా మీరు నిలబడియున్న చోటనే ఉండండి. మేము మిమ్మల్ని ఇక్కడ వేదిక వద్దకు పిలవలేము. అక్కడ వేదిక లేదు, ఎందుకనగా అది పూర్తిగా పిల్లలతో, మరియు వారితో నిండియున్నది. అయితే మీరు ఇష్టపడుచున్నారు,

ఇప్పుడే క్రీస్తును మీ స్వంత రక్షకునిగా అంగీకరించగోరుచున్నారని మీరు నమ్ముచు, మరియు ప్రార్థనలో నేను మిమ్మల్ని జ్ఞాపకము చేసుకోవాలని కోరుచున్నారా? మీ చేయి పైకి ఎత్తుదురా. మీరు ఇట్లు చెప్పండి, “నేను ఇప్పుడు...” దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును. ఆ వెనుక, ఆ వెనుక, దేవుడు నిన్ను దీవించును గాక. ఇక్కడ మధ్యనున్నవారు, దేవుడు మిమ్మల్ని దీవించును. ఈ ప్రక్కనున్నవారు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక. “నేను ఇప్పుడు క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించుచున్నాను. ఆయన నా యెడల మంచిగా ఉండాలని నేను కోరుచున్నాను.” ఆ వెనుకనున్నవారు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక. ఆ మధ్యదారిలో వెనుకనున్నవారు, మిమ్మల్ని అక్కడ వెనుక చూస్తున్నాను. దేవుడు మిమ్మల్ని దీవించును. ఇంకెవరైనా ఉన్నారా? మీరెక్కడున్నా ఫరువాలేదు, మీ చేయి పైకి ఎత్తండి. తలలు వంచండి. యౌవనస్తురాలా, దేవుడు నిన్ను దీవించును. ఆ వెనుకనున్న సహోదరి, దేవుడు నిన్ను దీవించును. ఆ వెనుకనున్న సహోదరి, దేవుడు నిన్ను దీవించును. నేను...

473 నీవు నీ చేయిని పైకెత్తలేదు. అయితే గతరాత్రి నీ భర్తను చూడటానికి నేను వెళ్ళాను, అక్కడ ఆసుపత్రిలో, చాలా బాధాకరంగా ఉండియున్నాడు; అక్కడ సహోదరుని యొక్క సంఘము నుండి వెళ్ళాను. విచారించకు. అతడు బాగవుతాడు. గతరాత్రి అక్కడే ప్రభువు అతణ్ణి ముట్టాడు. అతని సమస్య ఏమిటో నేను చూశాను. వైద్యులు దానిని కనుగొనుటకు నాలుగు రోజులు ప్రయత్నించారు, అయితే ఆ ఎక్స్-రే ద్వారా వారేమి కనుగొనలేకపోయారు. అయితే పరిశుద్ధాత్మ ఎక్స్-రే కంటే లోతుగా వెళ్ళను. కావున అతడు...అంతా బాగవుతుంది. అతడు——అతడు ఇప్పుడు ఇంటికి వస్తాడు. బహుశా ఈ రోజే అతడు ఇంటికి రావచ్చును. మంచిది.

474 ఇంకెవరైనా ఉన్నారా? ఉన్న...అక్కడ ఆ వెనుకాల, దేవుడు నిన్ను దీవించును. “నేను క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించగోరుచున్నాను. అయితే, నేను సిద్ధంగా ఉండగోరుచున్నాను. నా గృహము యొక్క అస్పష్టత నాకు తెలుసు. నా ఉద్యోగము యొక్క అస్పష్టత నాకు తెలుసు. నా జీవితము యొక్క అస్పష్టత నాకు తెలుసు. నేను ఏ సమయంలో చనిపోతానో నాకు తెలియదు. ఈ రోజే నేను చనిపోవచ్చును. నాకు తెలియదు. అది అస్పష్టమైనది. అయితే నాకు ఒక స్పష్టమైన ధ్వని కావాలి. ఈ రోజు సువార్త ద్వారా యేసుక్రీస్తు నన్ను ప్రేమిస్తున్నాడని, నేను దానిని విన్నానని నమ్ముచున్నాను. మరియు నేను ఆయనను నా స్వంత రక్షకునిగా అంగీకరించగోరుచున్నాను.” తమ చేతులెత్తకుండా ఉన్నవారిలో ఎవరైనా, దానిని చేయగోరుదురా? దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును. మంచిది. ఇదివరకు ఎన్నడూ మీ చేతులను ఎత్తనివారు, దానిని ఎత్తండి. మీ చేతులెత్తి, ఇలా చెప్పండి, “సహోదరుడా బ్రెన్హామ్, ప్రార్థనలో నన్ను జ్ఞాపకము చేసుకో.” దేవుడు మిమ్మల్ని దీవించును. మంచిది.

475 పరలోకపు తండ్రీ, ఈ ప్రజలు వినిన ఒక స్పష్టమైన ధ్వని ఉన్నది. ఇక్కడ వారిలో అనేకులు, అక్షరాలా అనేకమంది, ఈ ఉదయం నిన్ను వారి స్వంత రక్షకునిగా అంగీకరించారు. ఇప్పుడు, తండ్రీ, ప్రార్థనకై, వేదికనొద్దకు ప్రజలను

తెచ్చుట ఆచారమని నేను ఎరిగియున్నాను; అయితే అది లేఖనానుసారమైనది కాదు, ఎందుకనగా లేఖనము ఇట్లు చెప్పుచున్నది, "ఆయనయందు విశ్వసించినవారందరు, బాప్తీస్మము పొందిరి." కావున తండ్రీ, నేను ప్రార్థించుచున్నాను, నిన్ను నమ్మిన వీరికి, ఒక స్వరము యొక్క ఆ స్పష్టమైన ధ్వనిలో, నిన్ను నీవు బయలుపరచుకున్నావు, అది నీవేయని వారెరిగియున్నారు. మరియు నిన్ను రక్షకునిగా వారు కోరుచున్నారు. నేను ప్రార్థనలో వారిని జ్ఞాపకం చేసుకోవలెనని, వారు తమ చేతులెత్తియున్నారు.

476 ఓ దేవా, ఘడియలు ముగిసిపోవుచున్నవని, ఇప్పుడు వెలుగులు ఆరిపోవుచున్నవని ఎరిగియున్నాము. నాగరికత వెలుగు ఆరిపోవుచున్నది. అమెరికా యొక్క వెలుగు ఆరిపోవుచున్నది. దేశాల యొక్క——యొక్క వెలుగు ఆరిపోవుచున్నది, ఏలయనగా లోకము యొక్క వెలుగు వచ్చుచున్నది. దేవా, వారు ఈ గొప్ప వెలుగును స్వీకరించుటకు నీవు అనుమతించాలని, నేను ప్రార్థిస్తున్నాను. వెలుగు యొక్క సన్నిధిలో ఏ చీకటి ఉండలేదని మేము గ్రహించుచున్నాము. వెలుగు చీకటి కంటే ఎంతో బలమైనది.

477 మరియు వారు దీనిని తెలుసుకొందురు గాక, దాదాపు పదిహే-... పది గంటల క్రితం ఈ భవనము ఎంతో చీకటిగా ఉన్నది, ఒక కుర్చీ కూడా కనబడనట్లున్నది. పది గంటల క్రితం, ఈ భవనంలో మధ్యరాత్రంత చీకటిగా ఉండియున్నది. అయితే, సూర్యుడు ఉదయించాడు. ఆ చీకటి ఎటుపోయినది? దానిని నా కొరకు కనుగొనండి. వారు దానిని కనుగొనలేరు. ఎక్కడ—— దాని యొక్క రసాయనము ఎక్కడున్నది? దానికి ఏమి జరిగినది? అది కనుగొనబడలేదు. అది వెళ్ళిపోయినది.

478 వారి పాపములు కూడా ఇప్పుడు అలాగే ఉన్నవి. ఇరవై నిమిషాల క్రితంవరకు, వారి అంతరాత్మలో, చీకటి ఉన్నది; అయితే ఇప్పుడు వారు నిన్ను తమ రక్షకునిగా అంగీకరించారు, మరియు ఆ చీకటంతా నెట్టివేయబడినది. "విస్తారమైన, మీ పాపములు, శుద్ధిచేయబడినవి, మరియు ఇప్పుడు అవి హిమమువలె తెల్లనివాయెను." మీరు వాటిని ఇక ఎన్నడూ కనుగొనలేరు. అవి ఆ గ్రంథములో నుండి తీసివేయబడినవి. అవి ఆ రికార్డు నుండి తీసివేయబడినవి. యేసుక్రీస్తు యొక్క రక్తము వారి పాప విషయమై వారిని క్షమించినది. దానికి ప్రతిగా, వారు లేచి, మరియు ఈ రాత్రి యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము పొంది, ప్రభువు నామమున ప్రార్థన చేయుచూ, మరియు పరిశుద్ధాత్మను పొందుకొందురుగాక. తండ్రీ, దానిని అనుగ్రహించండి. ఈ ఉదయం వర్తమానము యొక్క బహుమతులుగా వారిని నీకు అప్పగించుచున్నాను, నీ కుమారుడైన, యేసుక్రీస్తు నామమున.

ఇప్పుడు మీ తలలు వంచియుండగా.

479 మీ చేయి ఎత్తిన వారిలో ప్రతి యొక్కరు, మీరు యేసుక్రీస్తు నామమున ఇంతవరకు బాప్తీస్మము పొందనట్లయితే, సంఘము...ఈ రాత్రి పరిచర్య ఉంటుంది. మరియు ఇప్పుడు సిద్ధపరచుకోండి, ఈ ఉదయం, సంఘకాపరితో మీ పేరులను నమోదు చేపించుకోండి. మీ బాప్తీస్మము, అది ఈ ఉదయం, కాదు కదా, సహోదరుడా? [సహోదరుడు నెవిల్ ఇట్లు చెప్పుచున్నాడు, "ఈ ఉదయం కూడా, బాప్తీస్మము ఇవ్వబడుతుంది."——సంపా.] అవును. ఈ ఉదయం, బాప్తీస్మము

ఇవ్వబడుతుంది; ఈ కూటము ముగిసిన వెంటనే, బాప్తీస్మమము ఉంటుంది. నేరుగా రండి. మీరు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుకొనుటకు మేము వస్త్రములను సిద్ధపరచియుంచాము.

480 ఇప్పుడు నీవు ఒక క్రైస్తవుడవు. దేవుని యొక్క వెలుగు నీ హృదయంలోనికి వచ్చినది. అది ఎంత మంచిదో గుర్తుంచుకోండి. యేసు ఇలా చెప్పెను, "నా తండ్రి వానిని ఆకర్షించితేనేగాని ఎవడును నా యొద్దకు రాలేడు." మీరు మీ చెయ్యి ఎందుకు ఎత్తారు? ఎందుకనగా ఏదో మీకు అట్లు చేయమని చెప్పినది. మీకు అట్లు చెప్పిన ఆయనే, వాగ్దానమును చేసాడు. "నా మాటలు విని మరియు నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవముగలవాడు." దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. ఇప్పుడు మీరు నిత్యజీవమును కలిగియున్నారు. మీ హృదయమంతటితో మీరు దానిని నమ్మినయెడల, ఇప్పుడు మీరు మరణము నుండి జీవములోనికి దాటియున్నారు. మీరు ఇక నిత్యము జీవించుచున్నారు.

481 ఇప్పుడు మీ జీవితములో పని చేయుటకును మరియు మిమ్మల్ని ఆయన కొరకు పనిచేయులాగున చేయుటకును, ఆయన యొక్క పరిశుద్ధాత్మను అనగా, దేవుని యొక్క శక్తిని స్వీకరించండి. యేసుక్రీస్తు నామమున మీరు బాప్తీస్మము పొందుచుండగా, ఈ ఉదయం దానిని మీరు పొందుకుందురు గాక.

482 వ్యాధిగ్రస్తులుగా ఉండి మరియు ప్రార్థన కోరుచున్నమీరు, నేను ఆ సంఖ్యను చూడగోరుచున్నాను, తద్వారా మనము...మీ చెయ్యి పైకెత్తండి. వివేచనా వరుసను కలిగియుండగలమో లేదో...ఎంత మంది ఉన్నారో చూడండి, చాలా మంది ఉన్నారు. మనము కేవలం వారి కొరకు ప్రార్థించవలసియున్నది. చాలామంది ఉన్నారు. ప్రార్థన కొరకు, నూటయాభై, రెండు వందల మంది ప్రజలు ఉన్నారు. సరే.

483 వివేచనను ఎంతమంది చూశారో, మీ చెయ్యి పైకి ఎత్తండి. మంచిది, మీరందరూ చూశారు. మంచిది, కావున అదేమిటో మీరు ఎరిగియున్నారు. ఇప్పుడు, ఈ ఉదయము, దేవుని స్వరమును మీరు విన్నారని మీరు నమ్ముతున్నారా?

484 ఇప్పుడు నేను సహోదరుడు ఉడ్, సహోదరుడు ఫ్రెడ్ సాత్మన్, మరియు ధర్మకర్తలలో కొందరిని ఒక క్షణం, ఇక్కడకు రావలెనని అడుగుచున్నాను. ధర్మకర్తలైన సహోదరులు, లేదా సంఘపెద్దలు, లేదా మీరెవరైనా, ఒక్క క్షణం ఇక్కడకు రండి. ఇప్పుడు ఇక్కడ ఇరుకుగా ఉండబోవుచున్నది, మరియు మీరు సహాయం చేయాలని నేను కోరుచున్నాను. ఇప్పుడు మీకు, ప్రార్థన చేయించుకోబోతున్న, నా కుడివైపుననున్న ప్రజలు, మీరు *ఈ* వైపునకు రావలెనని, నేను కోరుచున్నాను. మరియు సహోదరుడా, సహోదరుడా కాలిన్స్ నీవు నిలుచున్నయెడల, సరిగ్గా క్రింద అక్కడే నిలబడుము. నేరుగా ఇక్కడ క్రిందకు రండి, తద్వారా వారు వచ్చి ప్రార్థన చేయించుకొనగలరు.

485 వేదికకు ఇటు వైపునున్న చిన్న పిల్లలైన మీరు కొద్ది నిముషాలు, మీరు *ఈ* ప్రక్కకు వెళ్ళవలెనని, నేను అడుగుచున్నాను, సహోదరుడు బ్రెన్హామ్ కొరకు; నా కొరకు కాదు, కానీ ప్రభువైన యేసు కొరకు.

486 ఇప్పుడు ప్రజలు నేరుగా రాగలుగునట్లు సహోదరులారా మీరు ఇక్కడ నిలబడండి, మరియు పిదప—పిదప ఈ ప్రక్కన ఉన్నవారందరినీ తీసుకుందాము. ఇప్పుడు సరిగ్గా ఇక్కడున్న ఈ మొదటి వరుస నుండి. సహోదరుడా చార్లీ, సహోదరులైన మీరు, డేవిడ్ మరియు మీరు, ఇక్కడకు రావలెనని, లేదా కొద్దిగా వెనుకకు జరుగవలెనని నేను కోరుచున్నాను? సరే. ఇప్పుడు ఈ వరుసలో మొదటివారు, కేవలం అలా లేచియుండండి; ఇప్పుడు, మనము ప్రార్థించుచుండగా, ప్రారంభించుటకు మనము సిద్ధమగుచుండగా, గోడకు ఎదురుగా, ఆ వైపు నుండి ప్రారంభించండి. మరి, ఇప్పుడే కాదు. తరువాత ఇక్కడ ఈ ప్రక్కవారు, మీరందరూ ఈ వైపునకు వెళ్ళవలసియుంటుంది; మరియు తరువాత, ఆ ప్రక్కకు వచ్చి, పిదప క్రిందకు వెళ్తారు. ఇప్పుడు ఆ ధర్మకర్తలు మరియు వారు మిమ్మల్ని సరియైన స్థితిలో ఉంచుతారు.

487 ఇప్పుడు, ఆ స్త్రీ కుంటిదై మరియు లేవలేకున్నయెడల, మరియు ఇక్కడ కుర్చీలోనున్న ఈ చిన్న అమ్మాయివలె ఉన్నయెడల, అప్పుడు మీరు ఉన్న చోటనే కూర్చొనియుండండి. నేనే నేరుగా మీ యొద్దకు వస్తాను. చూశారా? మరియు నాకు చిన్న ఈడిత్ తెలుసు, ఆమె అక్కడ వెనుక ఉన్నది, మరియు మనము ఆమెను నేరుగా ఇక్కడకు తీసుకొని వచ్చెదము. ఎవరైతే లేవలేకున్నారో, నేను మీ యొద్దకు వస్తాను.

488 ఇప్పుడు మీరు దానిని విననట్లయితే, మేము ఇక్కడ నిలబడి మరియు మాట్లాడుటవలన మనకేమి ప్రయోజనము, దేవుని యొక్క ఈ వాక్యము బోధించుట వలన, మనకేమి ప్రయోజనము? చూశారా? "విని మరియు నమ్మువాడు. వినువాడు!"

మీరు సిద్ధంగా ఉన్నారా, మీలో ప్రతియొక్కరు మీ సమస్తమును దేవుని యొద్ద ఒప్పుకొని, మరియు ఇట్లు చెప్పుటకు సిద్ధంగా ఉన్నారా, "ఇది దేవుని వాక్యము. మరియు నా స్థితి ఏమిటో నేను లెక్క చేయను, నాకు ప్రార్థన చేయబడిన తరువాత, నేనెలాగైనా స్వస్థత పొందియున్నాను"? మీరు దానిని నమ్ముతారా?

489 ఇప్పుడు చాలామంది ప్రజలు ఒకదాని కొరకు ఎదురుచూస్తున్నారు, మీకు తెలుసు కదా. ఏ విధంగా అంటే...ఆ స్త్రీ, ఆ వెనుక మెట్ల వద్ద నేను ఆమెకు ప్రార్థన చేసినప్పుడు, నేను ఆమె వైపు చూశాను, మరియు అప్పుడు అది జరిగినది. ఆమె, "సరే, మొదటి నెల గడిచిపోయినది, నేను కేవలం...కాలం గడుస్తుండగా నేను లావు అవుతూనే ఉన్నాను" అని చెప్పినట్లయితే ఏమిటి? చూశారా? లేదు, లేదు, ఆమె కాదు. ఆమె ఒక స్వరమును విన్నది, మరియు ఆ స్వరము ఆమెకు చెప్పినది. మరియు ఆమె దానిని తన హృదయమంతటితో నమ్మినది. మరియు ఆ కణితి, కొంతసేపైన తరువాత, తరిగిపోయినది. మరియు ఇప్పుడు ఆమె మాములుగా మరియు బాగుగా ఉన్నది.

490 లియో, నీవు ఎక్కడున్నావు? అతడు ఇక్కడ ఎక్కడైనా ఉన్నడా? ఆ స్త్రీ పేరు ఏమిటో నేను మర్చిపోయాను. బహుశా ఎవరికైనా తెలిసియుంటుంది. ఆమె చిరునామా నా దగ్గర ఉన్నది. మందిరముకు నేను దానిని తీసుకొనివస్తాను. నీవు, ఏమిటి, ఆమె పేరు నీకు జ్ఞాపకమున్నదా? [సహోదరుడా లియో ఇట్లు చెప్పుచున్నాడు, "పెర్ల్, పెర్ల్."—సంపా.] అది రెడ్-...రెడ్ ఫోర్డ్, లేదా రెడ్

ఫోర్ట్ అయ్యున్నదా? మీరు ఆమెకు వ్రాయగోరినయెడల, ఆమె పేరు మరియు చిరునామా మా వద్దనున్నది.

491 ఒక ముప్పై పౌండ్ల బరువు ఉన్న, కణితి నుండి, ఆమె సరిగ్గా ఇక్కడే స్వస్థత పొందినది. ఒక్క కత్తి గాటు కూడా, ఆమెపై పడలేదు. ఆమె కణితితో ఉన్నప్పటి ఫోటో, అక్కడ ఉన్నది. ఎక్కడా ఒక్క గాటు కూడా లేకుండా, ఇప్పుడు ఆమె ఇక్కడున్నది. దేవుడు ఆమెను స్వస్థపరచాడు, దానిని ఆమె యొద్ద నుండి తీసివేశాడు. ఆమె విషయమై చేతులు ఎత్తివేసి, వైద్యుడు ఇచ్చిన ప్రకటనలు అక్కడున్నవి, "క్యాన్సర్ ఆమె మూత్రపిండాలను తినివేయుటవలన, చనిపోతుంది." మరియు ఇప్పుడు ఆమె అసలు ఎటువంటి మూత్రపిండాల జబ్బులేకుండా, సజావుగా మరియు బాగుగా ఉన్నది.

492 పది వేలమందిలో ఆమె ఒకత్తెయైయున్నది. ఏమిటది? అది ఒక స్పష్టముకాని ధ్వని కాదు. అయితే స్నేహితుడా, దాని విషయమేదనగా, నీవు దానిని వినగలుగుచున్నావా?

493 ఇప్పుడు బూర స్పష్టముకాని ధ్వనిని ఇచ్చి ఇట్లు చెప్పినయెడల, "సరి, కొందరు స్వస్థత పొందుతారు మరియు కొందరు పొందరు." అది అస్పష్టమైనది. చూశారా? దానిని నమ్మకండి.

494 యేసు ఇట్లు చెప్పెను, "ఎవరైనను." అది స్పష్టమైనది. "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును. వారిపైన తాము చేతులు ఉంచగా, వారు స్వస్థత నొందుతారు." దానిని ఇప్పుడు మీరు నమ్ముతారా? మీ హృదయమంతటితో, దానిని మీరు నమ్మండి.

495 మరియు నేను సంఘ కాపరిని అడుగబోవుచున్నాను, ఇప్పుడు మనము కేవలం...దీని తర్వాత మనకిప్పుడు బాప్తీస్మపు కార్యక్రమమున్నది. కావున, చూడండి, మనకు ఎక్కువ సమయం ఉండదు.

496 అయితే నేను సంఘము కొరకు, ఇక్కడున్న ప్రతి వ్యాధిగ్రస్తుని కొరకు ప్రార్థించబోవుచున్నాను. మరియు వారు వచ్చినప్పుడు, నేను...నేను ఆయన సేవకుడనని మీరు నమ్ముతున్నారా? అంతెందుకు, మీరు దానిని నమ్మినట్లయితే, పరిశుద్ధాత్మ యొక్క అభిషేకము నేరుగా మీలోనికి వస్తుంది. చూశారా? స్నేహితుడా, అది అట్లు రావలసియున్నది. నేను చెప్పుటలేదు...అది, నేను కానే కాదు. నేను కేవలం...నేను మీ సహోదరుడను.

497 మీ అందరిలో నేను అల్పుడను, అయితే నేను అలాగే ఉండవలసియున్నది. "మీలో అల్పుడైనవాడు, ఉండ—ఉండ—ఉండ..." మీ అందరికి నన్ను దాసునిగా ఉండనివ్వండి. చూశారా? నేను అలాగే ఉండగోరుచున్నారు. నేను మీ దాసుడను. మీరు దేవుని బిడ్డయైయున్నారు. నేను, నేను కేవలం ఆయన దాసుడను. నేను మీకు పరిచర్య చేయుటకు ప్రయత్నిస్తున్నాను, మీరు చూడండి. నేను అత్యల్పుడను. నాదంటూ ఏమిలేదు, అయితే, చూడండి, మీపై ఎవరో ఒకరు చేతులుంచవలసియున్నది. మరియు పిదప వాక్యమును తీసుకువచ్చుటకు ఆయన నాకు అనుమతించినయెడల, మరియు వాక్యము నా యొద్దకు వచ్చినదని మీరు నమ్మండి. మీలో అనేకులు నన్ను విశ్వాసియని పిలుస్తారు, మరియు పిదప వాక్యము నా యొద్దకు వస్తుంది, అప్పుడది సరియో కాదో మీరే తీర్మానించుకోండి.

చూశారా? దేవుడు తన వాక్యము ద్వారా, తీర్పును తీర్చనివ్వండి. సరే, అది అలాగైనట్లయితే, అప్పుడు ప్రతి వాగ్దానము అలాగేయుంటుంది. అది అలాగే ఉండవలసియున్నది. చూశారా?

498 నోవహు, అతడు కేవలం ఓడను కడుతూ ఉన్నాడు. వారు ఇట్లన్నారు, "అతడు మూఢభక్తి గలవాడు. అక్కడ పైన ఏమిలేదు. మీరెల దానిని పొందుకుంటారు?"

499 "అది ఎటువంటి వ్యత్యాసము కలిగించదు. దేవుడు అక్కడ పైన దానిని పెట్టగలడు," మరియు అలాగే పనిచేసుకుంటూ ఉన్నాడు. ఏ విధంగా—ఎలా...?

500 నేనింకా, మాట్లాడినది, ఎవరి గురించి? మోషే, మోషే అక్కడకు వెళ్ళి, ఆ సైన్యమంతటిని ఎలా జయించబోవుచున్నాడు? అతడు ఐగుప్తునంతటిని ఎలా స్వాధీనం చేసుకొనబోవుచున్నాడు? ఎనభై సంవత్సరాలు గల, ఒక వృద్ధుడు, అతని భార్య మరియు బిడ్డతో ఉన్నాడు, అతడు దానిని ఎలా చేయగలడు? అతడు దానిని ఎలా చేయబోవుచున్నాడు?

501 "అది నా పని కాదు. 'వెళ్ళి, దానిని స్వాధీనం చేసుకో,' అని దేవుడు చెప్పాడు, మరియు నేను వెళ్తున్నాను." ఫరో చేతులలో నుండి నీవు వారిని ఎట్లు విడిపించబోవుచున్నావు? "'నేను, నేను నిశ్చయంగా నీతో ఉంటాను.'" ఎటువంటి అస్పష్టత లేదు.

502 "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును." ఎటువంటి అస్పష్టత లేదు. మీరు దానిని నమ్మినట్లయితే, మీ పైన చేతులు ఉంచనివ్వండి, మీరు బాగవ్వవలసియున్నది. మీ హృదయమంతటితో మీరు దానిని నమ్ముతున్నారా?

503 ఇప్పుడు, ఇక్కడ ప్రార్థించగల ప్రతియొక్క వ్యక్తిని, మీ శిరస్సును వంచవలసిందిగా నేను కోరుచున్నాను. మీరు నిశ్శబ్దముగా ప్రార్థించాలని నేను కోరుచున్నాను. నేను పరిశుద్ధాత్మ యొక్క సన్నిధిని అనుభూతి చెందుచున్నాను గనుక, నేను ఇక్కడున్న ఈ వస్త్రములకు ప్రార్థించబోవుచున్నాను.

504 పరలోకపు తండ్రి, మేము ఒక కూటమును ముగించుకొని మరియు మరొకదానిలోకి ప్రవేశించుటకు సిద్ధపడుచున్నాము. ప్రభువా, ఈ ఉదయము, చాలామంది నిన్ను స్వీకరించారు. అనేక చేతులు పైకెత్తబడినవి. వారు మరణములో నుండి జీవములోనికి దాటియున్నారు, ప్రక్కనుండి వెళ్ళిన ఆ చిన్న కదలిక, ఆ చిన్న వెలుగు వారి ప్రక్కనుండి వెళ్ళినది. వారి మనస్సాక్షికి కొద్దిగా ఊపిరాడనట్లైనది. అదేమిటి? వారు మరణమగుచున్నారు, మరప్పుడు వారు మరణమునుండి జీవములోనికి దాటియున్నారు.

505 ఒక గోధుమ గింజ భూమిలో పడినట్లే అది ఉన్నది. మొదటిగా, అది పాతిపెట్టబడుతుంది; అది చనిపోయి, కుళ్ళిపోతుంది. అటుతరువాత దానినుండి ఒక చిన్న జీవపు మొలక పైకి వస్తుంది, మరియు అది మరొక గోధుమను ఉత్పత్తి చేస్తుంది.

506 ఇప్పుడు, ప్రభువా, ఈ ఉదయము, ఒక చిన్న మరణపు తాకిడి వారిని దాటి వెళ్ళినది. మరియు అది జరిగియుండగా, వారి చేతులు ఎత్తినప్పుడు, కొద్ది క్షణాలలో వారు మేల్కొన్నారు. దేవుని వాక్యము ద్వారా వారు మొత్తబడుటను, ఏదో ఇట్లు చెప్పుటను, అనుభూతిచెందారు, "నీవు ఖండించబడినావు. నీవు ఒక

పాపివి. నీవు మరణించి మరియు నరకానికి వెళ్తావు. నీవు నశించిపోతావు. నీవు ఇక ఎన్నడూ తిరిగిలేవవు," ఆ మరణం వారి మీదికి వచ్చుచున్నది. తుదకు వారు ఎంతగా చనిపోయారంటే, ఒక స్వరము ఈ విధంగా చెప్పుటను వారు విన్నారు, "అయితే నేను మీ రక్షకుడను. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి."

507 మరియు, "నేను ఆయనను నా స్వంత రక్షకునిగా అంగీకరించగోరుచున్నాను" అని వారు తమ చేతులను పైకెత్తారు, మరియు అప్పుడు ఒక జీవపు ఊట వారి అంతరాత్మలోనికి వచ్చినది. మరొక క్రైస్తవుని తెచ్చుటకు, వారు తిరిగి మొలకెత్తారు.

508 దేవా, జనుల ఎదుట, ఇప్పుడు వారు నీటి యొద్దకు వెళ్ళి, వారి పాపక్షమాపణ నిమిత్తము, యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము పొందుదురుగాక; అది వారు పూర్తిగా లోకసంగతులను అమ్మివేసి మరియు——మరియు ఇప్పటి నుండి క్రీస్తును సేవించబోవుచున్నారని, ప్రజలు చూచుట కొరకైయున్నది. ఏలయనగా నూతన జీవమునకు లేచి, నూతన జీవితములో నడచుట కొరకు, బాప్తీస్మమందు వారు ఆయనతోపాటు మరణించి మరియు పాతిపెట్టబడినారు.

509 ప్రభువా, నా చేతితో పట్టుకున్న అనేకమైన చేతిరుమాళ్ళు ఇక్కడున్నవి. అవి రోగులను సూచిస్తున్నవి.

510 ఇప్పుడు, బైబిలు గ్రంథములో, ఒకసారి, నేను తరుచుగా దీనిని పేర్కొన్నట్లు: ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమునకు వెళ్తూ, విధి నిర్వహణలో ఉన్నప్పుడు, ఎర్రసముద్రము వారి మార్గమునకు అడ్డు వచ్చినది. దేవుడు, ఆ మేఘములగుండా, కోపోద్రేకమైన కన్నులతో, అగ్నిస్తంభము నుండి క్రిందకు చూసాడు. మరియు ఆ ఎర్రసముద్రము భయపడినది, ఎందుకనగా దేవుడు ఒక వాగ్దానమును చేశాడు. ఎటువంటి అస్పష్టమైన ధ్వని లేదు. దేవుని వాక్యము అస్పష్టమైనది కాదని ఆ సముద్రానికి తెలుసు. అది స్పష్టమైనదని వారికి తెలుసు. ఇశ్రాయేలీయులు ఆ వాగ్దాన దేశమునకు బద్ధులైయుండిరి. దేవుడు ఆలాగున చెప్పెను గనుక, ఏదియు వారి మార్గమున నిలువనేరదు. కావున, ఆ సముద్రము భయపడి వెనుకకు జరిగినది, సరిగ్గా దాని మధ్యగుండా ఆరిన దారిని కలుగజేసినది. మరియు వారు ఆరిన నేలపై నడుచుకుంటూ దాటివెళ్ళారు.

511 ప్రభువా, ఇప్పుడు వ్యాధితోనున్న క్రైస్తవులు అనేకమంది ఉన్నారు. వారి చేతిరుమాళ్ళు ఇక్కడ ఉన్నవి. బైబిలు గ్రంథంలో, వారు ఇలా చెప్పారు, అదేమిటనగా, "పౌలు శరీరము నుండి, వారు చేతిరుమాళ్ళను లేక నడికట్టును తీశారు." మేము పరిశుద్ధ పౌలు కాదని మాకు తెలుసు. అయితే నీవు ఇంకనూ అదే దేవుడవని, అదే వాక్యముతో మరియు అదే వాగ్దానముతో ఉన్నావని మేము ఎరిగియున్నాము. వ్యాధి బాధలతోనున్న వారియొద్దకు నేను ఈ చేతిరుమాళ్ళు పంపినప్పుడు, వారిని బంధించి ఉంచిన, ఆ దయ్యము, భయపడి వెనుకకు వెళ్ళిపోవునుగాక. దేవుని పిల్లలు మంచి ఆరోగ్యం అనే వాగ్దానమునకు నడచి వెళ్ళుదురుగాక. ప్రభువా, దానిని అనుగ్రహించండి.

512 ఇప్పుడు వారిలో అనేకులు ఈ భవనములో ఉన్నారు. నీ సంఘకాపరియైన, నా సహోదరుడు నెవిల్, ఈ ఉదయం ఇక్కడ ఉన్నాడు. నీవు ఎంతో కృపతో

ఆశీర్వదిస్తున్న నీ సంఘపెద్దలు మరియు ధర్మకర్తలు, ఈ సంఘము యొక్క అభిషేకించబడిన మనుష్యులు, ఇక్కడ, నిలబడియున్నారు, ప్రభువా, మేము అనర్హులము. అయిననూ నీ ఆత్మ మా మధ్యలో కదలాడుటను మేము చూస్తున్నాము, మరియు మేము దీనికి ఎంతో సంతోషంగా ఉన్నాము; చూడటానికి చివరిసారిగా ఒక ఉజ్జీవం కదులుచున్నట్లు ఉన్నది. ఓ ప్రభువా, మేము ఐగుప్తునకు, అమ్మివేయబడ్డాము, ఇప్పుడు మేము వాగ్దాన దేశము యొక్క మార్గమున ఉన్నాము. ఇంకా కొద్ది దినముల ప్రయాణము తర్వాత మేము యోర్ధానును దాటుతాము.

513 మరియు ఇప్పుడు, తండ్రివైన దేవా, మా మార్గాన ఉన్న ప్రతి అడ్డంకును నీవు తొలగిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. ఈ ప్రజలలో చాలామంది ముందుకు సాగే స్థితిలో లేరు. వారు వ్యాధి బాధతోనున్నారు గనుక వారు ఇక్కడ ఉన్నారు. ఆ వ్యాధి ఆ ప్రజలను ఎలా పట్టుకోగలదు? వారు తమ వాగ్దాన దేశమునకు ప్రయాణిస్తుండగా, ఆ వ్యాధిబాధలు వారిని క్రుంటి వారిగా, ఒక చక్రాలా కుర్చీలో ఎలా ఉంచగలవు? హల్లెలూయా! దేవా, వారి శరీరములపై మేము మా చేతులుంచినప్పుడు, దయ్యము భయపడి మరియు వెనుకకు వెళ్ళిపోవునుగాక. వారు ముందుకు కొనసాగే స్థితిలో ఉందురుగాక.

514 ఈ ఉదయమంతా ఆమె గూర్చి నేను మాట్లాడుతున్న ఆ స్త్రీని బట్టి నేను నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాను, ఆమెను నా మనస్సులో నుండి తొలగించలేకున్నాను. ఆ స్త్రీ, అంత పెద్ద కణితితో, కనీసం నిలబడలేకపోవుటను చూడటం బాధాకరం; వైద్యులు ఆమెను ఎగతాళి చేయుచుండిరి. అయితే, ఆమె ఒక స్వరమును విన్నది, అది అస్పష్టమైనది కాదు. అది ఒక స్పష్టమైన ధ్వనియైయున్నది, మరియు ఆమె దానిని నమ్మినది.

515 ఇప్పుడు, ప్రభువా, ఇక్కడున్న ప్రతి వ్యాధిగ్రస్తుడు...ఈ ఉదయము, అదే ధ్వనిని వినునుగాక; మరియు ప్రయాణము కొరకై, బయలుదేరి, ముందుకు సాగిపోయే స్థితిలో, ఉందురుగాక. ప్రభువా, దానిని అనుగ్రహించండి. ఇప్పుడు మేము సమస్తమును సర్దుకున్నాము. ఓ! ప్రభువా, మేము సాగిపోవుటకు, సిద్ధంగా ఉన్నాము. మేము అరణ్యము కొరకు, మరియు దూరాన యోర్దానును దాటుటకు సిద్ధంగా ఉన్నాము. ఇంకా కొద్ది రోజుల ప్రయాణమే మరియు మేమక్కడ ఉంటాము. దేవా, పరిశుద్ధాత్మ యొక్క శక్తిలో మమ్మల్ని వెళ్ళనిమ్ము. దూరాన్న ఆ వెలుగు ప్రకాశించుటను అనగా ప్రభువు, ఆ పునరుత్థానుడైన క్రీస్తు, మార్గమున నడిపించుచు, ఆ పరిపూర్ణమైన దినమునకు ప్రకాశించుటను మేము చూసినప్పుడు మేమక్కడ ఉందుము గాక. తండ్రీ, దానిని అనుగ్రహించుము. ఇప్పుడు మేము...

516 మా చేతులను అభిషేకించుము, ఇప్పుడు మాయందున్న ఆ పరిశుద్ధాత్మ ప్రకాశించునట్లు, మమ్మల్ని అభిషేకించుము. ప్రకృతి వెలుగు, దానికి మించిన-...దేవుని యొక్క వెలుగు, ఆ వ్యాధిగ్రస్తుల, బలహీన శరీరాలలోనికి ప్రకాశించునుగాక, మరియు వారిలో ప్రతీ యొక్కరు, స్వస్థపరచబడుదురు గాక.

517 ప్రభువా, మేము దయ్యమును ఎదుర్కొనుటకు, ముందుకు వస్తున్నాము. ఎర్రసముద్రాన్ని ఎదుర్కొనుటకు మేము ముందుకు వస్తున్నాము. అది, ఆ ఎర్రసముద్రము వలెనే, అది, ఈ ప్రజలను ముందుకు కొనసాగకుండా

చేయుచున్న వ్యాధి అనే సముద్రమైయున్నది. మా ఎదుట పరిశుద్ధాత్మ ప్రకాశిస్తుండగా, యేసుక్రీస్తు నామములో దయ్యమును ఎదుర్కొనుటకు, మేము ముందుకు వస్తున్నాము. ఆ వ్యాధి వెనుకకు వెళ్ళిపోవలసియున్నది, ఎందుకనగా నీవు నీ వాక్యము యొక్క శక్తిలోనుండి చూచుచున్నావు. మరి వారు బాగవ్వవలసియున్నది. మేము శత్రువును ఎదుర్కొనుటకు, యేసు నామములో వచ్చుచున్నాము. ఆమేన్.

60-1218 స్పష్టముకాని ధ్వని
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2023 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

Voice Of God Recordings, India Office
19 (New No: 28) Shenoy Road, Nungambakkam
Chennai 600 034, India
044 28274560 • 044 28251791
india@vgroffice.org

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org